ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
రాష్ట్ర ఆడిటు శాఖ

# సంపుటి-1

# 2003-2004 సంవత్సరపు పంచాయతీరాజ్ సంస్థల, మున్సిపాలిటీల, వ్యవసాయ మార్కెటు కమిటీల మరియు జిల్లా గ్రంథాలయ సంస్థల ఖాతాల పై ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదిక

సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

# ముందుమాట

2003-04 సంవత్సరపు ఆడిటు సమీక్షా నివేదిక రెండు సంపుటములుగా తయారు చేయడమైనది.

సంపుటి-1 - పంచాయితీ రాజ్ సంస్థలు

సంపుటి- 2 - మున్సిపాలిటీలు,
వ్యవసాయ మార్కెటు కమిటీలు మరియు
జిల్లా గ్రంధాలయ సంస్థలు.

రెండు సంపుటములు స్వతంత్రముగా మరియు సమగ్రంగా రూపొందించబడివి. మొదటి సంపుటము ను పార్టు-ఎ మరియు పార్టు-బి గా విభజించడమైది. పార్టు-ఎ పంచాయితీ రాజ్ సంస్థలకు సంబంధించిన ఉపోద్ఘాతము మరియు కొన్ని ఎంపిక్ చేసిన ఆడిటు అభ్యంతరములు కలిగి ఉంటుంది. ఆడిటు అభ్యంతరములు 19 నిర్దిష్ట వర్గములుగా వర్గీకరించబడినవి. పార్టు-బి ఆడిటు చేయబడిన ఖాతాలకు సంబంధించి ఖాతాల పద్దుల వారీ పట్టికలను మరియు అభ్యంతరముల పట్టికలను కలిగి యుంటుంది.

రెండవ సంపుటములో 3 భాగములు కలవు.

భాగము - 1 మున్సిపాలిటీలు
భాగము - 2 వ్యవసాయ మార్కెటు కమిటీలు
భాగము - 3 జిల్లా గ్రంధాలయ సంస్థలు

ప్రతి భాగములో పార్టు-ఎ మరియు పార్టు-బి కలవు. పార్టు - ఎ సంస్థను గురించిన పరిచయము మరియు 19 నిరిష్ట భాగములుగా వర్గికరించబడిన అభ్యంతరములలో కొన్ని ఎంపిక్ చేసిన అభ్యంతరములు కలిగి ఉంటుంది. పార్టు-బి ఆడిటు చేయబడిన ఖాతాలకు సంబంధించి ఖాతాల పద్దుల వారీ పట్టికలను మరియు అభ్యంతరముల పట్టికలను కలిగి యుంటుంది.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,**
**రాష్ట్ర ఆడిటు శాఖ**

# 2003-2004 సంవత్సరపు పంచాయతీ రాజ్ సంస్థల  ఖాతాల పై ఆడిటు మరియు సమీక్షా నివేదిక

## సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
## ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

విషయ సూచిక

పార్టు- ఎ


| వరుస సంఖ్య | విషయము | పుట సంఖ్య |
| --- | --- | --- |
| I. | ప్రవేశిక | ii |

II. సింహావలోకనము iii

1. ఉపోద్ఘాతము 1

2. ఆడిటు పరిస్థితి 2

కేటగిరీ వారీగా కొన్ని ఎంపిక చేసిన ఆడిటు ఆభ్యంతరములు 4-243

<u>**బి - భాగం**</u>


| పట్టిక సంఖ్య | విషయము | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | ఆడిట్ల స్థితిని తెలిసే పట్టికలు ( సంస్థలవారీగా ) | 244 |
| | 1 జిల్లా పరిషత్తుల ఆడిటు స్థితిని తెలిపే పట్టిక ( జిల్లాల వారీగా) | 245 |
| | 2 మండల పరిషత్తులు, ఆడిటు స్థితిని తెలిపే పట్టిక ( జిల్లాల వారీగా) | 246 |
| | 3 గ్రామ పంచాయతీ ఆడిటు స్థితిని తెలిపే పట్టిక( జిల్లాల వారీగా) | 247 |
| 2. | 2003 - 04 సంవత్సరానికి పంచాయతీ రాజ్ సంస్థల ఏకీకృత రాబడులు, వ్యయాలను తెలిపే పట్టిక | 248 |
| | 1. జిల్లా పరిషత్తుల రాబడులు, వ్యయాలు ( జిల్లా వారీగా) | 249 |
| | 2. జిల్లా పరిషత్తుల సాధారణ నిధి క్రింద రాబడులు, వ్యయాలు | 250 |
| | 3. జిల్లా పరిషత్తుల పరిషత్ విద్యా నిధి క్రింద రాబడుల్లు మరియు వ్యయాలు | 251 |
| | 4. జిల్లా పరిషత్తుల సాంఘిక సంక్షేమ నిధి క్రింద రాబడులు మరియు వ్యయాలు | 252 |
| | 5. జిల్లా పరిషత్తుల చిన్న తరహా సాగు నీటి నిధి క్రింద రాబడులు | 253 |
| | 6. జిల్లా పరిషత్తుల రోడ్లు, వంతెనల నిధి క్రింద రాబడులు మరియు వ్యయాలు | 254 |
| | 7. జిల్లా పరిషత్తుల గ్రామీణ నీటి సరఫరా నిధి క్రింద రాబడులు మరియు వ్యయాలు | 255 |
| | 8. జిల్లా పరిషత్తుల యితర కార్యక్రమాల క్రింద రాబడులు మరియు వ్యయాలు | 256 |
| | 9. జిల్లా పరిషత్తుల సంపూర్ణ గ్రామీణ రోజ్గార్ యోజన నిధి క్రింద రాబడులు మరియు వ్యయాలు | 257 |
| | 10. జిల్లా పరిషత్తుల డిపాజిట్ల అకౌంట్ క్రింద రాబడులు మరియు వ్యయాలు | 258 |
| | 11. జిల్లా పరిషత్తు అడ్వాన్సు అకౌంటు క్రింద రాబడులు మరియు వ్యయాలు | 259 |
| | 12. జిల్లా పరిషత్తుల రుణ నిధుల క్రింద రాబడులు మరియు వ్యయాలు | 260 |
| | 13. జిల్లా పరిషత్తులపింఛను నిధి అకౌంటు క్రింద రాబడులు మరియు వ్యయాలు | 261 |
| 3. | 2003-2004 సంవత్సరానికి గాను మండల పరిషత్తుల ఏకీకృత రాబడులు మరియు వ్యయాల స్థితిని తెలిపే పట్టిక | 262 |
| | 1. సాధారణ నిధుల అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 263 |
| | 2. ప్రాధామిక విద్య నిధి అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 264 |
| | 3. సాంఘిక సంక్షేమ అక్కౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 265 |

| | | |
|---|---|---|
| | 4. చిన్న తరహా నీటి పారుదల అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 266 |
| | 5. డిపాజిట్ల అకౌంటు క్రింద మండల పరిషత్తుల ఎరాబడులు మరియు వ్యయాలు | 267 |
| | 6. అడ్వాన్సు అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 268 |
| | 7. రుణాలు అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 269 |
| | 8. యితర కార్యక్రమాల క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 270 |
| | 9. రోడ్లు, వంతెనల అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 271 |
| | 10. నీటి సరఫరా అకౌంటు క్రింద మండల పరిషత్తుల రాబడులు వ్యయాలు | 272 |
| | 11. సంపూర్ణ గ్రామీణ రోజ్గార్ యోజన నిధి క్రింద మండల పరిషత్తుల రాబడులు మరియు వ్యయాలు | 273 |
| 4 | 2003 - 2004 సంవత్సరానికి గ్రామ పంచాయతీల ఏకీకృత రాబడులు వ్యయాలు | 274 |
| | 1. గ్రామ పంచాయతీల పద్దులవారీ రాబడులు. | 275 |
| | 2. గ్రామ పంచాయతీల పద్దులవారీ వ్యయాలు | 276 |
| 5 | 2003 - 2004 సంవత్సరానికి జిల్లా పరిషత్తులకు మంజూరైన ప్రభుత్వ గ్రాంట్లను చూపే ఏకీకృత పట్టిక. | 277 |
| | 1. జిల్లా పరిషత్తులలో బోధన గ్రాంట్ల క్రింద మంజూరైన రాబడులు మరియు వ్యయాలు | 278 |
| | 2.జిల్లా పరిషత్తులలో బోధనేతర గ్రాంట్ల క్రింద మంజూరైన రాబడులు మరియు వ్యయాలు | 279 |
| | 3. జిల్లా పరిషత్తులలో చైర్ పర్సన్‌లు, సభ్యులకు గౌరవ వేతనం నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 280 |
| | 4. జిల్లా పరిషత్తులలో అధికారులు, సిబ్బందికి టి.ఎ., డి.ఎ. లకు మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 281 |
| | 5. జిల్లా పరిషత్తులలో పింఛను గ్రాంట్ల కు మంజూరైన రాబడులు మరియు వ్యయాలు | 282 |
| | 6. జిల్లా పరిషత్తులకు సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనకు మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 283 |
| | 7. జిల్లా పరిషత్తులకు చిన్న తరహా నీటి పారుదల నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 284 |
| | 8. జిల్లా పరిషత్తులకు గ్రామీణ నీటి సరఫరా నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 285 |
| | 9. జిల్లా పరిషత్తులకు గ్రామీణ రోడ్ల నిర్వహణ నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 286 |
| | 10. జిల్లా పరిషత్తులకు కనీస అవసరాల కార్యక్రమము నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 287 |
| | 11. జిల్లా పరిషత్తులకు 10 / 11 వ ఆర్థిక సంఘం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 288 |
| | 12. జిల్లా పరిషత్తులకు మంజూరైన భవనాల గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 289 |
| | 13. జిల్లా పరిషత్తులకు ఉపాధి హామి పథకం క్రింద మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 290 |
| | 14. జిల్లా పరిషత్తులకు అనధికారక టి.ఎ., డి.ఎ. నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 291 |

| | | |
|---|---|---|
| | 15. జిల్లా పరిషత్తులకు ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధికి మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 292 |
| | 16. జిల్లా పరిషత్తులలో మంజూరైన నాబార్డు గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 293 |
| | 17. జిల్లా పరిషత్తులలో మంజూరైన యితరగాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 294 |
| 6. | 2003 - 2004 సంవత్సరానికి మండల పరిషత్తులకు మంజూరైన ప్రభుత్వ గ్రాంట్ల వివరాలను తెలిపే ఏకీకృత పట్టిక. | 295 |
| | 1. మండల పరిషత్తులకు బోధన సహాయ నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 296 |
| | 2. మండల పరిషత్తులకు బోధనేతర గ్రాంటు నిమిత్తం మంజూరైన రాబడులు మరియు వ్యయాలు | 297 |
| | 3. మండల పరిషత్తులకు పించు నిధి నిమిత్తం మంజూరైన రాబడులు మరియు వ్యయాలు | 298 |
| | 4 మండల పరిషత్తులకు సంపూర్ణ గ్రామీణ రోజ్ గార్ యోజన నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 299 |
| | 5 మండల పరిషత్తులకు అధ్యక్షులకు గౌరవ వేతనం నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 300 |
| | 6. మండల పరిషత్తులకు అనధికారులు, సిబ్బందికి టి.ఎ., డి.ఎ. ల నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 301 |
| | 7. మండల పరిషత్తులకు అధికారులు, సిబ్బందికి టి.ఎ., డి.ఎ. ల నిమిత్తం విడుదల చేసిన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 302 |
| | 8. మండల పరిషత్తులకు ఉపాధి హామీ పథకం నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 303 |
| | 9. మండల పరిషత్తులకు జన్మభూమి గ్రాంట్ల నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 304 |
| | 10 మండల పరిషత్తులకు గ్రామీణ నీటి సరఫరా నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 305 |
| | 11 మండల పరిషత్తులకు యితరముల నిమిత్తం మంజూరైన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 306 |
| 7. | 2003 - 2004 సంవత్సరానికి గ్రామ పంచాయితీలకు విడుదల చేసిన ప్రభుత్వ గ్రాంట్ల ఏకీకృత రాబడులు మరియు వ్యయాలు | 307 |
| | 1. గ్రామ పంచాయతీల జీతాల గ్రాంట్ల క్రింద రాబడులు మరియు వ్యయాలు | 308 |
| | 2. గ్రామ పంచాయతీల సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన క్రింద రాబడులు మరియు వ్యయాలు | 309 |
| | 3. గ్రామ పంచాయతీల 10 / 11 వ ఆర్థిక సంఘం విడుదల చేసిన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 310 |
| | 4. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ఆర్థిక సంఘము విడుదల చేసిన గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 311 |
| | 5. గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన యితర గ్రాంట్ల రాబడులు మరియు వ్యయాలు | 312 |
| 8. | 2003 - 2004 సంవత్సరంలో లేవనెత్తిన ఆడిటు అభ్యంతరాలు | 313 |
| 9. | పంచాయతీ రాజ్ సంస్థలలో లెవనెత్తిన అభ్యంతరముల మొత్తములలో జిల్లా | 314- |

| | | |
|---|---|---|
| | పరిషత్తులు, మండల పరిషత్తులు, గ్రామ పంచాయితీలు, విషయంలో ఆడిటు అభ్యంతరాల సంఖ్యను (వర్గాల వారీగా), అందుకు సంబంధించిన మొత్తములను తెలియ చేసే పట్టిక. | 315 |
| | 1. అకౌంట్ల అంకెలలో తేడాలు | 316 |
| | 2. అధికంగా వినియోగించిన గ్రాంట్లు | 317 |
| | 3. గ్రాంట్లు / నిధుల మళ్లింపు | 318 |
| | 4. గడువు తేది ముగింపునాటికి వినియోగించని గ్రాంటు | 319 |
| | 5. గ్రాంట్లు / నిధుల దుర్వినియోగము | 320 |
| | 6. వినియోగించని యియర్ మార్కు చేయబడిన నిధులు | 321 |
| | 6. 1. జిల్లా పరిషత్తులో వినియోగించని యియర్ మార్కు నిధులు | 322 |
| | 6. 2. జిల్లా పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 15% ఎస్.సి | 323 |
| | 6. 3. జిల్లా పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 6% ఎస్.టి. | 324 |
| | 6. 4. జిల్లా పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 15% డబ్ల్యు & సి.డబ్ల్యు | 325 |
| | 6. 5. మండల్ పరిషత్తు లోని వినియోగించని యియర్ మార్కు నిధులు | 326 |
| | 6. 6. మండల్ పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 15% ఎస్.సి. | 327 |
| | 6. 7. మండల్ పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 6% ఎస్.టి | 328 |
| | 6. 8. మండల్ పరిషత్తులోని యియర్ మార్కు నిధులు 15% డబ్ల్యు & సి .డబ్ల్యు | 329 |
| | 7. వసూలుకాని బకాయిలు | 330 |
| | 8. పెండింగ్ అడ్వాన్సుల సర్దుబాటు | 331 |
| | 9. నియామాల ఉల్లంఘన | 332 |
| | 9. (10) వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం | 333 |
| | 9. ( 10) 1 ఆదాయపు పన్ను జమచేయకపోవడం / తక్కువగా జమ చేయడం | 334 |
| | 9. ( 10) 2 అమ్మకపు పన్ను జమచేయకపోవడం / తక్కువగా జమ చేయడం | 335 |
| | 9. ( 10) 3.సీనరేజీ ఛార్జీలు జమచేయకపోవడం / తక్కువగా జమచేయడం | 336 |
| | 9. ( 10) 4.జి.ఐ.ఎస్. జమచేయకపోవడం / తక్కువగా జమచేయడం | 337 |
| | 9. ( 10) 5. ఎ.పి.జి.ఎల్.ఐ జమచేయకపోవడం / తక్కువగా జమచేయడం | 338 |
| | 9. ( 10) 6. జి.పి ఎఫ్ జమచేయకపోవడం / తక్కువగా జమచేయడం | 339 |
| | 9. ( 10) 7. ఉద్యోగుల సంక్షేమ నిధి జమచేయకపోవడం / తక్కువగా జమచేయడం | 340 |
| | 9. ( 10) 8. మారేజి అడ్వాన్సు / హెచ్ .బి.ఎ.మొదలగు నవి జమచేయకపోవడం/ తక్కువగా జమచేయడం | 341 |
| | 9. ( 10) 9.ఆదాయపు పన్ను తగ్గించకపోవుట | 342 |
| | 9. ( 10) 10 అమ్మకపు పన్ను తగ్గించకపోవుట | 343 |
| | 9. ( 10) 11 సీనరేజి ఛార్జీలు తగ్గించకపోవుట | 344 |
| | 9. ( 10) 12. జి.ఐ.ఎస్. తగ్గించకపోవుట | 345 |
| | 9. ( 10) 13.ఎ.పి జి.ఎల్.ఐ తగ్గించకపోవుట | 346 |
| | 9. ( 10). 14. జి.పి ఎఫ్. తగ్గించకపోవుట | 347 |
| | 9. ( 10).15 ఉద్యోగుల సంక్షేమ నిధి తగ్గించకపోవుట | 348 |
| | 9. ( 10) 16. మారేజి అడ్వాన్సు / హెచ్.బి.ఎ.మొదలగునవి తగ్గించకపోవుట | 349 |
| | 9. ( 10) 17. వసూలు చేసిన లైబ్రరీ సెస్ జమచేయకపోవుట | 350 |
| | 11. రికార్డులను సమర్పించక పోవుట | 351 |

| | | |
|---|---|---|
| | 12 .దుర్వినియోగము | 352 |
| | 13. అధిక చెల్లింపులు | 353 |
| | 14. వృధా వ్యయము | 354 |
| | 15. లెక్క చెప్పని నగదు/స్టోర్సు ల సందర్భాలు | 355 |
| | 16. పెండింగ్ వినియోగ ధృవపత్రములు | 356 |
| | 17. సర్ ఛార్జి ధృవపత్రములు- వసూళ్ళ పెండింగు | 357 |
| | 18. యితరములు | 358 |
| 10. | 31.3.2005 తేది నాటికి నిల్వవున్న ఆడిటు అభ్యంతరాలను తెలిపే పట్టిక. | 359 |


## ప్రవేశిక

ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన రాష్ట్ర ఆడిటు చట్టం 1989 ద్వారా రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు (గతంలో లోకల్‌ఫండ్ ఆడిటు డైరెక్టరుగా పిలువబడిరి) కు పంచాయతీ రాజ్ సంస్థల ఆడిటు నిర్వహించుటకు అధికారము యివ్వబడినది. గతంలో ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సదరు ఆడిటు నిర్వహించడమైనది.

§·«µÛë  ™º˜¿ ª·ù ™Ê§Æ ¶Û§¶¿ ¡É œÆ¨»¡¹þ¶ ¬µ§¬µá¨ ±Î¬µ¿Û  ™º˜¿þ¶¿

œ¶†¶¿¡µ§º  §ºá ¶ ¬µ§Ô¶œ¶ð§¶Ô¶¿¿¨Í þº§¶íÔº·³·à§¶¿.

ఆడిటు సమయంలో గమనించిన వివిధ ఆడిటు అభ్యంతరముల నివేదిక సంస్థల వారీగా సంబంధిత కార్యనిర్వాహక అధికారులకు జారీచేయడం జరుగుతుంది. వారు ఆడిటు నివేదికలో సూచించిన తప్పులను సవరించి, జనరల్ బాడి ఆమోదం పొందిన సమాధానములను ఆడిటుకు చూపవలసి ఉంటుంది.

2004-05 సంవత్సరములో రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు మొత్తం 23,000 ఆడిటు సంవత్సరముల ఆడిటును ఈ దిగువ తెలియ చేసిన విధంగా నిర్వహించడమైనది.

| వరుస సంఖ్య | సంస్థపేరు | ఆడిటుచేసిన సంవత్సరములు |
|---|---|---|
| 1 | జిల్లాపరిషత్తులు | 22 |
| 2 | మండల పరిషత్తులు | 1100 |
| 3 | గ్రామ పంచాయతీలు | 21878 |
| | **మొత్తం** | **23000** |

పై సంస్థలకు సంబంధించి ఆడిటు చేసిన మొత్తములు

రాబడులు : రూ. 3990.68 కోట్లు

వ్యయాలు : రూ. 4005.84 కోట్లు

రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లోని సెక్షను 11 ప్రకారం , రాష్ట్ర అడిటు శాఖ డైరెక్టరు స్థానిక సంస్థల ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదికను ప్రభుత్వమునకు సమర్పించవలెను. సదరు నివేదిక రాష్ట్ర శాసన సభకు సమర్పించబడును.

చట్టంలో సూచించిన విధంగా రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు,2003-04 సంవత్సరమునకు సంబంధించిన పంచాయతీ రాజ్ సంస్థలైన జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు ,గ్రామ పంచాయతీలతోపాటు మున్సిపాలిటీలు, వ్యవసాయ మార్కెటు కమిటీలు మరియు జిల్లా గ్రంధాలయ సంస్థల యొక్క ఖాతాల ప్రస్తుత మరియు బకాయిల ఆడిటును 2004-05 సంవత్సరములో నిర్వహించి సమర్పించడమైనది.

# సింహావలోకనము

**సింహావలోకనము**

రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఆతరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ రాజ్ సంస్థలైన జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు, గ్రామ పంచాయతీలు, అకౌంట్లకు సంబంధించి పోస్టు ఆడిట్ (చెల్లింపు అనంతర ఆడిట్) ను నిర్వహిస్తారు. సంబంధిత ఆడిట్ నివేదికలలో సంస్థ వారీగా దృష్టికి వచ్చిన వివిధ లోపాలను ప్రస్తావించడమయినది.

జిల్లా ఆడిట్ అధికారి అధిపతిగా జిల్లా ఆడిట్ కార్యాలయల ద్వారా రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఈ స్థానిక సంస్థల ఆడిట్‌ను నిర్వహిస్తారు. జిల్లా ఆడిట్ అధికారి పరిపాలనాపరంగాను, ఆడిట్ పరంగాను ఉభయ విధులలోను జిల్లా అధిపతిగా ఉంటారు జిల్లాలోని జిల్లా పరిషత్తు మండల పరిషత్తులు, గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు మున్నగు వాటి ఆడిట్‌ను నిర్వర్తించే నిమిత్తం జిల్లా ఆడిట్ అధికారికి ప్రత్యేక ఆడిట్ కార్యాలయాలు వుంటాయి. ఈ కార్యాలయాలకు అసిస్టెంటు ఆడిట్ అధికారి అధిపతిగా ఉంటారు. ఆయన పరిధిలోని సంస్థల సంఖ్యను బట్టి ఆయనకు సహాయంగా 5 నుండి 6 గురు సీనియరు ఆడిటర్లు ఉంటారు. ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు అధిపతిగా ఆరు జోన్ల లో ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి వంతున రాష్ట్రంలో ఆరు ప్రాంతీయ కార్యాలయాలు వున్నాయి.

ప్రకటీతం కాని గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్తు మినహా, మునిసిపాలిటీలు, వ్యవసాయ మార్కేటు కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థలు వంటి యితర సంస్థల ఆడిట్ నివేదికలను జిల్లా ఆడిట్ అధికారి ఆమోదిస్తారు. ప్రకటితం కాని గ్రామ పంచాయతీల ఆడిట్ నివేదికలను ఆడిటు నిర్వహించిన ఆడిటరు జారీ చేయగా, జిల్లా పరిషత్తు ఆడిట్ నివేదికను సంబంధిత జోను రాష్ట్ర ఆడిట్ ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు ఆమెదిస్తారు.

నివేదికలో సంవత్సరంలో, ఈ క్రింది చూపించిన విధంగా డైరెక్టరు వర్తమాన ఆడిట్లతో పాటు మిగిలి పోయిన ఆడిట్లను కూడ చేయగలిగినారు.

నివేదికా సంవత్సరంలో, ఈ క్రింది చూపించిన విధంగా డైరెక్టరు వర్తమాన ఆడిట్లతో పాటు మిగిలి పోయిన ఆడిట్లను కూడ చేశారు

| వ. స. | సంస్థ పేరు | ఆడిట్ చేసిన సంవత్సరాల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | మిగిలిపోయినవి. | వర్తమాన | మొత్తం. |

| | | | | |
|---|---|---|---|---|
| 1 | జిల్లా పరిషత్తులు | 1 | 21 | 22 |
| 2 | మండల పరిషత్తులు, | 3 | 1097 | 1100 |
| 3 | గ్రామ పంచాయతీలు | 101 | 21777 | 21878 |

**ఆడిట్ చేసిన మొత్తాలు**

నివేదిక సంవత్సరంలో అన్ని పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి మొత్తం రాబడులు రూ. 3990.68 కోట్లకు, మొత్తం వ్యయం 4005.84 కోట్లకు ఆడిటు చేయడమయింది.

**ఆడిట్ అభ్యంతరాలు**

ఆడిట్‌లో దృష్టికి వచ్చిన వివిధ అవకతవకలను ఈ క్రింద వివరించిన విధంగా స్థూలంగా 18 వర్గాలుగా విభజించడమయినది.

1. అకౌంటు అంకెలలో తేడాలు
2. కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం
3. నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు
4. రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం
5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం
6. యియర్ మార్క్డ నిధులను వినియోగించక పోవడం.
7. బకాయిలను వసూలు చేయకపోవడం
8. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు
9. నియమావళిని ఆధిక్రమించడం
10. వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం
11. రికార్డులను సమర్పించకపోవడం
12. నిధుల దుర్వినియోగం
13. అధికంగ చెల్లింపులు
14. వృధా ఖర్చులు
15. లెక్క చెప్పని నగదు/స్టోర్సుల సందర్భాలు.
16. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు
17. సర్చార్జి సర్టిఫికేట్ల వసూళ్ళ పెండింగు
18. ఇతరములు

నివేదిక సంవత్సరంలో రూ. 525.69 కోట్ల మొత్తానికి సంబంధించి మొత్తం 190466 అభ్యంతరాలను ప్రస్తావించడమయింది. నివేదిక సంవత్సరంలో కేటగిరివారిగా, సంస్థవారీగా ప్రస్తావించిన ఆడిటు అభ్యంతరాల సంఖ్యను నివేదికకు అనుసంబంధించిన 9 నుండి 9(18) వరకు గల వివరణల లో చూపించడమయినది.

సంబంధిత రికార్డులు / పత్రాల ఆధారంగా యింతకు క్రితం ప్రస్తావించిన లోపాలకు సమాధానాలు అందిన మీదట, సమాధానాలు సంతృప్తిగా ఉన్న సందర్భాలలో ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడమునది. ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడం కోసం హాజరు కావడానికి అసిస్టెంటు ఆడిటు అధికారి, జిల్లా ఆడిటు అధికారి, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరులకు అధికార మివ్వడమయినది.

ఆడిటు ముగిసేనాటికి యింకా పరిష్కారం కావలసిన అనేక ఆడిటు అభ్యంతరాలు ఆడిటు నివేదికలో వుంటాయి.

2003-04 సంవత్సరంలో (2004 - 05 లో నిర్వహించినవి) ఆడిటు ముగిసేనాటికి, రూ. 17499.64 కోట్ల మొత్తానికి సంబంధించి హాజరు కావలసిన ఆడిటు అభ్యంతరాలు యింకా 702284 పెండింగులో వున్నాయి.

సంబంధిత ఆడిటులో చేర్చడానికి ఆడిటు పేరాలను ఎంపిక చేయడమయింది. స్థానిక సంస్థల లోని ఆర్థిక పరిపాలనా స్వరుపాన్ని సమీక్ష నివేదిక తెలియ జేస్తుంది. వివరాల నిమిత్తం సంస్థ వారీ ఆడిటు నివేదికలను పరిశీలించ వలసి ఉంటుంది.

# పార్టు-ఎ

## పార్టు - ఎ

## 2003-04 సంవత్సరాలకు పంచాయితీ రాజ్ సంస్థల అకౌంట్లపై క్రోడీకరించిన ఆడిటు మరియు సమీక్షా నివేదిక

### ఉపోద్ఘాతము

1.1 రాష్ట్ర ఆడిటు చట్టం క్రింద, డైరెక్టరును, సదరు చట్టంలో నిర్ధిష్ట పరచిన అనుసూచిలో పేర్కొన్న స్థానిక సంస్థలు, తదితర సంస్థల నిధుల ఆడిటుకు యిన్‌చార్జీగా చేయడమయింది.

1.2 ప్రతి జిల్లాలోను రాష్ట్ర ఆడిటు శాఖ కార్యాలయములు జిల్లా ఆడిటు అధికారి నేతృత్వం క్రింద పనిచేస్తాయి.

1.3 రాష్ట్ర ఆడిటు శాఖ స్థానిక సంస్థల అకౌంట్లను తనిఖీచేసి, అభ్యంతరాలను పొందుపరచిన నివేదికను ఆ సంస్థకు కు సంబంధించిన ముఖ్య కార్య నిర్వహణాధికారులకు, అభ్యంతరాలు సవరించుటకై తగు చర్య నిమిత్తము పంపబడును.

1.4 1989, రాష్ట్ర ఆడిటు చట్టం క్రింద, డైరెక్టరు, శాసనానికి విరుద్దంగా చేసిన ప్రతి ఖర్చు అంశాన్ని అనుమతించకుండా ఉండే అధికారాన్ని, అట్టి వ్యయాన్ని చేసిన వ్యక్తి పై లేదా చేయడానికి అధికారం యిచ్చిన వ్యక్తి పై సదరు మొత్తాన్ని సర్‌చార్జ్ చేసే అధికారాన్ని కలిగి ఉంటారు. అట్టి వ్యక్తి నిర్లక్ష్యం లేదా దుర్వర్తన వల్ల ఏదేని లోటు, నష్టం లేదా లాభదాయకత లేని పైకానికి సంబంధించి బాధ్యులైన ఎవరేని వ్యక్తి పై, ఏదేని మొత్తానికి లెక్క చూపదగ ఉండి, అట్టి మొత్తాన్ని ఆ వ్యక్తి లెక్కలోకి తీసుకోకుండా ఉన్నందుకు సదరు వ్యక్తి పై డైరెక్టరు చార్జి చేయవచ్చును. అట్టి ప్రతి సందర్భంలోను, సదరు వ్యక్తి నుండి రావలసిన మొత్తాన్ని ఆయన ధృవీకరించాలి.

### ఆడిట్ల పరిధి

2.1 పంచాయితీ రాజ్ సంస్థలు, అనగా, జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు మరియు గ్రామ పంచాయితీలకు సంబంధించిన క్రింది అంశాలను రాష్ట్ర ఆడిటు శాఖ తన పోష్టు ఆడిట్‌లో చట్ట రీత్యా కలిగిన అధికారంతో పరిశీలించి, ప్రభుత్వ సమగ్ర పాలనలో ముఖ్యపాత్రను పోషిస్తోంది.

పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా వసూలు చేయబడిన పన్నులు, ఫీజులు, మొదలైనవానికి సంబంధించిన అన్ని వివరములు, దానికి సంబంధించిన పద్దు పుస్తకమునందు సక్రమముగా నమోదు చేయుట,

ట్రెజరీ లేదా బ్యాంకు నందుగల నిధులను నియత కాలికంగా తనిఖీ చేయడంపై తగినంత శ్రద్ధ చూపుతున్నారా,

ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించి ఆ అంశంక్రింద సంబంధిత పంచాయితీ రాజ్ సంస్థకు బడ్జటునందు కేటాయింపు ఉన్నదా లేదా, మరియు ఆ ఖర్చు చేయుటకుగాను సంబంధిత అధికారి నుండి ప్రభుత్వ ఉత్తర్వులు/ఆదేశాల మేరకు సమగ్ర అనుమతి ఉన్నదీ లేనిదీ,

సంబంధిత చట్టములు మరియు దానికి అనుబంధమైన నిబంధనలకనుగుణంగా నిధులను దానికి సంబంధించిన కార్యక్రమముల కొరకై ఖర్చు చేయడం గురించి.

ఖర్చు చేసిన విధానం ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణముగ ఉన్నదీ/ చెల్లింపులను సరియగు పద్దు క్రింద విభజించి సంబంధిత పంచాయితీ రాజ్ సంస్థల పద్దు పుస్తకములందు నమోదు చేసి సక్రమంగ చెల్లిస్తున్నదీ

ఖర్చు చేసిన సొమ్ముకు సంబంధించిన వోచర్లు నిర్వహించడం.

పలు విధాలుగ సమకూరే గ్రాంటులను సక్రమంగ నమోదు చేసికొని, వాటిని సంబంధిత కార్య కలాపాలకై వినియోగించడం.

2.2 రాష్ట్ర ఆడిటు శాఖ ఖర్చు చేసిన మొత్తాన్ని ప్రొప్రయిటి ఆడిటు కూడా నిర్వహిస్తుంది.

2.3 ప్రస్తుత సంవత్సరములో, స్టేటు ఆడిటు శాఖ, "జవహర్ గ్రామీణ సమృద్ధి రోజ్ గార్ యోజన/ సంపూర్ణ గ్రామీణ రోజ్ గార్ యోజన" స్కీముల అకౌంట్ల ఆడిటును కూడ నిర్వహించినది.

<u>ప్రస్తుత సంవత్సరములో పంచాయితీ రాజ్ సంస్థలు అందుకొన్న గ్రాంట్లు</u>

3.1 రాష్ట్ర ప్రభుత్వము నుండి మరియు కేంద్ర ప్రభుత్వము నుండి అప్పగించబడిన ప్రణాళికలను అమలుపరచుటకు మరియు వారి పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం పంచాయితీ రాజ్ సంస్థలకు నిధులు మంజూరు అవుతాయి.

3.2 2003-04 కు సంబంధించి పంచాయితీ రాజ్ సంస్థల ఆదాయ వ్యయములందు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన గ్రాంటులు కూడ కలిసి వుంటాయి. పంచాయితీ రాజ్ సంస్థలకు పలు విధాలుగ అందిన గ్రాంటుల వివరాలు పట్టికల నెం:5 నుంచి 7 వరకు వివరించబడినది.

**<u>ప్రస్తుత ఆడిటు స్థితి</u>**

4.1 ఈ సంవత్సరములో పంచాయితీ రాజ్ సంస్థల ఆడిటు 2003-04 సంవత్సరము వరకు క్రింద వివరించినట్లుగా నిర్వహించబడినది.

| పంచాయితీ రాజ్ సంస్థలు | | ఆడిటు నిర్వహించిన సంవత్సరములు |
|---|---|---|
| 1. జిల్లా పరిషత్తులు | : | 22 |
| 2. మండల పరిషత్తులు | : | 1100 |
| 3. గ్రామ పంచాయితీలు | : | 21878. |

.4.2. రాష్ట్ర ఆడిటు శాఖ రూ. 399068.01 లక్షల ఆదాయము మరియు రూ.400583.76 లక్షల వ్యయమునకు సంబంధించి ఆడిటు నిర్వహించినది. సంస్థల వారీగ వాటికి సంబంధించిన ఆదాయ వ్యయములు పట్టికల నెం: 2 నుండి 4 వరకు వివరించబడినవి.

## ఆడిటు అభ్యంతరములు

5.1 రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లో నిర్దేశించిన విధానాల ప్రకారం 2003-04 సంవత్సరమునకు సంబంధించి పంచాయితీ రాజ్ సంస్థల ఆడిటు నిర్వహించి గుర్తించిన పలు "ఆడిటు అభ్యంతరములను" ఆ సంస్థలకు సంబంధించిన నివేదికలో పొందుపరచి తగు చర్య నిమిత్తమై ఆయా సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారులకు పంపబడినవి.

5.2. ప్రస్తుత సంవత్సరపు పంచాయితీ రాజ్ సంస్థల ఆడిటు నందు రూ.52569.32 లక్షల మొత్తంతో ప్రమేయం గల 190466 ఆడిటు అభ్యంతరాలను లేవనెత్తడము జరిగినది.

5.3. సంస్థల వారీగా లేవనెత్తిన ఆడిటు ఆక్షేపణలు వానితో ప్రమేయం వున్న సొమ్ము వివరాలు తెలిపే క్రోడీకరించిన ఏకీకృత పట్టిక నెం: 9 గా జతపరచబడినది.

5.4 **ఆడిటు అభ్యంతరముల వర్గీకరణ:**

పలు ఆడిటు అభ్యంతరములను క్రింద వివరించిన 18 కేటగిరీలుగా విభజించడమైనది.

అకౌంటు అంకెలలో తేడాలు
కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం
నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు
రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం
నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం
ఇయర్ మార్కు చేయబడిన నిధులనువినియోగించక పోవడం
బకాయిలను వసూలు చేయకపోవడం
అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు
నియమావళిని ఆధిక్రమించడం
వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం
రికార్డులను సమర్పించకపోవడం
నిధుల దుర్వినియోగం
అధికంగ చెల్లింపులు
వృధా ఖర్చులు
లెక్క చెప్పని నగదు/స్టోర్సు ల సందర్భాలు
వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు
సర్ ఛార్జి ధృవపత్రములు- వసూళ్ళ పెండింగు
ఇతరములు

5.5 ఆడిటు నివేదికలలో ఆక్షేపించిన పలు అభ్యంతరాలను క్రోడీకరించి కేటగిరీ వారీగా ఆడిటు ఆక్షేపణలను పట్టికలు నెం: 9(1) నుండి 9(18) వరకు ఈ నివేదికకు జత పర్చబడినవి.

5.6. ఆడిటు ముగించేనాటికి పలు అభ్యంతరాలు పరిష్కరింప బడకుండా నిలిచి వున్నాయి. ఆ విధంగా నిలిచిపోయిన సంస్థల వారీగా అభ్యంతరాల వివరాలు పట్టిక నెం: 10 గా జత చేయడమైనది.

5.7 ఈ ఏడాదికి సంబంధించి కొన్ని ఎంపిక చేసిన ఆడిటు ఆక్షేపణలు దిగున పేర్కొనడమైనది.

## 1. అకౌంటు అంకెలలో తేడా

6.1 ఆడిటు చేసినపుడు ఆకౌంటు అంకెలలో తేడాలను గుర్తించడం జరిగినది.ఉదా: ఒక ప్రత్యేక అకౌంటు కు సంబంధించి ప్రారంభ నిల్వ, ఆ ప్రత్యేక అకౌంటు కు సంబంధించిన గత సంవత్సరపు ముగింపు నిల్వతో సరిపోవకపోవడం, నగదు పుస్తకములోని గత సంవత్సరపు ముగింపు నిల్వను ప్రస్తుత సంవత్సరపు ప్రారంభపు నిల్వగా చూపకపోవడం, ట్రెజరీ నిల్వలు నగదు పుస్తకపు నిల్వలతో సరిపోవకపోవడం, లేదా సబ్సిడియరీ రిజిష్టరుల లోని నిల్వలు వార్షిక లెక్కలతో సరిపోవకపోవడం. ఈ విధంగా వార్షిక లెక్కలలోని వివిధ పద్దుల అంకెలు, సబ్సిడియరీ రిజిష్టర్లు, నగదు పుస్తకపు అంకెలు సరిపోకపోవుటకు కారణము సంబంధిత నమోదులు చేయక పోవుట లేదా సక్రమముగా నమోదు చేయక పోవడం. సరిపోల్చినపుడు ఈ వ్యత్యాసములకు కారణాలు గుర్తింపలేకపోవడం, రీ కన్సిలియేషను పట్టికలో వివరింపలేక పోవడం, మొదలైనవి. ట్రెజరీ నిల్వలకు, నగదు పుస్తకము నిల్వలకు మధ్య వ్యత్యాసాలను సరిపోల్చుకొని ప్రతి నెలా అకౌంట్లు తనిఖీ చేసుకొని అకౌంట్ల నిర్వహణ సరిగా వున్నదీ లేనిదీ గమనించకపోవడం కూడ ఆడిటు లో ద్యోతకమైనది. కొన్ని సమయాల్లో ట్రెజరీ నిల్వలకు, నగదు పుస్తకము నిల్వలకు మధ్య వ్యత్యాసాలను రీ కన్సీలియేషను చేయక పోవడం చాలా పెద్ద ఆర్థిక లోపాలకు మరియు ప్రజా నిధుల దుర్వినియోగానికి దారి తీస్తుంది. ప్రతి నెలా ట్రెజరీ పాసు పుస్తకము తో రీ కన్సీలియేషను చేసికొని అకౌంట్లను సక్రమముగ నిర్వహించేలా స్థానిక అధికారులను ఆదేశించవలసినది. పైన గమనించిన విషయములు సంబంధిత నివేదికలందు ఆక్షేపించ బడినవి.

6.2. అకౌంట్ల లోని అంకెలలో తేడాలకు సంబంధించి 2329 ఆడిటు పేరాలను రూ.1509.72 లక్షలు మొత్తాన్ని సరిపోల్చకపోవడం ఏకీకృత పట్టిక నెం: 9(1) గా జతపర్చబడినది.
అట్టి కొన్నింటిని క్రింద వివరించడమైనది.

**6.3.1. వార్షిక లెక్కలలోని ముగింపు నిల్వ మరియు ప్రారంభపు నిల్వల మధ్య వ్యత్యాసము**

(ఎ) **జిల్లా పరిషత్తు- కాకినాడ- తూర్పు గోదావరి జిల్లా**

అకౌంట్స్ ఆఫీసరు, జిల్లా పరిషత్తు, కాకినాడ వారు ధృవీకరించిన వార్షిక లెక్కలను పరిశీలించగా, 2002-03 సంవత్సరమునకు లోను నిధుల ముగింపు నిల్వ రూ.4,15,777/-లు, కానీ, 2003-04 సంవత్సరపు ప్రారంభపు నిల్వ రూ.4,50,000/-లు గా తీసికొనబడినందున, వ్యత్యాసము రూ.34,223/-లకు దారి తీసింది.

| 2002-03 సంవత్సరమునకు లోను నిధుల ముగింపు నిల్వ | 2003-04 సంవత్సరపు లోను నిధుల ప్రారంభపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ.4,15,777/- | రూ.4,50,000/- | రూ.34,223/- |

(007 లోను నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 8)

(బి) **ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్)- గుడివాడ- కృష్ణా జిల్లా.**

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్)- గుడివాడ- కృష్ణా జిల్లా వార్షిక లెక్కల ప్రకారము, 2002-03 సంవత్సరమునకు ముగింపు నిల్వ రూ.13,41,038/-లు, కానీ, 2003-04 సంవత్సరపు ప్రారంభపు నిల్వ రూ.10,57,983/-లు గా తీసికొనబడినందున, నిల్వలలో రూ.2,83,055/-ల వ్యత్యాసము ఉన్నది.

| **2002-03 సంవత్సరమునకు ఇ ఇ (ఆర్.డబ్ల్యు.ఎస్) అకౌంట్ల ముగింపు నిల్వ** | **2003-04 సంవత్సరపు ఇ ఇ (ఆర్.డబ్ల్యు.ఎస్) అకౌంట్ల ప్రారంభపు నిల్వ** | **వ్యత్యాసము** |
|---|---|---|
| రూ.13,41,038/- | రూ. 10,57,983/- | రూ.2,83,055/- |

(ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్) లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 1)

6.3.2 **జిల్లా పరిషత్తులో వార్షిక లెక్కలలోని ముగింపు నిల్వలకు మరియు నగదు పుస్తకము ముగింపు నిల్వలకు మధ్య వ్యత్యాసము - రీ కన్సిలియేషను ఆవశ్యకత.**

(ఎ) **జిల్లా పరిషత్తు- విజయనగరం జిల్లా.**

2003-04 సంవత్సరపు వార్షిక లెక్కల సంగ్రహము ప్రకారము క్రోడీకరించిన ముగింపు నిల్వలు, నగదు పుస్తకము యొక్క క్రోడీకరించిన ముగింపు నిల్వలతో క్రింద చూపిన విధంగా సరిపోవక పోవడం పరిశీలనలో గమనించబడినది.

| **2003-04 సంవత్సరపు వార్షిక లెక్కల సంగ్రహము ప్రకారము క్రోడీకరించిన ముగింపు నిల్వ** | **2003-04 సంవత్సరపు జిల్లా పరిషత్తు నగదు పుస్తకము యొక్క క్రోడీకరించిన ముగింపు నిల్వ** | **వ్యత్యాసము** |
|---|---|---|
| రూ.45,18,18,218/- | రూ. 51,53,89,334/- | రూ.6,35,71,124/- |

అంతే కాకుండా, వార్షిక లెక్కలలో అడ్వాన్సు పద్దు కింద చూపిన ఆదాయ వ్యయములకు, అడ్వాన్సు వసూలు చేయవలసిన రిజిష్టరు ప్రకారము చూపిన ఆదాయ వ్యయములకు మధ్య క్రింద చూపినట్లుగా వ్యత్యాసము గమనింపబడినది.

| వార్షిక లెక్కలు | | అడ్వాన్సులు వసూలు చేయవలసిన రిజిష్టరు | వ్యత్యాసము |
|---|---|---|---|
| అంశము | మొత్తము రూ. | మొత్తము రూ. | మొత్తము రూ. |
| ఆదాయము | 1,63,400/- | 4,41,107/- | 2,77,707/- |
| వ్యయము | 79,520/- | 78,010/- | 1,510/- |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 9)

(బి) ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పి.ఆర్) - విజయ నగరం- విజయ నగరం జిల్లా.

ఆదాయ, వ్యయముల పట్టికల ప్రకారము, క్రోడీకరించిన ముగింపు నిల్వలు, నగదు పుస్తకపు ముగింపు నిల్వలతో క్రింద చూపినట్లుగా సరిపోక పోవడము గమనింపడమైనది.

| ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పి.ఆర్), విజయ నగరం వారి 2003-04 సంవత్సరపు ఆదాయ వ్యయముల పట్టికల సంగ్రహము ప్రకారము, క్రోడీకరించిన ముగింపు నిల్వ (ప్రభుత్వ అకౌంటు) | 2003-04 సంవత్సరపు జిల్లా పరిషత్తు నగదు పుస్తకము యొక్క క్రోడీకరించిన ముగింపు నిల్వ (ప్రభుత్వ అకౌంటు) | వ్యత్యాసము |
|---|---|---|
| రూ.1,46,46,267/- | నిల్ | రూ.1,46,46,267/- |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 9)

6.3.3. **<u>జిల్లా పరిషత్తు- పశ్చిమ గోదావరి జిల్లా</u>**

**<u>వార్షిక లెక్కలలో చూపిన అంకెలకు, మిస్లేనియస్ డిమాండు రిజిష్టరు లోని అంకెలకు మధ్య వ్యత్యాసము.</u>**

ఈ ఏడాది జిల్లా పరిషత్తు యొక్క వార్షిక లెక్కలు మరియు ఎన్ డోడ్ మరియు ఎన్ క్రోచ్ మెంట్ లాండ్లకు సంబంధించిన మిస్లేనియస్ డిమాండు రిజిష్టరు ను పరిశీలించగా, ఈ రిజిష్టరు ప్రకారము డిమాండు, వసూలు, మిగులు విలువలు, వార్షిక లెక్కల అంకెలతో క్రింద చూపిన విధంగా సరిపోక పోవడం గమనించబడినది.

| క్రమ సంఖ్య | వివరణ | డిమాండు రూ. | వసూలు రూ. | మిగులు రూ. |
|---|---|---|---|---|
| 1 | ఎన్ డోడ్ మరియు ఎన్ క్రోచ్ మెంట్ లాండ్ల రిజిష్టరు | 7,47,160/- | 3,24,003/- | 4,23,157/- |
| 2 | వార్షిక లెక్కల ప్రకారము | 7,46,293/- | 3,76,157/- | 3,70,136/- |
| | **వ్యత్యాసము** | **867/-** | **52,154/-** | **53,021/-** |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 7)

6.3.4. <u>జిల్లా పరిషత్తు- పశ్చిమ గోదావరి జిల్లా.</u>

<u>బ్యాంకు పాసు పుస్తకము ముగింపు నిల్వలకు మరియు నగదు పుస్తకము ముగింపు నిల్వలకు మధ్య వ్యత్యాసము - రీ కన్సిలియేషను ఆవశ్యకత.</u>

ఎస్.జి.ఆర్.వై. గ్రాంటులను పరిశీలించిన మీదట క్రింద వివరించిన మండల పరిషత్తులలో నగదు పుస్తకము ముగింపు నిల్వలు బ్యాంకు పాసు పుస్తకము ముగింపు నిల్వలతో సరిపోవక పోవడం గమనింపబడినది.

| క్ర. సం | మండల పరిషత్తు పేరు | 31-03-2004 నాటికి నగదు పుస్తకము ముగింపు నిల్వ | నగదు గా మార్చని చెక్కులు | 31-03-2004 నాటికి పాసు పుస్తకము ముగింపు నిల్వ | 31-03-2004 నాటికి బ్యాంకు పాసు పుస్తకము ప్రకారము సరియైన ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆకివీడు-60%+22.5%+ 40%+జడ్.పి.జి.ఎఫ్ | 502083<br>344728 | 49889<br>51394 | 551972<br>396122 | 833463<br>307410 | 281491<br>(-) 88712 |
| 2 | కొల్లా-/ 4 అకౌంట్లు ఒకే అకౌంటు | 305795 | 477517 | 783312 | 804071 | 20759 |
| 3 | పెనుగొండ-60%+22.5% | 272363 | 256105 | 528468<br><u>129680</u><br>398788 | 398246 | (-) 542 |
| 4 | దేవరపల్లి-60%+22.5% 40%+జడ్.పి.జి.ఎఫ్ | 143341<br>744404 | 889543<br>- | 1032884<br>744404 | 1054627<br>812718 | 21743<br>68314 |
| 5 | జె.ఆర్.గూడెం 60%+22.5% 40%+జడ్.పి.జి.ఎఫ్ | 444297<br>678355 | 72342<br>- | 516639<br>678355 | 426883<br>802013 | (-) 89756<br>123658 |
| 6 | పేరావలి 60%+22.5% | 420038<br>9261 | -<br>- | 420038<br>261 | 829495<br>9236 | 409457<br>(-) 25 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 40%+జడ్.పి. జి.ఎఫ్ | | | | | |
| 7 | నిడమర్రు 60% 22.5% 40%+జడ్.పి. జి.ఎఫ్ | 551150<br>1018<br>495573 | -<br>-<br>- | 551150<br>1018<br>495573 | 364991<br>విలువ కట్టలేదు<br>635573 | (-)<br>186159<br>140000 |
| 8 | జె.ఆర్. గూడెం- 60%+22.5 % 40%+జడ్.పి. జి.ఎఫ్ | 444297<br>678355 | 72342<br>- | 516637<br>678355 | 426883<br>802013 | (-)<br>89756<br>123658 |

6.3.5. **<u>జిల్లా పరిషత్తు- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**
**<u>సంపూర్ణ గ్రామీణ రోజ్ గార్ యోజన- లెక్కల నిర్వహణ- కొన్ని లోపాలు</u>**

2003-04 సంవత్సరమునకు ఏలూరు జిల్లా పరిషత్తు నందలి సంపూర్ణ గ్రామీణ రోజ్ గార్ యోజన క్రింద నిర్వహింపబడిన నగదు పుస్తకము, బ్యాంకు పాసు పుస్తకము మరియు చెక్కు పుస్తకము లను పరిశీలించిన మీదట క్రింది లోపాలు గమనించబడినవి.

1. ఎస్.జి.ఆర్.వై. క్రింద విడిగా నిర్వహిస్తున్న నగదు పుస్తకము లోనికి క్రిందటి సంవత్సరపు ముగింపు నిల్వలను 2003-04 సంవత్సరపు ప్రారంభపు నిల్వలుగా క్రింద చూపినట్లుగా తీసుకు రాబడినవి.

1. విడత-1 నగదు పుస్తకము — రూ.(-) 86,268-26
2. విడత-2 నగదు పుస్తకము — రూ.3,423-93
3. 2% ఎస్.జి.ఆర్.వై నగదు పుస్తకము — రూ.5,11,949-00

కానీ, మొదటి విడత నిధులకు సంబంధించి నిర్వహించిన నగదు పుస్తకము నందు 01-04-2003 నాటికి (-) ప్రారంభ నిల్వలుగా చూపడానికి కారణములు ఆడిటుకు తెలియ జేయ లేదు.

2. నగదు పుస్తకము ముగింపు నిల్వ, బ్యాంకు పాసు పుస్తకము ముగింపు నిల్వలతో సరిపోల్చుకొనబడ లేదు.

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 7)

6.4.1 **<u>నగదు పుస్తకము ముగింపు నిల్వలకు మరియు ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలకు మధ్య వ్యత్యాసము - రీ కన్సిలియేషను ఆవశ్యకత.</u>**

<u>(ఎ)</u> **<u>మండల మరిషత్తులు- హిందూపురం మరియు అమరాపురము- అనంతపురం జిల్లా.</u>**

తేదీ.31-03-2004 నాటికి 2003-04 సంవత్సరపు హిందూ పురము / అమరాపురము మండల పరిషత్తుల సాధారణ నిధులు/ఎలిమెంటరీ విద్యా నిధులకు సంబంధించిన నగదు పుస్తకము ముగింపు నిల్వలు ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలతో క్రింద చూపినట్లుగా సరిపోవడము లేదు.

| మండల పరిషత్తు పేరు | నగదు పుస్తకము ప్రకారము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ప్రకారము ముగింపు నిల్వ | వ్యత్యాసము | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| హిందూ పురము | రూ. 24,606-14 | రూ.. 24,656-14 | రూ.. 450-00 | 5 |
| | రూ.18,28,048-06 | రూ.7,35,250-04 | రూ.10,92,798-02 | 5 |
| అమరాపురము | రూ.14,45,458-64 | రూ. 14,51,875-58 | రూ.6,416-94 | 21 (ఎ) |

(బి) **మండల పరిషత్తు- రాజేంద్ర నగర్- రంగా రెడ్డి జిల్లా.**

పరిశీలనలో తే.31-03-2004 ది నాటికి 2003-04 సంవత్సరపు రాజేంద్రనగర్ మండల పరిషత్తు ఎలిమెంటరీ విద్యా నిధుల నగదు పుస్తకము ముగింపు నిల్వలు ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలు క్రింద చూపిన విధంగా సరిపోవడము లేదు.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ. 37,75,444/- | రూ. 29,87,156/- | రూ. 7,88,288/- |

(సి) **మండల పరిషత్తు- షాబాదు- రంగా రెడ్డి జిల్లా.**

విద్యా నిధుల ముగింపు నిల్వలు పరిశీలించగా, తే.31-03-2004 నాటికి, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలకు, నగదు పుస్తకము ముగింపు నిల్వలకు ఎక్కువ మొత్తంలో తేడాలను క్రింద వివరించిన విధంగా గమనించబడినది.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ 20,51,534/- | రూ 4,25,833/- | రూ. 16,25,701/- |

లేఖ నెం:279/డి.ఎ.ఒ./03 తేది 18-11-03 ద్వారా రంగా రెడ్డి జిల్లా, జిల్లా ఆడిటు అధికారి, పై విషయాన్ని ముఖ్య కార్య నిర్వహణాధికారి దృష్టికి తీసుకొని వచ్చినప్పటికి, 11/98 నుంచి ట్రెజరీ పాసు పుస్తకము సంబంధిత ట్రెజరీ అధికారిచే ధృవీకరింపబడ లేదు. కనుక పై వ్యత్యాసమును రీ కన్సైల్ చేసి, సరిదిద్దుకొనుటకై తగు తక్షణ చర్యలు తీసుకొనవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 1)

6.4.2. **మండల పరిషత్తు- కె.కోట- పశ్చిమ గోదావరి జిల్లా.**

**వ్యత్యాసము- చెక్కు జారీ చేసిన మొత్తానికి , నగదు పుస్తకము లోని నమోదుకు మధ్య వ్యత్యాసము- - రీ కన్సిలియేషను ఆవశ్యకత.**

2003-04 సంవత్సరపు ఎలిమెంటరీ విద్యా నిధులకు సంబంధించి నగదు పుస్తకము నమోదులను చెక్కులు జారీ చేసిన రిజిష్టరు తో పరిశీలించగా, క్రింద చూపిన విధంగా కొన్ని మొత్తాలలో వ్యత్యాసము గమనింపబడినది.

| క్రమ సంఖ్య | చెక్కు నెం. మొత్తము | నగదు పుస్తకము ప్రకారము మొత్తము రూ. | వ్యత్యాసము రూ. |
|---|---|---|---|
| 1 | 6630 / C-662957, తేది 01-08-2003, రూ. 55,301/- | 42,101/- | 13,200/- |
| 2 | 6630 / C-662969 తేది 01-09-2003, రూ. 88,058/- | 86,058/- | 2,000/- |
| 3 | 6630 / C-662987 తేది 01-11-2003, రూ.61,896/- | 44,496/- | 17,400/- |
| 4. | 6630 / C-662997 తేది 01-12-2003, రూ. 2,33,642/- | 2,37,942/- | 300/- |
| 5 | Cheque issued to Secretary, PRECS for రూ.. 16,600/- | - | 16,600/- |
| 6 | 6630 / C-662999 తేది 01-12-2003, రూ..1,25,503/- | 77,203/- | 48,300/- |
| 7 | 7485 / C-748508 తేది 02-01-2004, రూ. 92,585/- | 56,285/- | 36,300/- |
| 8 | 7485 / C-748517 తేది 03-02-2004, రూ. 75,603/- | 53,203/- | 22,400/- |
| 9 | 7485 / C-748427 తేది 03-03-2004, రూ. 67,431/- | 56,206/- | 11,225/- |
| 10 | 6630 / C-662986 తేది : 01-11-2003, రూ. 12,650/- | 12,750/- | 1,00,100/- |

పై లోపాలను సరిపోల్చుకొని, విద్యా నిధులకు నష్టం వాటిల్లిన పక్షంలో, దానిని భర్తీ చేయుటకై చర్య తీసుకొన వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 16)

6.4.3. **<u>మండల పరిషత్తు- అచ్యుతా పురము- విశాఖపట్టణం జిల్లా.</u>**

**<u>నగదు పాసు పుస్తకము, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వల మధ్య వ్యత్యాసము- రీ కన్సిలియేషను ఆవశ్యకత.</u>**

తే.31-03-2004 నాటికి 2003-04 సంవత్సరపు అచ్యుతాపురము మండల పరిషత్తు విద్యా నిధులకు సంబంధించి నగదు పుస్తకము ను పరిశీలించగా, నగదు పుస్తకము ముగింపు నిల్వలు, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలతో క్రింద వివరించినట్లుగా సరిపోవుట లేదు.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ 23,08,313-28 | రు. 27,89,669-13 | రూ. 481355-85 |

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 2(3))

6.5.1 **నగదు పాసు పుస్తకము, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వల మధ్య వ్యత్యాసము- రీ కన్సిలియేషను ఆవశ్యకత.**

(ఎ) **గ్రామ పంచాయితీ- పాకాల- చిత్తూరు జిల్లా.**

తే.31-03-2004 నాటికి 2003-04 సంవత్సరపు గుర్తింపబడిన గ్రామ పంచాయితీ, పాకాల, సాధారణ నిధుల నగదు పుస్తకమును పరిశీలించగా, నగదు పుస్తకము ముగింపు నిల్వలు, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వల తో క్రింద చూపిన విధంగా సరిపోవుట లేదు.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ. 2,43,015/- | రూ. 2,92,055/- | రూ. 49,040/- |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 2)

(బి) **గ్రామ పంచాయితీ- సత్తుపల్లి- ఖమ్మం జిల్లా.**

సాధారణ నిధుల నగదు పుస్తకము, (-) మిగులు నిల్వల తో చూప బడినది. ఈ విధంగా చూపడం చాలా పెద్ద లోపము. ఇది నగదు పుస్తకము ప్రతి నెలా ముగించడం లేదనీ, మిగులు నిల్వల తో వ్యత్యాసాన్ని రీ కన్సైల్ చేయడం లేదన్న విషయం తెలియ జేస్తుంది. నగదు పుస్తకము నిల్వలు మరియు పాసు పుస్తకము నిల్వల మధ్య తేడాలు సరిదిద్దుటకై తగు చర్యలు తేసికొని ఉండ లేదు. మచ్చుకి, సాధారణ నిధుల నగదు పుస్తకము మరియు ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వలు, తే.31-03-2002వి, తే.31-03-2003వి, మరియు తే.31-03-2002వి నాటికి క్రింద చూపబడినవి.

| | నగదు పుస్తకము ప్రకారము | పాసు పుస్తకము ప్రకారము | వ్యత్యాసము |
|---|---|---|---|
| 31-03-2002 నాటికి | 95900-90 | 641108-10 | (-) 545207-20 |
| 31-03-2003 నాటికి | (-) 732002-10 | 126880-10 | (-) 605122-00 |
| 31-03-2004 నాటికి | (-) 799674-10 | 191637-10 | (-) 608037-00 |
| | | మొత్తము | **1758366-20** |

పై వ్యత్యాసాన్ని సరిదిద్దవలసినది.

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 5)

6.5.2 **గ్రామ పంచాయితీ- కరన్ కోటే- రంగా రెడ్డి జిల్లా.**

క్రింద చూపిన చెక్కులు కరన్ కోటే గ్రామ పంచాయితీ సాధారణ నిధుల నుండి జారీ చేసి ఉండగా, వాటిని ట్రెజరీ లో రెండవ విడత ఎస్.జి.ఆర్.వై. పద్దు క్రింద లెక్క వ్రాయ బడినది. ఇది ట్రెజరీ ముగింపు నిల్వల వ్యత్యాసమునకు దారి తీసినది. ఈ లోపాన్ని సరిదిద్దవలసినది.

| క్రమ సంఖ్య | చెక్కు నెం. తేది | మొత్తము రూ. |
|---|---|---|
| 1 | 920325 / 29-09-2003 | 8,545/- |
| 2 | 920326 / 29-09-2003 | 9,415/- |
| 3 | 920327 / 04-10-2003 | 5,000/- |
| 4 | 920328 / 07-10-2003 | 20,000/- |
| 5 | 920329 / 17-10-2003 | 15,000/- |
| 6 | 920330 / 17-10-2003 | 20,000/- |
| 7 | 920331 / 24-10-2003 | 20,000/- |
| 8 | 920332 / 24-10-2003 | 20,000/- |
| | **మొత్తము** | **1,17,960/-** |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 16)

## 2. కేటాయించిన గ్రాంట్ల కంటె అధికంగ వినియోగించడం

7.1 జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు, గ్రామ పంచాయితీలు ప్రభుత్వము నుంచి కొన్ని నిర్దిష్ట ప్రయోజనాల కొర్కై నియమిత కాలంలో ఖర్చు చేయుటకు గాను గ్రాంటు-ఇన్-ఎయిడ్ లను అందు కొంటున్నాయి. ఈ సంస్థలు ఆ విధంగా అందుకొన్న నిధులను ఖర్చు చేసిన మొత్తానికి వినియోగ ధృవ పత్రాలను సమర్పించెదరు.

7.2. ఆడిటు అనుక్రమంలో కొన్ని పంచాయితీ రాజ్ సంస్థలు బడ్జెటు లో కేటాయించిన దానిని మించి గ్రాంటు ఖర్చు చేయడం మరియు తీసుకొన్న గ్రాంటు కంటె అధికంగా ఖర్చు చేయడం ఆడిటు దృష్టికి రాబడినది. ఈ విధంగా అధికంగా ఖర్చు చేసిన సొమ్ము మరొక గ్రాంటుకు సంబంధించి వినియోగించకుండా వదలివేసిన మొత్తాన్నుంచి తీసి ఖర్చు చేయడానికి దారితీస్తుంది. ఈ విధమైన ఆర్థిక పరమైన క్రమశిక్షణారాహిత్యాన్ని తక్షణం ఆపడానికై తగు చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. వీలైనంతవరకు కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన మొత్తాన్ని దానికి కారణాలు వివరిస్తూ గ్రాంటు మంజూరుచేయు అధికారికి సమర్పించి అధికంగా వినియోగించిన మొత్తాన్ని తిరిగి మంజూరు చేయించుకోవడం తప్పనిసరి.

7.3. పై తెల్పిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన గ్రాంటుల వివరాలు పట్టిక నెం: 9(2) లో క్రోడీకరించి నివేదికతో జతపరచడమైనది. దీన్నుంచి సంబంధిత నివేదికలలోని 2347 పేరాలలో వివరించిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె రూ.442.64 లక్షల మొత్తాన్ని అధికంగా వ్యయం చేసినట్లుగా నివేదికలందు అభ్యంతర పరచిన విషయము గమనించగలము.

7.4. సంబంధిత ఆడిటు నివేదికలలో ఆక్షేపించిన పై తెల్పిన కొన్ని అవకతవకలను క్రింద వివరించడమైనది.

7.5.1 .జిల్లా పరిషత్తు- విశాఖ పట్టణం జిల్లా.

నిధులను అధికంగా వినియోగించడం- ఆమోదపు ఆవశ్యకత.

2003-04 సంవత్సరపు జిల్లా పరిషత్తుల సాధారణ నిధుల ఆడిటు నందు కొన్ని విషయాలలో విడుదలైన గ్రాంటును మించి అధికంగా ఖర్చు చేయడం గమనించబడినది. ఈ విధంగా చేయడం, నిధులను కేటాయించిన దానికంటె అధికంగా వినియోగించడం అవుతుంది. వివరములు క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | గ్రాంటు పేరు | విడుదలైన గ్రాంటు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా వినియోగించినది రూ. |
|---|---|---|---|---|
| 1 | జిల్లా పరిషత్తుకు సీనరేజి గ్రాంటు | 50,68,200/- | 74,38,787/- | 23,70,587/- |
| 2 | జిల్లా పరిషత్తు అనధికార సభ్యులకు ఆనరేరియం మరియు రవాణా భత్యము | 0.00 | 8,25,948/- | 8,25,948/- |
| 3 | జిల్లా పరిషత్తుకు రవాణా భత్యము | 50,700/- | 1,59,501/- | 1,08,801/- |
| 4 | పింఛను | 2,60,49,541/- | 2,63,42,248/- | 2,92,707/- |
| | | | మొత్తము | **35,98,043/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 2(4))

7.5.2 **జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.**

**బడ్జెటు- బడ్జెటులో కేటాయించిన దాన్ని మించి అధికంగా ఖర్చు చేయడం.**

2003-04 సంవత్సరపు ప్రభుత్వ ఆమోదము పొందిన సవరించిన బడ్జెటు లోని కేటాయింపునకు మించి అధిక మొత్తాలలో క్రింద పేర్కొన్న సందర్భాలలో ఖర్చు చేయడం జరిగినది.

| క్రమ సంఖ్య. | ఖర్చు చేసిన అంశము | 2003-04 సవరించిన బడ్జెటు ప్రకారము కేటాయింపు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా ఖర్చు చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | టెలిఫోన్లు/టెలిగ్రాఫ్ లు | 3,50,000/- | 3,53,961/- | 3,961/- |
| 2 | తపాలా | 1,20,000/- | 1,39,595/- | 19,595/- |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | కార్యాలయపు ఖర్చులు | 3,00,000/- | 3,00,772/- | 772/- |
| 4 | కంప్యూటర్లు మరియు జెరాక్సు | 1,50,000/- | 3,31,635/- | 1,81,635/- |
| 5 | ప్రొవిన్షియలైజేషన్ కాని పోష్టులు | 0.00 | 11,85,061/- | 11,85,061/- |
| | | | **మొత్తము** | **13,91,024/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 2)

7.5.3. **జిల్లా పరిషత్తు- ఏలూరు- పశ్చిమ గోదావరి జిల్లా.**

**బడ్జెటు- బడ్జెటులో కేటాయించిన దాన్ని మించి అధికంగా ఖర్చు చేయడం.**

2003-04 సంవత్సరపు పశ్చిమ గోదావరి జిల్లా బడ్జెటును ప్రభుత్వము ఆమోదించినది. క్రింద వివరించిన అంశాలలో బడ్జెటు కేటాయింపును మించి అధికంగా ఖర్చు చేయడం జరిగినది. ఈ అధికంగా చేసిన వ్యయానికి ప్రభుత్వ ఆమోదము పొందడము అవసరము.

| క్రమ సంఖ్య | ఖర్చు చేసిన ఖాతా పద్దు | 2003-04 బడ్జెటు కేటాయింపు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా చేసిన ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| 1 | జిల్లా పరిషత్తు ప్రస్తుతపు ఆస్తులను పెంచుకోవడం, నిర్వహించడం మరియు రెస్టోర్ చేయడం | 1,20,00,000/- | 2,40,98,920/- | 1,20,98,920/- |
| 2 | త్రాగు నీటి పనులకై ఇఇలకు కేటాయింపు | 95,00,000/- | 1,02,97,155/- | 7,97,155/- |
| 3 | జిల్లా పరిషత్తు ఆస్తులకు ఆస్తి పన్ను | 5,00,000/- | 6,93,612/- | 1,93,612/- |
| 4 | జిల్లా పరిషత్తు సాధారణ నిధుల నుండి ఉద్యోగుల రవాణా భత్యము ఖర్చు | 1,30,000/- | 1,32,842/- | 2,842/- |
| 5 | అభివృద్ధి ప్రోగ్రాములపై ఫోటో గ్రాపు ఛార్జీలు | 20,000/- | 20,395/- | 395/- |
| 6 | సి.ఇ.ఒ. క్యాంపు అటెండరుకు న్యూ దవల్స్ ఖరీదు | 0.00 | 925/- | 925/- |

| | | | | |
|---|---|---|---|---|
| 7 | ఎ.సి మిషను మరమ్మత్తు ఛార్జీలు | 0.00 | 2,905/- | 2,905/- |
| 8 | జెరాక్సు మిషను, డూప్లికేటింగు మిషను మరియు టైపు రైటరు ఛార్జీలు | 0.00 | 11,390/- | 11,390/- |
| 9 | గ్రామ పంచాయితీ నుండి జిల్లా పరిషత్తు ఉద్యోగులకు జీతపు బకాయిలు | 0.00 | 63,489/- | 63,489/- |
| 10 | జి.ఐ.ఎ. నుండి జిల్లా పరిషత్తుకు రూ. 2750/-ల ఆనరోరియం | 0.00 | 33,000/- | 33,000/- |
| 11 | జిల్లా పరిషత్తుకు రవాణా భత్యము | 0.00 | 1,54,490/- | 1,54,490/- |
| 12 | మునుపటి సంవత్సరము ఎస్.సి ప్రాంతంలో, 15% ఎస్.సి. ఇయర్ మార్కు నిధుల పనులు | 0.00 | 10,00,000/- | 10,00,000/- |
| | | | మొత్తము | **1,43,59,123/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికనందలి పేరా నెం: 4(ఎ) మరియు (బి))

7.6.1. **మండల పరిషత్తు- రోలుగుంట- విశాఖపట్టణం జిల్లా.**

**బడ్జెటు- బడ్జెటులో కేటాయించిన దాన్ని మించి అధికంగా ఖర్చు చేయడం.**

క్రింద వివరించిన అంశాలలో బడ్జెటు కేటాయింపును మించి అధికంగా ఖర్చు చేయడం జరిగినది.

| క్రమ సంఖ్య | ఖాతా పద్దు | బడ్జెటు కేటాయింపు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా చేసిన ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| 1 | ఉద్యోగుల రవాణా భత్యము | 2,500/- | 24,900/- | 22,400/- |
| 2 | కంటింజెన్సీలు | 10,000/- | 12,650/- | 2,650/- |
| 3 | తపాల | 1,500/- | 5,400/- | 3,900/- |
| 4 | స్టేషనరీ | 1,500/- | 9,915/- | 8,415/- |
| 5 | సభ్యులకు టి.ఎ మరియు డి.ఎ. | 2,326/- | 2,850/- | 524/- |
| 6 | ఎం.పి.పి. కు టి.ఎ. | 1,500/- | 7,500/- | 6,000/- |
| 7 | ఎం.పి.పి. కు ఆనరోరియం | 3,000/- | 12,000/- | 9,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | పింఛనులు | 37,728/- | 44,128/- | 6,400/- |
| | | | మొత్తము | **59,289/-** |

ఈ విషయంలో సంబంధిత అధికారుల నుంచి మంజూరు ఉత్తర్వులు పొందడానికై తగు చర్య తీసుకొని యుండ లేదు.

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 5)

7.6.2 **<u>మండల పరిషత్తు- కొయ్యల గూడెం- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**

**<u>గ్రాంటు అధికంగా వినియోగించడం- బడ్జెటు- బడ్జెటు కేటయింపు ను మించి ఖర్చు చేయడం.</u>**

క్రింద వివరించిన అంశాలలో బడ్జెటు కేటాయింపును మించి అధికంగా ఖర్చు చేయడం జరిగినది.

| క్రమ సంఖ్య | ఖాతా పద్దు | బడ్జెటు కేటాయింపు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా చేసిన ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| | | ***సాధారణ నిధులు*** | | |
| 1 | ఉద్యోగుల జీతాలు | - | 2,250/- | 2,250/- |
| 2 | టైపింగు ఛార్జీలు | 10,500/- | 18,000/- | 7,500/- |
| 3 | కరెంటు ఛార్జీలు | 20,000/- | 23,450/- | 3,450/- |
| 4 | జీపు మరమ్మత్తులు | 5,000/- | 6,957/- | 1,957/- |
| 5 | ఆయిల్ బిల్లులు | 10,000/- | 46,854/- | 36,854/- |
| 6 | టెలిఫోను, తపాల | 43,262/- | 51,083/- | 7,821/- |
| 7 | కారు అద్దెలు | 0.00 | 9,300/- | 9,300/- |
| 8. | ఎన్.ఎం.ఆర్ మరియు డ్రైవరు జీతము | 0.00 | 5,586/- | 5,586/- |
| 9 | కంటింజెన్సీలు | 10,000/- | 19,609/- | 9,609/- |
| 10 | సభ్యులకు టి.ఎ | 0.00 | 4,750/- | 4,750/- |
| 11 | యూనిఫారం లు | 0.00 | 7,000/- | 7,000/- |
| 12 | ఇతర ఛార్జీలు | 0.00 | 21,050/- | 21,050/- |
| | | ***ఎలిమెంటరీ విద్యా నిధులు*** | | |
| 1 | కంటింజెంటు ఖర్చులు | 40,000/- | 64,230/- | 24,230/- |

| స్త్రీ శిశు సంక్షేమ నిధులు | | | | |
|---|---|---|---|---|
| 1 | సాధికార సదసు | 0.00 | 7,500/- | 7,500/- |
| | | | మొత్తము | 1,48,857/- |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 5(బి))

7.7.1. గ్రామ పంచాయితీ- గంభీర్రావు పేట.- కరీం నగర్ జిల్లా.

బడ్జెటు- బడ్జెటు కేటాయింపు ను మించి మరియు అధికంగా ఖర్చు చేయడం- డివిజినల్ పంచాయితీ అధికారి ఆమోదపు ఆవశ్యకత.

క్రింది ఖాతా పద్దులలో బడ్జెటు కేటాయింపును మించి అధికంగా ఖర్చు చేయడం జరిగినది.

| క్రమ సంఖ్య | ఖాతా పద్దు | బడ్జెటు కేటాయింపు రూ. | ఖర్చు చేసిన మొత్తము రూ. | అధికంగా చేసిన ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| 1 | వీధి దీపాల నిర్వహణ | 72,000/- | 81,014/- | 9,014/- |
| 2 | నీటి సరఫరా ఉద్యోగుల జీతాలు | 58,500/- | 1,05,756/- | 47,256/- |
| 3 | నీటి సరఫరా ఉద్యోగుల జీతాలు | 0.00 | 78,882/- | 78,882/- |
| | | | మొత్తము | 1,35,152/- |

(ఆడిటు నివేదికనందలి పేరా నెం: 2(1))

## 3. నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు

8.1. రాష్ట్ర ప్రభుత్వం/ కేంద్ర ప్రభుత్వం గ్రాంటుల రూపంలో లేదా రుసుము లో తగినంత వాటా రూపంలో లేదా రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను /రుసుము రూపంలో పంచాయితీ రాజ్ సంస్థలకు నిధులు సమకూరుస్తున్నాయి. ఈ సంస్థలు చేపట్టిన కొన్ని కార్యకలాపాల కారణంగా కొంత ఆదాయాన్ని సముపార్జిస్తాయి. గ్రామ పంచాయితీల విషయంలో కొన్ని విధాల పన్నులు వేసే అధికారాన్ని కలిగి ఉన్నాయి. ఉదా: ఇంటి పన్ను, కొన్ని ప్రయోజనాలకై వ్యవసాయ భూమిపై పన్ను, వారి అధీనంలో ఉన్న పోరంబోకు మరియు కమ్యూనిటీ స్థలాల లీజుపై ఫీజులు మొదలైనవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంటు లతో పాటుగా పై విధంగా పన్నుల రూపంలో లభించే ఆదాయము గ్రామ పంచాయితీలకు గల ఒక ముఖ్యమైన ఆదాయ వనరులలో ఒకటి. అదనంగా స్థానిక సంస్థల ద్వారా వచ్చిన ఆదాయం తత్సంబంధ సాధారణ నిధులకు జమ చేసి వాటిని సంబంధిత చట్టం/నిర్దేశాలకనుగుణంగా కేటాయించిన ప్రయోజనాలకొర్కై వ్యయం చేయవలసి వుంది. కాని, కొన్ని ప్రయోజనాలకొర్కై ఉద్దేశించిన నిర్దిష్ట గ్రాంటును ఆ ప్రయోజనాల కొరకు మాత్రమే వ్యయం చేయవలసి వుంది.

8.2 ప్రభుత్వం /పంచాయితీ రాజ్ కమీషనరు నుండి నిర్దిష్టమైన అనుమతి లేకుండ కేటాయించిన ప్రయోజనాల కొరకు కాకుండా వేరొక ప్రయోజనాలకై గ్రాంటును వినియోగించడానికి అనుమతింపబడదు, మరియు ఇది నిధుల మళ్ళింపుకు దారి తీస్తుంది. నిర్దేశిత గ్రాంటుల విషయంలో విడుదల చేసిన గ్రాంటు మొత్తాన్ని ఉద్దేశించిన ప్రయోజనాల కొరకు మాత్రమే వినియోగించవలసి వుంటుంది. ఆ గ్రాంటు మంజూరు చేసిన అధికారి అనుమతి లేకుండా నిధులు మళ్ళింపు చేయరాదు. కానీ, పై విధంగా ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి ఉద్దేశించిన

గ్రాంట్లు/నిధుల మళ్ళింపు ఆడిటు నందు గుర్తింపబడినది. కొన్ని సందర్భాలలో కొన్ని గ్రాంట్లు పద్దు నుంచి ఆ ఏడాదిలో గ్రాంటు మంజూరు కాక మునుపే నిధులను మళ్ళించి తద్వారా సొమ్ము ఖర్చు చేస్తారు. అటువంటి వాటిని "కేటాయించిన గ్రాంట్ల కంటె అధికంగా వినియోగించడం" అనే అంశం క్రింద ఆక్షేపించడమైనది. పైన గమనించిన సందర్భాలన్నీ పట్టిక నెం: 9(3) లో క్రోడీకరించి నివేదిక తో జత పర్చడమైనది.

**<u>జిల్లా పరిషత్తులు.</u>**

8.2. ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని 198 వ సెక్షను క్రింద 3 వ సబ్ సెక్షను కలిపి ప్ర.ఉ.నెం: 446 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (ప్రొసీడింగ్సు.3) తేది.29-10-98 ప్రకారము, జిల్లా పరిషత్తు నిధులను, దాని దాని అధికారుల, ఇతర సిబ్బంది జీతభత్యముల చెల్లింపు నిమిత్తము, జిల్లా పరిషత్తు మరియు స్టాండింగు కమిటీ ప్రత్యేక ఆహ్వానితుల, సభ్యుల అలవెన్సులకు, జిల్లా పరిషత్తు ఛైర్మను మరియు వైస్ ఛైర్మను ల రవాణా భత్యమునకు, పంచాయితీ రాజ్ చట్టం 1994 ప్రయోజనాల పరిరక్షణార్థము ప్రభుత్వము ఆదేశించిన ఖర్చులు మరియు అటువంటి ప్రయోజనాలకై అవసరమైన మరే ఇతర ఖర్చులకు వినియోగించ వలసి ఉంది.

ప్ర.ఉ.నెం: 450 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (ప్రొసీడింగ్సు.4) తేది.09-04-2001 లోని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్తు సాధారణ నిధులను ఇయర్ మార్క్ చేసి క్రింద చూపిన విధంగా ఖర్చు చేయవలసి ఉంది.

| క్రమ సంఖ్య | అంశము పేరు | శాతము |
|---|---|---|
| 1 | చిన్న తరహా నీటిపారుదల వనరులతో పాటు ఉన్న ఆస్తులను, పెంచడం, నిర్వహించడం మరియు రెస్టోర్ చేయడం కొరకు. | 10% |
| 2 | సంక్షేమం కొరకు | |
| | (ఎ) షెడ్యూల్డ్ కులము | 15% |
| | (బి)షెడ్యూల్డ్ తెగలు | 6% |
| | (సి) స్త్రీ, శిశు సంక్షేమం మరియు అభివృద్ధి | 15% |
| 3 | త్రాగు నీటి కొరకు | 34% |
| 4 | కార్యాలయ నిర్వహణ, కార్యాలయ సరంజామా మరియు పాలనా ఖర్చులు | 16% |
| 5 | ప్రజా సంక్షేమం కొరకు అనుకోకుండా చేయవలసిన ఖర్చులు, ఆటలకు, పండుగలు, సాంస్కృతిక కార్య క్రమాలు మొదలైన వాని | 4% |

| | | |
|---|---|---|
| | కొరకు విరాళములు. | |

పై కేటగిరీలకు కాకుండా, నిర్దేశించిన పరిధిని మించి ఖర్చు చేయవలసి ఉన్నపుడు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందవలెనని కూడా ఆదేశించబడినది.

ఐనప్పటికి, ప్ర.ఆ. నెం: 1473 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (ప్రొసీడింగ్సు.4) తేది.20-09-2001 లోని ప్రభుత్వ ఆదేశాల ప్రకారము, జిల్లా పరిషత్తుల ముఖ్య కార్య నిర్వహణాధికారులు, మండల పరిషత్తుల మండల అభివృద్ధి అధికారుల అందుబాటులో ఉన్న సాధారణ నిధుల మొత్తాన్ని ఇయర్ మార్క్ చేయకుండా, రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాల్లో పని కల్పించడానికై పనికి ఆహార పథకము కొరకు ఖర్చు చేయవచ్చును.

పంచాయితీ రాజ్ నియమాలలోని 35 వ నియమం క్రింద , ప్ర.ఉ. నెం: 764 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, రిలీఫ్ శాఖ (మండల్స్) తేది.05-11-1994 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము కొన్ని నిర్దిష్ట నిధులు మరియు గ్రాంట్లు ప్రభుత్వ అనుమతి లేకుండా తాత్కాలికంగా కూడా మళ్ళింప రాదు.

పలు జిల్లాల జిల్లా పరిషత్తు అకౌంట్ల ఆడిటు నివేదికలందు నిధులు/గ్రాంట్ల మళ్ళింపు పై లేవనెత్తిన కొన్ని అభ్యంతరములు క్రింద ఉదహరింపబడినవి.

8.3.1. <u>**జిల్లా పరిషత్తు- కరీం నగర్ జిల్లా.**</u>

<u>**సాధారణ నిధుల నుంచి కంటిన్ జెన్సీలకు మళ్ళింపు, ఉదా, అనధికారులకు రవాణా భత్యము, కరువు భత్యము మొదలైనవి.- రూ.11,11,390/-లు.**</u>

సాధారణ నిధుల నుంచి అనధికారులకు రవాణా భత్యము, కరువు భత్యము క్రింద రూ.11,11,390/-లు ఖర్చు చేసినారు.దీనికి సంబంధించిన అధికారి నుంచి ఆమోదము లేదా అనుమతి పొందియుండ లేదు.

(సాధారణ నిధుల లెక్కల ఆడిటు నివేదికనందలి పేరా నెం: 6)

8.3.2. <u>**జిల్లా పరిషత్తు- కర్నూలు జిల్లా.**</u>

<u>**జిల్లా పరిషత్తు సాధారణ నిధులను గృహ నిర్మాణ రుణాల పద్దుకు మళ్ళింపు- వాపసు చేయవలసిన ఆవశ్యకత- రూ.4,75,000/-లు.**</u>

సాధారణ నిధుల నుంచి ప్రొ.నెం: డి.3/1184 తేది 28-03-2004 ద్వారా రూ.4,75,000/-ల మొత్తాన్ని వాపసు చేసే షరతుపై గృహ నిర్మాణ రుణాల పద్దుకు మళ్ళించినారు.ఆ విధమైన మళ్ళింపునకు అవకాశము లేదు. అందువలన దీనికి ఆమోదము పొంది వాపసు చేయవలసినది.

(సాధారణ నిధుల లెక్కల ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 1)

8.3.3. <u>**జిల్లా పరిషత్తు- ఆదిలా బాదు జిల్లా.**</u>

<u>**ఎస్.జి.ఆర్.వై. నిధులను జన్మ భూమి పనులకు మళ్ళింపు- వాపసు చేయవలసిన ఆవశ్యకత- రూ.1,61,500/-లు.**</u>

మండల పరిషత్తు లోని మొదటి విడత ఎస్.జి.ఆర్.వై. నిధుల నుంచి జన్మ భూమి పనుల కార్యకలాపాల నిమిత్తం క్రింద చూపిన వోచర్ల లో క్రింది మొత్తాలను గ్రాంటు విడుదలైన తరువాత వాపసు చేసే షరతుపై డ్రా చేసి చెల్లించినారు. కానీ అది సక్రమము కాదు.

| క్రమ సంఖ్య | వోచరు నెం. మరియు తేది | పని పేరు | డ్రా చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 18 / | నేరడిగొండ మండల పరిషత్తు ఎస్.టి. వాడ వద్ద | 5,000/- |

| | | | |
|---|---|---|---|
| | 12-2003 | సి.సి.రోడ్డు వేయడం | |
| 2 | 18-01-2004 | నేరడిగొండ మండల పరిషత్తు ఎస్.టి. వాడ వద్ద సి.సి.రోడ్డు వేయడం | 9,000/- |
| 3 | 29 / 31-10-2003 | ఖానాపూర్ మండల పరిషత్తు దిలావర్ పూర్ (యు) వద్ద సి.సి.రోడ్డు వేయడం | 1,47,500/- |
| | | **మొత్తము** | **1,61,500/-** |

(ఎస్.జి.ఆర్.వై.నిధుల లెక్కల ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 8(1))

8.3.4. **<u>సాధారణ నిధులను ఇతర ప్రయోజనాల కొరకు మళ్ళింపు .</u>**

(ఎ). **<u>జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.</u>**

2003-04 సంవత్సరము విజయనగరం జిల్లా పరిషత్తు సాధారణ నిధుల నుంచి రూ.3,23,63,888/-ల పూర్తి మొత్తాన్ని ఎఫ్.టి.ఎ. కొరకు, క్రమబద్ధీకరింప బడిన ఉద్యోగుల పింఛను లాభాల చెల్లింపులకు, గృహ నిర్మాణ అడ్వాన్సులకు క్రింద వివరించినట్లుగా మళ్ళించినట్లుగా గమనింపబడినది.

| **క్రమ సంఖ్య** | **నిధి పేరు** | **మళ్ళించిన ప్రయోజనము** | **మొత్తము రూ.** | **ఆడిటు నివేదిక లోని పేరా నెం.** |
|---|---|---|---|---|
| 1 | సాధారణ నిధి | ఫిక్సెడ్ రవాణా భత్యము | 5,000/- | 11 (ii) |
| 2 | | పింఛను లాభముల చెల్లింపు | 2,54,26,414/- | 11 (iii) |
| 3 | | హెచ్.బి.ఎ.రీ పేమెంట్స్ | 69,32,474/- | 11 (iv) |
| | | **మొత్తము** | **3,23,63,888/-** | |

(బి) <u>జిల్లా పరిషత్తు- పశ్చిమ గోదావరి జిల్లా.</u>

2003-04 సంవత్సరము పశ్చిమ గోదావరి జిల్లా లోని జిల్లా పరిషత్తు సాధారణ నిధుల నుంచి రూ.5,10,273/-ల పూర్తి మొత్తాన్ని క్రింద చూపిన ఇతర ప్రయుజనాల నిమిత్తం మళ్ళించడం జరిగినది.

| **క్రమ సంఖ్య** | **నిధి పేరు** | **మళ్ళించిన ప్రయోజనము** | **మొత్తము రూ.** | **ఆడిటు నివేదిక లోని పేరా నెం.** |
|---|---|---|---|---|
| 1 | సాధారణ నిధి | ఆర్.ఆర్.మరమ్మత్తుల గ్రాంటు | 51,479/- | 38 |
| 2 | ఎస్.జి.ఆర్.వై. గ్రాంటు | వనమహోత్సవము | 10,228/- | 23 |
| 3 | విద్యా వేతన గ్రాంటు | కంటింజెన్సీలు | 4,48,566/- | 12 |

| | | | మొత్తము | 5,10,273/- | |
|---|---|---|---|---|---|

(ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, పంచాయితీ రాజ్, ఏలూరు మరియు సాధారణ.నిధుల లెక్కల ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 38, 23, మరియు 12)

8.3.5. **జిల్లా పరిషత్తు- ఖమ్మం జిల్లా.**

**ఎం.పి.లాడ్స్ మొత్తము నుంచి పుష్కర పనులకు మళ్ళింపు- రూ.30,59,965/-లు.**

క్రింద చూపిన విధంగా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, పంచాయితీ రాజ్ నిధుల నుంచి రూ.30,59,965/-ల పూర్తి మొత్తాన్ని ఇతర ప్రయోజనాలకై మళ్ళించడము జరిగినది. పై మొత్తాన్ని ఇతర ప్రయోజనాలకై మళ్ళించడము అక్రమము మరియు ప్ర.ఉ.నెం: 666 పి.డి.ఎల్.ఎ.(ఎస్.2) శాఖ తేది27-01-60 మరియు ప్ర.ఉ.నెం:1679 పి.ఎస్.ఎల్.ఎ.శాఖ తేది18-12-61 లోని ఆదేశాలకు విరుద్ధము.

| వోచరు నెం. తేది | నిధి పేరు | వినియోగించిన / మళ్ళించిన ప్రయోజనము | మొత్తము రూ. |
|---|---|---|---|
| 13 / 05-11-2003 | ఎం.పి.లాడ్. | పుష్కరము పనులు | 29,90,000/- |
| 02 / 05-02-2004 | ఐ.జె.ఆర్.వై | జీపు మరమ్మత్తులు | 30,000/- |
| 4 / 04-03-2004 | ఐ.జె.ఆర్.వై | జీపు మరమ్మత్తులు | 39,965/- |
| | | మొత్తము | 30,59,965/- |

(ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, పంచాయితీ రాజ్, భద్రాచలము లెక్కల ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 74)

8.4. **మండల పరిషత్తులు.**

ప్ర.ఉ.నెం: 704 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 05-11-94 లోని 35 వ నియమము మండల పరిషత్తు నిధులు ఏ ప్రయోజనాలకై వినియోగించవలసినదీ స్పష్టము చేసినది. అంతేగాక, ముందుగా ప్రభుత్వ అనుమతి లేకుండా, ఇయర్ మార్క్ చేసిన నిధులను, ఏ ప్రయోజనాల నిమిత్తం ఆ నిధిని వసూలు చేసి విడుదల చేశారో, వానికి కాకుండా, వేరు ప్రయోజనాలకై తాత్కాలికంగా నైనా మళ్ళించరాదు. మండల పరిషత్తు లెక్కలలో గమనించిన కొన్ని అట్టి నిధుల మళ్ళింపును క్రింద వివరించడమైనది.

8.4.1. **సాధారణ నిధులను ఉద్దేశించిన ప్రయోజనాలకు కాకుండా ఇతరములకు మళ్ళించడం- రూ.3,73,902/-లు.**

క్రింద చూపిన కొన్ని మండల పరీత్తు సాధారణ నిధులను ఉద్దేశించిన ప్రయోజనాలకు కాకుండా ఇతర ప్రయోజనముల కొరకు ప్రభుత్వ అనుమతి లేకుండా వినియోగించడం ఆడిటు నందు గమనింపబడినది.

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | మళ్ళించిన మొత్తము రూ. | మళ్ళించిన ప్రయోజనము | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | బాతపల్లి & అనంత పురము | 54,949/- | కంటింజెంటు ఖర్చు | 7 |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | ప్రత్తిపాడు & తూర్పు గోదావరి | 4,396/- | రవాణా భత్యము | 8 |
| 3 | అమలాపురము & తూర్పు గోదావరి | 17,650/- | ఇ తర ఖర్చులు | 7 (b) |
| 4 | పెద కాకాని & గుంటూరు | 49,200/- | పండుగ అడ్వాన్సు | 3 |
| 5 | ఎ.సంగారం & నెల్లూరు | 71,760/- | పింఛను చెల్లింపు | 3 |
| 6 | నాయుడు పేట & నెల్లూరు | 1,57,619/- | పింఛను చెల్లింపు | 4 |
| 7 | కురిచేడు & ప్రకాశం | 18,328/- | కంటింజెంటు ఖర్చు | 3 (a) |
| | **మొత్తము** | **3,73,902/-** | | |

8.4.2. **టీచింగు గ్రాంటును విద్యావసరములకు మళ్ళింపు- రూ.2,94,956/-లు.**

మండల పరిషత్తు లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాట శాలల ఉపాధ్యాయుల వేతనముల నిమిత్తం, జిల్లా ఆడిటు అధికారి ద్వారా విడుదల చేయబడిన వేతన గ్రాంటును కంటింజెంటు ఖర్చులకై మళ్ళించడం జరిగినది. ఈ కంటింజెంటు ఖర్చులు సంబంధించిన జిల్లా విద్యాశాఖాధికారి చే విడుదల చేయబడిన కంటింజెంటు గ్రాంటు నుంచి ఖర్చు చేయవలసి ఉంది. ఈ విధంగా గమనింపబడిన మళ్ళింపులను సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతర పరచడమైనది. అటువంటి కొన్ని సంఘటనలు కింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | మళ్ళించిన మొత్తము రూ. | మళ్ళించిన ప్రయోజనము | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | లోకేశ్వరం, ఆదిలాబాదు | 50,663/- | కంటింజెన్సీలు మరియు జీతాలు | 14 |
| 2 | లక్ష్మణచంద, ఆదిలాబాదు | 44,375/- | పార్టు టైం పనివాళ్ళ వేతనములు | 11 |
| 3 | అమతూరు, అనంత పురము | 18,880/- | కంటింజెన్సీలు | 14 |
| 4 | అనుమూల, నల్గొండ | 31,276/- | కంటింజెన్సీలు | 18 |
| 5 | పి.ఆర్.పేట, విశాఖ పట్టణం | 5,000/- | ఎలక్ట్రికల్ ఛార్జీలు మరియు స్టేషనరీ | 4 (ii) |
| 6 | ధర్మసాగర్, వరంగల్ | 83,795/- | స్టేషనరీ | 12 |
| 7 | భీమవరం, తూర్పు | 22,589/- | కంటింజెన్సీలు మరియు స్టేషనరీ | 25 |

| | | | | |
|---|---|---|---|---|
| | గోదావరి | | | |
| 8 | పెనుగొండ, పశ్చిమ గోదావరి | 3,295/- | టెలిఫోను ఛార్జీలు | 10 |
| 9 | కె.కోట, పశ్చిమ గోదావరి | 14,328/- | కంటింజెన్సీలు మరియు స్టేషనరీ | 17 |
| 10 | ఉండి, పశ్చిమ గోదావరి | 5,005/- | కంటింజెన్సీలు మరియు స్టేషనరీ | 20 |
| 11 | కొత్తగూడెం, ఖమ్మం | 15,750/- | కంటింజెన్సీలు | 6 |
| | **మొత్తము** | **2,94,956/-** | | |

అదే విధంగా, క్రింద చూపినట్లుగా, పెక్కు పర్యాయములు ఆడిటునందు అభ్యంతరములు లేవనెత్తినప్పటికి, గ్రాంటు లోని మిగులు నిల్వల నుంచి ఏ విధమైన అనుమతి లేకుండా, జిల్లా ఆడిటు అధికారి విడుదల చేసిన టీచింగు గ్రాంటు ను మండల పరిషత్తు విద్యాధికారులు రూ.1,44,223/-ల పూర్తి మొత్తాన్ని పండుగ అడ్వాన్సులకు వూడ్చడం మొదలైన ఖర్చుల నిమిత్తం బదలాయించడము జరిగినది.

| క్ర. సం | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | మళ్ళించిన మొత్తము రూ. | మళ్ళించిన ప్రయోజనము | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | కోయిల కుంట్ల, కర్నూలు | 1,14,500/- | పండుగ అడ్వాన్సులు | 13 |
| 2 | బలయాపల్లి, నెల్లూరు | 29,723/- | ఇతరఖర్చులు | 14 |
| | మొత్తము | **1,44,223/-** | | |

## 8.5 గ్రామ పంచాయితీలు.

ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ చట్టం లోని 75 వ సెక్షను ప్రకారము, గ్రామ పంచాయితీ నిధులను ఆ చట్టము మరియు నియమాల ద్వారా నిర్ణయించిన విధులు లేదా అప్పగించబడిన ప్రయోజనాల నిమిత్తము మరియు ప్రభుత్వం నిర్దేశించిన లేదా జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల/ నియమాలకు లోబడి గ్రామ పంచాయితీ లోపల, పై చట్ట ప్రకారము లేదా పంచాయితీ రాజ్ కమీషనరు స్పష్టమైన ఉత్తర్వులకు లోబడి గ్రామ ప్రాంతానికి వెలుపల కూడ గ్రామ పంచాయితీ నిధులను వినియోగించవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం లోని సెక్షను 45 క్రింద గ్రామ పంచాయితి నిధులను గ్రామ అవసరములను నెరవేర్చుటకై క్రింది కార్యకలాపాల నిమిత్తం పరిధులకు లోబడి తగినంత కేటాయింపు చేయడం గ్రామ పంచాయితీల విధి.

1. గ్రామ పంచాయితీ కి సంబంధించిన ప్రజా రోడ్లు, భవనాల నిర్మాణము, మరమ్మత్తులు మరియు నిర్వహణ (మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు సంబంధించిన రోడ్లు, ప్రభుత్వముచే జాతీయ రహదారులుగా వర్గీకరింప బడిన రోడ్లు, అన్ని వంతెనలు, కల్వర్టులు, రోడ్డు డాములు మరియు ఆ రోడ్ల మీద కాజ్ వే లు కాకుండా మిగిలినవి.)

2. పబ్లిక్ రోడ్లను, పబ్లిక్ స్థలాలను విద్యుదీకరణ చేయడం.
3. డ్రైనేజీల నిర్మాణము, వాటి నిర్వహణ మరియు డ్రైనేజీ, మురు నీటి పారిదల
4. వీధులను శుభ్ర పరచడం, పిచ్చిగా పెరిగే ముళ్ళ మొక్కలను,చెత్త కుప్పలను తొలగించడం, ఉపయోగం లేని బావులను పూడ్చడం, శానిటరీ చెరువులు, గుంటలు, కుంటలు, గ్రామ పారిశుధ్యాన్ని మెరుగు పరిచే ఇతర పనులు.
5. ప్రజా మరుగు దొడ్ల ఏర్పాటు మరియు ప్రజల మరియు ప్రైవేటు మరుగు దొడ్లను శుభ్రంగా ఉండేలా చూడడం.
6. శ్మశాన వాటికలు ప్రారంభించి వాటిని నిర్వహించడము మరియు అనామక మానవ, జంతువుల మృత దేహాలను తొలగించడం
7. అజీర్ణము, మలేరియా మొదలైన వానికి సంబంధించి ముందు జాగ్రత్త చర్యలు, నివారణ పనులు చేపట్టడము.

అంతే కాకుండా, ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం లోని 46 వ సెక్షను ప్రకారము క్రింద చూపిన అవసరంగా భావించిన కార్యకలాపాల నిమిత్తం గ్రామ అవసరాలను నెరవేర్చుటకై కేటాయింపు చేసే అవకాశం గ్రామ పంచాయితీల కుంది.

1. ధర్మ శాలలు, సత్రములు మరియు ప్రయాణీకులకు విశ్రాంతి గదుల నిర్మాణము మరియు వాటి నిర్వహణ.
2. రోడ్ల ప్రక్కన, మరియు ఇతర చోట్ల మొక్కలను నాటడం, వాటిని తగిన విధంగా సంరక్షించడం.
3. ప్రీ ప్రైమరీ విద్య, ప్రాథమిక విద్య, సామాజిక మరియు ఆరోగ్య వివేకము, కుటీర పరిశ్రమలు, వ్యాపారముల పెంపుదల మరియు అభివృద్ధి.
4. ఆరోగ్య శాలలను ప్రారంభించి వాటిని నిర్వహించడం మరియు ఆర్.ఎం.పి.లకు సబ్సిడీల చెల్లింపు

ఆ విధంగా గ్రామ పంచాయితీ నిధులను విధి నిర్వహణ పనులకు మరియు అన్నిక చేసిన పనుల నిమిత్తం వినియోగించ వచ్చును.

పై కార్య కలాపాలకు కాకుండా, చేసిన వ్యయము అసాధారణము మరియు పంచాయితీ రాజ్ కమీషనరు అనుమతితోనే అట్టి ఖర్చు చేయ వలెను.

కానీ, గ్రామ పంచాయితీ నిధులను పై పెర్కొన్న ప్రయోజనాలకు కాకుండా, ఇతర ప్రయోజనాలకై పంచాయితీ రాజ్ కమీషనరు అనుమతి లేకుండా, ఖర్చు చేయడం ఆడిటు నందు గమనింపబడినది. అట్టి కొన్ని కేసులు క్రింద తెలియ పరచడమైనది.

### 8.5.1. <u>ఒక నిధి నుంచి మరొక నిధికి అక్రమంగా మళ్ళింపులు- రూ.3,46,303/-లు.</u>

ఒక నిధి నుంచి మరొక నిధికి కొన్ని జిల్లాల లోని గ్రామ పంచాయితీలలో క్రింద వివరించినట్లుగా అక్రమముగా నిధుల మళ్ళింపు జరిగినది.

| క్ర. సం | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | నిధి పేరు | మళ్ళించిన ప్రయోజనము | మళ్ళించిన మొత్తము రూ.. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|
| 1 | వెంకటాపురము, కృష్ణా | ఇ.ఎఫ్.సి. | ఎస్.జి.ఆర్.వై. | 43,454/- | 5 |
| 2 | వెంపల్లి, కడప | ఎస్.ఎఫ్.సి | సాధారణ ప్రయోజనము | 1,45,956/- | 3 (1) |
| 3 | మాచవరం, గుంటూరు | ఎస్.ఎఫ్.సి | పి.హెచ్. వస్తువులు | 4,479/- | 17 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4 | అమంగల్, మహబూబ్ నగర్ | ఎస్.ఏఫ్.సి | పనివాళకు రోజు కూలీ | 38,208/- | 2 |
| 5 | కొడంగల్, మహబూబ్ నగర్ | ఎస్.ఏఫ్.సి | ఇతర ఖర్చులు | 44,011/- | 3 |
| 6 | కొలిగండల్లి, అనంత పురము | ఎస్.ఏఫ్.సి | ఇతర ఖర్చులు | 32,000/- | 2 |
| 7 | కొలిగండల్లి, అనంత పురము | ఎస్.ఏఫ్.సి | బియ్యం ధర | 10,000/- | 2 |
| 8 | ఎ.యెల్లా రెడ్డి, నిజామా బాదు | కరువు నిధులు | ఉద్యోగుల జీతాలు | 28,195/- | 5 |
| | | | **మొత్తము** | **3,46,303/-** | |

## 4. రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం

9.1 కొన్ని నిర్దిష్టమైన ప్రణాళికలను అమలు పర్చడం కొరకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక గ్రాంటులను పంచాయితీ రాజ్ సంస్థలకు విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక గ్రాంటులను సూచనల / పరిధుల మేరకు కేటాయించిన ప్రయోజనాల కొర్కై నిర్ణీత కాలపరిమితి లోపల వ్యయపర్చాలి. లేనిపక్షంలో ప్రభుత్వము లేదా గ్రాంటు విడుదల చేయు అధికారి నిర్దేశించిన కాలపరిమితిని పెంచకపోతే ఆ గ్రాంటు కాల దోషం చెంది ప్రభుత్వానికి తిరిగి చేరిపోతుంది.

9.2 ప్ర.ఉ.నెం: 354 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, రిలీఫ్ (అకౌంట్స్.4) శాఖ తేది.15-06-94 ప్రకారము, ఒక ఆర్థిక సంవత్సరములో విడుదలైన అన్ని ప్రయోజనాత్మక గ్రాంటులను తదుపరి ఆర్థిక సంవత్సరము ముగిసే లోపల వినియోగించవలసి ఉంటుంది. కానీ, వేతన గ్రాంటు మొదలైనవి విడుదల చేసిన తేదీ తో సంబంధము లేకుండా ఆర్థిక సంవత్సరము చివరికి కాల పరిమితి ముగిసిపోతుంది.

9.3. తగినంత సమయము అనుమతించినప్పటికి కొన్ని స్థానిక సంస్థల నిర్వహణాధికారులు విడుదలైన గ్రాంటులను నిర్ణీత కాల పరిమితి లోపల కేటాయించిన ప్రయోజనాల కొర్కై వినియోగించకపోవడం వల్ల అధిక మొత్తం వినియోగపడక మిగిలిపోవడం ఆడిటు లో గమనించబడినది. ఈ నిర్ణీత కాల పరిమితిని పెంచడానికి గ్రాంటు విడుదల చేసిన అధికారికి విన్నవించడం జరుగుట లేదు. దీనివల్ల గ్రాంట్లు విడుదల చేసిన ప్రణాళికలు సమర్థవంతంగా మరియు సంపూర్ణంగా అమలు జరగడము

లేదు. కొన్ని చోట్ల వినియోగించకుండా మిగిలిపోయిన గ్రాంటులను తిరిగి గ్రాంటు విడుదల చేయు అధికారికి జమ చేయడము లేదు.

9.4 పంచాయితీ రాజ్ సంస్థల నివేదికలలో ఆక్షేపించిన పైన పేర్కొన్న కొన్ని అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

9.5.1. **ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, పంచాయితీ రాజ్, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.**

**వినియోగించక పోవడం వలన కాలదోషం (లాప్సు) చెందిన గ్రాంటులు:**

సబ్సిడరీ వార్షిక లెక్కలను పరిశీలించగా, క్రింద చూపబడిన సబ్సిడరీ అకౌంట్ల మిగులు నిల్వలు నిర్ణీత కాల పరిమితి లోపల వినియోగించక పోవడం వల్ల లాప్సు అయినట్లుగా ఈ ఏడాది ఆడిటు నందు గమనించబడినది.

| క్రమ సంఖ్య | గ్రాంటు ప్రయోజనము | మొత్తము రూ. |
|---|---|---|
| **1** | **ఇ.ఎ.ఎస్. రెగ్యులర్** | **15,31,606/-** |
| **2** | **20% జె.ఆర్.వై.** | **56,072/-** |
| **3** | **టీ.సి.డి.పి** | **1,85,185/-** |
| **4** | **ఎఫ్.డి.ఆర్** | **5,26,986/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:7)

9.5.2. **ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్) ప్రాజెక్ట్ విభాగము- ఖమ్మం జిల్లా.**

**ఎం.పి.లాడ్ నిధులు - ఎం.పి (ఎల్.ఎస్).ఖమ్మం- వినియోగంలో లోపాలు మరియు మిగిలిపోయిన వినియోగించని నిధులు- వినియోగించడం లేదా గ్రాంటు విడుదల చేయు అధికారికి వాపసు చేయవలసిన ఆవశ్యకత- రూ.9,66,482/-లు.**

యం.పి. యొక్క యం.పి.లాడ్ నిధుల పనులకు సంబంధించిన ప్రగతిని బట్టి సబ్సిడరీ వార్షిక లెక్కలను పరిశీలించగా, ఆడిటు అనుక్రమములో క్రింది విషయములు గమనించబడినవి.

ఈ నిధుల క్రింద 2000-01 నుంచి 2002-03 వరకు రూ.53,11,507/-లు అంచనా విలువ గల 92 పనులు మంజూరు చేసినారు. పై అంచనా విలువ నుంచి, రూ.43,45,025/-ల విలువ గల పనులు చేపట్టి చెల్లింపులు చేయడం జరిగినది. దీనివలన, తే.31-03-2004 ది నాటికి రూ.9,66,482/-లు వినియోగించకుండా మిగిలి పోయింది.

92 మంజూరయిన పనులలో, 19 పనులు నీటి సరఫరా స్కీము పనులకు, 73 పనులు బోరు బావులను తవ్వకానికి మంజూరయినవి. పై స్కీము పనులలో 9 పనులు పూర్తి చేయబడినవి మరియు మిగిలిన 10 పూర్తి కాని పనులు ప్రోగ్రెస్ లో ఉన్నాయి. వాటి వివరములు క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | పనుల విచరము మరియు మంజూరు చేసిన సంవత్సరము | అంచనా విలువ రూ. | చేసిన పని విలువ రూ. | మిగిలిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| **1** | **బి.సి.కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన, పెనుబల్లి, పెనుబల్లి (ఎం) వద్ద మినీ వాటర్ స్కీము 2000-01** | **2,00,000/-** | **18,88,874/-** | **11,126/-** |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | వి.ఆర్. బంజర్, ఖమ్మం (యు) వద్ద ఎం.పి.డబ్ల్యు.ఎస్. స్కీము 2000-01 | 2,00,000/- | 1,83,010/- | 16,990/- |
| 3 | రంగా రావు బంజరు, పెనుబల్లి (ఎం) 2000-01 వద్ద మినీ వాటరు స్కీము | 2,00,000/- | 1,19,996/- | 1,30,004/- |
| 4 | కొత్తూరు మంగలిగూడెం (గ్రా.పం) ఖమ్మం (ఆర్) మండలం వద్ద మినీ వాటరు స్కీము 2000-01 | 2,00,000/- | 1,84,467/- | 15,553/- |
| 5 | ఎంపి.డబ్ల్యు.ఎస్.ఎస్ 2000-01 ను ఆలీపురం (గ్రామం), ఖమ్మం (యు) వద్ద వర్తింపచేయడం | 3,00,000/- | 2,74,798/- | 25,202/- |
| 6 | గట్టుగూడెం (గ్రామం), పెనుబల్లి (మం) వద్ద మిని వాటర్ ట్యాంకు | 1,00,000/- | 81,276/- | 18,724/- |
| 7 | 2002-03 ఖమ్మం లోని పల్లెగూడెం (ఆర్) వద్ద పైపు లైను పొడిగింపు | 2,00,000/- | 1,49,558/- | 50,442/- |
| 8 | 2002-03 పెద్దవెంకట గిరి, ఖమ్మం (ఆర్) వద్ద ఎస్.సి.క్షై లో పి.డబ్ల్యు.ఎస్.ఎస్ క్రింద పైపు లైను పొడిగింపు, మోటర్ ల కేటాయింపు | 2,00,000/- | 1,18,587/- | 81,413/- |
| 9 | మంగలగూడెం గ్రామ పంచాయితీ, ఖమ్మం (ఆర్) మండలం, కొత్తూరు వద్ద పైపు లైను పొడిగింపు 2002-03 | 1,00,000/- | - | 1,00,000/- |
| 10 | అగ్రహారం, నేలపట్ల వద్ద ఎం.పి.డబ్ల్యు.ఎస్. లోని మిగిలిన పైపు లైన్ల పని 2001-02 | 2,00,000/- | - | 2,00,000/- |

మిగిలిన 92 బోరు బావుల తవ్వకం పనులలో 85 పనులు పూర్తి చేయబడినవి మరియు మిగిలిన 7 పనులు సొమ్ము సరిపడినంత లేక పోవడం వలన మొదలు పెట్టలేదని చెప్పబడినది. వాటి వివరములు క్రింద తెలుపడమైనది.

| క్రమ సంఖ్య | పనుల వివరము మరియు మంజూరు చేసిన సంవత్సరము | అంచనా విలువ రూ. |
|---|---|---|
| 1 | ఓట్ల పల్లి గొట్లపల్లి, ఎ.పేట మండలం వద్ద బోరు బావుల తవ్వకం 2000-01 | 20,000/- |

| | | |
|---|---|---|
| 2 | పాపిడిగూడెం గామ పంచాయితీ, అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం వద్ద బోరు బావుల తవ్వకం 2000-01 | 20,000/- |
| 3 | గోకరలపల్లి గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మండలం, కొక్కిరేని వద్ద వద్ద బోరు బావుల తవ్వకం 2000-01 | 20,000/- |
| 4 | సదాశివునిపాలెం, సత్తుపల్లి మండలం, సద్దశివునిపాలెం వద్ద బోరు బావుల తవ్వకం 2000-01 | 20,000/- |
| 5 | గంగవరం గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మండలం గంగవరం వద్ద బోరు బావుల తవ్వకం 2000-01 | 20,000/- |
| 6 | వేమ్సూర్ మండలం, భీమవరం వద్ద బోరు బావుల తవ్వకం 2001-02 | 25,000/- |
| 7 | తల్లాడ మండలం రామచంద్రా పురము ఎస్.సి.కాలోని వద్ద బోరు బావుల తవ్వకం 2002-03 | 25,000/- |
| | మొత్తము | 1,50,000/- |

సవరించిన మంజూరు ఉత్తర్వులు పొంది పై పనులు పూర్తి చేయుటకై తగు చర్యలు తీసికొన వలెను. లేదా గ్రాంటు విడుదల చేయు అధికారికి వినియోగించని మొత్తము రూ.15,000/-లను వాపసు చేసి ఆడిటుకు తెలియ పరచ వలెను.
(ఆడిటు నివేదికలోని పేరా నెం:12)

9.5.3. **<u>జిల్లా పరిషత్తు- కరీం నగర్ జిల్లా.</u>**

**<u>గృహ నిర్మాణ అడ్వాన్సు- వినియోగించని మొత్తము- ప్రభుత్వమునకు వాపసు చేయక పోవడం- వాపసు చేయవలసిన ఆవశ్యకత- రూ.11,000/-లు.</u>**

రుణాలకు సంబంధించిన నిధులను పరిశీలించగా, కరీం నగర్ జిల్లా పరిషత్తు రుణాల నిధులకు అనగా1989-90 నుంచి 2003-04 వరకు గృహ నిర్మాణ రుణాల నిమిత్తం రూ.1,18,25,000/-లు మాత్రమే ప్రభుత్వము విడుదల చేసింది. దీన్నుంచి, ఉద్యోగులకు గృహ నిర్మాణ అడ్వాన్సులుగా, రూ.1.18.14,000/-ల మొత్తాన్ని వినియోగించడం జరిగినది. అందువలన, ఈ నిధుల క్రింద విడుదలైన మొత్తంలో రూ.11,000/-లు ఇంకను వినియోగించకుండా ఉండి పోయాయి.. ఇప్పటికిని, ఈ మొత్తాన్ని సంబంధిత ఖాతా పద్దుకు వాపసు చేయ లేదు.

వినియోగించని లేదా ప్రభుత్వమునకు వాపసు చేయకుండా, పెండింగు లో ఉన్న వాని వివరములు ఆడిటు పూర్తి అయ్యేనాటి వరకు, పరిశీలనార్థము సమర్పించ లేదు. ఈ మొత్తము, ఆ యా సంస్థలలో సంబంధిత ప్రయోజనాలకు వినియోగించకుండా, కాల దోషం పట్టిన మొత్తాలను ప్రభుత్వ ఖాతాలకు తిరిగి వాపసు చేయ బడ లేదు.
(రుణాల నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం:5)

9.5.4. **<u>ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పి.ఆర్)- విజయ నగరం జిల్లా-</u>**

**<u>గ్రాంటు- కాల దోషం పట్టే లోపు వినియోగించని గ్రాంటు- ట్రెజరీ ద్వారా కాలాతీతం కాబడిన గ్రాంటు, ప్రభుత్వ నిధులకు సర్దుబాటు- పాలక విభాగలోని లోపాలు</u>**

కాలపరిమితి లోపల వినియోగించని కారణంగా, ప్ర.ఉ.నెం: 43 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 23-08-2000 ద్వారా రూ.1,52,391/-ల మొత్తము ట్రెజరీ అధికారులచే వాపసు చేయబడినవి.

గ్రాంట్లు నిర్దుష్ట ప్రయోజనాల నిమిత్తం సక్రమముగా వినియోగించుటకై విడుదల చేయబడును. ఈ గ్రాంట్లను కాలదోషం పట్టే లోగా వినియోగించక పోవడానికి గల కారణాలను ఆడిటుకు వివరించ లేదు.

(ఆడిటు నివేదికలోని పేరా నెం:5)

9.5.5. <u>ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్)- విజయ నగరం జిల్లా.</u>

<u>కాలదోషం పట్టిన గ్రాంట్లు- కారణములు తెలియక పోవడం- రూ.3,52,706/-లు</u>

తే.01-04-2003దీ నాటికి పాసు పుస్తకము ప్రారంభ నిల్వ రూ.8,74,486/-లు గా చూపడం ఆడిటు నందు గమనించబడినది. కానీ, 07/2003 లో రూ.3,52,706/-ల మొత్తాన్ని 'కాల దోషం పట్టిన చెల్లింపులు' క్రింద మినహాయించడం జరిగినది. కాలదోషం పట్టిన చెల్లింపులను క్రింద వివరించడమైనది.

| | |
|---|---|
| (a) 2515 ఒ.ఆర్.డి.పి. గ్రాంటు-ఇన్-ఎయిడ్ | (-) రూ 17,55,028/- |
| (b) ఎం.ఎన్.పి.ప్లెయిన్ | రూ. 62,38,500/- |
| (c) ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.(పి) | (-) రూ.17,23,640/- |
| (d) ఎన్.ఎ.పి | (-) రూ 38,04,837/- |
| (e) ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్.(ఎస్.సి.పి) | రూ 8,57,428/- |
| (f) 2515 (ఒ.ఆర్.డి.పి.) | రూ. 40,284/- |
| (g) వాణిజ్య పన్ను | (-) రూ 1/- |
| **మొత్తము** | రూ. **3,52,706/-** |

పై నిధులు కాలదోషం పట్టడానికి గల కారణములను వివరించ లేదు.

అంతే కాకుండా, గ్రాంటు విడుదల చేసిన దాని కంటె పై పట్టికలోని ఎ,సి,డి లలో చూపినట్లుగా చేసిన అధిక వ్యయానికి సంబంధిత అధికారి నుంచి ఆమోదము పొందవలసి ఉంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:8)

9.5.6. <u>ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పి.ఆర్)- విజయ నగరం జిల్లా-</u>

<u>గ్రాంటు- కాల దోషం పట్టే లోపు వినియోగించని గ్రాంటు- ట్రెజరీ ద్వారా కాలాతీతం కాబడిన గ్రాంటు, ప్రభుత్వ నిధులకు సర్దుబాటు- పాలక విభాగలోని లోపాలు- రూ.2,73,459/-లు.</u>

కాలపరిమితి లోపల వినియోగించని కారణంగా, ప్ర.ఉ.నెం: 43 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 23-08-2000 ద్వారా రూ.2,73,459/-ల మొత్తము ట్రెజరీ అధికారులచే వాపసు చేయబడినవి.

గ్రాంట్లు నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం సక్రమముగా వినియోగించుటకై విడుదల చేయబడును. ఈ గ్రాంట్లను కాలదోషం పట్టే లోగా వినియోగించక పోవడానికి గల కారణాలను ఆడిటుకు వివరించ లేదు.

(ఆడిటు నివేదికలోని పేరా నెం:6)

9.6.1. <u>మండల పరిషత్తులు- పోలవరం మరియు ద్వారకా తిరుమల- పశ్చిమ గోదావరి జిల్లా.</u>

<u>వినియోగించక పోవడం వలన కాలదోషం పట్టిన గ్రాంట్లు.</u>

ప్ర.ఉ.నెం: 666 పంచాయితీ రాజ్ (అకౌంట్స్-1) శాఖ తేది 13-06-1978 లో గ్రాంట్ల వినియోగ కాల పరిమితిని 18 నెలలుగా హెచ్చిస్తూ ప్రభుత్వము ఆదేశించినది. ఆర్థిక సంవత్సరము మొదటి

అర్ధ భాగంలో విడుదలైన గ్రాంట్లు, తదుపరి ఆర్థిక సంవత్సరపు సెప్టెంబరు వరకు వినియోగింపవచ్చును. అలాగే, ఆర్థిక సంవత్సరపు రెండవ అర్ధ భాగంలో విడుదలైన గ్రాంట్లను తదుపరి ఆర్థిక సంవత్సరము చివరి వరకు వినియోగించవచ్చును. కానీ, కొన్ని గ్రాంటులకు ఈ సౌకర్యము వర్తించదు. అవి విదుదలైన ఆర్థిక సంవత్సరము ముగిసేనాటికి కాలపరిమితి ముగిసి పోతుంది. ఈ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని, క్రింది మొత్తాలు పూర్తిగా వినియోగించ కుండ కాల పరిమితి దాటి పోయి నిర్దేశించిన ప్రయోజనాలను పుర్తిగా పొందలేక పోవడము అడిటునందు గమనింప బడినది.

| క్రమ సంఖ్య | గ్రాంటు ప్రయోజనము | గ్రాంటు విడుదల చేయు అధికారి | విడుదలైన మొత్తము రూ. | కాల దోషం పట్టిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| ఎలిమెంటరీ విద్యా నిధులు | | | | |
| 1 | **నాన్-ప్లాను టీచింగు గ్రాంటు** | **జిల్లా ఆడిటు అధికారి, స్టేటు ఆడిటు, ఏలురు** | **2,10,98,103/-** | **11,98,629/-** |
| 2 | **కంటింజెంటు గ్రాంటు** | **జిల్లా ఆడిటు అధికారి, స్టేటు ఆడిటు, ఏలురు** | **47,622/-** | **47,622/-** |
| 3 | **నాన్-ప్లాను వేతన గ్రాంటు** | **జిల్లా ఆడిటు అధికారి, స్టేటు ఆడిటు, ఏలురు** | **1,56,32,675/-** | **5,86,696/-** |

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం:7(బి))

9.6.2. <u>ఎలిమెంటరీ విద్యా నిధుల వినియోగించని మొత్తాలను ప్రభుత్వ నిధులకు జమ చేయక పోవడం- తక్షణ చర్య నిమిత్తం.</u>

(ఎ) **<u>మండల పరిషత్తు- వై. రామ వరం- తూర్పు గోదావరి జిల్లా.</u>**

నగదు పుస్తకము పరిశీలించిన మీదట తే31-03-2004 ది నాటికి ఎలిమెంటరీ విద్యా నిధుల పద్దు క్రింద రూ.97,868-75 లు వినియోగింపకుండా మిగిలిపోయింది. ప్ర.ఉ.నెం.63 విద్యా నిధులు తేది.27-09-98 ప్రకారము 10/2000 నుండి ఉపాధ్యాయుల వేతనములు ట్రెజరీ నిధుల నుండి చెల్లించబడతాయి. ఉపాధ్యాయుల వేతన నిమిత్తం మాత్రమే ఆడిటు శాఖ ఎల్.ఒ.ఎ. విడుదల చేస్తుంది. ఎలిమెంటరీ విద్యా నిధుల లోని వినియోగించని మొత్తాన్ని తదితర ప్రయోజనాల నిమిత్తం మరే యితర నిధులకు మళ్ళించరాదు.

అందువలన్, తే.31-03-2004 ది నాటికి వినియోగించకుండా మిగిలిపోయిన రూ.97,868-75 ల మొత్తాన్ని ప్రభుత్వ నిధులకు వాపసు చేసి అట్టి వివరములు ఆడిటుకు తెలియ పరచ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం: 11)

(బి) **<u>మండల పరిషత్తు- గొల్లప్రోలు- తూర్పు గోదావరి జిల్లా.</u>**

తే.31-03-2004 ది నాటికి ఎలిమెంటరీ విద్యా నిధుల పద్దు క్రింద రూ.37,088/-లు వినియోగించని మొత్తము ప్రభుత్వ నిధులకు జమ చేయ లేదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము 10/2000 నుంచి ఉపాధ్యాయుల వేతనములు ట్రెజరీ నిధుల నుండి చెల్లించబడుతాయి. పై ఎలిమెంటరీ విద్యా నిధుల వినియోగించని మొత్తాలను వాపసు చేయుటకై పలు సార్లు ఎం.డి.ఒ/ ఎం.యి.ఒ లకు గుర్తు చేయడమైనది. తే.31-03-2004 ది నాటికి వినియోగించకుండా మిగిలి

పోయిన రూ.37,088/-ల మొత్తాన్ని ప్రభుత్వ నిధులకు వాపసు చేసి అట్టి వివరములు ఆడిటుకు తెలియ పరచవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం: 15)

(సి) **మండల పరిషత్తు- రామ చంద్రా పురము- తూర్పు గోదావరి జిల్లా.**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము 09/2000 నుంచి జిల్లా ఆడిటు అధికారి విడుదల చేసే వేతన గ్రాంటు నిలిపి వేయబడినది. అందువలన అందరు ఎం.ఇ.ఒ.లకు ఎలిమెంటరీ విద్యా నిధుల క్రింద ఉన్న వినియోగించని మొత్తాన్ని సంవత్సరము చివరి నాటికి సంబంధిత ప్రభుత్వ నిధులకు జమ చేయవలసినదిగా జిల్లా ఆడిటు అధికారి ఆదేశించడమైనది. కానీ, రామ చంద్రపురము మండల పరిషత్తులో, ఆడిటు ముగిసే నాటికి వినియోగించని రూ.5,24,624/-ల మొత్తాన్ని ప్రభుత్వ నిధులకు జమ చేయకుండా ఉండి పోయింది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం: 13)

(డి) **మండల పరిషత్తు- కడియం- తూర్పు గోదావరి జిల్లా.**

తే.31-03-2004 ది నాటికి ఎలిమెంటరీ విద్యానిధుల పదు క్రింద రూ.4,75,068/-లు వినియోగించని మొత్తము ప్రభుత్వ నిధులకు జమ చేయ లేదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము 10/2000 నుంచి ఉపాధ్యాయుల వేతనములు ట్రెజరీ నిధుల నుండి చెల్లించబడుతాయి. పై ఎలిమెంటరీ విద్యా నిధుల వినియోగించని మొత్తాలను వాపసు చేయుటకై పలు సార్లు ఎం.డి.ఒ/ ఎం.ఇ.ఒ లకు గుర్తు చేయడమైనది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 14)

9.7.1. **నిర్ణీత కాల పరిమితి లోపల గ్రాంట్లు/నిధులు వినియోగించక పోవడం.**

(ఎ) **గ్రామ పంచాయితీ- భట్టిప్రోలు- గుంటూరు జిల్లా.**

తే.31-03-2002 ది నాటికి క్రిందటి సంవత్సరపు ముగింపు నిల్వలు మరియు 2003-04 ఆర్థిక సంవత్సరములో 17-06-2003 న విడుదలైన అదనపు గ్రాంటు నిర్ణీత కాల పరిమితి లోపల ఖర్చు చేయక పోవడం వల్ల రూ.1,11,152/-లు కాలదోషం చెంది ట్రెజరీ అధికారుల ద్వారా ప్రభుత్వ నిధులకు జమ చేయబడినవి. దీని కారణంగా, పై మొత్తాన్ని గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కోకుండా నష్ట పోయింది.

(ఇ.ఎఫ్.సి.స్కీము లెక్కల ఆడిటు నివేదికలోని పేరా నెం: 14)

(బి) **గ్రామ పంచాయితీ- సుద్దపల్లి- గుంటూరు జిల్లా.**

తే.31-03-2002 ది నాటికి క్రిందటి సంవత్సరపు ముగింపు నిల్వలు మరియు 2003-04 ఆర్థిక సంవత్సరములో 17-06-2003 న విడుదలైన అదనపు గ్రాంటు నిర్ణీత కాల పరిమితి లోపల ఖర్చు చేయక పోవడం వల్ల రూ.32,765/-లు కాలదోషం చెంది ట్రెజరీ అధికారుల ద్వారా ప్రభుత్వ నిధులకు జమ చేయబడినవి. దీని కారణంగా, పై మొత్తాన్ని గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కోకుండా నష్ట పోయింది.నిధులు వినియోగించక పోవడానికి గల కారణాలను ఆడిటుకు తెలియ జేసి, ఈ విధంగా భవిష్యత్తులో కొనసాగకుండా ఉండగలందులకు తగు చర్యలు తీసికొన వలసినది.

(ఇ.ఎఫ్.సి.స్కీము లెక్కల ఆడిటు నివేదికలోని పేరా నెం: 1(జి))

(సి) **గ్రామ పంచాయితీ- వేజెండ్ల- గుంటూరు జిల్లా.**

తే.31-03-2002 ది నాటికి క్రిందటి సంవత్సరపు ముగింపు నిల్వలు మరియు 2003-04 ఆర్థిక సంవత్సరములో 17-06-2003 న విడుదలైన అదనపు గ్రాంటు నిర్ణీత కాల పరిమితి లోపల ఖర్చు చేయక పోవడం వల్ల రూ.1,16,586/-లు కాలదోషం చెంది ట్రెజరీ అధికారుల ద్వారా ప్రభుత్వ నిధులకు జమ చేయబడినవి. దీని కారణంగా, పై మొత్తాన్ని గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కోకుండా నష్ట పోయింది.నిధులు వినియోగించక పోవడానికి గల కారణాలను ఆడిటుకు తెలియ జేసి, ఈ విధంగా భవిష్యత్తులో కొనసాగకుండా ఉండగలందులకు తగు చర్యలు తీసికొన వలసినది.

(ఇ.ఎఫ్.సి.స్కీము లెక్కల ఆడిటు నివేదికలోని పేరా నెం: 5)

9.7.2. **గ్రామ పంచాయితీ- ఎర్రబాలెం- గుంటూరు జిల్లా.**

మంజూరయిన ప్రభుత్వ గ్రాంటు డ్రా చేయక పోవడం మరియు వినియోగించక పోవడం.

ఎస్.జి.ఆర్.వై.గ్రాంటు మొత్తము రూ.1,05,108/-లు గ్రామ పంచాయితీ కి మంజూరు చేయ బడినది. కానీ, గ్రామ పంచాయితీ అధికారులు పై మొత్తాన్ని డ్రా చేయ లేదు. దీని ఫలితంగా మంజూరయిన గ్రాంటు ముగింపు నిల్వగా చూపడం, తద్వారా, ఈ వినియోగించని మొత్తాన్ని మరుసటి సంవత్సరపు మంజూరు చేసే గ్రాంటు నుంచి మినహాయించడానికి దారి తీస్తుంది. ఈ విధంగా గ్రాంటును వినియోగించక పోవడాన్ని దూరం చేయడానికై తగు చర్యలు తీసికొన వలసినది. (సాధారణ నిధుల లెక్కల ఆడిటు నివేదిక లోని పేరా నెం. 6(ఎ))

## 5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం

10.1 నిధులను/గ్రాంటులను సక్రమముగా వినియోగించకపోవడాన్ని ఆడిటు నందు చాలా సందర్భాలలో గమనించడం జరిగినది. అట్టి కొన్నింటిని క్రింద తెలుపబడినవి.

10.2 .రూ 276.79 లక్షల ప్రమేయం గల 652 సందర్భాలు ఆడిటు లో అభ్యంతరపరచడము జరిగినది.

10.3. అట్టి సందర్భాలు పట్టిక నెం: 9(5) లో పొందుపరచి నివేదిక తో జతపర్చడమైనది.

10.4.1. **జిల్లా పరిషత్తు- ఆదిలాబాదు జిల్లా.**

**ఎస్.జి.ఆర్.వై. నిధులు- ఆథరైజుడ్ అంశాల మీద ఖర్చులు- సక్రమము కాదు-రూ.37,401/-లు.**

ఎస్.జి.ఆర్.వై స్కీముల షరతుల ప్రకారము, ఈ నిధులను గ్రామీణ ప్రాంతాలలో కుల, సామాజిక, ఆర్థిక సంపదలు మరియు సామగ్రిని అభివృద్ధి పరచు కొనుటయే గాకుండా, గ్రామీణ పేద కూలీల అధిక వేతన ఉపాధి మరియు ఆహార సంరక్షణల కొరకు ఉద్దేశింపబడినవి. పై పనులకు కాకుండా మరే ఇతర పనులకు సొమ్ము ఖర్చు చేయడానికి వీలు లేదు. కానీ, రూ.37,401/-లు పై ప్రయోజనాలకు కాకుండా ఇతర ప్రయోజనాల నిమిత్తం, ఖర్చు చేయబడినది.

| క్రమ సంఖ్య. | వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 26 / -09-2003 | జీపు నెం.ఎ.పి.ఐ.టి. 9171, ఐ.ఎస్.ఎల్.పనుల తనిఖీ కొరకు జీపు | 9,000/- |

| | | | |
|---|---|---|---|
| | | యజమాని శ్రీ. భిక్షపతి, మంచిర్యాల వాసి అద్దె ఛార్జీల నిమిత్తం. | |
| 2 | 84 / 11-2003 | స్టేషనరీ వస్తువుల ఖరీదు నిమిత్తం | 12,000/- |
| 3 | 07 / 25-03-2004 | జీపు అద్దె ఛార్జీలు, కంప్యూటర్, జెరాక్స్ ఛార్జీల నిమిత్తం | 16,401/- |
| | | **మొత్తము** | **37,401/-** |

(ఎస్.జి.ఆర్.వై మొదటి విడత నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం:9 (1), (3) & (4))

10.4.2.**<u>జిల్లా పరిషత్తు- ప్రకాశం జిల్లా.</u>**

**<u>ఎస్. ఇ.. కార్యాలయపు ఖర్చుల కొరకు ఆర్.డబ్ల్యు. నిధులను వినియోగించడం- అక్రమము- రూ.1,22,433/-లు.</u>**

క్రింద వివరించినట్లుగా, సూపరింటెండెంటు ఇంజినీరు.(ఆర్.డబ్ల్యు.ఎస్), ఒంగోలు, కార్యాలయపు ఖర్చుల కొరకు మొత్తము రూ.1,22,433/-లు వినియోగించబడినది. సూపరింటెండెంటు ఇంజినీరు.(ఆర్.డబ్ల్యు.ఎస్), కార్యాలయము ప్రభుత్వ కార్యాలయము, కనుక ఈ కార్యాలయమునకు కేటాయించిన బడ్జెటు నుంచి మాత్రమే కార్యాలయముకొరకు ఖర్చు చేయవలెను కానీ, ఉద్దేశించిన ప్రయోజనాల నిమిత్తం విడుదలైన గ్రాంటుల నుంచి ఖర్చు చేయ రాదు. ఈ విధంగా ఖర్చు చేయడం సక్రమము కాదు.

| | | |
|---|---|---|
| వోచరు నెం 12 / 12-05-2003 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. ఇంటర్నెట్ ఛార్జీలు | Rs. 1,200/- |
| వోచరు నెం. 13 / 12-05-2003 | 3/03 & 4/2003 ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 10,344/- |
| వోచరు నెం.14 / 12-05-2003 | ఒంగోలు, హెచ్.ఎస్.సి.నెం.202500 ఎస్. ఇ. పి.ఆర్. ఎలక్ట్రిసిటీ ఛార్జీలు | Rs. 7,842/- |
| వోచరు నెం. 16 / 27-05-2003 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్. నివాస ఫోను నెం. 232274 టెలిఫోను ఛార్జీలు | Rs. 3,042/- |
| వోచరు నెం. 22 / 09-06-2003 | ఎం.ఆర్.ఒ. దాసరికి సొమ్ము బదిలీ (ఫైలు అవసరము) | Rs. 7,620/- |
| వోచరు నెం. 24 / 11-06-2003 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్., ఎస్.సి.నెం.20500 ఎలెక్ట్రిసిటీ ఛార్జీలు | Rs. 4,374/- |
| వోచరు నెం 25 / 17-06-2003 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్, ఎ.బి.ఎక్స్.4473 కు ఆయిలు మరియు లూబిక్రెంటు | Rs. 18,167/- |
| వోచరు నెం. 28 / 23-07-2003 | ఒంగోలు, 231263 ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 7,072/- |

| | | |
|---|---|---|
| వోచరు నెం. 29 / 26-07-2003 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 11,030/- |
| వోచరు నెం. 148 / 17-11-2003 | పొదిలి, ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 1,718/- |
| వోచరు నెం. 170 / 17-12-2003 | పొదిలి, ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 5,112/- |
| వోచరు నెం. 204 / 12-01-2004 | పొదిలి, ఎస్. ఇ. పి.ఆర్.డబ్ల్యు.ఎస్. ఫర్నిచరుకు సంబంధించిన మరమ్మత్తులు | Rs. 370/- |
| వోచరు నెం. 205 / 12-01-2004 | కంటింజెంటు బిల్లు (ఎస్. ఇ) | Rs. 130/- |
| వోచరు నెం 206 / 12-01-2004 | ఎస్. ఇ. పి.ఆర్.కు మరమ్మత్తులు | Rs. 300/- |
| వోచరు నెం. 207 / 12-01-2004 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్. స్టేషనరీ బిల్లు | Rs. 3,290/- |
| వోచరు నెం 208 / 12-01-2004 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్ స్టేషనరి బిల్లు | Rs. 4,321/- |
| వోచరు నెం. 209 / 16-01-2004 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్ టెలి ఫోను ఛార్జీలు | Rs. 4,950/- |
| వోచరు నెం. 210 / 17-01-2004 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్. డబ్ల్యు.ఎస్. టెలి ఫోను ఛార్జీలు | Rs. 300/- |
| వోచరు నెం. 211 / 17-01-2004 | ఒంగోలు, ఎస్. ఇ. పి.ఆర్ టెలి ఫోను ఛార్జీలు | Rs. 534/- |
| వోచరు నెం. 218 / 23-01-2004 | ఎస్. ఇ. పి.ఆర్ టెలి ఫోను ఛార్జీలు | Rs. 5,691/- |
| వోచరు నెం. 219 / 23-01-2004 | ఎస్. ఇ. పి.ఆర్ నివాస గృహపు ఫోను ఛార్జీలు | Rs. 5,584/- |
| వోచరు నెం. 220 / 23-01-2004 | ఎస్. ఇ. పి.ఆర్. టెలిగ్రాము ఛార్జీలు | Rs. 3,684/- |
| వోచరు నెం 263 / 13-02-2004 | ఎస్. ఇ. పి.ఆర్ ఎలెక్ట్రిసిటీ ఛార్జీలు | Rs. 4,485/- |

| | | |
|---|---|---|
| వోచరు నెం. 279 / 16-03-2004 | ఎస్. ఇ. పి.ఆర్ ఎలక్ట్రిసిటీ ఛార్జీలు | Rs. 5,109/- |
| వోచరు నెం 280 / 16-03-2004 | ఎస్. ఇ. పి.ఆర్ స్టేషనరీ బిల్లు | Rs. 6,200/- |
| | మొత్తము | Rs. 1,22,433/- |

(జిల్లా పరిషత్తు ఇంజినీరింగు నిధుల లెక్కల పైఆడిటు నివేదిక లోని పేరా నెం:10)

10.4.3. **జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.**

**వినియోగదారుల విద్యుత్ ఛార్జీలు- సి. ఇ., విజయ నగరం జిల్లా పరిషత్తు వారి నివాస గృహపు విద్యుత్ ఛార్జీల చెల్లింపు- అక్రమము- వసూలు చేయవలసినది- రూ.13,514/-లు.**

| నెల | వోచరు నెం. తేది | మొత్తము రూ. | ఎవరి పేరు మీద బిల్లు జారీ చేసినది. |
|---|---|---|---|
| 10/2003 | 282 / 11-2003 | 2,743/- | జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి , పి.డి, డి.ఆర్.డి.ఎ. క్యాంపు ఆఫీసు భవనములో ఉన్నందున, పి.డి, డి.ఆర్.డి.ఎ., విజయ నగరం పేరుపై |
| 11/2003 | 322 / 12-2003 | 2,405/- | |
| 12/2003 | 378 / 01-2004 | 3,044/- | |
| 01/2004 | 415 / 13-02-2003 | 2,842/- | |
| 02/2004 | 446 / 18-02-2004 | 2,480/- | |
| | మొత్తము | **13,514/-** | |

సి. ఇ., విజయ నగరం జిల్లా పరిషత్తు వారి నివాస గృహములో వాడిన విద్యుత్ ఛార్జీల నిమిత్తం మొత్తము రూ.13,514/-లు, ఈ ఏడాది లో ఎ.పి.ట్రాన్సు కో కు క్రింద వివరించినట్లుగా చెల్లించినారు. సి. ఇ., విజయ నగరం జిల్లా పరిషత్తు వారి నివాస గృహపు విద్యుత్ ఛార్జీలు, విజయ నగరం జిల్లా పరిషత్తు ఛైర్మను అనుమతితో చెల్లింపబడినవి.

కానీ, సి. ఇ., విజయ నగరం జిల్లా పరిషత్తు వారి నివాస గృహపు విద్యుత్ ఛార్జీల చెల్లింపునకు ఏ విధమైన నియమములు లేవు.

(జిల్లా పరిషత్తు సాధారణ నిధుల లెక్కల పైఆడిటు నివేదిక లోని పేరా నెం:18 (2) (బి))

10.5.1. **మండల పరిషత్తు- ఆదిలా బాదు జిల్లా.**

**మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచి కేటాయించిన అంశాలకు కాకుండా ఇతర ప్రయోజనాల నిమిత్తం ఖర్చు చేయడం- సక్రమము కాదు- వసూలు చేయవలసినది.- రూ.20,063/-లు.**

ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం క్రింద ప్ర.ఉ.నెం: 704 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 05-11-94 లందు జారీ చేసిన నియమాల ప్రకారము సాధారణ నిధుల నుంచి చేసిన క్రింద చూపిన ఖర్చులు, సాధారణ నిధులు వినియోగించ వలసిన జాబితాలో లేవు.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 1 | 69 / 09-2003 | జన్మ భూమి 19 వ విడత ఐ.ఎఫ్.ఎన్/ఎన్.ఎఫ్.సి.ఎన్ మరియు ఎఫ్.సి.ఎన్ అప్లికేషను మరియు డేటా షీటు ఛార్జీలు | 3,000/- |
| 2 | 87 / 10-2003 | జన్మ భూమి 19 వ విడత ఐ.ఎఫ్.ఎన్/ఎన్.ఎఫ్.సి.ఎన్ మరియు ఎఫ్.సి.ఎన్ అప్లికేషను మరియు డేటా షీటు ఛార్జీలు | 830/- |
| 3 | 89 / 10-2003 | జన్మ భూమి 19 వ విడత ఐ.ఎఫ్.ఎన్/ఎన్.ఎఫ్.సి.ఎన్ మరియు ఎఫ్.సి.ఎన్ అప్లికేషను మరియు డేటా షీటు ఛార్జీలు | 2,000/- |
| 4 | 181 / 03-2004 | ఐ.ఎస్.ఎల్ మరియు డి.టి.పి. ఛార్జీలు | 1,000/- |
| 5 | 79 / 09-2003 | H. No. 3-38/1, యిందరం కు రూ.250/-చొప్పున 04/02 నుండి 03/03 వరకు ఎస్.పి. ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నిమిత్తం శ్రీ అబ్దుల్ ఖయ్యూం కు అద్దె చెల్లింపు. | 3,000/- |
| 6 | 18 / 03-2004 | H. No. 3-38/1, యిందరం కు రూ.250/-చొప్పున 04/03 నుండి 02/04 వరకు ఎస్.పి. ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నిమిత్తం శ్రీ అబ్దుల్ ఖయ్యూం కు అద్దె చెల్లింపు. | 2,750/- |
| 7 | 75 / 09-2003 | ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భముగా మెటీరియల్ కొనుగోలు | 7,483/- |
| | | **మొత్తము** | **20,063/-** |

(సాధారణ నిధుల లెక్కల పైఆడిటు నివేదిక లోని పేరా నెం:3(1) & (2) )

10.5.2. **<u>మండల పరిషత్తు- కొయ్యల గూడెం- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**

**<u>శ్రీ ఆర్ వీరాస్వామి, జీపు డ్రైవరుకు జీత భత్యముల చెల్లింపు- సక్రమము కాదు- రీ-ఇంబర్స్ మెంటు ఆవశ్యకత- రూ. 60,102/-</u>**

ముఖ్య కార్య నిర్వహణాధికారి లేఖ నెం: 46/4752/02 తేది 05-11-2002 ఉత్తర్వుల ప్రకారము,క్రింది వోచర్లలో శ్రీ ఆర్. వీరాస్వామి, జీపు డ్రైవరుకు సాధారణ నిధుల నుంచి జీత భత్యముల నిమిత్తం రూ.60,102/-లు డ్రా చేయబడినది.

ప్ర. ఉ. నెం: 170 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి(అకౌంట్స్-2) శాఖ తేది 09-05-2002 మరియు ప్ర.ఉ.నెం: 171 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి(అకౌంట్స్-2) శాఖ తేది 09-05-2002 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము, క్రమబద్ధీకరించిన మండల పరిషత్తు ఉపాధ్యేతర సిబ్బంది వేతనములు 1-04-2002 నుంచి ట్రెజరీ నుండి డ్రా చేయవలసినది. ఈ ఉత్తర్వులకు విరుద్ధముగా, శ్రీ ఆర్. వీరాస్వామి, జీపు డ్రైవరుకు సాధారణ నిధుల నుంచి

జీతభత్యములు చెల్లింపు చేయుట సక్రమము కాదు. ఈ మొత్తాన్ని మండల పరిషత్తు సాధారణ నిధులకు తిరిగి జమ చేయవలసినది.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 85 / 06-2003 | 01/2003 నెలకు జీతము | 6,548/- |
| 2 | 86 / 06-2003 | 02/2003 నెలకు జీతము | 6,548/- |
| 3 | 224 / 15-11-2003 | 03/2003 నెలకు జీతము | 6,548/- |
| 4 | 266 / 05-01-2004 | 08/2003 నుండి 11/2003 వరకు జీతము | 27,272/- |
| 5 | 308 / 08-03-2004 | 01/2004 నెలకు జీతము | 6,593/- |
| 6 | 309 / 08-03-2004 | 02/2004 నెలకు జీతము | 6,593/- |
| | | **మొత్తము** | **60,102/-** |

(సాధారణ నిధుల లెక్కల పై ఆడిటు నివేదిక లోని పేరా నెం:8(2) )

10.5.3. **మండల పరిషత్తులు- పశ్చిమ గోదావరి జిల్లా**
**విద్యా- వేతన గ్రాంటు- సక్రమముగా వినియోగించకపోవడం- రూ.1,33,161/-లు.**

జిల్లా విద్యాశాఖాధికారి చే విడుదల చేయబడి జిల్లా ఆడిటు అధికారి ధృవీకరించిన వేతన గ్రాంటును క్రింద చెప్పిన కంటింజెంటు అంశాలపై ఖర్చు చేసి తప్పుగా వినియోగించడమైనది.

| క్రమ సంఖ్య | ఎగ్జిక్యూటివ్ అధికారి పేరు | జిల్లా ఆడిటు అధికారి చే విడుదల చేయబడిన గ్రాంటు రూ. | కంటింజెన్సీల నిమిత్తం ఖర్చు చేయబడిన మొత్తము | అధికంగా చేయబడిన ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| 1 | మండల విద్యాధికారి, తాళ్ళపూడి | 24,690/- | 91,250/- | 66,560/- |
| 2 | మండల విద్యాధికారి, కొయ్యల గూడెం | 29,655/- | 64,230/- | 34,575/- |
| 3 | మండల విద్యాధికారి, ఆకివీడు | 29,724/- | 53,117/- | 23,393/- |
| 4 | మండల విద్యాధికారి, ఆచంట | 29,229/- | 37,862/- | 8,663/- |
| | | | **మొత్తము** | **1,33,161/-** |

వేతన గ్రాంటు ఉపాధ్యాయుల వేతనములకు మాత్రమే సంబంధించినది. కానీ, దీనిని స్టేషనరీ కొనడం, కరెంటు బిల్లులు, ప్రకటన ఛార్జీలు, మరియు బ్యాంకు కమీషను చెక్కులు మొదలైన విద్యా కంటింజెన్సీలకు తప్పుగా వినియోగించడం జరిగినది.

(సాధారణ నిధుల లెక్కల పై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 17, 18(2), 14 & 19)

10.5.4. <u>మండల పరిషత్తు- రావులపాలెం- తూర్పు గోదావరి జిల్లా.</u>

**<u>ప్రైవేటు ఏజన్సీల ద్వారా స్టీలు ఫర్నీచరు కొనుగోలు- నిధులను సక్రమముగా వినియోగించకపోవడం- రూ.31,146/-లు.</u>**

క్రింద చూపిన వోచర్ల ద్వారా, రూ.31,146/-లు డ్రా చేసి స్టీలు ఫర్నీచరు కొనుగోలు నిమిత్తం ఎం/ఎస్ సదరన్ ఏజన్సీస్, రావులపాలెంకు చెల్లించినారు.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 72 / 12-2003 | బిల్లు నెం: 1006 తేది 30-11-2003 లో, ఎం/ఎస్. సౌతరన్ ఏజన్సీస్, రావుల పాలెం నుండి స్టీలు అలమారాల కొనుగోలు | 20,764/- |
| 2 | 89 / 25-12-2003 | ఎం.పి.డి.ఒ., రావుల పాలెం మండల పరిషత్తు, బిల్లు నెం. 1008 / 08-12-2003 ద్వారా గోదెజ్ స్టోర్ వెల్-1 మోడల్-2 కొనుగోలు. | 10,382/- |
| | | **మొత్తము** | **31,146/-** |

ప్ర.ఉ.నెం: 148 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.ఎడ్మిన్.1) శాఖ తేది.21-10-2000 నందు జారీ చేసిన ఆర్థిక బదలాయింపుల ప్రకారము, జిల్లా లోని యూనిట్ అధికారులు రూ. 10,000/-లు వరకు ఫర్నీచరు కొనుగోలు చేయవచ్చును. కానీ, ఏ విధమైన బడ్జెటు కేటాయింపు లేకుండా, నిర్వహణాధికారి సాధారణ నిధుల నుంచి రూ.31,146/-లు వెచ్చించి ఫర్నీచరు కొనుగోలు చేయబడినది. ప్రభుత్వ ఆమోదము పొందిన సెంట్రలు జైలు, రాజమండ్రి వంటి ఏజన్సీల నుంచి ఫర్నీచరు అందుబాటులో లేదన్న ధృవీకరణ పత్రము పొందకుండానే, ప్రైవేటు ఏజన్సీల నుంచి ఫర్నీచరు కొనుగోలు చేయబడినది. ఇది నిధులను సక్రమముగా వినియోగించకపోవడం అవుతుంది, మరియు దీనికి ప్రభుత్వ ఆమోదము పొందవలసి ఉంది.

(సాధారణ నిధుల లెక్కల పై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(ఎ))

10.5.5. <u>మండల పరిషత్తు- బందరు- కృష్ణా జిల్లా.</u>

**<u>ఎస్.జి.ఆర్.వై.గ్రాంటు- సర్పంచుల ట్రైనింగు ప్రోగ్రాముకు ఖర్చు చేయడం- నిధులను సక్రమముగా వినియోగించక పోవడం- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.13,233/-లు.</u>**

2003, మే, జూన్ మాసాలలో నిర్వహించిన సర్పంచుల ట్రైనింగు ప్రోగ్రాము నిమిత్తం రూ.13,233/-లు ఖర్చు చేయబడినది.

గ్రామీణ ప్రాంతాలలో అధిక వేతన ఉపాధి, ఆహార సంరక్షణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతి సౌకర్యాలు కలుగ చేయడమే కాకుండా, పోషక ప్రమాణాల పెంపుదల, ఎస్.జి.ఆర్.వై. స్కీము యొక్క ముఖ్య ఆశయము. కనుక కార్య నిర్వహణాధికారి పై విధంగా ఖర్చు చేసిన మొత్తము ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధము. ఇది నిధులను సక్రమముగా వినియోగించకపోవడం అవుతుంది, మరియు ఈ మొత్తాన్ని వసూలు చేయవలసి ఉంది.

(ఎస్.జి.ఆర్.వై.నిధుల లెక్కల పై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5(1))

10.5.6. <u>మండల పరిషత్తు- దుర్గి- గుంటూరు జిల్లా.</u>

**<u>డిజిటల్ కెమేరా కొనుగోలుకై చేసిన ఖర్చు- అసాధారణ ఖర్చు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడం- రూ.13,500/-లు.</u>**

మండల ఉపయోగార్థము, వోచరు నెం:120/29-10-2003 ద్వారా రూ.13,500/-లు డ్రా చేసి కొడక్ సి.ఎక్స్. 4200 డిజిటల్ కెమేరా ధర నిమిత్తం 'రాం ఇన్ ఫో టెక్' కు చెల్లించినారు. కానీ, సాధారణ నిధుల నుంచి ఆ ఖర్చు చేయడానికి సంబంధిత అధికారుల నుంచి ముందుగా అనుమతి పొంది యుండ లేదు. కొనుగోలు చేసిన వస్తువు శాశ్వతమైనది కాబట్టి, ఈ కొనుగోలు విషయం టూల్స్ అండ్ ప్లాంట్స్ రిజిష్టరులో నమోదు చేయవలసి ఉన్నది. కానీ, అట్లు నమోదు చేయలేదు. సంబంధిత అధికారి నుంచి మంజూరు ఉత్తర్వులు లేకుండా, పై విధంగా చేసిన ఖర్చు నిధులను సక్రమముగా ఖర్చు చేయక పోవడం అవుతుంది. కనుక పై మొత్తము ఆడిటు నందు అనుమతింప బడదు మరియు అభ్యంతరకరము.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:4)

10.5.7. <u>మండల పరిషత్తు- కొల్లూరు- గుంటూరు జిల్లా.</u>

**<u>అడ్వాన్సులు- ఉపాధ్యాయ సిబ్బందికి పండుగ అడ్వాన్సుల చెల్లింపు- నిధులను సక్రమముగా ఖర్చు చేయక పోవడం- రూ.3,10,500/-లు.</u>**

2003-04 సంవత్సరములో క్రింది వోచర్ల లో రూ.3,10,500/-లు డ్రా చేసి ఉపాధ్యాయ సిబ్బందికి పండుగ అడ్వాన్సుగా చెల్లించినారు. కానీ, పండుగ అడ్వాన్సుల చెల్లింపు సరిగా ఉన్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి గాను, రివాల్వింగు నిధుల వివరములు, దానికి సంబంధించిన ఫైలు ఆడిటుకు సమర్పించ లేదు. రివాల్వింగు నిధుల మొత్తాలు మోనిటర్ చేయకుండానే, సంబంధిత ఎగ్జిక్యూటివ్ అధికారులు, పండుగ అడ్వాన్సులను చెల్లించినట్లుగా ఆడిటులో తెలియ వచ్చినది. సమితులను పునర్నిర్మాణము చేసినపుడు, రూ.30,000/-లు మాత్రమే సమితులు కాని మండలములకు ఈ పద్దు కింద కేటాయింపు జరిగినది. కానీ, పైన తెల్పిన పెద్ద మొత్తాన్ని ఈ పద్దు కింద వేతన గ్రాంటుకు మళ్ళించి ఖర్చు చేయడం గ్రాంటులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది. ఇది క్రమ విరుద్ధము.

| వోచరు నెం | మొత్తము రూ. |
|---|---|
| 101/A / 04-2003 | 1,32,000/- |
| 1013/A / 12-2003 | 75,000/- |
| 1108/A / 01-2004 | 78,000/- |
| 1108/B / 01-2004 | 7,500/- |
| 1298 / 03-2004 | 18,000/- |
| **మొత్తము** | **3,10,500/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:9)

10.5.8. <u>మండల పరిషత్తు- ప్రత్తిపాడు- గుంటూరు జిల్లా.</u>

**<u>2 కంప్యూటర్ల కొనుగోలు- ఒక కంప్యూటరు కొనడానికి అనుమతి- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము- రూ.68,912/-లు.</u>**

2 కంప్యూటర్లు, 2 ప్రింటర్లు, ఎం.ఎస్.సాఫ్ట్ వేరు, యు.పి.ఎస్. మొదలైన వాని కొనుగోలు నిమిత్తం రూ.1,54,681/-ల సొమ్ము వోచరు నెం: 141/16/10-2003 ద్వారా డ్రా చేసి ఎ.పి. టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ కు చెల్లించినారు. కానీ, ఆ కంపెనీ రూ.1,52,329/-లకు బిల్లు పంపుతూ, మిగిలిన రూ.2,352/-లు వాపసు చేయబడినది.

| క్రమ సంఖ్య | ఉత్పత్తి పేరు | మొత్తము రూ. |
|---|---|---|
| 1 | WSG-10845 జి.యి.సిస్టం పి4/24/512 కాచే/256 ఎం.బి డిడీఆర్ రామ్/40GBHDD /144FDD 15' కలరు మోనిటరు / 104 కీ బోర్డు/ps2/2 స్క్రోల్ మౌస్ /52xCDR, MM KIT/ వెబ్ కెమెరా తో LOG/TECH/Internal CD-RW/10/100 E NET/ISP,IPP, IPS/2&2 యు.ఎస్.బి.పోర్టులు/ విండోస్ ఎక్స్.పి.ప్రొఫెషనల్ సి.డి. | 42,749-58 |
| 2 | WSG-10848 జి.యి.సిస్టం పి4/24/512 కాచే/256 ఎం.బి డిడీఆర్ రామ్/40GBHDD /144FDD 15' కలరు మోనిటరు / 104 కీ బోర్డు/ps2/2 స్క్రోల్ మౌస్ /52xCDR, MM KIT తో 10/100 E NET/ISP,IPP, IPS/2&2 యు.ఎస్.బి.పోర్టులు/ విండోస్ ఎక్స్.పి.ప్రొఫెషనల్ సి.డి. | 38,750-40 |
| 3 | టి.వి.ఎస్.యి. ఎం.ఎస్.పి. 345 డాట్ మాట్రిక్స్ ప్రింటర్ | 12,000-00 |
| 4 | HPLJ 1015 ప్రింటరు | 14,300-00 |
| 5 | HPSJ 2400 స్కానరు | 3,730-00 |
| 6 | ఎం.ఎస్.ఆఫిసు ఎక్స్.పి.స్టాండర్డు | 15,315-04 |
| 7 | శ్రీ లిపి పెరల్ (తెలుగు ఫాంటు) | 4,850-00 |
| 8 | యు.పి.ఎస్. ఖరీదు | 13,380-00 |
| | **మొత్తము** | **1,45,075-00** |
| 9 | 5% ఎ.పి.టి.ఎస్. సర్వీసు ఛార్జీలు | 7,254-00 |
| | | **1,52,329.00** |

స.మె.నెం:8483/ సి.పి.ఆర్.& ఆర్.ఇ/+11/2002 తేది 21-02-2003 ద్వారా మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచి సొమ్ము వెచ్చించి స్టాండర్డ్ కొలతలతో ఒక కంప్యూటరు కొనడానికి పంచాయితీ రాజ్ శాఖ కమీషనరు అనుమతించినారు. లేఖ నెం:1545/03 ఎ4 ద్వారా గుంటూరు జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి జిల్లా లోని ఎం.పి.డి.ఒ.లకు ఎన్.ఐ.సి. యొక్క డి.ఐ.ఒ.గారు ఇచ్చిన కొలతలతో ఒక కంప్యూతరు కొనుగోలు చేయవలసినదిగా ఆదేశించినారు.

ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆదేశాల ప్రకారము ఎన్.ఐ.సి. యొక్క డి.ఐ.ఒ.గారి సూచనల మేరకు కొనుగోలు చేయవలసిన అంశములు క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | ఉత్పత్తి పేరు | మొత్తము రూ. |
|---|---|---|
| 1 | WSG-10845 జి.యి.సిస్టం పి4/24/512 కాచే/256 ఎం.బి డిడీఆర్ రామ్/40GBHDD /144FDD 15' కలరు మోనిటరు / 104 కీ బోర్డు/ps2/2 స్క్రోల్ మౌస్ /52xCDR, MM KIT/ వెబ్ కెమెరా తో LOG/TECH/Internal CD-RW/10/100 | 38,750-40 |
| 2 | డాట్ మాట్రిక్స్ ప్రింటం | 12,000-00 |
| 3 | ఎం.ఎస్.ఆఫిసు ఎక్స్.పి.స్టాండర్డు | 15,315-04 |
| 4 | యు.పి.ఎస్. ఖరీదు | 13,380-00 |
| | | 79,445-00 |
| 5 | 5% ఎ.పి.టి.ఎస్. సర్వీసు ఛార్జీలు | 3,972-25 |
| | **ఖర్చు చేయవలసిన మొత్తము** | **83,417-00** |
| **అధికంగా ఖర్చు చేసిన సొమ్ము = రూ. 1,52,329 - 83,417 = రూ.68,912/-** | | |

సంబంధిత అధికారి మంజూరు చేయకుండా ఖర్చు చేసిన పై మొత్తము నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది. కనుక, ర్.68,912/-ల ఖర్చు ఆడిటు నందు అనుమతింప బడదు. కనుక, ఇది అభ్యంతరకరము.
(ఆడిటు నివేదిక లోని పేరా నెం:4)

10.5.9. <u>మండల పరిషత్తు- సింహాద్రి పురము- కడప జిల్లా.</u>

**<u>ఎల్.టి.సి క్లైములు- సాధారణ నిధుల నుంచి ఉద్యోగులకు చెల్లింపులు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ34,758/-లు</u>**

మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచి రూ.34,758/-లు డ్రా చేసి సింహాద్రిపురము మండల పరిషత్తు ఉద్యోగులకు ఎల్.టి.సిక్లైముల నిమిత్తం చెల్లించినారు. ఉద్యోగుల ఎల్.టి.సి బిల్లులు ముందుగా ప్రీ ఆడిటు కాబడి, ఆ ఖర్చును సాధారణ నిధుల నుంచి కాకుండా, వేతన గ్రాంటు నుండి ఖర్చు చేయవలసి ఉంది. ఆ విధంగా సాధారణ నిధులను సక్రమముగా వినియోగించక పోవడము జరిగినది. కనుక దాన్ని వసూలు చేయుటకై తక్షణ చర్య తీసికొనవలసినది.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | పేరు మరియు హోదా శ్రీ/శ్రీమతి | ఎల్.టి.సి.బిల్లు మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 201 / 03-2004 | ఎం.డి.సత్యనారాయణ రావు, సూపరింటెండెంటు | 5,370/- |

| | | | |
|---|---|---|---|
| 2 | 202 / 03-2004 | ఎ.బి.రాఘవ రెడ్డి, సీనియరు అసిస్టెంటు | 5,370/- |
| 3 | 203 / 03-2004 | జి. మహబూబ్ బాషా, జూనియర్ అసిస్టెంటు | 5,360/- |
| 4 | 204 / 03-2004 | సి.కృష్ణా రెడ్డి, టైపిస్టు | 5,370/- |
| 5 | 205 / 03-2004 | ఎస్. రాముడు అటెండరు | 7,518/- |
| 6 | 206 / 03-2004 | ఎస్. హుస్సైను బీ, అటెండరు | 2,148/- |
| 7 | 207 / 03-2004 | ఎస్. షఫీవుల్లా, అటెండరు | 3,222/- |
| | | **మొత్తము** | **34,758/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 27)

10.5.10. **<u>మండల పరిషత్తు- ఖమ్మం (రూరల్)- ఖమ్మం జిల్లా.</u>**

**<u>ఎలిమెంటరీ విద్య- టీచింగు గ్రాంటు నుంచి స్వీపర్ల జీతాల చెల్లింపులు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ. 50,970/-లు</u>**

కంటింజెన్సీల క్రింద స్వీపర్ల జీతాల నిమిత్తం కంటింజెంటు గ్రాంటు రూపంలో రూ.40,950/-లు విడుదల కాగా, ఆ గ్రాంటును మించి రూ.50,970/-లు స్వీపర్ల జీతాల కోసము అధికంగా ఖర్చు చేసినారు. ఇది క్రమ విరుద్ధము మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది ఈ మొత్తాన్ని రీ ఇంబర్స్ చేయడానికి తక్షణ చర్య తీసికొన వలసి ఉంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 3)

10.5.11. **<u>మండల పరిషత్తు- ఆలేరు- నల్గొండ జిల్లా.</u>**

**<u>విద్య- టీచింగు గ్రాంటు నుంచి పార్టు టైము ఫరాష్ ల జీతాల చెల్లింపులు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ. 1,99,639/-లు.</u>**

జిల్లా విద్యాశాఖాధికారి విడుదల చేసిన కంటింజెంటు గ్రాంటు నుంచి కాకుండా, రాష్ట్ర ఆడిటు శాఖ ద్వారా విడుదల అయిన టీచింగు గ్రాంటు నుంచి ఫరాష్ ల జీతాల నిమిత్తం రూ.1,99,639/-లు ఖర్చు చేసినారు. కానీ, ఆ మొత్తాన్ని నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి నుంచి కంటింజెంటు గ్రాంటు కింద విడుదల చేయించుకొని, ఆడిటు పూర్తి అయ్యేవరకు టీచింగు గ్రాంటుకు రీ-ఇంబర్స్ చేయ లేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13)

10.5.12. **<u>మండల పరిషత్తు- రామన్న పేట- నల్గొండ జిల్లా.</u>**

**<u>విద్యా- అనుమతింపబడిన అంశాలకు కాకుండా ఇతరములకు చెల్లింపులు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడం- రూ. 2,23,955/-లు.</u>**

జిల్లా విద్యాశాఖాధికారి విడుదల చేసిన కంటింజెంటు గ్రాంటు నుంచి కాకుండా, రాష్ట్ర ఆడిటు శాఖ ద్వారా విడుదల అయిన టీచింగు గ్రాంటు నుంచి స్వీపర్ల జీతాలు, ప్రధానోపాధ్యాయుల రవాణా భత్యము, పాఠశాల కంటిజెన్సీల నిమిత్తం రూ.2,23,955/-లు ఖర్చు చేసినారు. కానీ, ఇది క్రమ విరుద్ధము మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 18)

10.5.13. **<u>మండల పరిషత్తు- హత్నూరు- మెదక్ జిల్లా.</u>**

**<u>ఎలిమెంటరీ విద్య- టీచింగు గ్రాంటు నుంచి పంచాయితీ రాజ్ టీచర్ల వేతనముల చెల్లింపులు- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ. 1,37,325/-లు.</u>**

కంటింజెన్సీల కింద పంచాయితీ రాజ్ టీచర్ల వేతనముల నిమిత్తం కంటింజెంటు గ్రాంటు రూ.60,541/-లు విడుదల కాగా, ఆ విడుదలైన మొత్తం కంటె రూ.1,37,325/-లు అధికంగ ఖర్చు చేయబడినది. ఈ అధిక మొత్తము విద్యా టీచింగు గ్రాంటు నుంచి ఖర్చు చేయడం సక్రమము కాదు. ఇది నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13)

10.5.14. **మండల పరిషత్తు- రామడుగు- కర్నూలు జిల్లా.**

**పార్టు టైము కంటింజెంటు ఉద్యోగుల వేతనములు టీచింగు గ్రాంటు నుంచి చెల్లింపు- క్రమ విరుద్ధము- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ. 1,74,610/-లు.**

పాఠశాలలో వాచ్ మన్ లు, స్వీపర్లు మొదలైన అనుమతి పొందిన కంటింజెంటు ఉద్యోగుల వేతనములను ప్ర.ఉ.నెం: 16 విద్యా (ఎఫ్) శాఖ తేదీ 09-01-82 ప్రకారము జిల్లా విద్యా శాఖాధికారి విడుదల చేసిన కంటింజెంటు గ్రాంటు నుంచి చెల్లించ వలసి ఉంటుంది.

పై ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధముగా కంటింజెంటు ఉద్యోగుల వేతనములు రూ.1,74,610/-లు, ఉపాధ్యాయుల జీతభత్యముల చెల్లింపుకై విడుదలైన టీచింగు గ్రాంటు నుంచి చెల్లించడం జరిగినది. ఇది క్రమ విరుద్ధము మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 16)

10.5.15. **మండల పరిషత్తు- సిరిసిల్లా- కరీంనగర్ జిల్లా.**

**టీచింగు గ్రాంటు ను పార్టు టైము కంటింజెంటు ఉద్యోగుల వేతనములు చెల్లించుటకు వినియోగించడం-- క్రమ విరుద్ధము- నిధులను సక్రమముగా వినియోగించక పోవడము - రూ. 2,69,142/-లు.**

పాఠశాలలో వాచ్ మన్ లు, స్వీపర్లు మొదలైన అనుమతి పొందిన కంటింజెంటు ఉద్యోగుల వేతనములను ప్ర.ఉ.నెం: 16 విద్యా (ఎఫ్) శాఖ తేదీ 09-01-82 ప్రకారము జిల్లా విద్యా శాఖాధికారి విడుదల చేసిన కంటింజెంటు గ్రాంటు నుంచి చెల్లించ వలసి ఉంటుంది.

పై ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధముగా కంటింజెంటు ఉద్యోగుల వేతనములు రూ. 2,69,142/-లు, ఉపాధ్యాయుల జీతభత్యముల చెల్లింపుకై విడుదలైన టీచింగు గ్రాంటు నుంచి చెల్లించడం జరిగినది. ఇది క్రమ విరుద్ధము మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12)

10.6.1. **గ్రామ పంచాయితీలు- గుంటూరు జిల్లా**

**స్టేట్ ఫైనాన్సు నిధులు, గ్రామ పంచాయితీ లలో కేటాయించిన ప్రయోజనాలకు కాకుండా, ఇతరములకు ఖర్చు చేయడం- నిధులను సక్రమముగా వినియోగించక పోవడం- రూ.1,84,888/-లు.**

గుంటూరు జిల్లా గ్రామ పంచాయితీ లలో, క్రింది వోచర్ల లో స్టేట్ ఫైనాన్సు నిధుల నుంచి రూ.1,84,888/- లను ఎలక్ట్రికల్ సామాను, ప్రజా ఆరోగ్య అవసరమైన వస్తువులను కొనుగోలు చేయుటకై క్రింద వివరించినట్లుగా ఖర్చు చేయబడినది.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేదీ | గ్రామ పంచాయితీ పేరు మరియు మండలము | ఖర్చు వివరములు | ఖర్చు చేసిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | 101 / 30-10-2003 | నంబూరు (ఎన్), పెద కాకాని మండలం | ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం | 62,159/- | 15 |
| 2 | - | మల్లవరం, రెంట | ఎలక్ట్రికల్ సామాను | 13,329/- | 2 (G) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | చింతల మండలం | కొనుగోలు | | |
| 3 | / 31-01-2004 | పలవాయిగాటె, రెంట చింతల మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 12,767/- | 3 |
| 4 | / 02-2004 | గోలి, రెంట చింతల మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 22,858/- | 1 (G) |
| 5 | / 29-08-2003 | కంచరగుంట, దుర్గి మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 11,106/- | 3 |
| 6 | / 15-09-2003 | కోలగుట్ల, దుర్గి మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 17,034/- | 2 (G) |
| 7 | / 04-08-2003 | తెరాలె, దుర్గి మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 11,563/- | 3 |
| 8 | / 13-08-2003 | కాకిరాల, దుర్గి మండలం | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 8,017/- | 3 |
| 9 | / 05-08-2003 & 07-11-2003 | కోనంకి, పిడుగురాళ్ళ మండలం | ఇతర ఖర్చులు | 26,055/- | 1 (B) |
| | | | **మొత్తము** | **1,84,888/-** | |

ఆర్.ఒ.సి.నెం:5310/03-జి7 తేది 19-07-2003 లో గుంటూరు జిల్లా కలెక్టరు (పి.డబ్ల్యు) వారు జారీ చేసిన సూచనల ప్రకారము, 2వ స్టేట్ ఫైనాన్సు నిధులను కాపిటల్ పనుల కొరకు మరియు నిర్వహణ ఖర్చులు కనీసం 25% నుంచి 50% లోపల కేటాయింపు తో, ఏ విధమైన నిధుల మళ్ళింపు లేకుండావినియోగించడం.

కానీ, పైన వివరించినట్లుగా గ్రామ పంచాయితీలకు విడుదలైన ఎస్.ఎఫ్.సి.గ్రాంటులను ఉద్దేశించిన ప్రయోజనాల నిమిత్తం వినియోగించ లేదు. కనుక ఇది నిధులను సక్రమముగా వినియోగించక పోవడము అవుతుంది.

## 6. ఇయర్ మార్కు చేయబడిన (ప్రత్యేక పరచబడిన) నిధులను వినియోగించక పోవడం

11.1 ప్ర.ఉ.నెం: 446, 447 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (ప్రోగ్రాము-3) శాఖ తేది.29-10-98, ప్ర.ఉ.నెం: 38 స్త్రీ శిశు సంక్షేమ శాఖ తేది.29-05-98 లను, ప్ర.ఉ.నెం.704 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది.05-11-94 తో కలిపి చదువగా, పై ఉత్తర్వులలో జారీ చేసిన ప్రభుత్వ ఆదేశాల ప్రకారము, ప్రతి జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, వాని సాధారణ నిధుల నుంచి క్రింద చూపిన రేట్ల లో నిధులను ఇయర్ మార్కు చేసి, ఎస్.సి, ఎస్.టి, స్త్రీ శిశు సంక్షేమం, వాని అభివృద్ధి స్కీముల కొరకు వానిని వినియోగించవలసి ఉంటుంది.

1. ఎస్.సి.ల కొరకు : 15%
2. ఎస్.టి ల కొరకు : 6%
3. స్త్రీ శిశు సంక్షేమం కొరకు : 15%

11.2. అంతేగాక, పై విధంగా ఇయర్ మార్కు చేసిన నిధులలో 1/3 వ వంతు భాగాన్ని సంవత్సరము మొదట్లో సంబంధిత ఎ.పి.ఎస్.సి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను/ ఎ.పి.ఎస్.టి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను/ఎ.పి.వుమన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను, తత్సంబంధ కార్పొరేషనులకు, సదరు కేటగిరీల ఉపయోగార్థము అందజేయ వలెను. మిగిలిన 2/3 వ వంతు నిధులను జిల్లా పరిషత్తులు/మండల పరిషత్తులు ఆ యా జిల్లా పరిషత్తు/మండల పరిషత్తు పరిధి లోని ఎస్.సి/ఎస్.టి/ స్త్రీ శిశు సంక్షేమం ల ప్రయోజనార్థము వినియోగించ వలెను. ఈ 2/3 వ వంతు

నిధులలో ఆర్థిక సంవత్సరాంతానికి వినియోగించని మిగులు నిల్వలు ఉన్నపక్షంలో, ఆ మొత్తము సంబంధిత కార్పొరేషనుకు చెందుతుంది.

11.3. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇయర్ మార్కు చేయవలసిన నిధులను లెక్క కట్టి తత్సంబంధ బడ్జెటు అంచనాల లో కేటాయించినప్పటికిని, చాలా సందర్భాలలో వాటిని సంవత్సరము మొదట్లో సంబంధిత కార్పొరేషన్లకు పంపక పోవడం, జిల్లా పరిషత్తు/ మండల పరిషత్తు లచే అవి పూర్తిగా వినియోగించక పోవడం ఆడిటు నందు గమనింప బడినది. వినియోగించకుండా మిగిలిన మొత్తాన్ని సంవత్సరము చివర ఆయా కార్పొరేషన్లకు చాలా సందర్భాలలో జమ చేయ లేదు. ఈ విధంగా చర్య తీసుకొనక పోవడం వలన నిధులను ఇయర్ మార్కు చేయు ప్రయోజనము వీగి పోతుంది. అటువంటి అక్రమములు ఆడిటు నివేదికలందు అభ్యంతర పరచడమైనది.

11.5.1 <u>**జిల్లా పరిషత్తు- నల్గొండ జిల్లా.**</u>

<u>**వినియోగించక పోవడం వల్ల గ్రాంట్ల మొత్తము కాల పరిమితి ముగిసి కాల దోషం పట్టడం (లాప్స్ కావడం).**</u>

ప్ర.ఉ.నెం: 43 ఆర్థిక మరియు ప్రణాళిక (డబ్ల్యు &ఎం) శాఖ తేది 22-04-2000 లోని ఆదేశాల ప్రకారము, గ్రాంట్లు వినియోగించే గరిష్ఠకాల పరిమితి 12 నెలలుగా నిర్ణయింప బడినది. కొన్ని గ్రాంట్లకు ఈ సౌకర్యము వర్తించదు. అవి ఆర్థిక సంవత్సరము ముగిసే నాటికి కాలపరిమితి ముగిసి పోతుంది. క్రింద చూపిన మొత్తాలు ఆశించిన ప్రయోజనాలు పొందకుండా, వానిని పూర్తిగా వినియోగించక మునుపే కాల పరిమితి ముగిసి కాల దోషం పట్టినాయి.

| క్రమ సంఖ్య | గ్రాంటు ప్రయోజనము | విడుదలైన మొత్తము రూ. | లాప్స్ అయిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 6% ఇ.ఎం.ఎఫ్., ఎస్.టి. సంక్షేమం కొరకు | 14,02,462/- | 10,07,837/- |
| 2 | 15% ఇ.ఎం.ఎఫ్., ఎస్.సి. సంక్షేమం కొరకు | 35,06,156/- | 25,36,156/- |
| 3 | 15% ఇ.ఎం.ఎఫ్., స్త్రీ శిశు సంక్షేమం కొరకు | 35,06,156/- | - |
| | | **మొత్తము** | **35,43,993/-** |

(సాధారణ నిధుల ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5(సి))

11.6.1 <u>**మండల పరిషత్తు- దాచేపల్లి- గుంటూరు జిల్లా.**</u>

<u>**స్త్రీ మరియు శిశు సంక్షేమ నిధి- నిధులు ఉన్నప్పటికిని, ఏ విధమైన అభివృద్ధి పథకాలు చేపట్టక పోవడం- వినియోగించని మొత్తాన్ని, స్త్రీ శిశు సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషను కు వాపసు చేయక పోవడం.**</u>

2003-04 వార్షిక లెక్కలను పరిశీలించగా, ఆర్థిక సంవత్సరము ప్రారంభము నాటికి సాధారణ నిధులందు రూ.7,52,655/-లు అందుబాటులో ఉంది. ఈ మొత్తాన్ని వినియోగించి, ఏ విధమైన అభివృద్ధి పథకాలు చేపట్ట లేదు. స్త్రీ శిశు సంక్షేమం కొరకు సంబంధిత అభివృద్ధి పథకాలు చేపట్టుట కొరకై ప్రతి మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచి 15% స్త్రీ శిశు సంక్షేమం కొరకు కేటాయించవలసినదిగా ప్రభుత్వము ఆదేశించినది. సంబంధిత అధికారులు చర్య తీసుకొనక పోవడం వలన నిధులను ఇయర్ మార్కు చేయడానికి గల ప్రయోజనము నిరర్థకమగుచున్నది.

అంతేగాకుండా, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగావినియోగించని మొత్తాన్ని స్త్రీ శిశు సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషను కు జమ చేయ లేదు. పై వినియోగించని మొత్తాన్ని సంబంధిత కార్పొరేషనుకు జమ యుటకై తగు చర్య తీసుకొన వలసినది మరియు భవిష్యత్తులో ఇయర్ మార్కు చేసిన నిధులను తత్సంబంధ ప్రయోజనాలకై వినియోగించవలసినది.

(స్త్రీ శిశు సంక్షేమ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం: 13).

11.6.2. <u>మండల పరిషత్తు- నకరికల్లు- గుంటూరు జిల్లా.</u>

<u>**రూ.2,24,324/-లు కాలదోషం చెందటం వలన ప్రభుత్వమునకు వాపసు చేయుట- అభ్యంతరము.**</u>

మండల పరిషత్తు పరిధిలో స్త్రీ శిశు సంక్షేమ ఖాతా పద్దు కింద నిధులు ఉన్నప్పటికిని, ఆ నిధులను స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి పథకాల కొరకు ఖర్చు చేయ లేదు. ఈ నిధులను వినియోగించుటకై సరియైన ప్రణాళిక సిద్ధము చేయని కారణంగా పి్ర..నెం: 43 క్రింద ఈ ఇయర్ మార్కు చేసిన నిధులు రూ.2,24,824/-లు ప్రభుత్వమునకు వాపసు చేయబడినవి. నిర్వాహక అధికారులు, తగు చర్యలు తీసుకొనని కారణంగా, అభివృద్ధి పథకాల ప్రయోజనాన్ని ఆ మండలం లోని స్త్రీలు, పిల్లలు పొంద లేక పోయినారు. అందువలన, ముందుగానే, అందుబాటులో ఉన్న ఇయర్ మార్కు నిధులను వినియోగించుకొనే ప్రణాళికను సిద్ధము చేసికొని, దానికి సకాలంలో ఆమోదము పొంది, పథకాలను అమలు చేయడం వలన ఈ ఇయర్ మార్కు నిధుల పూర్తి ప్రయోజనాన్ని పొంద వచ్చును.

(స్త్రీ శిశు సంక్షేమ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం: 14).

11.6.3 <u>.మండల పరిషత్తు- మారాపల్లి- రంగా రెడ్డి జిల్లా.</u>

<u>**ఇయర్ మార్కు చేసిన నిధులు కేటాయించక పోవడం- అభివృద్ధి పథకాలు చేపట్టక పోవడం- కేటాయింపు ఆవశ్యకత.**</u>

ప్ర.ఉ.నెం: 147 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పి.1-111) శాఖ తేది 28-10-98 లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, ప్రతి మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచ ఎస్.సి, ఎస్.టి, స్త్రీ శిశు సంక్షేమం కొరకు క్రింద చూపిన రేట్ల చొప్పున ఇయర్ మార్కు చేయవలసి ఉంటుంది. మారేపల్లి మండల పరిషత్తులో పై ప్రయోజనాలకై క్రింద చూపిన విధంగా కేటాయించ బడినవి.

1. ఎస్.సి.ల కొరకు : 15% -రూ.49,393/-లు
2. ఎస్.టి ల కొరకు : 6% -రూ.19,757/-లు.
3. స్త్రీ శిశు సంక్షేమం కొరకు : 15% -రూ.49,393/-లు.

కానీ, అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, ఎస్.సి, ఎస్.టిల సంక్షేమార్ధము చేసిన పై కేటాయింపు లో 1/3 వ వంతు సంబంధించిన సంక్షేమ కార్పొరేషన్లు/సొసైటీలకు బదిలీ చేయ లేదు. కనుక, పై 1/3 వ వంతు భాగము సంబంధిత కార్పొరేషన్లు/సొసైటీలకు బదిలీ చేయడానికై తగు చర్య తీసుకొని ఆడిటుకు తెలియ పరచ వలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:13)

<u>**ఇయర్ మార్కు చేయబడిన నిధులను వినియోగించక పోవడం- రూ.80,090,573/-లు.**</u>

ప్ర.ఉ.నెం: 704 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, రిలీఫ్ (మండల్-) శాఖ తేది 05-11-94 లో జారీ చేసిన నియమాలలోని (2),(3),(4) & (5) నియమాల ప్రకారము, ప్ర.ఉ.నెం: 34 స్త్రీ శిశు సంక్షేమ శాఖ తేది 29-05-98, ప్ర.ఉ.నెం: 450, 451 704 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 09-04-2001 మరియు పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని సెక్షను 171 లోని సబ్ సెక్షను (1) ప్రకారము, ప్రతి మండల పరిషత్తు/ జిల్లా పరిషత్తు, ప్రతి సంవత్సరము సాధారణ నిధుల నుండి బలహీన వర్గాల అభివృద్ధి పథకాల నిమిత్తం క్రింద చూప బడిన విధంగా కేటాయింపు చేయ వలెను.

1. ఎస్.సి.ల కొరకు : 15%
2. ఎస్.టి ల కొరకు : 6%

3. స్త్రీ శిశు సంక్షేమం కొరకు : 15%

ఎస్.సి., ఎస్.టి ల కొరకు ఇయర్ మార్కు చేసిన మొత్తాలనుంచి 1/3 వ వంతు ఎ.పి.ఎస్.సి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను మరియు ఎ.పి.ఎస్.టి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను కు, వరుసగా జమ చేయ వలసి ఉంది. కేటాయించిన వానిలో మిగిలిన 2/3 వ వంతు నిధులు మండల పరిషత్తు/జిల్లా పరిషత్తు లోని ఎస్.సి మరియు ఎస్.టిల ప్రయోజనార్థము ప్రభుత్వ సూచనల మేరకు వినియోగించ వలసి ఉంటుంది.

ఆర్థిక సంవత్సరము చివరి నాటికి ఈ 2/3 వ వంతు నిధులలో వినియోగించని మొత్తము సంబంధిత ఎ.పి.ఎస్.సి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషనుకు మరియు ఎ.పి.ఎస్.టి.కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను కు జమ చేయ వలెను. అదే విధంగా, స్త్రీ, శిశు సంక్షేమం నిమిత్తం 15% ఇయర్ మార్కు చేసి, సంవత్సరములో వినియోగించ కుండా, మిగిలిపోయిన మొత్తాలను ఎ.పి.వుమన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను, హైదరాబాదు కు జమ చేయ వలెను.

ఈ ఏడాది లో ఇయర్ మార్కు చేసిన మొత్తాలు, వినియోగించనిది మరియు సంబంధిత ఎస్.సి, స్త్రీ మరియు శిశు సంక్షేమం, ఎస్.టి కార్పొరేషన్లకు బదిలీ చేసిన మొత్తాలను క్రింద చూప బడినవి.

ఈ సంవత్సరములో మిగిలి పోయిన మొత్తాలను, క్రిందటి సంవత్సరపు మొత్తాలను, కార్పొరేషన్లకు బదిలీ చేయుటకై తగు తక్షణ చర్యలు తీసికొన వలసినది. పట్టిక జత పరచడమైనది.

| క్ర.సం. | జిల్లా పేరు | సంస్థ పేరు | పద్దు పేరు | ఇయర్ మార్క్ చేయబడిన నిధుల తరగతి | ప్రారంభ నిల్వ | మొత్తము ఇయర్ మార్క్ చేయబడినది | 1/3 వ వంతు వాటా | సంబంధిత కార్పోరేషను కు బదిలీ చేసిన మొత్తము | ఇంకను సంబంధిత కార్పోరేషను కు బదిలీ చేయవలసిన మొత్తము | వినియోగింపబడ్డ కేటాయించిన 2/3 వ వంతు మొత్తము | ఈ సంవత్సరములో ఖర్చు చేసిన మొత్తము | కార్పోరేషనుకు జమ చేయవలసిన వినియోగించని మొత్తము | జమ చేయవలసిన మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | విజయనగరం | జిల్లా పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | 1501958 | 1971500 | 657167 | 1819000 | 340125 | 1314333 | - | 1314333 | 1654458 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | 6198000 | 1971500 | - | 1413809 | 6755691 | - | - | - | 6755691 |
| | | | | 6% ఎస్.టి. | 2329129 | 788600 | 262867 | - | 262867 | 525733 | - | 525733 | 3117729 |
| 2 | విశాఖపట్టణం | జిల్లా పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 5322400 | 1774133 | 1422000 | 352133 | 3548267 | 2779000 | 769267 | 1121400 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 5322400 | 1774133 | 1000000 | 774133 | 3548267 | 3100065 | 448202 | 1222335 |
| | | | | 6% ఎస్.టి | - | 2729300 | 909667 | 500000 | 409667 | 1819633 | 1232070 | 587563 | 997230 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పెద్దబయలు, మండల పరిషత్తు | సా.ని | 15% స్త్రీ, శిశు, సం | - | 50001 | - | - | - | - | - | 50001 | 50001 |
| 3 | ప్రకాశం | మ్యారంచేడు మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 80851 | 26950 | - | 26950 | 53901 | - | 53901 | 80851 |
| | | | | 6% ఎస్.టి | - | 32341 | 10780 | - | 10780 | 21561 | - | 21561 | 32341 |
| | | జిల్లా పరిషత్తు | సా.ని. | 15% ఎస్.సి | 11826037 | 4448600 | 1482867 | - | 1482867 | 2965733 | 1040000 | 1925733 | 15234637 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | 21920047 | 4448600 | - | 3582200 | 866400 | - | - | - | 22786447 |
| | | | | 6% ఎస్.టి | 5824383 | 1779500 | 593167 | - | 593167 | 1186333 | 52000 | 1134333 | 7551883 |
| 4 | పశ్చిమ గోదావరి | కొయ్యలగూడెం మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 77372 | 25791 | - | 25791 | 51581 | - | 51581 | 77372 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 77372 | - | - | - | - | - | - | 77372 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 6% ఎస్.టి | | 30949 | 10316 | - | 10316 | 20633 | - | 20633 | 30949 |
| 5 | ఖమ్మం | వెంకటాపురం మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 31387 | 10462 | 14370 | (-) 3908 | 20925 | - | (+) 20925 | 17017 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | - | - | - | - | - | - | - | - |
| | | | | 6% ఎస్.టి | - | 12555 | 4185 | 5748 | (-) 1563 | 8370 | - | (+) 8370 | 6807 |
| | ఖమ్మం | జిల్లా పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | 2145112 | 1600856 | 533619 | - | 533619 | 1067237 | 2701618 | (-) 1634381 | 1044350 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | 5641339 | 1600856 | - | - | - | - | 4268643 | - | 2973552 |
| | | | | 6% ఎస్.టి. | 601184 | 640343 | 213448 | - | 213448 | 426895 | 605447 | (-) 178552 | 636080 |
| 6 | అనంతపురం | కనగానిపల్లి మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 36305 | 12102 | - | 12102 | 24203 | - | 24203 | 36305 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 36305 | - | - | - | - | - | - | 36305 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 6% ఎస్.టి | - | 14522 | 4841 | - | 4841 | 9681 | - | 9681 | 14522 |
| 7 | చిత్తూరు | పీలేరు మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 162659 | 54220 | - | 54220 | 108439 | 262184 | (-) 153745 | (-) 99525 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | - | - | - | - | - | - | - | - |
| | | | | 6% ఎస్.టి | - | 65064 | 21688 | - | 21688 | 43376 | 60853 | (-)17477 | (+) 4211 |
| 8 | గుంటూరు | కారంపూడి మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 336207 | 112070 | - | 112070 | 224137 | - | 224137 | 336207 |
| | | గుంటూరు మండల పరిషత్తు | సా.ని | 15% స్త్రీ, శిశు, సం | - | 2154466 | - | - | - | - | - | - | 2154466 |
| 9 | మెదక్ | హత్నూర మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 64900 | 21633 | - | 21633 | 43267 | - | 43267 | 64900 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 64900 | - | - | - | - | - | - | 64900 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 6% ఎస్.టి | - | 26000 | 8667 | - | 8667 | 17333 | - | 17333 | 26000 |
| 10 | కరీం నగర్ | జిల్లా పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి. | - | 3222023 | 1074007 | 959167 | 114840 | 2148016 | 1871287 | 276729 | 391569 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 3222023 | - | - | | | 1823450 | 1398573 | 1398573 |
| | | | | 6% ఎస్.టి | - | 1288809 | 429603 | 383666 | 45937 | 859206 | 299449 | 559757 | 605694 |
| | | సైదాపూర్ మండల పరిషత్తు | | 15% ఎస్.సి | - | 57229 | 19076 | - | 19076 | 38153 | - | 38153 | 57229 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 57229 | - | - | - | - | - | - | 57229 |
| | | | | 6% ఎస్.టి | - | 22892 | 7630 | - | 7630 | 15262 | - | 15262 | 22892 |
| 11 | కర్నూలు | బేతమ్చెర్ల మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 650124 | 216708 | - | 216708 | 433416 | - | 433416 | 650124 |
| | | | | 6% ఎస్.టి | - | 260049 | 86683 | - | 86683 | 173366 | - | 173366 | 260049 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 12 | తూర్పు గోదావరి | ఐ.పోలవరం మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 202786 | 67595 | - | 67595 | 135191 | - | 135191 | 202786 |
| | | | | 6% ఎస్.టి | - | 81114 | 27038 | - | 27038 | 54076 | - | 54076 | 81114 |
| 13 | నెల్లూరు | వి.కె.పాడు మండల పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 31983 | 10661 | - | 10661 | 21322 | - | 21322 | 31983 |
| | | | | 6% ఎస్.టి | - | | | | | | | | |
| 14 | కడప | యెర్రగుంట్ల మండల పరిషత్తు | సా.ని | 15% స్త్రీ, శిశు, సం | - | 112265 | - | - | - | - | - | - | 112265 |
| 15 | ఆదిలాబాదు | జిల్లా పరిషత్తు | సా.ని | 15% ఎస్.సి | - | 1605078 | 535026 | - | 535026 | 1070052 | 3000000 | (-) 1929948 | (-) 1394922 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 1605078 | - | - | - | - | - | - | 1605078 |
| | | | | 6% ఎస్.టి | - | 642030 | 214010 | - | 214010 | 428020 | 200000 | 228020 | 442030 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | లక్ష్మణచ ంద మండల పరిషత్తు | సా.సి | 15% ఎస్.సి | - | 45989 | 15330 | - | 15330 | 30659 | 8033 | 22626 | 37956 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 45989 | - | - | - | - | - | - | 45989 |
| | | | | 6% ఎస్.టి | - | 18395 | 6132 | - | 6132 | 12263 | - | 12263 | 18395 |
| 16 | నల్గొండ | జిల్లా పరిషత్తు | సా.సి | 15% ఎస్.సి | | 3506156 | 1168719 | 700000 | 468719 | 2337437 | 1863000 | 474437 | 943156 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 3506156 | 1168719 | 878000 | 290719 | - | - | 2628156 | 2628156 |
| | | | | 6% ఎస్.టి | - | 1402462 | 467487 | 254625 | 212862 | 934975 | 848625 | 86350 | 299212 |
| | | చౌటుప్ప ల్ మండల పరిషత్తు | | 15% ఎస్.సి | - | 274253 | 91418 | 44900 | 46518 | 182835 | 70144 | 112691 | 159209 |
| | | | | 15% స్త్రీ, శిశు, సం | - | 274253 | - | - | - | - | 272493 | 1760 | 1760 |
| | | | | 6% ఎస్.టి | - | 109702 | 36567 | 17960 | 18607 | 73135 | 33013 | 40122 | 58729 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 17 | మహబూబ్ నగర్ | జిల్లా పరిషత్తు | సా.ని | 15% స్త్రీ, శిశు, సం | - | 3108947 | - | - | - | - | 965000 | 2143947 | 2143947 |
| | | | | 6% ఎస్.టి | - | 1243578 | 414526 | - | 414526 | 829052 | 120000 | 709052 | 1123578 |
| | | | | **మొత్తము** | **57987189** | **62575203** | | **12995445** | **-** | **-** | **27476374** | | **80090573** |

## 7. బకాయిలను వసూలు చేయకపోవడం.

**పంచాయితీ రాజ్ సంస్థలు/ అర్బను లోకల్ బాడీస్ లలో పన్నులు మరియు ఇతరములను వసూలు చేయకపోవడం/తక్కువగా వసూలు చేయడం- కాలపరిమితి లోపల వసూలు చేయక పోవడం వలన కాలదోషం పట్టడానికి అవకాశం కలుగ జేయడం- ఫలితంగా మానేజిమెంటు కేసులతో కలిపి తక్కువ వసూళ్ళు**

12.1. పంచాయితీ రాజ్ సంస్థల ఆదాయమునకు సంబంధించిన వసూళ్ళను పరిశీలించగా, చాలా కాలంగా వసూలు చేయని పెద్ద మొత్తాలు పెండింగులో ఉన్నందున కాల పరిమితి ముగిసి కాల దోషం పట్టినట్లుగా ఆడిటు నందు గమనింప బడినది. పై బకాయిలు కాలాతీతము కాక మునుపే, వాటిని వసూలు చేయుటకై ఆ యా నిర్వాహక అధికారులు తగు తక్షణ చర్యలు అనగా జప్తు చేయడం, చట్టరీత్యా చర్యలు తీసుకొనడం, ప్రాసిక్యూషన్, లేదా కోర్టులో కేసులు మొదలైన పలు విధాలుగా బకాయిలు వసూలు చేయుటకై చట్టపరమైన నిబంధనలున్నప్పటికిని, ఈ బకాయిలు కాల దోషం పట్టకమునుపే వసూలు చెయుటకై తగు చర్యలు తీసుకొంటునట్లుగా ఆడిటుకు అగుపించడము లేదు. ఎగ్జిక్యూటివ్ అధికారులు తగు చర్య సకాలంలొ తీసుకొని ఈ బకాయిలను వసూలు చేసినట్లైతే, ప్రభుత్వ గ్రాంటు మీద ఆధార పడటం తగ్గి పోతుంది. ఈ కాల దోషం పట్టిన బకాయిలను చట్ట రీత్యా ఇప్పుడు వసూలు చేయలేము కాబట్టి, దాని వలన పంచాయితీ రాజ్ సంస్థలకు శాశ్వతముగా నష్టము వాటిల్లుతుంది. పంచాయితీ రాజ్ సంస్థలలో బకాయిల మొత్తము/ కాలదోషం పట్టిన బకాయిలు, 2002-03 సంవత్సరములో కాలాతీతం కాబోతున్న బకాయిలు క్రింద వివరించ బడినవి.

12.2. వసూలు చేయని బకాయిల వివరముల క్రోడీకరించిన పట్టికనెం: 9(7) ను నివేదికతో జతపరచడ మైనది. ఈ సంవత్సరము ఆడిటు నివేదికలలో రూ.1768.13 లక్షల ప్రమేయంతో గల 14227 ఆడిటు అభ్యంతరములు లేవనెత్తినట్లుగా తెలియుచున్నది.

12.3 **.జిల్లా పరిషత్తులు- రూ.85.88 లక్షలు.**

జిల్లా పరిషత్తు ఆస్తుల్పై అద్దెలు, లీజులు మరియు ఇతం బకాయిల రూపంలో కిరాయిదారులు /లీజుకు తీసుకొన్నవారి నుంచి రూ.85.88 లక్షలు వసూలు చేయ వలసి ఉంది నిర్వహణాధికారులు వాటిని వసూలు చేయడాన్కికై తగు తక్షణ చర్యలు సకాలంలో తీసుకొనక పోవడం వల్ల వసూలు చేయవలసిన మొత్తాలు పెరిగి పోయి వాటిని వసూలు చేయడం మరింత కష్ట తరమవుతుంది. జిల్లా పరిషత్తు సంపదల నుంచి బకాయిలను వసూలు చేయడాన్కికై తగు చర్య తీసుకొన వలసినది.

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | బకాయి ఉన్న మొత్తము | వివరములు | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | చిత్తూరు | 0.03 | కార్యాలయపు అద్దె | 7 |
| 2 | గుంటూరు | 0.66 | షాపు అద్దె | 7.2 |
| 3 | విశాఖపట్టణము | 6.10 | రుణాలు, షాపు అద్దెలు, క్వార్టర్ల అద్దెలు | 8.1, 6, 3, 5 |
| 4 | విజయ నగరము | 5.91 | మార్కెట్లు | 13 |
| 5 | కరీం నగర్ | 73.17 | షాపింగు కాంప్లెక్స్ అద్దెలి, రుసుములు | 8.1 |

| | | | | |
|---|---|---|---|---|
| 6 | నల్గొండ | 0.01 | ముడి మాణిక్యం వద్ద వేలం | 7 |
| | **మొత్తము** | **85.88** | | |

## 12.4. మండల పరిషత్తులు.

పలు మండల పరిషత్తులకు షాపులు, క్వార్టర్ల అద్దెల రూపంలో, రూ.6.59 లక్షలు వసూలు చేయవలసి ఉంది. బకాయిలు ఎక్కువ కాకుండా, వసూలు చేయడానికై గట్టి చర్యలు తీసుకొన లేదు. అటువంటి కొన్ని వసూలు చేయని బకాయిలు కింద వివరించబడినది.

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | బకాయి | వివరములు | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | వీరవాసరం, పశ్చిమ గోదావరి | 0.09 | కొబ్బరి చెట్ల లీజు | 10 |
| 2 | గణప వరం, పశ్చిమ గోదావరి | 0.03 | క్వార్టర్ల అద్దె పెండింగు | 9.2 |
| 3 | పెంటపాడు, పశ్చిమ గోదావరి | 0.60 | షాపింగు కాంప్లెక్సు లీజు | 10.1 |
| 4 | ఎమ్మిగనూరు, కర్నూలు | 0.17 | షాపింగు కాంప్లెక్సు అద్దెలు | 10 |
| 5 | మంగళ గిరి, గుంటూరు | 2.36 | అద్దెలు మరియు షాపింగు గదులు మరియు క్వార్టర్లు | 5 |
| 6 | ఆదిలాబాదు | 3.34 | క్వార్టర్ల అద్దె పెండింగు | 4 |
| | **మొత్తము** | **6.59** | | |

## 12.5. గ్రామ పంచాయితీలు.

### (1). కాల దోషం పట్టిన బకాయిలు.- రూ.79.03 లక్షలు.

ఈ క్రింది గ్రామ పంచాయితీలలో పలు టాక్సులు, నాన్-టాక్సుల క్రింద వసూలు చేయక బకాయి ఉన్న రూ.79.03 లక్షలు, 2002-03 సంవత్సరములో కాలదోషం చెందినవి మరియు ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని సెక్షను 254 ప్రకారము సంబంధిత ఎగ్జిక్యూటివ్ అధికారులు వాటి వసూలుకై ఏ విధమైన చర్యలు తీసుకొన లేదు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని సెక్షను 135 ప్రకారము, డిమాండు నోటీసు ఇచ్చిన తేదీ నుంచి 3 సంవత్సరములు లోపల పన్నులు మరియు ఇతర బకాయిలు వసూలు చేయని పక్షంలో, వాటిని చట్ట పరంగా వసూలు చేయడానికి వీలు లేదు మరియు దాని వలన పంచాయితీలకు శాశ్వత నష్టము వాటిల్లుతుంది. ఇది పన్నుల వసూళ్ళ విషయంలో, వానిని చట్ట రీత్యా అమలు పరచడంలో పంచాయితీల వైఫల్యాన్ని సూచిస్తుంది. ఫలితంగా, గ్రామ పంచాయితీ నిధులకు శాశ్వత నష్టము వాటిల్లుతుంది. కనీసం, బకాయి ఉన్న వారికి నిర్ణీత కాల పరిమితి లోపల లీగలు నోటీసులు ఇచ్చి ఉన్నట్లైతే, ఆ బకాయిలను వసూలు చేసుకొనే అవకాశం ఉంటుంది. కానీ, ఆడిటు లో అటువంటి నిదర్శనములు చూప లేదు. అటువంటి కేసులు పట్టిక లో వివరించబడినవి.

లక్షలలో రూ.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | బకాయి ఉన్న మొత్తము | వివరములు | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | వెంకటాపురము, పశ్చిమ గోదావరి | 0.22 | టాపు ఫీజు | 8 |
| 2 | పమిడి, అనంత పురము | 0.28 | ఇంటి పన్ను | 7 (2) |
| 3 | యాదికి, అనంత పురము | 0.50 | ఇంటి పన్ను | 7 (3) |
| 4 | కనేకాల్, అనంత పురము | 0.15 | ఇంటి పన్ను | 7 (1) |
| 5 | ఆత్మకూరు, అనంత పురము | 0.16 | ఇంటి పన్ను | 7 (1) |
| 6 | బత్తులవల్లూరు, చిత్తూరు | 0.53 | ఇంటి పన్ను | 7 (2) |
| 7 | నరసన్న పేట, శ్రీకాకుళం | 0.84 | ఇంటి పన్ను మరియు టాపు ఛార్జీలు | 6 |
| 8 | బొట్ల పాలెం, ప్రకాశం | 0.62 | ఇంటి పన్ను | 1 |
| 9 | మొప్పెట పాలెం, ప్రకాశం | 0.37 | ఇంటి పన్ను | 1 |
| 10 | మైదుకూరు, కడప | 9.91 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు | 6 |
| 11 | సబ్బ వరం, విశాఖపట్టణం | 0.96 | ఇంటి పన్ను, లైసెన్సులు మరియు వేలం ఫీజు | 6 |
| 12 | అడవి వరం, విశాఖ పట్టణం | 0.52 | ఇంటి పన్ను | 5 |
| 13 | కుముద, , విశాఖపట్టణం | 0.02 | ఇంటి పన్ను | 4 |
| 14 | కిలగాడె, విశాఖపట్టణం | 0.10 | ఇంటి పన్ను | 4 |
| 15 | గాడిపాయి, విశాఖపట్టణం | 0.12 | ఇంటి పన్ను | 4 |
| 16 | బేడువలస, విశాఖపట్టణం | 0.18 | ఇంటి పన్ను | 4 |
| 17 | మద్ది, ,విశాఖపట్టణం | 0.20 | ఇంటి పన్ను | 4 |

| | | | | |
|---|---|---|---|---|
| 18 | గౌతం, విశాఖపట్టణం | 0.03 | ఇంటి పన్ను | 4 |
| 19 | చీడిపల్లి, విశాఖపట్టణం | 0.04 | ఇంటి పన్ను | 4 |
| 20 | అనంత వరం,విశాఖపట్టణం | 0.42 | ఇంటి పన్ను | 4 |
| 21 | కిన్ని పాలెం, విశాఖపట్టణం | 0.34 | ఇంటి పన్ను | 4 |
| 22 | దేశపాత్రుని పాలెం, విశాఖపట్టణం | 1.22 | ఇంటి పన్ను | 4 |
| 23 | రాజోలు, తూర్పు గోదావరి | 1.12 | ఇంటి పన్ను, లీజులు | 7 |
| 24 | పల్లి పాలెం, తూర్పు గోదావరి | 0.48 | ఇంటి పన్ను, చర్యలు | 10 (1) |
| 25 | ద్వారపూడి. తూర్పు గోదావరి | 0.74 | ఇంటి పన్ను, టాపు పన్ను మరియు ఫీజు | 3 (1) |
| 26 | పామర్రు, కృష్ణా | 6.69 | ఇంటి పన్ను, టాపు ఫీజు మరియు లీజులు | 5 |
| 27 | పాకాల, చిత్తూరు | 0.35 | ఇంటి పన్ను, టాపు ఫీజు | 6 (a) |
| 28 | రామ కుప్పం, చిత్తూరు | 1.48 | ఇంటి పన్ను, లైసెన్సు ఫీజు, మార్కెటు ఫీజు మరియు బస్ స్టాండు ఫీజు | 11 |
| 29 | వి.కోట, చిత్తూరు | 1.06 | ఇంటి పన్ను, షాపు రూము, డైలీ మార్కెట్ మరియు బస్ స్టాండ్ ఫీజు | 5 |
| 30 | జమీన్ కొత్తపలెం, నెల్లూరు | 0.50 | ఇంటి పన్ను | 1 |
| 31 | బలయాపల్లె, నెల్లూరు | 0.23 | ఇంటి పన్ను | 1 |
| 32 | వినుకొండ, గుంటూరు | 2.21 | ఇంటి పన్ను, టాపు పన్ను | 3 |

| | | | | |
|---|---|---|---|---|
| 33 | నంబూరు,గుంటూరు | 3.21 | ఇంటి పన్ను, నీటి టాపు ఫీజు మరియు లైసెన్సు ఫీజు | 3 (a) |
| 34 | పొన్నెకల్లు, గుంటూరు | 1.45 | నీటి టాపు ఫీజు | 4 (a) |
| 35 | కారంపూడి, గుంటూరు | 1.17 | ఇంటి పన్ను | 2 (a) |
| 36 | గురజాల, గుంటూరు | 1.87 | ఇంటి పన్ను | 3 (A) |
| 37 | పత్తిపాడు,గుంటూరు | 1.06 | ఇంటి పన్ను, టాపు ఫీజు | 3 |
| 38 | వింజనం పాడు, గుంటూరు | 1.14 | ఇంటి పన్ను | 1 |
| 39 | జొన్నలగడ్డ, గుంటూరు | 1.15 | ఇంటి పన్ను | 3 |
| 40 | పిడుగురాళ్ళ, గుంటూరు | 2.02 | ఇంటి పన్ను, మార్కెట్ వేలం | 3 (a) |
| 41 | తాడికొండ, గుంటూరు | 1.08 | ఇంటి పన్ను, లైసెన్సు ఫీజు | 3 (a) |
| 42 | కామవరపు కోట, పశ్చిమ గోదావరి | 1.07 | ఇంటి పన్ను | 7 |
| 43 | నిమ్మల గూడెం, పశ్చిమ గోదావరి | 0.02 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు | 4 |
| 44 | అయ్యలూరు, కర్నూలు | 1.31 | ఇంటి పన్ను | 2 |
| 45 | కోయిల కుంట్ల, కర్నూలు | 1.00 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు మరియు షాపు గదుల అద్దెలు | 2.1 |
| 46 | పి.చింతకుంట, కర్నూలు | 0.32 | ఇంటి పన్ను | 2 |
| 47 | బనగానిపల్లె, కర్నూలు | 0.35 | ఇంటి పన్ను | 4 |
| 48 | వెలుగోడు, కర్నూలు | 0.65 | ఇంటి పన్ను | 5 |
| 49 | అల్లూరు, నెల్లూరు | 1.22 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు | 3.1 |
| 50 | నార్తు రాజు పాలెం, | 1.49 | ఇంటి పన్ను, టాపు | 3 |

| | | | | |
|---|---|---|---|---|
| | నెల్లూరు | | ఛార్జీలు, లైసెన్సు ఫీజు | |
| 51 | పడుగుపాడు, నెల్లూరు | 0.67 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు, లైసెన్సు ఫీజు | 3 |
| 52 | బోగోల్, నెల్లూరు | 2.79 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు, లైసెన్సు ఫీజు | 3 |
| 53 | వింజమూరు, నెల్లూరు | 6.39 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు | 3 |
| 54 | విశ్వనాథరావుపేట, నెల్లూరు | 1.13 | ఇంటి పన్ను, టాపు ఛార్జీలు | 2 |
| 55 | తలుపుల, అనంత పురము | 0.92 | ఇంటి పన్ను | 3 |
| 56 | బుక్కపట్నము, అనంత పురము | 0.03 | ఇంటి పన్ను | 3 |
| 57 | అమరాపురము, అనంత పురము | 0.06 | ఇంటి పన్ను | 4 |
| 58 | గుడిబండ, అనంత పురము | 0.08 | ఇంటి పన్ను | 4 |
| 59 | చోళమత్తూరు, అనంత పురము | 0.16 | ఇంటి పన్ను | 2 |
| 60 | చౌటుపాలెం, ఒంగోలు | 0.37 | ఇంటి పన్ను | 1 |
| 61 | అమర్తలూరు, గుంటూరు | 0.11 | ఇంటి పన్ను, టాపు ఫీజు, లీజులు | 2 |
| 62 | కూచిపూడి, గుంటూరు | 0.11 | ఇంటి పన్ను, లీజులు | 4 |
| 63 | వెల్లతూరు, గుంటూరు | 0.04 | ఇంటి పన్ను | 4 |
| 64 | మోదుకూరు, గుంటూరు | 0.21 | ఇంటి పన్ను, లీజులు | 4 |
| 65 | సేకూరు, గుంటూరు | 0.84 | ఇంటి పన్ను, టాపు ఫీజు | 4 |
| 66 | దుగ్గిరాల, గుంటూరు | 0.17 | ఇంటి పన్ను | 4 (1) |
| 67 | కొల్లిపర, గుంటూరు | 0.01 | ఇంటి పన్ను | 4 |

| | | | | |
|---|---|---|---|---|
| 68 | వేమూరు, గుంటూరు | 0.15 | ఇంటి పన్ను | 5 |
| 69 | చావలి, గుంటూరు | 0.91 | ఇంటి పన్ను | 3 |
| 70 | అంబేడ్కర్ నగర్, గుంటూరు | 0.55 | ఇంటి పన్ను | 1 |
| 71 | బుర్రిపాలెం, గుంటూరు | 0.12 | ఇంటి పన్ను | 1 |
| 72 | సి.పల్లెవారి పాలెం, గుంటూరు | 0.07 | ఇంటి పన్ను | 1 |
| 73 | చావ వారి పాలెం, గుంటూరు | 0.06 | ఇంటి పన్ను | 1 |
| 74 | చేకూరియ పాలెం, గుంటూరు | 0.28 | ఇంటి పన్ను | 1 |
| 75 | చెంపాడు, గుంటూరు | 0.07 | ఇంటి పన్ను | 1 |
| 76 | చెముడుబాడు, గుంటూరు | 0.07 | ఇంటి పన్ను | 1 |
| 77 | చింతల లంక, గుంటూరు | 0.01 | ఇంటి పన్ను | 1 |
| 78 | చింతల పూడి, గుంటూరు | 0.43 | ఇంటి పన్ను | 1 |
| 79 | చింతల పూడి, గుంటూరు | 0.25 | ఇంటి పన్ను | 1 |
| 80 | చొడాయి పాలెం, గుంటూరు | 0.26 | ఇంటి పన్ను | 2 |
| 81 | కూప, గుంటూరు | 0.19 | ఇంటి పన్ను | 1 |
| 82 | దంతలూరు, గుంటూరు | 0.04 | ఇంటి పన్ను | 1 |
| 83 | దుండి పాలెం, గుంటూరు | 0.26 | ఇంటి పన్ను | 1 |
| 84 | ఏపూరు లంక, గుంటూరు | 0.04 | ఇంటి పన్ను | 1 |
| 85 | గుండవరం, గుంటూరు | 0.01 | ఇంటి పన్ను | 1 |
| 86 | కె.ఆర్.కొండూరు, | 0.26 | ఇంటి పన్ను | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| | గుంటూరు | | | |
| 87 | కైటేపల్లె, గుంటూరు | 0.14 | ఇంటి పన్ను | 1 |
| 88 | కోనేటి పురం, గుంటూరు | 0.13 | ఇంటి పన్ను | 1 |
| 89 | కోపల్లె, గుంటూరు | 0.02 | ఇంటి పన్ను | 1 |
| 90 | మంచికల పూడి, గుంటూరు | 0.01 | ఇంటి పన్ను | 1 |
| 91 | మందూరు, గుంటూరు | 0.76 | వేలం, లీజులు | 2 |
| 92 | మున్నంగివారి పాలెం, గుంటూరు | 0.37 | ఇంటి పన్ను | 2 |
| 93 | మొసలి పాడు, గుంటూరు | 0.07 | ఇంటి పన్ను | 1 |
| 94 | మొసలి పాడు, గుంటూరు | 0.72 | ఇంటి పన్ను, వేలం | 2 |
| 95 | నడిగడ్డ పాలెం, గుంటూరు | 0.06 | ఇంటి పన్ను | 1 |
| 96 | పెదగడేలవర్రు, గుంటూరు | 0.03 | ఇంటి పన్ను | 1 |
| 97 | పిడపర్తి పాలెం, గుంటూరు | 0.11 | ఇంటి పన్ను | 1 |
| 98 | సిరిపురం, గుంటూరు | 0.42 | ఇంటి పన్ను, లీజులు | 3 |
| 99 | తిప్పలగట్ట, గుంటూరు | 0.13 | ఇంటి పన్ను | 2 |
| 100 | తోకలవానిపాలెం, గుంటూరు | 0.02 | ఇంటి పన్ను | 1 |
| 101 | తోకలవానిపాలెం, గుంటూరు | 0.30 | ఇంటి పన్ను | 3 |
| 102 | తొట్లెంపూడి, గుంటూరు | 0.01 | ఇంటి పన్ను | 1 |
| 103 | తూములూరు, గుంటూరు | 0.05 | ఇంటి పన్ను | 2 |
| 104 | వడ్డే వారి పాలెం, | 0.03 | ఇంటి పన్ను | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| | గుంటూరు | | | |
| 105 | వరాహాపురం, గుంటూరు | 0.19 | ఇంటి పన్ను | 1 |
| 106 | వేజెండ్ల, గుంటూరు | 0.32 | ఇంటి పన్ను | 1 |
| 107 | వుప్పుడి, గుంటూరు | 0.05 | ఇంటి పన్ను | 1 |
| 108 | యెరుకలపూడి, గుంటూరు | 0.15 | ఇంటి పన్ను | 1 |
| 109 | ధుమంతునిగులం, పశ్చిమ దోదావరి | 0.02 | లీజులు | 4 |
| 110 | ఉదయగిరి, నెల్లూరు | 1.76 | లీజులు, బస్ స్టాండు ఫీజు | 3 (2) |
| 111 | రామా పురండ, కర్నూలు | 0.12 | ఇంటి పన్ను, లైసెన్సు ఫీజు | 2 |
| 112 | సారిపల్లి, పశ్చిమ గోదావరి | 0.10 | మార్కెట్ ఫీజు | 4 |
| 113 | వరద, విశాఖ పట్టణం | 0.20 | ఇంటి పన్ను, లైసెన్సులు, వేలం | 3 |
| 114 | కుర్రు, పశ్చిమ గోదావరి | 0.45 | లీజులు | 5 (1) |
| | **మొత్తము** | **79.03** | | |

(2) **వసూలు చేయవలసిన బకాయిలు- రూ.212.22 లక్షలు.**

టాక్సులు/నాన్-టాక్సుల రూపంలో వసూలు చేయవలసిన బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నట్లుగా, గమనించబడినది. ఈ మొత్తాల వసూలుకై ఏ విధమైన చర్య తీసుకొన లేదు. అట్టి కొన్ని కేసులు కింద చూపబడినవి.

లక్షలలో రూ.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | బకాయి ఉన్న మొత్తము | వివరములు | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | ఆలూరు, నిజామాబాదు | 3.97 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 2 | మక్లూర్, నిజామాబాదు | 5.54 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | నావిపేట, నిజామాబాదు | 15.70 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 4 | మెండోర, నిజామాబాదు | 1.11 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 5 | గుప్త, నిజామాబాదు | 4.81 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 6 | రంజల్, నిజామాబాదు | 3.16 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 7 | నంది పేట, నిజామాబాదు | 6.94 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 8 | నోమ్పేట, నిజామాబాదు | 1.75 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 9 | ముప్కల్, నిజామాబాదు | 1.81 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 10 | బాల్కొండ, నిజామాబాదు | 7.10 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 11 | సతాప్పుర్, నిజామాబాదు | 0.66 | భారిగా పన్నులు మరియు ఫీజుల బకాయిలు | 1 |
| 12 | తలుపుల, అనంతపురం | 0.23 | లీజు | 3 (a) |
| 13 | గుడిబండ, అనంతపురం | 0.07 | లిజు మొత్తము | 4 (a) |
| 14 | చిలమతూరు, అనంతపురం | 0.16 | లీజు | 2 (a) |
| 15 | నందవరం, కర్నూలు | 0.31 | మిగులు | 3 |
| 16 | బనగానిపల్లి, కర్నూలు | 1.82 | అద్దెలు | 5 |
| 17 | దేవరపల్లి, విశాఖపట్టణం | 2.46 | ఇంటి పన్ను | 26 |
| 18 | బుక్కపట్నం, అనంతపురము | 0.90 | లీజు | 3 (c) |
| 19 | నరసంపేట, వరంగల్ | 15.16 | ఇంటి పన్ను | 1 |
| 20 | నంది కొట్కూరు, | 0.45 | లీజులు, మార్కెట్ ఫీజు | |

| | | | | |
|---|---|---|---|---|
| | కర్నూలు | | | |
| 21 | మక్తల్, మహబూబ్ నగర్ | 1.06 | వేలం | 8 |
| 22 | అమంగల్, మహబూబ్ నగర్ | 1.12 | వేలం | 8 |
| 23 | దేవేరకాద్ర, మహబూబ్ నగర్ | 1.36 | వేలం | 8 |
| 24 | బడెపల్లి, మహబూబ్ నగర్ | 55.24 | పెండింగు పన్నులు | 6 |
| 25 | షాద్ నగర్, మహబూబ్ నగర్ | 74.41 | పన్నులు మరియు అద్దెలు | 4 |
| 26 | హుజూరాబాదు, కరీం నగర్ | 0.23 | వేలం | 3 (i) |
| 27 | మంథని, కరీం నగర్ | 0.36 | వేలం | 3 (ii) |
| 28 | హుజూరాబాదు, కరీం నగర్ | 0.02 | వేలం | 3 (ii) |
| 29 | వలిగొండ, నల్గొంద | 0.03 | ఠీజు | 12 |
| 30 | చిట్యాల, నల్గొంద | 0.34 | ఠీజు | 11 |
| 31 | ఉయ్యూరు, గణపవరం | 0.01 | ఇంటి పన్ను | 6 (a) |
| 32 | ముుక్కపట్నం, అనంతపురము | 0.03 | టాపు ఫిజు | 3 (b) |
| 33 | చెరుకువాడ, ఏలూరు | 0.24 | లైసెన్సు లు | 13 |
| 34 | ఆలమ్పూర్, మహబూబ్ నగర్ | 0.01 | వేలం | 23 |
| 35 | గుండుగులను, ఏలూరు | 0.05 | లైసెన్సు ఫీజులు | 12 |
| 36 | పాకాల, చిత్తూరు | 4.54 | భారీ నాన్- టాక్సులు | 6 (b) |
| | **మొత్తము** | **213.16** | | |

12.6.1. **జిల్లా పరిషత్తు- కడప జిల్లా.**

**జిల్లా పరిషత్తు క్వార్టర్లలో నివాసమున్న ఉద్యోగులు- అద్దె వసూలు చేయక పోవడం.**

జిల్లా పరిషత్తు క్వార్టర్లలో నివాసమున్న జిల్లా పరిషత్తు ఉద్యోగుల నుంచి ఇంటి అద్దె ఎఫ్.ఆర్. 44(సి) లేదా ఎఫ్.ఆర్.45 ఎ(4)(బి) క్రింద ఎగ్జిక్యూటివ్ అధికారిచే నిర్ణయింపబడిన అద్దె వసూలు చేయబడ లేదు.

| | | |
|---|---|---|
| 1 | ఆఫీసర్ల క్వార్టర్లు | 10 |
| 2 | ఆర్.ఐ.జి. క్వార్టర్లు | 16 |
| 3 | అటెండర్ల క్వార్టర్లు | 09 |
| 4 | ఇతరులకు అద్దెకిచ్చిన భవనములు | 05 |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 4)

12.7.1 <u>మండల పరిషత్తు- జగ్గం పేట- తూర్పు గోదావరి జిల్లా.</u>

<u>అడ్వాన్సులు- మోటర్ సైకిలు అడ్వాన్సుపై వడ్డీ- వసూలు చేయక పోవడం.</u>

క్రింద చూపిన మండల పరిషత్తు ఉద్యోగులకు మోటరు సైకిలు అడ్వాన్సు మంజూరు చేసినారు. ఇచ్చిన అడ్వాన్సు మొత్తము వసూలు చేసినప్పటికిని, తీసుకొన్న అడ్వాన్సుపై 7.5% చొప్పున చెల్లించవలసిన వడ్డీ లెక్క కట్టి సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేయ లేదు.

| | | |
|---|---|---|
| 1 | శ్రీ. కె. రాయ, టైపిస్టు | వోచరు నెం. 308/3.97 మోటర్ సైకిల్ అడ్వాన్సు |
| 2 | శ్రీ బి. ఆంజనేయులు, సీనియరు అసిస్టెంటు | వోచరు నెం. 305/3.97 మోటర్ సైకిల్ అడ్వాన్సు |
| 3 | శ్రీ కె.భీమా శంకర రావు, జూనియరు అసిస్టెంటు | వోచరు నెం 306/3.97 మోటర్ సైకిల్ అడ్వాన్సు |
| 4 | శ్రీ. తి.చెట్టి బాబు, జూనియరు అసిస్టెంటు | వోచరు నెం. 307/3.97 మోటర్ సైకిల్ అడ్వాన్సు |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:9)

12.7.2. <u>మండల పరిషత్తులు- పశ్చిమ గోదావరి మరియు గుంటూరు జిల్లాలు.</u>

<u>మండల పరిషత్తు స్వంత భవనాలను అద్దెకివ్వడం- అద్దెలు సరిగా వసూలు చేయక పోవడం.</u>

పలు ప్రయోజనాల నిమిత్తం అద్దెకిచ్చిన క్రింద చూపిన భవనాలనుండి అద్దెలు వసూలు చేయ లేదు.

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | భవనముల సంఖ్య /అద్దెకిచ్చిన క్వార్టర్లు | ఎవరినుండి అద్దె వసూలు చేసినదీ, వారి పేరు | అద్దె మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | గనప వరం, పశ్చిమ గోదావరి | క్వార్టరు నెం.1 | 1.12.97 నుండి ఎం.ఆర్.ఒ. కార్యాలయమునకు అద్దెకు | - | 9.3 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | జీలుగు మిల్లు, పశ్చిమ గోదావరి | పి.డి.ఒ. మరియు టీచర్ల క్వార్టర్లు | మండల పరిషత్తు ఉద్యోగులు | 3,682.10 | 9.2 |
| 3 | అత్తిలి, పశ్చిమ గోదావరి | పి.హెచ్.సి. క్వార్టర్లు | ఎం.డి.ఆర్. లో అధీనంలో ఉన్న వారి పేరు వివరములు లేవు | 952/- | 10 |
| 4 | రాజు పాలెం, గుంటూరు | 7 క్వార్టర్లు(3 ఖాళీ) | 1. శ్రీ ఎస్.సుంకర హరి ప్రసాదు, ఎక్స్ ఎ.టి.ఒ, డి.డి., జిల్లా ట్రెజరీ,కరప కార్యాలయము<br>2. శ్రీ టి గంగాధర రావు, సీనియరు అసిస్టెంటు, కారంపూడి<br>3. వెలుగు ఆఫీసు<br>4. ఎ.యి. హోస్టింగు బోర్డు ఆఫీసు | 9,400/- | 5 |
| 5 | మాచెర్ల, గుంటూరు | 5 సెం. | 1. మ్మిస్ వి.మేరీ కమలమ్మ 2. శ్రీ జి. శ్రీనివాస రెడ్డి, జూనియరు అసిస్టెంటు<br>3. శ్రీ. ఎం.కోటి రెడ్డి, పి.ఎస్.కొప్పునూరు<br>4. శ్రీ.ఎ. వెంకట రామయ్య, పి.ఎస్. తాళ్ళపల్లి<br>5. శ్రీ ఐ. శ్రీనివాస రావు, పి.ఎస్.కొత్తూరు | 12,000/- | 5 |

**ప్లాను ఆమోదము మీద బిల్డింగు ఫీజు వసూలు చేయ లేదు- నష్టము.**

తీర్మానముల పుస్తకము పరిశీలించిన మీదట క్రింది వ్యక్తులకు బిల్డింగు ప్లాన్లు ఆమోదించి ఇచ్చినట్లుగా గమనింపబడినది. కానీ, ఆమోదించినందుకు గాను, బిల్డింగు ఫీజులను వసూలు చేయ లేదు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని సెక్షను 121 లోని నియమాలకువిరుద్ధము కనుక, పై నష్టాన్ని గ్రామ పంచాయితీ భరించవలసి ఉంది. అంతేగాక, పంచాయితీ నష్టపోయిన మొత్తాన్ని లెక్కించడానికి ప్లాన్లు, సంబంధిత ఫైలును ఆడిటుకు పరిశీలనార్థము సమర్పించ లేదు.ఆ మొత్తాన్ని లెక్కించి వసూలు చేసి గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయ వలసినది.

| క్రమ సంఖ్య | బిల్డింగు ప్లాను ఆమోదము కొరకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారును పేరు శ్రీమతి/శ్రీ | భవనము నేచరు | తీర్మానపు ఫీజు/తేది |
|---|---|---|---|
| 1 | బి.సుజాత, మాచర్లవారి పాలెం | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 2 | కట్టా రామ్బాబు, బ్యాంకు కాలనీ | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |

| | | | |
|---|---|---|---|
| 3 | జి.సుశీల, నాగరాజు పేట | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 4 | కె.ఎస్.కె.వి.బాబు, దొడ్డిపల్లి రోడ్డు | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 5 | బి.సురేష్ కుమార్, మాచర్లవారి పాలెం | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 6 | డి.రమణ, సాచేవారిపేట | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 7 | జి. వెంకటేశ్వర రావు | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 8 | కె.శ్రీనివాస్, దొడ్డిపల్లి రోడ్డు | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 9 | సి.హెచ్. అనంత ప్రసాదు, మాచర్లవారి పాలెం | ఆర్.సి.సి | 33 / 22-08-2003 |
| 10 | ముద్దాల లక్ష్మి, పెనుబోలు రోడ్డు | ఎ.సి.సి.షెడ్ | 59 / 10-01-2004 |
| 11 | ఎం.హనుమంత రావు, వై.వి.గరువు | మొదటి అంతస్తు ఆర్.సి.సి | 59 / 10-01-2004 |
| 12 | కె.నాగేశ్వర రావు, దొడ్డిపల్లి రోడ్డు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 13 | ఎం.సత్యమూర్తి, నాగరాజు పేట | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 14 | పి.సుధాకర్, వై.వి.గరువు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 15 | కె. వెంకట రత్నం, వై.వి.గరువు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 16 | ఎం.కృష్ణ, వై.వి.గరువు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 17 | కె. రామాంజనేయులు , వై.వి.గరువు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |
| 18 | కె.వెంకటేశ్వర రావు, వై.వి.గరువు | ఆర్.సి.సి | 69 / 13-2003-2004 |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 16)

12.8.1.**గ్రామ పంచాయితీ- సారధి- శ్రీకాకుళం జిల్లా.**

(ఎ) కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి సెక్యూరిటీ డిపాజిటు వసూలు చేయక పోవడం- తగు చర్య నిమిత్తం.

ఆడిటు అనుక్రమములో కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి సెక్యూరిటీ డిపాజిటు వసూలు చేయ లేదని ధృవీకరించబడినది. ఎ.పి.ఇ.టి చట్టం 1939, దాని సవరణల లోని సెక్షను 15-సి కింద, మాస్టరు కంట్రోలు రూము కొరకు కేటగిరీ ఎ లోని సెక్షను 15 బి క్రింద లైసెన్సు కోరు ప్రతి మాస్టరు కేబుల్ ఆపరేటరు, రూ.50,000/-ల మొత్తాన్ని డిపాజిటు చేయవలెను. మరియు మిగిలిన కేటగిరీలలో కంట్రోలు రూము కొరకు సెక్షను 15-బి క్రింద లైసెన్సు కోరే ప్రతి కేబుల్ ఆపరేటరు, సెక్యూరిటీ డిపాజిటు క్రింద రూ.25,000/-లు డిపాజిటు చేయవలసి ఉంటుంది.

కానీ, కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి పై సొమ్ము వసూలు చేయడానికై ఎగ్జిక్యూటివ్ అధికారులు ఏ విధమైన చర్య తీసుకొన లేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 19)

(బి) **<u>కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి వినోదపు పన్ను వసూలు చేయక పోవడం- గ్రామ పంచాయితీ నిధులకు నష్టము- తక్షణ చర్య అవసరము.</u>**

2003-04 సంవత్సరపు గుర్తింపబడిన గ్రామ పంచాయితీ 'సారధి' రికార్డులను పరిశీలించిన మీదట, కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి 2003-04 సంవత్సరపు వినోదపు పన్ను వసూలు చేయ లేదు.

ప్ర.ఉ.నెం: 708 (రెవిన్యూ.సి.టి.3) శాఖ తేది 03-10-2000 నందు ప్రభుత్వము కేబుల్ టి,వి ఆపరేటర్ల పై వినోదపు పన్ను గురించిన ఉత్తర్వులు జారీ చేసినది. పై ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా, పి.ఆర్ మరియు ఆర్. ఇ, హైదరాబాదు కమీషనరు, తన స.మె.నెం:4/265/పి.టి.ఎస్/టి.ఎ.-2000-01 తేది 18-12-2000 ద్వారా వినోదపు పన్ను చట్టం 1989 లోని సెక్షను 20 క్రింద గల అధికారం తో గ్రామ పంచాయితీల కార్య నిర్వహణాధికారులను వారి పరిధి లోని కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి సంబంధిత చట్టం మరియు నియమాలననుసరించి వినోదపు పన్ను వసూలు చేసే అధికారంగల వినోదపు పన్ను అధికారులుగా నియమించినారు.

పై చట్టం మరియు నియమాల లోని నిబంధనల ప్రకారము మునుపటి కార్య నిర్వహణాధికారులు మరియు ఇప్పటి సెక్రెటరీలు, ప్రతి నెల, కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి వినోదపు పన్ను వసూలు చేయ వలసి ఉంటుంది. ఈ పన్నును వినియోగదారుల సంఖ్యను బట్టి క్రింద పట్టికలో చూపినట్లుగా, ప్రతి కేటగిరీకి నిర్దేశించిన రేట్ల ప్రకారము, ప్రతి నెలా వసూలు చేయ వలసి ఉంటుంది.

| క్రమ సంఖ్య | కనెక్షన్ల సంఖ్య | తరగతి ఎ | తరగతి బి | తరగతి సి | తరగతి డి |
|---|---|---|---|---|---|
| 1. | 250 వరకు | 1000 | 750 | 500 | 250 |
| 2. | 251 నుండి 500 వరకు | 2000 | 1500 | 1000 | 500 |
| 3. | 501 నుండి 750 వరకు | 3000 | 2250 | 1500 | 750 |
| 4. | 751 నుండి 1000 వరకు | 4000 | 3000 | 2000 | 1000 |
| 5. | 1000 మరియు ఆ పైన, ప్రతి 250 కనెక్షన్లకు | +1000 | +770 | +500 | +250 |

కానీ, ఎగ్జిక్యూటివ్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి కేబుల్ టి.వి. కనెక్షన్లు ఎన్ని ఉన్నదీ, కింది విధంగా సర్వే చేసి వివరములు తెలుసుకొనడానికి ఏ విధమైన చర్య తీసుకొన లేదు. ఎగ్జిక్యూటివ్ అధికారులు తమ పరిధిలో ఉన్న మొత్తము కేబుల్ టి.వి. ఆపరేటర్ల సంఖ్యను గుర్తించి, వరి రిజిస్ట్రేషను ధృవ పత్రములను, వారు ఎన్ని కేబుల్ కనెక్షన్లు ఇచ్చినదీ, ఆ కేబుల్ టి.వి.ఆపరేటర్ల పేర్లను తెలుసుకోవడం, వారి బాధ్యత.

కేబుల్ టి.వి.ఆపరేటర్ల నుండి వినోదపు పన్ను వసూలు చేయక పోవడానికి గల కారణములను ఆడిటుకు తెలియ జేయ లేదు. పై పన్ను వసూలు చేయని పక్షంలో, సంస్థలకు వాటిల్లే నష్టాన్ని, దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేయ వలసి ఉంటుంది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 17)

12.8.2. **<u>గ్రామ పంచాయితీ- అంగల్లు- చిత్తూరు జిల్లా.</u>**

**<u>డి & ఒ. ట్రేడ్స్- షాపులకు లైసెన్సు ఫీజు వసూలు చేయక పోవడం- నష్టము.</u>**

ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని సెక్షను 105,106 ప్రకారము డి & ఒ. ట్రేడ్స్ క్రింద ట్రేడర్స్, షాపులు, హోటల్స్, రైసు మిల్లులు మొదలైన వాటిపై లైసెన్సు ఫీజు నిర్ణయింప వలసి ఉంది. 2003-04 సంవత్సరమునకు వసూలు చేయవలసిన డిమాండు నిర్ణయింపబడ లేదు. మరియు వాటి వసూలు నిమిత్తం, రశీదు పుస్తకములు కూడ వ్రాయ లేదు. లసెన్సు ఫీజు డిమాండు నిర్ణయింపక పోవడం, వసూలు చేయక పోవడం వలన, హై వేల వద్ద ఉన్నప్పటికిని, గ్రామ పంచాయితీలు నష్ట పోతున్నాయి. లైసెన్సు ఫీజు లెక్క కట్టడానికి, దాన్ని వ్యాపారులనుండి వసూలు చేయడానికి తక్షణ చర్య తీసుకొన వలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 3)

12.8.3. **<u>గ్రామ పంచాయితీలు- కృష్ణా జిల్లా.</u>**

**<u>టాక్సులు మరియు నాన్- టాక్సులు- డిమాండు నిర్ణయించకుండా వసూళ్ళు చేయడం.</u>**

సెక్షన్లు 61,62 మరియు ప్ర.ఉ.నెం: 97 పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పంచాయత్స్-3) శాఖ తేది 14-03-2003 లోని ఆదేశాల ప్రకారము, గ్రామ పంచాయితీలు, ఇంటి పన్ను, ఇతర పన్నులను వసూలు చేయడానికై సంవత్సరము ఆరంభము లోనే డిమాండు నిర్ణయింప వలసి ఉంటుంది. పన్ను చెల్లింపుదారుల నుండి ఈ పన్నులు పూర్తిగా వసూలు చేయ వలసి ఉంటుంది. కానీ, గ్రామ పంచాయితీ అధికారులు, పై పన్నులను వసూలు చేయుటకై ఏ విధమైన చర్య తీసుకొన లేదు. ఈ విధంగా బకాయి వసూలు చేయక పోవడం పై చర్య తీసుకొనక పోవడం అనేది బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తుంది. అంతేకాక, ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 మరియు ప్ర.ఉ.నెం: 4 పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 07-01-2002 లో అప్పగించబడిన విధులు, బాధ్యతలను నెరవేర్చక పోవడం వలన, గ్రామ పంచాయితీ నిధులకు చెప్పుకోతగిన నష్టం వాటిల్లుతుంది. కనుక, గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారులు పన్ను వేయడానికి, నిర్ణయించిన పన్ను వసూలు చేయడానికై తగు తక్షణ చర్యలు తీసికొన వలసినది.

క్రింద చూపిన గ్రామ పంచాయితీలు, డిమాండు నిర్ణయించకుండా, పన్ను వసూలు చేయకుండా, మొత్తం పన్నులు బకాయిల క్రింద చూప బడినవి.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | వసూలు చేయవలసిన మొత్తము | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|
| 1 | దామలూరు, కృష్ణా | డిమాండు నిర్ణయింప బడ లేదు | 1 |
| 2 | పెనవతూరు, కృష్ణా | డిమాండు నిర్ణయింప బడ లేదు | 9 |

**<u>8. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు</u>**

13.1 ఫైనాన్షియల్ కోడ్ లోని ఆర్టికల్ 99 ప్రకారము నిర్దిష్ట ప్రయోజనాలకై తీసుకొన్న తాత్కాలిక అడ్వాన్సులను సాధ్యమైనంత త్వరగా పూర్తి బిల్లులు, వోచర్లు, ప్రొడ్యూస్ చేసి అడ్వాన్సులను సర్దుబాటు చేయవలసియున్నప్పటికీ కొన్ని అడ్వాన్సులు చాలా కాలం వరకు సర్దుబాటు చేయకుండా పెండింగు

ఉండటం ఆడిటు లో గమనించబడినది. అడ్వాన్సులను సర్దుబాటు చేయక పోవడం వలన, తీసుకొన్న అడ్వాన్సులను దుర్వినియోగము చేయడం, లేదా, వినియోగించకుండా మిగిలిన అడ్వాన్సులను వాపసు చేయకుండా ఉండగలందుకు, తప్పుడు ఖర్చులు చూపడానికి దారి తీస్తుంది. ఈ విషయాన్ని సంబంధిత ఆడిటు నివేదికలందు ఆక్షేపించడము జరిగినది. కార్య నిర్వహణ అధికారులు, డ్రాయింగు అధికారులు అడ్వాన్సులను సర్దుబాటుచేయడములో విఫలమైన విషయాన్ని నివేదికలో ప్రస్తావించబడినది.

13.2 డ్రాయింగు అధికారులు తగు చర్యలు తీసుకొనని కారణంగా పెద్ద మొత్తాలలో తీసుకొన్న వ్యక్తిగత అడ్వాన్సులు చాలా కాలం పాటు బకాయిపడిపోవడం ఆడిటు నందు గమనించబడినది. చాలా కేసులలో కనీసం, డ్రా చేసి వినియోగించని మొత్తాలను కూడ, వాపసు చేయ లేదు.

13.3 పై పేర్కొన్న అంశాలు పట్టిక నెం: 9(8) లో నమోదుచేసి నివేదికతో జత చేయడమైనది.

13..4 అట్టి కొన్ని పెండింగు అడ్వాన్సులపై లేవనెత్తిన అభ్యంతరాలను క్రింద ఉదహరించడ మైనది.

13.5 అడ్వాన్సుల చెల్లింపు- ఉద్యోగులు వేరే ప్రాంతాలకు బదిలీ- అడ్వాన్సులు బకాయిలు ఉండిపోవడం.

(ఎ) **<u>మండల పరిషత్తు- పెనుకొండ- అనంతపురము జిల్లా.</u>**

పండుగ అడ్వాన్సు, విడి భాగాల కొనుగోలు, మొదలైన పలు ప్రయోజనాల నిమిత్తం ఉద్యోగులకు చెల్లించిన అడ్వాన్సుల మొత్తము రూ.1,11,639/-లు సర్దుబాటు గాక పెండింగు లో ఉన్నాయి. ఆడిటు పూర్తి అయ్యే వరకు కూడ పై అడ్వాన్సులు సర్దుబాటు చేయ బడ లేదు, లేదా వసూలు చేయ బడ లేదు. (ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7)

(బి) **<u>మండల పరిషత్తు- పోలవరం- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**

రవాణా భత్యము, కంప్యూటరు గదికి, మెటీరియల్ కొనుగోలు మొదలైన ప్రయోజనాల నిమిత్తం ఉద్యోగులకు మంజూరైన మొత్తము రూ.42,700/-లు సర్దుబాటు కాక, పెండింగులో ఉన్నది. ఈ అడ్వాన్సులను వసూలు చేయడానికై ఎగ్జిక్యూటివ్ అధికారులు, ఏ విధమైన తదుపరి చర్యలు తీసుకొన్నట్లుగా కనిపించుట లేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 24)

(సి) **<u>మండల పరిషత్తు- నరసరావు పేట- గుంటూరు జిల్లా.</u>**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా, కాగల ఖర్చు నుద్దేశించి, శ్రీ.డి నరేంద్ర బాబు, ఎం.పి.డి.ఒ. కు రూ.49,780/-లు మంజూరు చేసినారు. కానీ, ఈ మొత్తము సర్దుబాటు చేయ బడ లేదు. సంబంధిత వ్యక్తి నుండి సదరు మొత్తాన్ని వసూలు చేయుటకై ఏ విధమైన చర్యలు తీసుకొన లేదు

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5)

(డి) **<u>మండల పరిషత్తు- కాకినాడ- తూర్పు గోదావరి జిల్లా.</u>**

నిర్మాణ కార్య కలాపాల నిమిత్తం, శ్రీ ఐ.ఆర్. వెంకట రావు, మండల ఇంజినీరింగు అధికారికి, రూ.1,00,000/-ల మొత్తాన్ని డ్రా చేసి అడ్వాన్సుగా చెల్లించినారు. పై అడ్వాన్సు మొత్తము సర్దుబాటు చేయ లేదు. సదరు ఎం. ఇ.ఒ. నుంచి వసూలు చేయ లేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10)

(ఇ) **<u>మండల పరిషత్తు- కోయిల కుంట్ల- కర్నూలు జిల్లా.</u>**

అడ్వాన్సుల ఖాతా పద్దు కింద రూ.62,862/-ల మొత్తము వసూలు కాక, పెండింగు లో ఉన్నవి. అందులో చాలా మంది ఉద్యోగులు పదవీ విరమణ చేసి ఉన్నారు, మరియు కొంత మంది ఉద్యోగులు బదిలీ అయినారు. పింఛను లాభాల నుండి పై అడ్వాన్సులను వసూలు చేయడానికై ఏ విధమైన చర్యలు చేపట్టలేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12)

13.6. అడ్వాన్సుల సర్దుబాటు పెండింగు- ఇతర ప్రయోజనములు- నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం, వేర్వేరు స్థానిక సంస్థలలో చెల్లించిన క్రింద చూపిన అడ్వాన్సులు సర్దుబాటు గాక పెండింగులో ఉన్నాయి.

(ఎ). ఈ కేటగిరీ క్రింద ఉద్దేశించిన ప్రయోజనాల నిమిత్తం చెల్లించిన తాత్కాలిక అడ్వాన్సులు చాలా కాలం వరకు పూర్తి బిల్లులు, వోచర్ల తో సర్దుబాటు చేయ లేదు.

| క్రమ సంఖ్య | పంచాయితీ రాజ్ సంస్థ పేరు మరియు జిల్లా | అడ్వాన్సు ప్రయోజనము | బకాయి ఉన్న మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|
| 1 | జిల్లా పరిషత్తు, ఆదిలాబాదు | ఎస్.జి.ఆర్.వై పనులు | 3,46,000/- | 10 (2) |
| 2 | జిల్లా పరిషత్తు, పశ్చిమ గోదావరి | ఎస్.జి.ఆర్.వై పనులు | 2,85,000/- | 8 |
| 3 | జిల్లా పరిషత్తు, తూర్పు గోదావరి | పనులు | 9,92,000/- | 8 (8) |
| 4 | జిల్లా పరిషత్తు, కరీంనగర్ | టూరు అడ్వాన్సులు | 16,500/- | 9 (3) |
| 5 | జిల్లా పరిషత్తు, కృష్ణ | ఎస్.జి.ఆర్.వై పనులు | 3,63,000/- | 8 (11) |
| 6 | జిల్లా పరిషత్తు, మహబూబ్ నగర్ | టూరు, మెడికలు, యితరములు | 17,75,000/- | 46 |
| 7 | జిల్లా పరిషత్తు, నల్గొండ | పొగ పెట్టే మిషను మరియు డబ్ల్యు.ఎఫ్.ఒ. సిస్టంలు | 5,31,548/- | 8 |
| 8 | జిల్లా పరిషత్తు, యిస్లామాబాదు | యింధనపు ఛార్జీలు, మొదలగునవి | 1,41,140/- | 12 |
| 9 | జిల్లా పరిషత్తు, విజయ నగరం | సైన్సు ఫేరు నిర్వహించడం | 2,37,707/- | 14 |
| 10 | జిల్లా పరిషత్తు, విశాఖపట్టణము | పనులు అడ్వాన్సులు | 3,35,000/- | 5 (3) |
| 11 | జిల్లా పరిషత్తు, విశాఖపట్టణము | టూరు అడ్వాన్సు | 48,300/- | 8 (1) |
| 12 | మండల పరిషత్తు, అనుమల, నల్గొండ | పనులు | 1,00,000/- | 12 |
| 13 | మండల పరిషత్తు, నాయుడు పేట, నెల్లూరు | పనులు | 20,000/- | 10 |
| 14 | మండల పరిషత్తు, చిలకూరు, నెల్లూరు | పనులు | 2,89,000/- | 8 |

| | | | | |
|---|---|---|---|---|
| 15 | మండల పరిషత్తు, పొదలకూరు, నెల్లూరు | పండుగ మరియు విద్య అడ్వాన్సులు | 17,600/- | 6 |
| 16 | మండల పరిషత్తు, కురిచేడు, ఒంగోలు | చిన్న మరమ్మత్తులు | 60,000/- | 5 |
| 17 | మండల పరిషత్తు, నరసన్న పేట, శ్రీకాళహస్తి | యూనిఫారం గుడ్డ కొనుగోలు | 8,000/- | 9 |
| 18 | మండల పరిషత్తు, అచ్యుతాపురము, విశాఖపట్టణము | ఎం.పి. ఆఫీసుకు మరమ్మత్తులు | 10,000/- | 7 |
క్రింద చూపబడిన వసూలు చేయ వలసిన ఇంటి పన్నులకు సంబంధించిన బిల్లులను పరిశీలనార్ధము ఆడిటుకు సమర్పించ లేదు. ఆ బిల్లులు లేని పక్షంలో, వసూళ్ళకు సంబంధించి బిల్లులు జారీ చేసినందున, బిల్లు వారీగా చూపిన మొత్తాలను వసూలు చేసినట్లుగా భావించ వలసి ఉంటుంది.

| సంవత్సరము | మొత్తము రూ. |
|---|---:|
| 1954-55 | 110.80 |
| 1955-56 | 87.93 |
| 1956-57 | 238.08 |
| 1957-58 | 455.56 |
| 1958-59 | 354.76 |
| 1959-60 | 69.16 |
| 1960-61 | 76.35 |
| 1962-63 | 171.14 |
| 1978-79 | 310.24 |
| 1979-80 | 310.24 |
| 1980-81 | 342.40 |
| 1981-82 | 413.22 |
| 1982-83 | 155.08 |
| 1983-84 | 233.28 |

| | |
|---|---|
| 1985-86 | 215.10 |
| 1986-87 | 1711.10 |
| 1987-88 | 187.70 |
| 1988-89 | 1556.00 |
| 1990-91 | 1558.40 |
| 1995-96 | 16093.00 |
| 1996-97 | 21624.00 |
| 1997-98 | 21624.00 |
| 1998-99 | 24310.00 |
| 1999-2000 | 28093.00 |
| 2000-01 | 27972.00 |
| 2001-2002 | 51631.00 |
| 2002-03 | 43393.00 |
| 2003-04 | 45564.00 |
| | **288860.54** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13)

19.5.4. **<u>గ్రామ పంచాయితీ- కొత్తపల్లి- ఆదిలాబాదు జిల్లా.</u>**

**<u>రశీదు పుస్తకములు సమర్పించక పోవడం.</u>**

శ్రీ విఠల్, సస్పెన్షను లో ఉన్న సెక్రెటరీ కు జారీ చేయబడిన రశీదు పుస్తకములు పరిశీలనార్థము ఆడిటుకు సమర్పించక పోవడము గమనింప బడినది.

| క్రమ సంఖ్య | పుస్తకము నెం | రశీదు నెం | జారీ చేయబడిన వ్యక్తి |
|---|---|---|---|
| 1 | 71 | 7001 to 7300 | శ్రీ ఆర్. విఠల్, సెక్రెటరీ |
| 2 | 74 | 7301 to 7400 | శ్రీ ఆర్. విఠల్, సెక్రెటరీ |
| 3 | 75 | 7401 to 7500 | |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 9)

## 12. నిధుల దుర్వినియోగము

20.1. సొమ్మును దుర్వినియోగము చేసిన ఉదంతాలను ఆడిటు నివేదికలందు ఆక్షేపించడమైనది.

20.2. ఆడిటులో అభ్యంతర పరచిన నిధుల దుర్వినియోగమునకు సంబంధించి క్రోడీకరించిన పట్టిక నెం:9(12) నివేదికతో జత పరచబడినది. రూ.489.28 లక్షల ప్రమేయంతో గల 1122 అభ్యంతరాలను సంబంధిత ఆడిటు నివేదికలందు లేవనెత్తడమైనది.

20.3. పలు విధాలుగా జరుగబడిన దుర్వినియోగమునకు సంబంధించిన కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

20.3.1. **జిల్లా పరిషత్తు- ఏలూరు- పశ్చిమ గోదావరి జిల్లా.**

**పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా పరిషత్తు యొక్క మొదటి విడత ఎస్.జి.ఆర్.వై.నిధులు- విరాళాలు జమ చేయక పోవడం- తాత్కాలికంగా నిధుల దుర్వినియోగము- రూ.50,800/-లు.**

ఎస్.జి.ఆర్.వై. మొదటి విడత నిధులలోని స్త్రీ మరియు బలహీన వర్గాల సంక్షేమము కొరకై ఇయరు మార్కు చేయబడిన నిధుల నుండి తే.05-02-2004 దీ న రూ. 2,67,000/-లు డ్రా చేసి, ఒక్కొక్కటి రూ.3,000/-లు చొప్పున, 50 కుట్టు మిషన్లు, మరియు ఒక్కొక్కటి రూ.1,850/-ల చొప్పున 60 సైకిళ్ళు, 1.5(1) నియమము లోని ఎస్.జి.ఆర్.వై. సూచనల మేరకు లబ్ధిదారుల నుంచి కుట్టు మిషను ఒక్కింటికి కు రూ.1,200/-లు మరియు సైకిలుకు రూ.800/-లు చొప్పున విరాళముల రూపంలో వసూలు చేసి, కొనుగోలు చేయుటకై ఖర్చు చేయబడినది.

నిర్వహించిన రికార్డులను పరిశీలించగా, 51 కుట్టు మిషన్లు, 60 సైకిళ్ళు లబ్ధిదారులకు పంపిణీ చేయబడినవి. ఆ విధంగా క్రింద చూపినట్లుగా, రూ.1,09,200/-లను లబ్ధిదారుల విరాళము రూపంలో వసూలు చేయబడినది.

| | |
|---|---|
| 1200 X 51 | Rs. 61,200/- |
| 800 X 60 | Rs. 48,000/- |
| **మొత్తము** | **Rs. 1,09,200/-** |

పై విధంగా వసూలు చేయబడిన రూ.1,09,200/-ల మొత్తంలో, రూ.58,400/-లు తే.02-02-2005దీ న, ఎస్.జి.ఆర్.వై నిధులకు జమ చేయబడి, మిగిలిన రూ.50,800/- లు ఆడిటు నాటికి జమ చేయబడ లేదు. ఈ రూ.50,800/-లు దుర్వినియోగ పరచడమైనది పై మొత్తాన్ని అపరాధపు వడ్డీ తో సహా, వసూలు చేసి ఎస్.జి.ఆర్.వై నిధులకు జమ చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

(ఎస్.జి.ఆర్.వై నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 56).

20.3.2. **జిల్లా పరిషత్తు- ఆదిలా బాదు జిల్లా.**

**ఎస్.టి.డి. లో డిపాజిట్టు చేయబడిన మొత్తము- మెచ్యూరిటీ తదుపరి అసలు సొము మాత్రమే జమ చేయడం- వడ్డీ సొమ్ము జమ చేసిన వివరములు తెలుపక పోవడం- నిధుల దుర్వినియోగము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.10,188/-లు.**

పేరా నెం: 15.12 మరియు 15.13 లలోని ఎస్.జి.ఆర్.వైసూచనల ప్రకారము, సంబంధిత జిల్లా పరిషత్తు/ మండల పరిషత్తు/ గ్రామ పంచాయితీ లకు విడుదలైన ఎస్.జి.ఆర్.వై నిధులను ప్రత్యేకముగా దీనికొరకే జాతీయ బ్యాంకులు లేదా పోస్టాఫీసు లో అకౌంటు ప్రారంభించి, అందులో జమ చేయవలయును.

పై ఎస్.జి.అర్.వై.లోని ప్రభుత్వ సూచనలకు విరుద్ధముగా, జన్నారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, విడుదలైన రూ.7,26,364/-ల ఎస్.జి.ఆర్.వై. నిధులను జన్నారం ఎస్.బి.హెచ్ లో ఎస్.టి.డి. క్రింద డిపాజిట్టు చేయబడినది. అంతేగాక, ఎస్.టి.డి మెచ్యూరిటీ పొందిన తరువాత, దాని అసలు విలువ రూ.7,26,364/-లు మాత్రమే ఎస్.జి.ఆర్.వై అకౌంటుకు జమ చేయబడినది. దీనిపై వచ్చే వడ్డీ రూ.10,188/-ల జమ వివరములు ఆడిటు పూర్తి అయ్యేవరకు తెలియ పరచ లేదు. అందువలన, ఎస్.జి.ఆర్.వై.నిధులపై వడ్డీ రూ.10,188/-లు దుర్వినియోగ పరచి నట్లుగా భావించడమైనది.

(ఎస్.జి.ఆర్.వై నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13).

20.4.1. **మండల పరిషత్తులు.**

**సెల్ఫు చెక్కుల ద్వారా అవసరమైన దాని కంటె అధికంగా డ్రా చేయడం- నిధుల దుర్వినియోగము- రూ.2,11,303/-లు**

నిర్వాహక అధికారులు అనగా, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి/మండల విద్యాధికారి సెల్ఫు చెక్కుల ద్వారా ఇష్టానుసారము అవసరమైన దాని కంటె అధికంగా డ్రా చేయడం గమనించ బడినది. ఆ విధంగా డ్రా చేసిన అధిక మొత్తము దుర్వినియోగ పరచ బడినది. అట్టి కొన్ని క్రింద వివరింప బడినవి.

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | చెక్కు నెం. తేది | డ్రా చేసిన మొత్తము రూ. | దుర్వినియోగ పరచిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|
| 1 | చింటూరు, ఖమ్మం | 794127 / 10-06-2003 | 48,358/- | 9,800/- | 8 (ఇఇఎఫ్) |
| | | 794147 / 25-09-2003 | 86,446/- | 450/- | |
| 2 | ఉంగుటూరు, కృష్ణా | 676254 / 02-06-2003 | 58,043/- | 10,000/- | 8 (ఇఇ ఎఫ్) |
| | | 676283 / 01-08-2003 | 1,39,597/- | 10000/- | |
| | | 836633 / 01-12-2003 | 95,333/- | 450/- | |
| | | 836634 / 01-12-2003 | 1,03,299/- | 5,893/- | |
| | | 836648 / 01-01-2004 | 1,61,810/- | 1,491/- | |
| | | 836671 / 03-03-2004 | 10,417/- | 3,405/- | |
| 3 | పమిడిముక్కల, కృష్ణా | 724441 / 04-08-2003 | 1,00,632/- | 35,000/- | 5 (ఇఇఎఫ్) |
| 4 | వరాడియ పాలెం, చిత్తూరు | 329480 / 13-10-2003 | 13,736/- | 2,157/- | 8 (ఇఇఎఫ్) |
| 5 | నాగారం, గుంటూరు | 779427 / 01-01-2004 | 1,53,072/- | 1,22,252/- | 14 (ఇఇఎఫ్) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | వజ్రపు కొత్తూరు, శ్రీకాకుళం | 591264 / 04-04-2003 | 99,361/- | 10,305/- | 25 (ఇఇఎఫ్) |
| | **మొత్తము** | | | **2,11,203/-** | |

20.4.2. <u>మండల పరిషత్తు- పమిడి ముక్కల- కృష్ణా జిల్లా.</u>

**<u>సెల్ఫు చెక్కుల ద్వారా డ్రా చేయబడిన మొత్తము- లెక్క చెప్పక పోవడం- నిధుల దుర్వినియోగము- రూ.62,000/-లు</u>**

పమిడి ముక్కల మండల పరిషత్తు, మండల విద్యాధికారి సెల్ఫు చెక్కు నెం: 690211 తేది08-10-2003 ద్వారా డ్రా చేయబడిన రూ.62,000/-ల మొత్తమునకు లెక్క చెప్ప లేదు మరియు ఏ విధమైన ఖర్చు చేయ లేదు. డ్రా చేసిన మొత్తము సొమ్ము మండల విద్యాధికారి చే దుర్వినియోగ పరచ బడినది. (ఆడిటు నివేదిక లోని పేరా నెం: 6)

20.4.3 **<u>వేతన బిల్లుల నుండి తగ్గించిన మొత్తము- డ్రా చేసి సంబంధిత ఖాతా పద్దుకు జమ చేయక పోవడం- నిధుల దుర్వినియోగము- రూ.99,422/-లు.</u>**

ఉద్యోగుల వేతన బిల్లుల నుండి. పి.ఎఫ్, జి.ఐ.ఎస్,ఎ.పి.జి.ఎల్.ఐ.,ఎల్.ఐ.సి., పండుగ అడ్వన్సు మొదలైన వాని నిమిత్తం చేసిన తగ్గింపులు విద్యా నిధుల నుండి సెల్ఫు చెక్కుల ద్వారా డ్రా చేసి, సంబంధిత ఖాతా పద్దులకు జమ చేయక పోవడం వలన, డ్రా చేసిన సొమ్ము దుర్వినియోగ పరచుటకు దారి తీసినది.

| క్రమ సంఖ్య | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | డ్రా చేసిన మొత్తము రూ. | ప్రయోజన ము | దుర్వినియోగ ము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|
| 1 | కుకునూరు, ఖమ్మం | 5,050/- | ఫెఫ్.ఎ | 5,050/- | 7 (ఇఇఎఫ్) |
| 2 | పమిడిముక్కల, కృష్ణా | 32,100/- | బ్యాంకు రుణము | 32,100/- | 35 (ఇఇఎఫ్) |
| 3 | పి.ఆర్.పేట, విశాఖపట్టణం | 38,201/- | ఎల్.ఐ.సి | 38,201/- | 11 (ఇఇఎఫ్) |
| | | 11,000/- | అర్.డి | 11,000/- | |
| 4 | అక్కుతపురం, విశాఖపట్టణం | 13,071/- | పి.ఎస్.సి | 13,071/- | 11 (జి.ఎఫ్) |
| | **మొత్తము** | | | **99,422/-** | |

20.4.4. **<u>ఇంటి పన్ను వసూలు- వసూలు చేయబడిన సొమ్ము గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం- నిధుల దుర్వినియోగము-రూ.4,55,356/-లు.</u>**

బిల్లు కలెక్టర్ల వసూలు రిజిష్టర్లను పరిశీలించగా, చెల్లింపుదారుల నుంచి వసూలు చేయ బడిన ఇంటి పన్ను, గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం వలన దుర్వినియోగమునకు దారి తీసింది.

| క్ర. సం | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | వసూలు చేసిన తేది | వసూలు చేసి దుర్వినియోగ పరచిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | మడకసిర, అనంతపురము | 28-11-2003 to 12-03-2004 | 78,564/- | 6 (1) జి.ఎఫ్ |
| 2 | జగ్గంపేట, తూర్పు గోదావరి | 2003-04 | 56,263/- | 5 (1) జి.ఎఫ్ |
| 3 | ఖాజపల్లి, మెదక్ | 06-2003 | 20,689/- | 11 జి.ఎఫ్ |
| 4 | పరకాల, మహబూబ్ నగర్ | 12-2003 to 02-2004 | 4,078/- | 7 జి.ఎఫ్ |
| 5 | కమలాపూర్, కరీం నగర్ | 05-2003 | 39,963/- | 7 (iii) జి.ఎఫ్ |
| 6 | యాదగిరిగుట్ట, నల్గొండ | 2003-04 | 91,549/- | 11 జి.ఎఫ్ |
| 7 | సదాశివ పేట్, మెదక్ | 09-2003 to 03-2004 | 29,321/- | 40 జి.ఎఫ్ |
| 8 | ములుగు, మహబూబ్ నగర్ | 09-2003 to 12-2003 | 24,352/- | 6 జి.ఎఫ్ |
| 9 | కొత్తపల్లి, ఆదిలాబాదు | 03-2004 | 58,180/- | 6 జి.ఎఫ్ |
| 10 | లక్సెట్టిపేట్, ఆదిలాబాదు | 03-2004 | 10,600/- | 5 జి.ఎఫ్ |
| 11 | కొల్లాపూర్, మహబూబ్ నగర్ | 11-2003 to 07-2004 | 5,415/- | 21 జి.ఎఫ్ |
| 12 | కొండగల్, మహబూబ్ నగర్ | 11-2003 to 6-2004 | 36,382/- | 7 జి.ఎఫ్ |
| | | **మొత్తము** | **4,55,356/-** | |

20.5.1. **గ్రామ పంచాయితీ- జడ్ చెర్ల- మహబూబ్ నగర్ జిల్లా.**

**ఒకే ఖర్చు నిమిత్తం రెండు సార్లు నిధులను డ్రా చేయడం- నిధుల దుర్వినియోగము-రూ.43,648/-లు.**

వోచరు నెం:171 తేది 03-01-2004 ద్వారా 12/2003, మీసియల్స్ జీతాల నిమిత్తం డ్రా చేయబడిన రూ.43,648/-లు, మరల వోచరు నెం: 194/26-02-2004 ద్వారా డ్రా చేయ బడినది. ఆ విధంగా డ్రా చేసిన మొత్తము దుర్వినియోగ పరబడినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:12).

20.5.2 **గ్రామ పంచాయితీ- కొండాయగల్- మహబూబ్ నగర్ జిల్లా.**

**గ్రంథాలయ రుసుము జమ చేయుటకై నగదు డ్రా చేయుట- జిల్లా గ్రంథాలయ సంస్థ కు జమ చేయక పోవడం- దుర్వినియోగము-రూ.17,500/-లు.**

సెల్ఫ్ చెక్కు నెం:827083 తేది 22-04-2003 ద్వారా డ్రా చేయబడిన రూ.4,79,698/-ల మొత్తములో మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయ వలసిన గ్రంథాలయ రుసుము రూ.17,500/-లు కూడా కలిసి ఉంది. కానీ, ఆ సొమ్మును జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయక గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారులచే దుర్వినియోగము చేయబడినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:14)

20.5.3. **గ్రామ పంచాయితీ- దేవరకొండ- మహబూబ్ నగర్ జిల్లా.**

**తప్పు కూడికల కారణంగా, అధికంగా సొమ్ము డ్రా చేయడం- గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం- దుర్వినియోగము-రూ.20,589/-లు.**

నగదు పుస్తకము ప్రకారము, వోచరు నెం:97 నుండి 106 వరకు చేయబడిన ఖర్చు నిమిత్తము చెక్కు నెం: 850446 తేది 13-01-2004 ద్వారా రూ.1,50,000/-లు డ్రా చేయ బడినది. కానీ, నగదు పుస్తకములోని ఖర్చు చేయ బడిన వివరములు పరిశీలించగా, మొత్తము రూ.1,29,411/-లు మాత్రమే ఖర్చు చేయ బడినది. ఆ విధంగా, అధికంగా డ్రా చేసిన రూ.20,589/-లు దుర్వినియోగ పరచ బడినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:15)

20.5.4. **గ్రామ పంచాయితీ- జడ్ చెర్ల- మహబూబ్ నగర్ జిల్లా.**

**వేతనముల నిమిత్తం డ్రా చేయబడిన మొత్తము- చెల్లింపు చేయక పోవడం లేదా గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం- దుర్వినియోగము.**

కంటింజెంటు ఉద్యోగుల వేతనాల నిమిత్తం డ్రా చేయబడిన మొత్తము సదరు ఉద్యోగులకు చెల్లింప లేదు లేదా గ్రామ పంచాయితీ నిధులకు తిరిగి జమ చేయ లేదు. కనుక, డ్రా చేసిన మొత్తాన్ని దుర్వినియోగ పరచినట్లుగా ఆడిటు నందు భావించబడినది.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | నెల | డ్రా చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 13 / 23-04-2003 | జనవరి 2003 | 6,520/- |
| 2 | 14 / 23-04-2003 | ఫిబ్రవరి 2003 | 5,760/- |
| 3 | 15 / 23-04-2003 | మార్చి 2003 | 6,480/- |
| 4 | 54 / 03-09-2003 | ఏప్రిల్ 2003 | 2,240/- |
| 5 | 55 / 03-09-2003 | ఏప్రిల్ 2003 | 1,710/- |
| 6 | 102 to 114 / 12-2003 | మే 2003 నుండి ఆగస్టు 2003 | 15,312/- |
| | | **మొత్తము** | **38,022/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం:14)

20.5.5. **చేతిలో ఉన్న రొక్కము- ముందర పనిచేసిన వారు అప్పగించక పోవడం- సొమ్ము- దుర్వినియోగము పరచడం.**

పంచాయితీ సెక్రెటరీలు/ ఎగ్జిక్యూటివ్ అధికారులు తమ చేతనున్న గ్రామ పంచాయితీ నిధుల రొక్కము ను తమ తదుపరి వచ్చిన ఉద్యోగులకు బాధ్యతలతో పాటుగా అప్పగించలేదు. ఆ విధంగా ముందు పని చేసిన వ్యక్తులు ఏ విధమైన మిగులు రొక్కము అప్పగించని కారణంగా, తదుపరి బాధ్యతలు చేపట్టిన వ్యక్తులు నగదు పుస్తకము లోని మిగులు నిల్వల కెదురుగా నిల్ నమోదు చేయబడినది.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | ఛార్జి అప్పగించిన తేది | అప్పగించని నగదు మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | మోతే, నిజామాబాదు | 18-10-2003 | 19,111/- | 12 (జి.ఎఫ్) |
| 2 | సత్తుపల్లి, ఖమ్మం | 07-11-2003 | 56,908/- | 5 (జి.ఎఫ్) |

20.5.6 **.గ్రామ పంచాయితీ- మడక సిర- అనంత పురము జిల్లా.**

**జి.ఐ.ఎస్., ఎల్.ఐ.సి, మొదలైన వాని నిమిత్తం ఉద్యోగుల జీతాల నుండి చేసిన తగ్గింపులు- డ్రా చేయబడిన మొత్తము- సంబంధిత ఖాతా పద్దులకు జమ చేయక పోవడం- సొమ్ము దుర్వినియోగ పరచడం.**

జి.ఐ.ఎస్., ఎల్.ఐ.సి, మొదలైన వాని నిమిత్తం ఉద్యోగుల జీతాల నుండి ప్రతి నెలా చేసిన తగ్గింపులు సంబంధిత ఖాతా పద్దులకు జమ చేయక పోవడం వలన, సొమ్ము దుర్వినియోగ పరచబడినది.

| మినహాయింపు విధానము | మినహాయించిన కాలము | డ్రా చేసి దుర్వినియోగ పరచిన మొత్తము రూ. |
|---|---|---|
| జి.ఐ.ఎస్ | 2003-04 | 3,540/- |
| పి.టి | 2003-04 | 4,180/- |
| పి.ఎఫ్. | 2003-04 | 24,350/- |
| ఎల్.ఐ.సి | 2003-04 | 34,516/- |

(సాధారణ నిధుల లెక్కల పై ఆడిటు నివేదిక లోని పేరా నెం:9)

20.5.7. **సెల్ఫు చెక్కుల పై డ్రా చేసిన మొత్తము- లెక్క లోకి తీసుకొనక పోవడం- నగదు పుస్తకములో ఖర్చు వివరములు నమోదు చేయక పోవడం- డ్రా చేసిన మొత్తము దుర్వినియోగ పరచబడినది.- రూ.1,96,044/-లు.**

సెల్ఫు చెక్కుల ద్వారా డ్రా చేసిన రూ.1,96,044/-లు, నగదు పుస్తకము నందు నమోదు చేయ బడ లేదు. డ్రా చేయబడిన మొత్తము దుర్వినియోగ పరచబడినది.

| క్రమ | గ్రామ పంచాయితీ | చెక్కు నెం. మరియు | సొమ్ము డ్రా చేసి లెక్క లోకి తీసుకొనని | ఆడిటు నివేదిక |
|---|---|---|---|---|

| సంఖ్య | పేరు మరియు జిల్లా | డ్రా చేసిన తేది | మొత్తము రూ. | లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | మడకసిర, అనంతపురము | 029455 / 27-09-2003 | 17,980/- | 6 (e) (జి.ఎఫ్) |
| | | 182752 / 30-03-2004 | 47,884/- | |
| | | 029474 / 18-03-2004 | 37,320/- | |
| | | **మొత్తము** | **1,03,184/-** | |
| 2 | మోర్తాడ్, నిజామాబాదు | 329818 / 12-11-2003 | 6,168/- | 18 (జి.ఎఫ్) |
| | | 0403989 / 09-02-2004 | 17,950/- | |
| | | **మొత్తము** | **24,118/-** | |
| 3 | మక్లూర్, నిజామాబాదు | 663850 / 07-11-2003 | 7,000/- | 14 (జి.ఎఫ్) |
| 4 | మంగూర్, ఖమ్మం | 944130 / 11-03-2004 | 49,700/- | 14 (జి.ఎఫ్) |
| 5 | అమంగళ్, మహబూబ్ నగర్ | 544157 / 20-05-2003 | 12,042/- | 3 (ఎస్.జి.ఆర్.వై) |
| | | **మొత్తము** | **1,96,044/-** | |

20.5.8. **మిస్లేనియస్ రెవిన్యూ- వసూలు చేసిన మొత్తము- గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం- దుర్వినియోగము.**

ప్ర.ఉ.నెం: 30 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది.20-01-1995 లోని ఆదేశాల ప్రకారము, టాపు ఫీజులు, లైసెన్సులు, లీజులు మొదలైన వాని రూపేణా వసూలు చేయబడిన సొమ్ము, గ్రామ పంచాయితీ నిధులకు వసూలు చేసిన మరుసటి రోజున జమ చేయవలెను ఉన్నది. చాలా వరకు, గ్రామ పంచాయితీల లో వసూలు చేసిన మొత్తము నిధులకు జమ చేయడంలో జాప్యము చేయడం లేదా అసలు గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయక పోవడం, తద్వారా, నిధుల దుర్వినియోగానికి దారి తీస్తున్నది. అట్టి కొన్ని కేసులు క్రింద వివరించ బడినవి.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | వసూలు చేసిన విధానము | వసూలు చేసి దుర్వినియోగ పరచిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | మడకసిర, అనంతపురము | టాపు ఫీజు | 8,335/- | 6 (a) (GF) |
| | | టాపు డిపాజిట్టు మరియు యితరములు | 82,937/- | 6 (c) (GF) |
| | | లీజులు | 1,55,350/- | 6 (d) (GF) |
| 2 | జగ్గయ్యపేట, తూర్పు గోదావరి | టాపు ఫీజు | 60,420/- | 5( 1) (GF) |
| 3 | పాకాల, చిత్తూరు | లీజులు | 5,000/- | 10 (GF) |
| 4 | చొప్పదండి, కరీం నగర్ | టాపు ఫీజు | 9,295/- | 5 (1) (GF) |
| 5 | కనిగిరి, ప్రకాశం | టాపు ఫీజు | 43,320/- | 12 (GF) |
| 6 | యెర్రగుంట్ల, కడప | టాపు ఫీజు | 52,235/- | 10 (GF) |
| | **మొత్తము** | | **4,16,892/-** | |

20.5.9. **పన్నుల వసూలు- పాత బకాయిల వసూలు- లెక్క లోనికి తీసుకొనక పోవడం- దుర్వినియోగము.**

ఇంటి పన్నుకు కు సంబంధించిన వసూలు చేసిన పాత బకాయిలను సంబంధిత బిల్లు కలెక్టర్లు లెక్క లోనికి తీసుకొనుట లేదు. ఎరియరు డిమాండు రిజిష్టరు ప్రకారము, వసూలు కాని బిల్లులను పరిశీలించగా, కొన్ని బిల్లులు కనిపించక పోవడం మరియు కొన్ని బిల్లులలో వసూలు అయిన మొత్తము లెక్క లోనికి తీసుకొనక పోవడం గమనించ బడినది. ఆ విధంగా, కనిపించని బిల్లుల ద్వారా వసూలు కాబడిన మొత్తము దుర్వినియోగ పరచబడినది.

| క్రమ సంఖ్య | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | ఏ సంవత్సరమునకు సంబంధించిన బకాయి | వసూలు చేసి దుర్వినియోగ పరచిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | తాపేశ్వరం, తూర్పు గోదావరి | 2001-02 | 37,989/- | 13 జి.ఎఫ్. |
| | | 2002-03 | 1,13,915/- | |
| | | **మొత్తము** | **1,51,904/-** | |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | వెంకటగిరి, నెల్లూరు | 1998-99 | 50,051/- | 15 జి,ఎఫ్ |
| | | 1999-00 | 1,25,336/- | |
| | | 2000-01 | 5,95,871/- | |
| | | 2001-02 | 34,818/- | |
| | | 2002-03 | 74,729/- | |
| | | 2003-04 | 1,07,396/- | |
| | | **మొత్తము** | **9,88,201/-** | |
| 3 | యెర్రగుంట్ల, కడప | 1997-98 | 621/- | 9 జి.ఎఫ్ |
| | | 1998-99 | 217/- | |
| | | 1999-00 | 755/- | |
| | | 2000-01 | 982/- | |
| | | 2001-02 | 2,075/- | |
| | | 2002-03 | 15,300/- | |
| | | 2003-04 | 2,873/- | |
| | | **మొత్తము** | **23,824/-** | |

## 13. అధికంగ చెల్లింపులు

21.1 క్రింద వివరించిన కారణాల వలన పలు సందర్భాలలో అధిక మొత్తాలను చెల్లించడము జరిగినది.

(ఎ) సరిగా గణించక పోవడం

(బి) బిల్లులలోని కూడికలలోని పొరపాట్లు .

(సి) అనుమతింపరాని క్లైములను అనుమతించడము

(డి) ప్రభుత్వ ఆదేశాలకు సంబంధించిన వివేకము లేకపోవడము

21.2. ఆడిటు లో అభ్యంతర పరచిన అధికంగా చెల్లింపులకు సంబంధించి రూ.629.01 లక్షల ప్రమేయంతో గల 5364 ఆడిటు ఆక్షేపణలను క్రోడీకరించిన పట్టిక నెం: 9(13) గా నివేదికతో జత పరచడమైనది. అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

**ఎస్టాబ్లిష్ మెంటు- కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, అదనపు విద్యార్హతలు పొందినందుకు గాను 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు ఇంక్రిమెంట్ల మంజూరు- క్రమ విరుద్ధము- అధికంగా చెల్లించిన మొత్తము- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి వేతన నిర్ణయ సంఘము సిఫారసు చేయలేదు. దీనినే, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001 నందు మరల చెప్పబడినది. కానీ, సెకండరీ విద్యా నిధుల ఆడిటు నందు కొందరు ఉద్యోగులకు 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001 లోని ఆదేశాలకు విరుద్ధంగా మంజూరు చేయబడినవి, ఫలితంగా, అధిక చెల్లింపులు

చేయడమైనది. అ విధంగా క్రింద చూపిన ఉద్యోగులకు పై ఇంక్రిమెంట్ల రూపేణా చెల్లించ బడిన రూ.2,604,566/-ల పూర్తి మొత్తాన్ని వారి నుండి వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయవలసినది.

| క్రమ సంఖ్య | సంస్థ పేరు మరియు జిల్లా | అధిక మొత్తము చెల్లించబడిన వ్యక్తుల సంఖ్య | చెల్లించిన అధిక మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| **(ఎ) జిల్లా పరిషత్తు** | | | | |
| 1 | నిజామా బాదు | 207 | 16,81,245/- | 11, 12 పి.యి.ఎఫ్ |
| 2 | విజయనగరం | 1 | 20,650/- | 7 ఎస్.జి.ఆర్.వై |
| 3 | విజయ నగరం | 20 | 1,33,210/- | 18 (3) & 18 (4) పి.యి.ఎఫ్ |
| | | **మొత్తము** | **18,35,105/-** | |
| **(బి) మండల పరిషత్తు** | | | | |
| 1 | పెద పూడి, తూర్పు గోదావరి | 1 | 3,960/- | 19 |
| 2 | కాటనందూరు, తూర్పు గోదావరి | 2 | 11,780/- | 15 (ఎ),15 (బి) |
| 3 | అలమూరు, తూర్పు గోదావరి | 10 | 47,280/- | 14 |
| 4 | తుని, తూర్పు గోదావరి | 9 | 34,520/- | 16 |
| 5 | ఆళ్ళవరం, తూర్పు గోదావరి | 3 | 13,420/- | 15 (ఎ),15 (బి),15 (సి) |
| 6 | అంబాజీపేట, తూర్పు గోదావరి | 2 | 8,440/- | 17 (b) |
| 7 | అత్రేయ పురం, తూర్పు గోదావరి | 6 | 27,110/- | 17 (ఎ) |
| 8 | ఐనావిలి, తూర్పు గోదావరి | 3 | 10,560/- | 11 (బి) |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | గండేపల్లి, తూర్పు గోదావరి | 1 | 1,620/- | 15 (ఎ) |
| 10 | కె. గంగవరం, తూర్పు గోదావరి | 3 | 18,720/- | 15 (ఎ),15 (బి),15 (సి) |
| 11 | పెద్దాపురం, తూర్పు గోదావరి | 7 | 33,901/- | 14 |
| 12 | మాలికి పురం, తూర్పు గోదావరి | 3 | 15,520/- | 14 (ఎ) |
| 13 | గోకవరం, తూర్పు గోదావరి | 2 | 7,600/- | 14 (బి) |
| 14 | కరప, తూర్పు గోదావరి | 4 | 19,455/- | 18 (1), 18 (4), 18 (5), 18 (6) |
| 15 | కడియం, తూర్పు గోదావరి | 5 | 18,020/- | 18 |
| 16 | పి. గంగవరం, తూర్పు గోదావరి | 1 | 4,300/- | 15 (డి) |
| 17 | కాతేరుసికోన, తూర్పు గోదావరి | 3 | 22,720/- | 12 (ఎ) |
| 18 | నకరికల్లు, గుంటూరు | 12 | 98,766/- | 11 |
| 19 | ఉండి, పశ్చిమ గోదావరి | 13 | 92,700/- | 25 |
| 20 | వజ్రపు కొట్టూరు, శ్రీకాకుళం | 12 | 91,700/- | 26 |
| 21 | నరసన్నపేట, శ్రీకాకుళం | 1 | 10,370/- | 36 |
| 22 | పోలాకి, శ్రీకాకుళం | 1 | 8,520/- | 23 |
| 23 | పొందూరు, శ్రీకాకుళం | 1 | 4,920/- | 19 |
| 24 | గూడూరు, కృష్ణా | 32 | 42,600/- | 25 యి.ఎఫ్ |
| 25 | బాపులపాడు, కృష్ణా | 1 | 16,290/- | 27 యి.ఎఫ్ |

| | | | | |
|---|---|---|---|---|
| 26 | గంపల గూడెం, కృష్ణా | 3 | 8,400/- | 19 యి.ఎఫ్ |
| 27 | యిబ్రహీం పట్నం, కృష్ణా | 1 | 6,000/- | 32 యి.ఎఫ్ |
| 28 | కడప, కడప | 6 | 41,919/- | 11 |
| 29 | గూటి, అనంతపురం | 10 | 16,520/- | 17 యి.ఎఫ్ |
| 30 | విడపనకల్, అనంతపురం | 3 | 9,880/- | 20 యి.ఎఫ్ |
| 31 | పరవాడ, విశాఖపట్టణం | 3 | 21,950/- | 25, 26, 27 యి.ఎఫ్ |
| | | **మొత్తము** | **7,69,461/-** | |

21.3.1 . **జిల్లా పరిషత్తు- అనంత పురము జిల్లా.**

**పింఛనులు- మానవతా కారణాల ద్వారా నియామక పొందిన కుటుంబ పింఛను దారులకు పింఛనుపై కరువు భత్యము చెల్లింపు- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.2,21,720/-లు.**

ప్ర.ఉ.నెం: 125 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది.01-09-2000 నందలి ప్రభుత్వ ఆదేశాల ప్రకారము, పింఛను దారుడు, ఒకేసారి తన జీతము మరియు పింఛనుపై రెండు కరువు భత్యములను పొందడానికి వీలు లేదు.

జిల్లా పరిషత్తు లోని క్రింద చూపిన పింఛను దారులు, మానవతా కారణాలపై వారు సర్వీసులో నియామకం పొంది నప్పటికిని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, కుటుంబ పింఛను పైన కూడ వారికి కరువు భత్యము చెల్లింంప బడినది. ఫలితంగా, వారికి అధిక మొత్తము చెల్లించ బడినది. పై మొత్తాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయవలసినది.

| క్రమ సంఖ్య | కుటుంబ పింఛను దారుని పేరు | పి.పి.ఒ.నెం. | డి.ఆర్. చెల్లించిన నెలలు | | అధికంగా చెల్లించిన మొత్తము డి.ఆర్ రూ. |
|---|---|---|---|---|---|
| | | | నుండి | వరకు | |
| 1 | ఆర్. గంగమ్మ | 333 | 9/2000 | 5/2004 | 10,279/- |
| 2 | టి. మునెమ్మ | 397 | 9/2000 | 5/2004 | 11,449/- |
| 3 | బి.మరియమ్మ | 447 | 9/2000 | 5/2004 | 11,449/- |
| 4 | ఎం. వన్నూరమ్మ | 514 | 9/2000 | 5/2004 | 11,316/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | టి. ఓబులమ్మ | 540 | 9/2000 | 5/2004 | 11,449/- |
| 6 | బి.రామలింగమ్మ | 669 | 9/2000 | 5/2004 | 11,316/- |
| 7 | ఎన్. నాగలక్ష్మమ్మ | 786 | 9/2000 | 5/2004 | 12,472/- |
| 8 | బి.సుబ్బమ్మ | 832 | 9/2000 | 5/2004 | 9,533/- |
| 9 | వోలక్క | 848 | 9/2000 | 5/2004 | 11,449/- |
| 10 | ఎం. నరసప్ప | 915 | 9/2000 | 5/2004 | 10,583/- |
| 11 | జె.లక్ష్మమ్మ | 1100 | 9/2000 | 5/2004 | 1,583/- |
| 12 | ఎ.అక్కమ్మ | 1170 | 9/2000 | 5/2004 | 12,619/- |
| 13 | పి.నరసయ్య | 1215 | 9/2000 | 5/2004 | 10,583/- |
| 14 | చిన్న వానురమ్మ | 1308 | 9/2000 | 4/2004 | 10,186/- |
| 15 | కె.జయమ్మ | 1339 | 9/2000 | 4/2000 | 9,533/- |
| 16 | జె.హనుమక్క | 1353 | 3/2001 | 5/2004 | 9,589/- |
| 17 | నాగమ్మ | 1469 | 9/2000 | 5/2004 | 15,939/- |
| 18 | పి.సుభాషిణి | 1535 | 2/2002 | 4/2004 | 7,263/- |
| 19 | ఎస్.నాగలక్ష్మమ్మ | 1542 | 7/2002 | 5/2004 | 8,259/- |
| 20 | టి.లీలావతి | 1554 | 10/2003 | 4/2004 | 2,156/- |
| 21 | బి.పద్మావతి | 1556 | 2/2004 | 4/2004 | 828/- |
| 22 | యి.ఓబులమ్మ | 1387 | 9/2000 | 5/2004 | 13,488/- |
| | | | | **మొత్తము** | **2,13,321/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం:31)

21.3.2.**<u>ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పి.ఆర్)- నరసరావు పేట- గుంటూరు జిల్లా.</u>**

**<u>వర్కు బిల్లుల నుండి మినహాయించిన ఔట్ గోయింగు రికవరీలు- టి.ఒ.టి మరియు సీనరేజీ ఛార్జీల చెల్లింపు- రెండు మార్లు చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.1,66,077/-లు.</u>**

04/2003 నుండి 07/2003 వరకు వర్కు బిల్లుల నుండి టి.ఒ.టి మరియు సీనరేజీ ఛార్జీల నిమిత్తం కింది వోచర్లలో మినహాయించిన రూ.1,76,097/-లు, సంబంధిత శాఖలకు కింద చూపిన విధంగా చెల్లింప బడినవి.

| **వోచరు నెం. 58 / 01-08-2003 ద్వారా డ్రా చేసిన టి.ఒ.టి** | | **వోచరు నెం. 59 / 01-08-2003 ద్వారా డ్రా చేసిన సీనరేజి ఛార్జీలు** | |
|---|---|---|---|
| 2002-03 మిగులు | రూ. 20,000/- | | |
| 04/2003 | రూ. 8,508/- | 04/2003 | రూ.11,585/- |
| 05/2003 | రూ. 34,843/- | 05/2003 | రూ.36,554/- |
| 06/2003 | రూ. 25,863/- | 06/2003 | రూ.25,254/- |
| 07/2003 | రూ. 9,231/- | 07/2003 | రూ. 4,859/- |
| | **రూ. 98,445/-** | | **రూ.78,252/-** |
| | | 2002-03 లోఅధిక చెల్లింపు తగ్గించగా | 600/- |
| | | | **రూ.77,652/-** |
| వోచరు నెం. 58 / 01-08-2003 ద్వారా డ్రా చేసిన టి.ఒ.టి | | | రూ.98,445/- |
| వోచరు నెం. 59 / 01-08-2003 ద్వారా డ్రా చేసిన సీనరేజి ఛార్జీలు | | | రూ.77,652/- |
| | | **మొత్తము** | **రూ.1,76,652/-** |

పైన వోచర్ల నెం:58/01-08-2003 మరియు 59/01-08-2003 ద్వారా డ్రా చేసి చెల్లించిన రూ.1,76,097/-ల మొత్తాన్ని మరల రూ. 2,74,179/-ల క్రింద వివరించిన వోచర్ల ద్వారా డ్రా చేయ బడినది.

| **వోచరు నెం. 98 / 20-10-2003** ద్వారా డ్రా చేసిన టి.ఒ.టి | | | **వోచరు నెం. 99 / 20-10-2003** ద్వారా డ్రా చేసిన సీనరేజి ఛార్జీలు | | |
|---|---|---|---|---|---|
| 2002-03 మిగులు | రూ. 10,000/- | రెండు సార్లు చెల్లింపు | | | రెండు సార్లు చెల్లింపు |
| 04/2003 | రూ. 8,508/- | | 04/2003 | రూ 11,585/- | |
| 05/2003 | రూ. 34,843/- | | 05/2003 | రూ 36,554/- | |
| 06/2003 | రూ 25,863/- | | 06/2003 | రూ 25,254/- | |
| 07/2003 | రూ. 9,231/- | | 07/2003 | రూ 4,859/- | |
| 08/2003 | రూ. 4,677/- | | 08/2003 | రూ. 31,623/- | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 09/2003 | రూ 50,909/- | | 09/2003 | రూ 30,873/- | |
| | రూ **1,44,031/-** | | | రూ **1,30,748/-** | |
| | | | 2002-03 లో చెల్లించిన అధిక మొత్తము తగ్గింపగా | 600/- | |
| | | | **మొత్తము:** | **1,30,140/-** | |
| వోచరు నెం. 98 / 20-10-2003 ద్వారా డ్రా చేసిన టి.ఒ.టి | | | | | రూ144031/- |
| వోచరు నెం. 99 / 20-10-2003 ద్వారా డ్రా చేసిన సీనరేజి ఛార్జీలు | | | | | రూ1,30,148 /- |
| | | | | **మొత్తము** | రూ. **2,74,179/-** |

| | | |
|---|---|---|
| 03/2003 నుండి 09/2003 వరకు డ్రా చేసి చెల్లించిన మొత్తము | రూ. 2,42,476/- | రూ 2,07,800/- |
| 03/2003 నుండి 09/2003 వరకు డ్రా చేసి చెల్లించవలసిన మొత్తము | రూ. 1,54,031/- | రూ 1,30,148/- |
| **రెండుమార్లు చెల్లింపు** | **రూ. 88,445/-** | **రూ. 77,652/-** |

కనుక, రెండుమార్లు డ్రా చేసి చెల్లించిన మొత్తము రూ1,66,097/-లు (టి.ఒ.టి.రూ.88,445/-+ సీనరేజీ ఛార్జీలు రూ.77,652/-లు) వసూలు చేయ వలసినది లేదా తదుపరి చెల్లింపులలో సర్దుబాటు చేయ వలసినది.

ఇంజనీరింగు నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7(12))

21.3.3. **<u>జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.</u>**

**<u>పనులు- డ్రైన్ల నిర్మాణంలోని అంచనాలలో సెంటరింగు ఛార్జీలకు కేటాయింపు- అనుమతింప బడదు- ఫలితంగా అధిక మొత్తము- చెల్లింపు వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.1,42,993/-లు.</u>**

'సిసి.డ్రైన్ల నిర్మాణము' నకు సంబంధించిన అంచనాల లో సెంటరింగు ఛార్జీలకు కేటాయింపు చేయడం ఆడిటు నందు గమనింప బడినది.

కానీ, ఎస్.ఎస్.ఆర్.ల ప్రకారము సిసి.డ్రైన్ల నిర్మాణపు పనులకు సెంటరింగు ఛార్జీల నిమిత్తం ఏ విధమైన కేటాయింపు లేదు. అందు వలన, డ్రైన్ల నిర్మాణంలోని అంచనాలలో సెంటరింగు ఛార్జీలకు కేటాయింపు చేయడం అనుమతింప బడదు.

సి.సి. డ్రైన్ల గోడల నిర్మాణానికి, డేటా షీటు తయారు చేసేటప్పుడు, సెంటరింగు ఛార్జీలు కలుపబడుచున్నవి. దాని కారణంగా, పని లోని ప్రతి అంశానికి సంబంధించిన రేటు లెక్కించపడానికి వీలవుతుంది.

కనుక, సెంటరింగు ఛార్జీల నిమిత్తం అనుమతింపబడని చెల్లింపులను వసూలు చేయుటకై తగు చర్య తీసుకొనవలసినది.

(ఎస్.జి.ఆర్.వై. నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12(ఎ))

21.3.4. **జిల్లా పరిషత్తు- ఏలూరు- పశ్చిమ గోదావరి జిల్లా.**

**పనులు- టెండరు లో కోట్ చేసిన తక్కువ టెండరు శాతమును తగ్గింపక పోవడం- కాంట్రాక్టరుకు చెల్లించిన అధిక మొత్తము- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.1,10,616/-లు.**

| | |
|---|---|
| 1. పని పేరు | కొవ్వూరు వద్ద జిల్లా పరిషత్తు గెస్టు హౌసు అభివృద్ధి/ నిర్వహణ. |
| 2. అంచనా విలువ | 5 లక్షల రూపాయలు |
| 3. మెజరుమెంటు పుస్తకము నెం. | 181 బి / జడ్.పి లు / 2000-01 & 193 ఎ / 2000-01 |
| 4. కాంట్రాక్టరు పేరు | శ్రీ. ఎం. రామ రావు |
| 5. వోచరు నెం. మరియు తేది 8 /09-07-2003 | 1,02,261/- |
| 10 / 30-07-2003 | 1,03,750/- |
| 11 / 30-07-2003 | 65,700/- |
| 12 / 30-07-2003 | 11,171/- |
| 16 / 30-09-2003 | 1,63,996/- |

పై పనికి సంబంధించిన అగ్రిమెంటు, అంచనా, మెజరుమెంటు పుస్తకము మరియు సంబంధిత రికార్డులను పరిశీలించగా, పై పనిని అంచనా రేట్ల కంటె 22.22% తక్కువకు కాంట్రాక్టరుకు అప్పగించబడినది. పనికి సంబంధించిన చివరి బిల్లును పరిశీలించగా, ఈ క్రింది విధంగా చెల్లించ బడినది.

| | |
|---|---|
| 1. మొత్తము జరిగిన పని విలువ | 4,97,820/- |
| 2. (తగ్గించగా) ముందు చెల్లింపులు | 1,60,070/- (సరియైన మొత్తము 1,16,070/-) |
| | 1,80,621/- (1,03,750 + 65,700 + 11,171) |
| | 2,96,961/- |

| | |
|---|---|
| (తగ్గింపు) మినహాయింపులు | 37,133/- |
| వోచరు నెం.16 / 30-09-2003 ద్వారా చెల్లించబడినది | 1,63,996/- |

ఈ సందర్భములో 22.22% కు సంబంధించిన తక్కువ శాతపు మొత్తాని బిల్లు నుండి మినహాయింపు చేయ లేదు. ఆ విధంగా, కాంట్రాక్టరుకు రూ.1,10,616/-ల అధిక మొత్తాన్ని క్రింద చూపిన విధంగా చెల్లింప బడినది.

| | |
|---|---|
| 1. మొత్తము జరిగిన పని విలువ | రూ. 4,97,820/- |
| 2. 22.22 % తగ్గింపు రూ. 4,97,820 X 22.22/100 | రూ.1,10,616/- |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 47)

21.3.5 . **జిల్లా పరిషత్తు- నిజామా బాదు జిల్లా.**

**రుణాలు- పింఛను లాభాల నుంచి మిగిలిన గృహ నిర్మాణపు అడ్వాన్సు మరియు దాన్పై వడ్డీ మినహాయింపక పోవడం- క్రమ విరుద్ధము- అపరాధపు వడ్డీ తో పాటుగా వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.91,125/-లు.**

రుణ నిధులకు సంబంధించిన రిజిష్టరులను పరిశీలించగా, ప్రొ.నెం; 5791/అకౌంట్స్-1/1990 తేది 18-03-1992 ద్వారా, మోర్తాడు మండల పరిషత్తు సూపరింటెండెంటు, శ్రీ.వి.ఎల్.మూలే కు రూ.1,00,000/-లను గృహ నిర్మాణపు అడ్వాన్సుగా మంజూరు చేయ బడినది.సదరు వ్యక్తి, పదవీ కాలము ముగియగా, తే31-03-2001దీ న సర్వీసు నుండి పదవీ విరమణ చేసినారు. వారికి మంజూరు కాబడిన రూ.1,00,000/-ల గృహ నిర్మాణపు అడ్వాన్సులో, అసలుకు సంబంధించి రూ.53,500/-లు మాత్రమే, వారు పదవీ విరమణ చేసే నాటికి అనగా, 3/2001 నాటికి, వసూలు చేయబడినది. మిగిలిన అసలుకు సంబంధించి రూ.46,500/-లు మరియు దాన్పై లెక్కించిన వడ్డీ రూ.44,625/-లు, మొత్తం కలిపి రూ.91,125/-లు సదరు వ్యక్తి పింఛను లాభాల నుండి మినహాయింప లేదు.

| సంగ్రహము | |
|---|---|
| 1. అసలు మొత్తంలోని మిగులు | రూ 46,500/- |
| 2. లెక్కించిన వడ్డీ | రూ. 44,625/- |
| **మొత్తము** | **రూ. 91,125/-** |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5)

21.3.6. **జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.**

**పనులు - బోర్డరు అలవెన్సు కు అనుమతి లేనప్పటికి అంచనాల లో కేటాయింపు చేయడం- తద్వారా అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.78,139/-లు.**

ఎస్.జి.ఆర్.వై.స్కీము పనుల ఆడిటు నందు కొన్ని అంచనాలలో బోర్డరు అలవెన్సు (ఎం.బి.ఎ/ఐ.బి.ఎ) ను అనుమతించడం గమనింప బడినది. కానీ, పనులు చేపట్టిన గ్రామాలు, మునిసిపాలిటీ పరిధి లోగానీ లేదా పరిశ్రమల పరిధిలో గానీ లేవు.

అందు వలన, పనులలో 20% బోర్డరు అలవెన్సు అనుమతించడం ఎస్.ఎస్.ఆర్.కు విరుద్ధము.

క్రింద చూపిన అంశములు లేని పక్షం లో

6.3. ఎస్.ఎస్.ఆర్.లో పరిశ్రమల బోర్డరుకు సంబంధించిన స్పష్టమైన కేటాయింపు

6.4. ఆ గ్రామాలు మునిసిపాలిటీ బోర్డర్ల లో ఉన్నట్లుగా, జిల్లా కలెక్టరు చే ధృవీకరణ పత్రము.

అంచనాలలో అనుమతించి చెల్లించిన బోర్డరు అలవెన్సు ఆడిటు నందు అనుమతింప బడదు.

(ఎస్.జి.ఆర్.వై. నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12(డి))

21.3.7 **జిల్లా పరిషత్తు- నిజామా బాదు జిల్లా.**

**స్టైపెండరీ సర్వీసు కూడ పరిగణన లోనికి తీసుకొని ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంటు స్కీము నందు నియామకం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.46,714/-లు.**

స్పెషల్ టీచర్ల సేవా పుస్తకములను పరిశీలించగా, వారు నెలకు రూ.398/-ల చొప్పున కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నియమింప బడినారు. వీరు రెగ్యులర్ స్కేలు నందు లీనము కాక ముందరి తాత్కాలిక సర్వీసుని కూడ ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీము కింద నియామకానికై పరిగణన లోనికి తీసుకొనడం జరిగినది. ఈ విధంగా గణించడం, ప్ర.ఉ.నెం:39 ఆర్థిక మరియు ప్రణాళిక (పి.ఆర్.సి-1) శాఖ తేది 18-02-1982, మరియు ప్ర.ఉ.నెం: 164 ఆర్థిక మరియు ప్రణాళిక (పి.ఆర్.సి-1) శాఖ తేది 01-06-1982 ల లోని ఇంక్రిమెంటలు సర్వీసు మాత్రమే ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీము కు గణించ వలెనన్న ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధము.

ప్ర.ఉ.నెం; 119 విద్యా శాఖ తేది 21-02-1998, మరియు ప్ర.ఉ.నెం: 92 విద్యా శాఖ తేది 08-08-2000 లందు 1983 నుండి 1990 మధ్య కాలంలో నెలకు రూ.398/-ల చొప్పున కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నియమింప బడి, తదుపరి రెగ్యులర్ స్కేలు నందు లీనము కాబడిన స్పెషల్ టీచర్ల, స్పెషల్ లాంగ్వేజీ పండిట్ల మరియు స్పెషల్ పి.ఇ. టి.ల తాత్కాలిక సర్వీసును కూడ ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీము కింద నియామకానికై పరిగణన లోనికి తీసుకొన వలసినదిగా ప్రభుత్వము ఆదేశించినది. కానీ ఈ సదుపాయము 1990 తరువాత నియమింప బడిన స్పెషల్ టీచర్ల కు వర్తింప జేయ లేదు.

కానీ, పై ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, స్పెషల్ టీచర్ల రెగ్యులర్ పోస్టు నందు లీనము కాక ముందరి తాత్కాలిక సర్వీసుని కూడ ఆటోమాటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీము కింద నియామకానికై పరిగణన లోనికి తీసుకొనడం జరిగినది. ఈ క్రమ రాహిత్యం కారణంగా, ఆడిటు పేరా లో వివరించినట్లుగా, టీచర్లకు చెల్లించిన అధిక మొత్తాలను వారి నుండి వసూలు చేసి జిల్లా పరిషత్తు యొక్క పరిషత్తు విద్యా నిధులకు జమ చేయ వలసినది.

21.3.8. **జిల్లా పరిషత్తు- రంగా రెడ్డి జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- ముందుగా డ్రా చేసిన డి.ఎ.ను తప్పుగా తీసుకొన్న కారణంగా, వేతన స్థిరీకరణ బకాయిల లో అధిక చెల్లింపులు- అధిక మొత్తము- క్రమ విరుద్ధము- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.36,577/-లు.**

వేతన స్థిరీకరణ బకాయిల నిమిత్తం, ఎస్.టి.ఒ., షాద్ నగర్ నుండి రూ.1,94,060/-లను డ్రా చేసి కొత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులైన శ్రీ.నవాది రెడ్డికు చెల్లింప బడినది.

బిల్లును పరిశీలించగా, షాద్ నగర్ డెప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారిచే, ప్రొ.నెం.53/2000-01 తేది 10-03-2003 నందు ప్ర.ఉ.(పి) నెం: 114 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.సి.1) శాఖ తేది 11-08-99 ల ప్రకారము వీరి వేతన స్థిరీకరణ చేయబడినట్లుగా గమనింప బడినది.

10/2000 నుంచి 03/2003 వరకు వ్యత్యాసపు పట్టికను పరిశీలించగా, డ్రా చేసిన మూల వేతనము, డి.ఎ.లు వరుసగా, రూ.4,720/-లు మరియు రూ.3115/- గా చూపబడినవి. కానీ, రంగా రెడ్డి జిల్లా లోని పెద్దూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జారీ చేసిన ఎల్.పి.సి ప్రకారము సదరు వ్యక్తి కి, 16-10-2001న, డి.ఏ.రూ.3,764/-ల చొప్పున చెల్లించ బడినది.

ఆ విధంగా, సదరు వ్యక్తి రూ.3,764/-ల చొప్పున డి.ఎ. డ్రా చేసినప్పటికి, వేతన స్థిరీకరణ బకాయిల వ్యత్యాసపు పట్టిక లో ఆ మొత్తాన్ని రూ.3,115/- గా చూపడం జరిగినది. తద్వారా, సదరు వ్యక్తికి రూ.36,577/-ల అనుమతింప బడని అధిక మొత్తము చెల్లింప బడినది.

(పరిషత్తు విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12)

21.3.9. **ఎస్టాబ్లిష్ మెంటు- అర్థ జీతపు సెలవు కాలంలో డి.ఎ./హెచ్.ఆర్.ఎ. ల అధిక చెల్లింపు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

**(ఎ) జిల్లా పరిషత్తు- మహబూబ్ నగర్ జిల్లా- రూ.26,357/-లు.**

22-12-1998 నుంచి 31-01-2000 వరకు 401 రోజుల అర్థ జీతపు సెలవు కాలానికి, వోచరు నెం: 517 తేది 30-05-2003 ద్వారా రూ.90,228/-లను డ్రా చేసి కొత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులైన శ్రీ.నవాది రెడ్డికు చెల్లింప బడినది.

సదరు వ్యక్తి , 1993 స్కేళ్ళలోని, స్కేలు రూ.3290-6550 నందు, మూల వేతనము రూ.4,720/-లు గా డ్రా చేయుచున్నారు. సదరు వ్యక్తి క్లైము ను పరిశీలించగా, వీరికి అర్థ జీతపు సెలవు కాలానికి పూర్తి డి.ఎ. చెల్లించ బడినది. కానీ, ప్ర.ఉ.నెం; 21 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.సి.1) శాఖ తేది 19-01-94 ప్రకారము, తేది 19-01-94 నుండి 1993 వేతన స్కేళ్ళలోని 3290-6550 స్కేలు నందు వేతనము డ్రా చేస్తున్న ఉద్యోగులకు అర్థ జీతపు సెలవు కాలమునకు పూర్తి డి.ఎ. చెల్లించడానికి వీలు లేదు.

| కాలము | మూలవేతనము లో సగము రూ. | క్లైము చేసిన డి.ఎ రూ. | అర్హత గల డి.ఎ. రూ | అధిక డి.ఎ.చెల్లింపు రూ. | చెల్లించన అధిక మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 27-12-1998 నుండి 31-12-1998 వరకు | 380/- | 500/- | 250/- | 250/- | 250/- |
| 01/1999 నుండి 06/1999 వరకు | 2,360/- | 3,764/- | 1,882/- | 1,882/- x 6 | 11,292/- |
| 07/1999 నుండి 12/1999 వరకు | 2,360/- | 4,076/- | 2,038/- | 2,038/- x 6 | 12,228/- |
| 01/2000 | 2,360/- | 5,174/- | 2,587/- | 2,587/- x 1 | 2,587/- |
| | | | | **మొత్తము** | **26,357/-** |

(విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10)

**(బి) జిల్లా పరిషత్తు- కరీం నగర్ జిల్లా- రూ.18,420/-లు.**

16-05-2002 నుంచి 04-05-2003 వరకు 354 రోజుల అర్థ జీతపు సెలవు కాలానికి, వోచరు నెం: 2936 తేది 05-03-2004 ద్వారా రూ.85,288/-లను డ్రా చేసి అంబాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సీనియర్ అసిస్టెంటు ఐన, శ్రీమతి.పి.ఎలియమ్మ కు చెల్లింప బడినది.

వోచరు, ప్రొసీడింగులను పరిశీలించగా, పై సెలవు కాలానికి పూర్తి డి.ఎ మరియు 4 మాసాల తదుపరి కూడ హెచ్.ఆర్.ఎ. అనుమతించడం గమనింప బడినది.

ప్ర.ఉ.నెం; 21 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.సి.1) శాఖ తేది 19-01-94 ప్రకారము, 1993 వేతన స్కేళ్ళలోని 3110-6380 స్కేలు నందు వేతనము డ్రా చేస్తున్న ఉద్యోగులకు మాత్రమే అర్థ

జీతపు సెలవు కాలమునకు పూర్తి డి.ఎ. చెల్లించ వచ్చును. కానీ పై సదుపాయము 1999 వేతన స్కేళ్ళకు వర్తింపజేయ లేదు మరియు ప్ర.ఉ.నెం; 7 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 11-01-94 తో పాటు రూల్ 44 ప్రకారము, అర్థ జీతపు సెలవు కాలంలో 4 మాసాల వరకు మాత్రమే హెచ్.ఆర్.ఎ. అనుమతింప బడును.

పై సెలవు కాలానికి, పూర్తి డి.ఎ.డ్రా చేయడం మరియు 4 మాసాల తదుపరి కూడ హెచ్.ఆర్.ఎ. డ్రా చేయడం క్రమ విరుద్ధము మరియు అనుమతింప బడదు. కనుక, పైన వివరించినట్లుగా అర్థ జీతపు సెలవు కాలం లో డి.ఎ, హెచ్.ఆర్.ఎ. రూపేణా చెల్లించిన రూ.15,629/-ల అధిక మొత్తాన్ని బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

(విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(60))

21.3.10.**<u>జిల్లా పరిషాత్తు- అనంత పురం జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- 24 సంవత్సరముల ఇంక్రిమెంటు పొందిన తదుపరి నార్మల్ తేదీ ప్రకారము ఇంక్రిమెంటు మంజూరు చేయుట- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపు- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.3,270/-లు.</u>**

రేకట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన్శ్రీ. ఎన్..సి.లక్ష్మణ గౌడ్ సేవా పుస్తకమును పరిశీలించగా, ఒకే స్కేలు నందు 24 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున ఇంక్రిమెంటు మంజూరు చేసిన తదుపరి సంవత్సరము పూర్తి కాక మునుపే, ప్ర.ఉ.నెం.362 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 28-10-94 ల లోని ఆదేశాలకు విరుద్ధముగా, నార్మల్ ఇంక్రిమెంటు తేదీకి ఇంక్రిమెంటు మంజూరు చేయ బడినది.

కనుక సదరు వ్యక్తి వేతనము సమయానుకూలముగా సవరించి, చెల్లించిన అధిక మొత్తాన్ని లెక్క కట్టి వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

21.3.11. **<u>జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.</u>**

**<u>పనులు- (బిల్లు పై పాసు ఆర్డరు) వోచరుకు నగదు పుస్తకమునకు మధ్య వ్యత్యాసము- అధిక మొత్తము చెల్లింపులు- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.18,439/-లు.</u>**

2003-04 సంవత్సరము నకు సంబంధించిన గర్ల మండల పరిషత్తు లోని ఎస్.జి.ఆర్.వై స్కీము కు సంబంధించిన పనుల బిల్లులను ఆడిటు చేయగా, జమ్ము వద్ద సి.సి.డ్రైను నిర్మాణపు పనికి సంబంధించిన 2వ మరియు చివరి బిల్లును పరిశీలించగా, బిల్లు పై పాసు ఆర్డరుకు, నగదు పుస్తకము లోని చెల్లింపు నమోదులకు క్రింద చూపిన విధంగా వ్యత్యాసము ఉన్నది.

| వోచరు నెం. తేది | వోచరు నెం. మరియు మెజరుమెంటు పుస్తకము ప్రకారము రూ. | నగదు పుస్తకము ప్రకారము రూ. | అధిక చెల్లింపు రూ. |
|---|---|---|---|
| 85 / 24-07-2003 | 14,329/- | 32,768/- | 18,439/- |

ఈ వ్యత్యాసము నకు కారణములు తెలియ జేయ లేదు. తప్పుగాను, అధికంగాను,నగదు పుస్తకము నందు నమోదు చేసినందున, రూ.18,439/-ల అధిక చెల్లింపులు జరిగినవి.

అందువలన, పైన వివరించిన ప్రకారము చెల్లించిన రూ.18,439/-ల అధిక మొత్తాన్ని వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

(ఎస్.జి.ఆర్.వై.నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12(ఎఫ్))

21.3.12**<u>. జిల్లా పరిషత్తు- చిత్తూరు జిల్లా.</u>**

**<u>ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనడం- అద్దె వాహనములకు ఇంధనపు ఛార్జీలు చెల్లించడం- అనుమతింప బడదు- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.18,276/-లు.</u>**

నెం:ఏ.పి. 05 యు. 6161 గల ప్రైవేటు వాహనమును అద్దెకు తీసుకొనడం ఆడిటు నందు గమనించ బడినది. స.మె.నెం: 30692/11/ఏ2/డబ్ల్యు&ఎం/2002 ఆర్థిక (డబ్ల్యు &హెచ్0/2002) శాఖ తేది 22-04-2003 ప్రకారము, ప్రైవేటు వాహనపు యజమానికి 2500 కిలో మీటర్ల పరిధి లో, పెట్రోలు, డ్రైవరు బేటా, నిర్వహణ ఖర్చులు, అన్నీ కలుపుకొని, నెలకు రూ.13,000/-లు చెల్లింప వచ్చును. కానీ, పై ఆదేశాలకు విరుద్ధముగా, ఇంధపు ఛార్జీలు డ్రా చేసి ప్రైవేటు వాహనపు యజమానికి చెల్లించడము క్రమ విరుద్ధము మరియు ప్రైవేటు వాహనపు యజమానికి అధిక మొత్తాలలో చెల్లింపుకు దారి తీసింది.
(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 8(1))

21.3.13. **<u>జిల్లా పరిషత్తు- కృష్ణా జిల్లా.</u>**

**<u>పనులు- అనుమతింప బడిన అంచనా రేట్లను తప్పుగా తీసుకొన్నందున అధిక చెల్లింపులు- క్రమ విరుద్ధము- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.17,883/-లు</u>**.

| | |
|---|---|
| పని పేరు | నాగన్న పాలెం వద్ద గురజాల ఎస్.టి. కాలనీ నుండి యి.పాడు వరకు రోడ్డు అభివృద్ధి |
| అంచనా | 2 లక్షల రూపాయలు |
| అడ్మినిస్ట్రేటివ్ మంజూరు | ఆర్.సి.నెం. 3464, తేది 24-10-2002 |
| మెజరుమెంటు పుస్తకము నెం. | 1588-ఏ/2001-02 |
| సాంకేతిక మంజూరు | ఎస్.డి.ఆర్.నెం. 563, తేది 15-02-2003 |

పై పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, క్రింద చూపిన లోపాలు ఆడిటు నందు గమనింప బడినవి.
పై పనికి సంబంధించిన అనుమతింప బడిన అంచనాలు మరియు మెజరుమెంటు పుస్తకము లోని పినెం;04 లను పరిశీలించిన మీదట, పునాది పన్నికై, 2123.28 క్యూబిక్ మీటర్లకు రూ.854.09 లు అనుమతింపబడిన డేటా మరియు వర్కింగు అంచనా కాగా, రూ.937.96 ల చొప్పున క్లైము చేయ బడినది.

| | | |
|---|---|---|
| క్లైము చేయబడినది: వోచరు మరియు మెజరుమెంటు పుస్తకము ప్రకారము | 2123.28 క్యూ.మీ x రూ. 937.96/- పునాది పనులు | రూ.1,99,999/- |
| అర్హత ఉన్నది: అనుమతింపబడిన డాటా మరియు పనిచేసే అంచనా ప్రకారము | 10.00 క్యూ.మీ మొత్తం ధర | 255.00 |
| | 10% లోకల్ <u>కలుపగా</u> | 25.50 |
| | 0.50 కన్వేయన్సు ఛార్జీలు | 630.00 |
| | **మొత్తము** | **910.50** |
| తగ్గింపులు | షి్రంకేజి ఛార్జీలు | 11.30 |
| | | 11.35 |

| | | |
|---|---|---|
| | లెడ్ తొలగించడానికి మరియు ష్రింకేజి | 31.50 |
| | **మొత్తము** | **54.15** |
| | (+) టి.ఒ.టి | 2.26 |
| అనుమతింపబడిన డాటా ప్రకారము 56.41 x 2132.28 = 1,82,116 క్యూ.మీ 854.09 | | |
| | **అధికము** | **17,883/-** |

దాని కారణంగా, అనుమతించిన రేట్లను తప్పుగా తీసుకొన్న కారణంగా, రూ.17,883/-ల అధిక మొత్తాన్ని చెల్లించడం క్రమ విరుద్ధము మరియు పై మొత్తాన్ని దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేయవలసినది.

అంతే కాక, పునాది పనుల నుండి 255 చొప్పున ష్రింకేజీ ని మినహాయించ లేదు. ఎం.డి.ఎస్.ఎస్ మరియు ఎ.పి.ఎస్.డి.ఎస్ రూల్సు ప్రకారము, లెవెల్స్ పరిమాణము నుండి పవరు రోడ్డు రోలరు, సి.ఎం.సి.కార్పొరేషను లను క్రోడీకరించి, కొలతలని చూపినట్లుగా చెప్పబడినది. కానీ, సంబంధిత లెవెల్స్ కొలతల రికార్డులు లేదా తండూలను తొలగించడం వంటి అవసరమైన ధృవ పత్రములు , పరిశీలనార్ధము ఆడిటుకు చూప లేదు.

అంతే గాక, చివరి బిల్లును జిల్లా పరిషత్తు, కృష్ణా జిల్లా అకౌంట్స్ అధికారికి పరిశీలనార్ధము పంప లేదు.
పై కారణాల వల్ల డ్రా చేసిన రూ.17,883/-ల అధిక మొత్తాన్ని వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

(ఎస్.జి.ఆర్.వై-1 నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13(17))

21.3.14. **<u>జిల్లా పరిషత్తు- మహబూబ్ నగర్ జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఆర్జిత సెలవు మదింపు విలువను రెండు మార్లు డ్రా చేయడం- అధిక చెల్లింపులు- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.13,809/-లు.</u>**

మహబూబ్ నగర్ జిల్లాలోని గోరిట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లోని ఉద్యోగుల క్లైములను పరిశీలించగా, 2003-04 ఆర్థిక సంవత్సరమునకు 15 రోజులు మాత్రమే సరెండరు చేయుటకు అర్హత ఉండగా, వీరికి అదే ఆర్థిక సంవత్సరము లో 11/2003 మరియు 12/2003 నెలల లో రెండు మార్లు చెల్లింప బడుట క్రమ విరుద్ధము.

కనుక రెండవ సారి చెల్లించిన సరెండరు విలువ రూ.13,809/-లను దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయవలసినది.

(విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 11)

21.3.15. **<u>జిల్లా పరిషత్తు- ఆదిలా బాదు జిల్లా.</u>**

**<u>పింఛనులు- అనుమతించిన తేదీ తదుపరి కూడ హెచ్చించిన కుటుంబ పింఛనును చెల్లింపు- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపు- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.12,901/-లు.</u>**

శ్రీమతి సి.హెచ్.రుక్మిణీ బాయి కి సంబంధించిన పి.పి.ఒ.నెం:299 ను పరిశీలించగా, ఆమె ఉట్నూరు గ్రామ పంచాయితీలో స్కావెంజరు గా పని చేయుచూ, 12-10-94 న మరణించి నట్లుగా తెలియ వచ్చినది. ఆంధ్ర ప్రదేశ్ సవరించిన నియమావళి 1980 లోని నియమము 50(3) ప్రకారము, హెచ్చించిన కుటుంబ పింఛనును, ప్రభుత్వ ఉద్యోగి మరణించిన తేదీకి మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల పాటు లేదా ఉద్యోగి జీవించి ఉన్న పక్షంలో 65 సంవత్సరముల వయసు వరకు, ఈ రెండింటి లో ఏది ముందైతే ఆ తేదీ వరకు చెల్లింప వలెను. తదుపరి సాధారణ కుటుంబ పింఛను అతను /ఆమె పునర్వివాహము లేదా మరణించు వరకు చెల్లించ వలెను. కానీ, ప్రస్తుతపు సందర్భములో,

సాధారణ కుటుంబ పింఛనుకు బదులుగా, హెచ్చించిన కుటుంబ పింఛనును, 13-10-2001 నుండి అనగా, సాధారణ కుటుంబ పింఛను చెల్లించ వలసిన తేదీ నుండి, చెల్లించిన కారణంగా, రూ.12,901/-లు సదరు వ్యక్తికి క్రింద చూపిన విధంగా అధికంగా చెల్లించ బడినది.

| | పింఛను రూ. | డి.ఆర్. రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|
| చెల్లించిన హెచ్చించిన కుటుంబ పింఛను | 1,592/- | 274/- | 1,866/- |
| చెల్లించవలసిన సాధారణ కుటుంబ పింఛను | 1,275/- | 219/- | 1,494/- |
| **వ్యత్యాసము** | **317/-** | **55/-** | **372/-** నెలకు |

ప్రి.ఉ (పి).నెం: 156 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 16-09-99 ప్రకారము, 01-04-1999 నుండి ఆర్థిక లాభంతో, కనీస పింఛను 01-07-1998 నుండి రూ.1,275/-లు.

| కాలము | పింఛను రూ. | డి.ఆర్. రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|
| 13-10-2001 to 31-10-2001 | 195/- | 33/- | 228/- |
| 11/2001 నుండి 02/2004 వరకు (28 నెలలు) (372 x 28) | 8,876/- | 1,540/- | 10,416/- |
| 03/2004 నుండి 07/2004 వరకు (5 నెలలు) (413 x 5) | 1,585/- | 480/- | 2,065/- |
| డి.ఎ.అరియర్సు 01/2004 నుండి 02/2004 వరకు 96 x 2 | - | 192/- | 192/- |
| **అధిక మొత్తము:** | | | **12,901/-** |

దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండ రూ.12,901/-లు వసూలు చేసి, పింఛనును సాధారణ కుటుంబ పింఛనుకు సవరించుటకై తగు చర్యలు తీసుకొన వలసినది. 07/2004 తదుపరి కూడ చెల్లించిన అధిక మొత్తాలను లెక్కించి, వసూలు చేసి, జిల్లా పరిషత్తు నిధులకు జమ చేయవలసినది. (సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 12)

21.4.1. **<u>ఎస్టాబ్లిష్ మెంటు- అర్హత లేనప్పటికి, రెగ్యులర్ టైము స్కేళ్ళు అనుమతింపడం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత.</u>**

(ఎ) <u>మండల పరిషత్తు- సామాల్ కోట- తూర్పు గోదావరి జిల్లా- రూ.1,49,439/-లు.</u>

మండల పరిషత్తు లోని ఎలిమెంటరీ విద్యా నిధులకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, వోచరు నెం: 514 /12-2003 ద్వారా రూ.1,49,439/-లు డ్రా చేసి శ్రీ మతి. ఎన్. విజయ కుమారి, ఎస్.జి.టి, ఎం.పి, ఎలిమెంటరీ స్కూలు, జి.కొత్తూరు మరియు సి.హెచ్.వెంకటేశ్వర రావు, ఎస్.జి.టి, ఎం.పి.యు.పి., స్కూలు, కాపవరం క్రింద చూపిన విధంగా రెగ్యులర్ స్కేలులో వేతన స్థిరీకరణ బకాయిల నిమిత్తం చెల్లించ బడినవి.

| | |
|---|---|
| శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర రావు, ఎస్.జి.టి | రూ. 73,107/- |
| శ్రీమతి ఎన్. విజయ కుమారి, ఎస్.జి.టి | రూ. 76,332/- |
| **మొత్తము** | **రూ. 1,49,439/-** |

సంబంధిత రికార్డులను పరిశీలించగా, వీరు 1989 డి.ఎస్.సి ద్వారా ఎంపిక కాబడి, నెలకు రూ.1,200/-ల చొప్పున మొదటి సంవత్సరమునకు, నెలకు రూ.1,500/-లు చొప్పున రెండవ సంవత్సరము రెమ్యూనరేషను చెల్లించే ప్రాతిపదికన, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి ప్రొ.నెం: బి4/4601/96 తేది 20-03-2002 ద్వారా నియమింప బడినారు.

శ్రీ. సి.హెచ్.వెంకటేశ్వర రావు, ఎస్.జి.టి మరియు శ్రీ మతి. ఎన్. విజయ కుమారి, ఎస్.జి.టి లు వరుసగా, 23-02-2002 మరియు 03-04-2002 న విధులకు హాజరు కాబడినారు.

ప్ర.ఆదేశాల నెం:1149 విద్యా (సర్వీసెస్.6) శాఖ తేది 01-11-2003 లోని ఆదేశాలనుటంకిస్తూ, పై వ్యక్తులకు, వారు సర్వీసులో జాయిను అయిన తేదీల నుండి రెగ్యులర్ స్కేలు అనుమతిస్తూ, సామర్ల కోట మండల పరిషత్తు, ఎం. ఇ.ఒ, ప్రొ.నెం: బి/180/2003 తేది 09-12-2004 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినారు.

తే 11-01-2002 ది కి ముందుగా సర్వీసులో నియమింపబడి మరియు అప్రెంటిస్ టీచర్లుగా పనిచేయుచున్న వారికి రెగ్యులర్ స్కేలు అనుమతిస్తూ మరియు వారిని ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఎస్.జి.టి పోస్టు లందు అబ్జార్బ్ చేయవలసిందిగా ప్ర.ఆదేశాల నెం:1149 విద్యా (సర్వీసెస్.6) శాఖ తేది 01-11-2003 నందు ప్రభుత్వము ఆదేశించినది.

కానీ, ప్రస్తుత సందర్భములో, సదరు వ్యక్తులు స్పెషల్ టీచర్లు గా రెమ్యూనరేషన్నుపై, పై ఆదేశాల లోని తేదీ తదుపరి నియమింప బడినారు. అందువలన, వారు సర్వీసులో జాయిను అయిన తేదీల నుండి రెగ్యులర్ స్కేలు కు అర్హత లేదు. సదరు వ్యక్తుల వేతనము క్రమ బద్ధీకరించి, వారికి చెల్లించిన అధిక మొత్తము రూ.1,49,439/-లను మరియు వారి వేతనము సవరించి పై లోపాలను సరిదిద్దే వరకు లెక్కించి వసూలు చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 15(ఎ))

(బి) **మండల పరిషత్తు- భూపాల పల్లి- వరంగల్ జిల్లా- రూ.1,46,724/-లు.**

నియామకపు తేదీ 12/1989 నుండి స్కేలు రూ.1010-1800 అనుమతిస్తూ, వంంగల్ జిల్లా విద్యా శాఖాధికారి ప్రొ.నెం:6106/ఎ5/ఎస్2/02 తేది 22-04-2003 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినందున, వోచరు నెం: 40/3 తేది 22-05-2003 ద్వారా రూ.1,46,724/-లు డ్రా చేసి, 12/1989 నుంచి 31-05-2003 వరకు వేతన స్థిరీకరణ బకాయిల నిమిత్తం, శ్రీ ఎం.భిక్షపతి, ఎస్.జి.టి, యు.పి.ఎస్. గూడదేపల్లి, కు చెల్లించినారు.

సదరు వ్యక్తి, ఒ.ఎ.నెం: 8994/2002 మరియు 1925/2001 ద్వారా ట్రిబ్యునల్ లో అప్లికేషను ఫైలు చేసి, ప్ర.ఉ.నెం:223 విద్యా శాఖ తేది 01-07-1989 కింద ఎస్.సి మరియు ఎస్.టి బాక్ లాగ్ ఖాళీల భర్తీకై , ఆగష్టు 1989 లో ప్రత్యేకముగా వారి కొరకే, జరిగిన డి.ఎస్.సి నందు ఎస్.జి.టిగా నియామకం చేయవలెనని కోరబడినది.

ట్రిబ్యునల్ ఆదేశాలు అందుకొన్న తదుపరి, ఆ ప్రకారము, వీరి ఇంక్రిమెంట్లను మంజూరు చేసి వేతన స్థిరీకరణ బకాయిలు చెల్లించ బడినవి. ఈ నేపధ్యంలో, ప్ర.మె.నెం; 10474/సర్వీ.111/03, విద్యా (సర్వీసెస్-3) శాఖ తేది 09-01-2004 నందు, 1989 జూన్, ఆగష్టు నెలల లో జరిగిన డి.ఎస్.సి 1989 లో స్పెషల్ టీచర్ల పోస్టులకు ఎంపిక కాబడిన ఎస్.సి, ఎస్.టి టీచర్లు, వారు నియమించబడిన నాటి నుండి రూ.1010-1800ల స్కేలు పొందడానికి అర్హత లేదని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసినది.

అంతే గాక, పై అరియరు బిల్లు, భూపాల పల్లి మండల పరిషత్తు, మండల అభివృద్ధి అధికారిచే ప్ర.ఉ.నెం: 75 ఆర్థిక శాఖ తేది.16-03-1968 మరియు ప్ర.మె.నెం: 1242-ఎ/ఇ.ఇ/69 ఆర్థిక శాఖ తేది 21-03-1969 ల ప్రకారము ఆడిటు అధికారులచే ప్రీ చెక్కు కాకుండా చెల్లించ బడినది.

ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం.1 లోని ఆర్టికిల్ 56 క్రింద, వేతన రూపేణా, లేదా మరే ఇతర ఖర్చుల నిమిత్తం, అధిక మొత్తము డ్రా చేసినట్లైతే, దానికి డ్రాయింగు అధికారి బాధ్యత వహించ వలసి ఉంటుంది.

పై లోపాల కారణంగా, సదరు వ్యక్తుల వేతనము సవరించి, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, చెల్లించిన రూ.1,46,724/-లను సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(2))

(సి) <u>మండల పరిషత్తు- భూపాల పల్లి- వరంగల్ జిల్లా- రూ.75,677/-లు.</u>

సబ్ పేరా (ఎ) లోని ట్రిబ్యునల్ ఆదేశాలను ఉటంకిస్తూ, నియామకపు తేదీ 01-04-1991 నుండి స్కేలు రూ.1010-1800 అనుమతిస్తూ, వరంగల్ జిల్లా విద్యా శాఖాధికారి ప్రొ.నెం:6106/ఎ5/ఎస్2/02 తేది 22-04-2003 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినందున, వోచరు నెం: 40/5 తేది 22-05-2003 లోని చెక్కు నెం: 566494 ద్వారా, రూ.75,677/-లు డ్రా చేసి, 01-04-91 నుంచి 31-05-2003 వరకు వేతన స్థిరీకరణ బకాయిల నిమిత్తం, శ్రీ బి.షేరా నాయక్, అసిస్టెంటు సి.పి.ఎస్, జాంగేడు, కు చెల్లించినారు.

సదరు వ్యక్తి, ఒ.ఎ.నెం: 8994/2002 మరియు 1925/2001 ద్వారా ట్రిబ్యునల్ లో అప్లికేషను ఫైలు చేసి, ప్ర.ఉ.నెం:223 విద్యా శాఖ తేది 01-07-1989 కింద ఎస్.సి మరియు ఎస్.టి బాక్ లాగ్ ఖాళీల భర్తీకై , ఆగష్టు 1989 లో ప్రత్యేకముగా వారి కొరకే, జరిగిన డి.ఎస్.సి నందు ఎస్.జి.టిగా నియామకం చేయవలెనని కోరబడినది.

పై లోపాల కారణంగా, సదరు వ్యక్తి వేతనము సవరించి, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, చెల్లించిన రూ.75,677/-లను సంబంధిత వ్యక్తి నుండి వసూలు చేసి ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(1))

21.4.2. <u>మండల పరిషత్తు- పాచిపెంట- విజయ నగరం జిల్లా.</u>

<u>ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధముగా అధిక రేట్ల తో టీచర్లకు స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు చెల్లింపు- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.95,375/-లు.</u>

మండలం లోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పని చేయు చున్న టీచర్లు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము అర్హత గల రేట్ల తో స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు ను 01-04-నుండి 31-03-2003 వరకు చెల్లించడం ఆడిటు నందు గమనింప బడినది.

పై షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పనిచేయు వారికి, 04/2003 నందు ఈ స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు హెచ్చు రేట్లతో డ్రా చేసి చెల్లించ బడినది మరియు 04/99 నుండి 31-03-2003 వరకు అరియర్సు చెల్లించ బడినది. ఈ చెల్లింపులు ఏ విధమైన ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా మరియు రాష్ట్ర ఆడిటు శాఖ నుండి ఎల్.ఒ.ఎ. గ్రాంటు పొందకుండా, చేయ బడినవి.

ప్ర.ఉ.నెం:297 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 28-12-1991, ప్ర.ఉ.నెం:298 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 28-12-1991, ప్ర.ఉ.నెం:9 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 17-01-1992, ప్ర.ఉ.నెం:153 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 10-09-1999 లోని ప్రభుత్వ సూచనల మేరకు, పాచి పెంట మండలం లోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పని చేయు చున్న టీచర్లకు సాధరణ రేట్ల ప్రకారమే ఈ స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు డ్రా చేయడానికి అర్హత కలిగి ఉన్నారు.

అందువలన, ఆడిటు పేరా లో వివరించినట్లుగా, అధిక రేట్లతో చెల్లించిన స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు అరియర్సు, రూ.95,375/-లు క్రమ విరుద్ధము మరియు వసూలు చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 30)

21.4.3 **మండల పరిషత్తు- కొమరాడ- విజయ నగరం జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- క్రమ విరుద్ధముగా వేతన రక్షణ అనుమతించడం- వేతనము క్రమ బద్ధీకరించి అధిక చెల్లింపులను వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.76,897/-లు.**

శ్రీ కె.విజయ్, ఎస్.జి.టి యొక్క సేవా పుస్తకమును పరిశీలించగా, వారు సెకెండరీ గ్రేడు టీచరుగా 26-09-1989 న నియమింప బడి, కనీసపు వేతనము రూ.1010/-లు నిర్ణయించి తదుపరి వార్షిక ఇంక్రిమెంట్లు 05/99 వరకు విడుదల చేయబడినవి. కొమరాడ మండల పరిషత్తు యొక్క మండల అభివృద్ధి అధికారి ప్రొ.నెం: 45/ఎ/99 తేది 16-06-1999 నందు వీరికి వేతన రక్షణ కలిగించి వేతనము నవంబరు 1989 నుండి రూ.1,115/-లు గా నిర్ణయించి నట్లుగా, సేవా పుస్తకము నందు ఏ విధమైన కారణములు తెలుపకుండా, నమోదు చేయబడినది. వీరు శ్రీకాకుళం జిల్లా లో ఎస్.జి.టి గా పని చేసినట్లు, అట్లు పని చేయుకాలంలో, విజయ నగరం జిల్లా లోని డి.ఎస్.సి ద్వారా ఎంపిక కాబడినట్లుగా తెలియ వచ్చినది.

డి.ఎస్.సి ద్వారా ఎంపిక కాబడి నియామక పొందిన టీచర్లకు పై విధమైన వేతన రక్షణ సదుపాయము లేదు. ప్ర.ఉ.నెం;213 తేది19-07-83, ప్ర.మె.నెం: 24555/788/ఎఫ్.ఆర్.11/84-1 తేది. 05-10-84 మరియు ప్ర.ఉ.నెం: 297 తేది14-10-96 లోని ఆదేశాల ప్రకారము, ఎ.పి.పి.ఎస్.సి ద్వారా ఒక పోస్టు నుండి మరొక పోస్టుకు ఎంపిక కాబడిన రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే, ఎఫ్.ఆర్.22 ఎ (4) క్రింద వేతన రక్షణ సదుపాయము ఉన్నది.

కనుక పై టీచరుకు ఇవ్వబడిన వేతన రక్షణ క్రమ విరుద్ధము మరియు అనుమతింప బడదు. వీరి వేతనము క్రమ బద్ధీకరించి చెల్లించిన అధిక మొత్తము రూ.76,897/-లు వసూలు చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 33)

21.4.4. **ఎస్టాబ్లిష్ మెంటు- ట్రైనింగు కాని సర్వీసు కు కూడ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక లాభానికి అనుమతించడం- క్రమ విరుద్ధము- అధిక మొత్తము చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

(ఎ) **మండల పరిషత్తు- తెర్లం- విజయ నగరం జిల్లా- రూ.62,986/-లు.**

ట్రైనింగు పొందని టీచర్లకు, ట్రైనింగు కాని సర్వీసు కు కూడ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక లాభానికి అనుమతించడం, ఆడిటు నందు గమనించ బడినది. ప్ర.మె.నెం: 797/సర్వీసెస్/3-1/2001 తేది 31-07-2003 లోని ఆదేశాల ప్రకారము టీచర్ ట్రైనింగు సర్టిఫికేట్ లేకుండా నియమింపబడిన వ్యక్తులకు, వారి నియామకం తేదీ నుండి నోషనలు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, వారు అర్హత పొందిన తేదీ నుండి ఆర్థిక లాభాన్ని అనుమతింపవలెను. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, ట్రైనింగు కాని సర్వీసు కు కూడ అనుమతించిన ఆర్థిక లాభాన్ని సంబంధిత టీచర్ల నుండి వసూలు చేయవలసినది. చెల్లించిన అధిక మొత్తాలను వసూలు చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 25)

(బి) **మండల పరిషత్తు- వెల్దుర్తి- గుంటూరు జిల్లా.**

సెకెండరీ గ్రేడు టీచర్ల సేవా పుస్తకములను పరిశీలించగా, వారు కన్సాలిడేటెడ్ వేతనముపై నియమింప బడి, 2 సంవత్సరములు ముగిసిన పిదప, రెగ్యులర్ స్కేలు అనుమతింప బడి తదుపరి వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయ బడినవి. కానీ, ఆడిటు పూర్తి అయ్యేనాటి వరకు, వారు టీచరు ట్రైనింగు సర్టిఫికేట్ అర్హత పొంద లేదు. ప్ర.మె.నెం:32753/పి1/99 తేది 05-11-99 మరియు ఆదేశాలు నెం: 1490 విద్యా శాఖ తేది 05-08-99 లోని ఆదేశాల ప్రకారము, ట్రైనింగు కాని టీచర్లు, టి.టి.సి ఫలితాలు ప్రకటింప బడిన తేదీ మరుసటి తేదీ నుండి, వారికి టైంస్కేలు అనుమతించి ప్రొబేషనులో పెట్టవలసి ఉంటుంది. ఆ విధంగా, ట్రైనింగు కాని టీచర్లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం క్రమ విరుద్ధము. ఈ టీచర్లకు టి.టి.సి ఫలితాలు ప్రకటింప బడిన తేదీ మరుసటి తేదీ నుండి మాత్రమే ఇంక్రిమెంట్లు మంజూరు చేయ వలెను, కనుక టీచర్ల వేతనాన్ని క్రమ పరచి, చెల్లించిన అధిక మొత్తాన్ని వసూలు చేసి ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 14(ఎ))

21.4.5. **మండల పరిషత్తు- పాచి పెంట- విజయ నగరం జిల్లా.**

**నగదు పుస్తకములో తప్పు కూడికలు- అధిక చెల్లింపులు- క్రమ విరుద్ధము- వసూలు చేయుటకై తగు చర్య తీసుకొనవలసిన ఆవశ్యకత- రూ.46,716/-లు.**

నగదు పుస్తకములో తప్పు కూడికల కారణంగా, చెక్కులు జారీ చేయ బడిన వ్యక్తులకు క్రింద వివరించినట్లుగా, అధిక చెల్లింపులు చేయడం ఆడిటు నందు గమనింప బడినది.

| క్ర.సం | చెక్కు నెం. తేది | జారీ చేయబడిన చెక్కు మొత్తము రూ. | జారీ చేయవలసిన చెక్కు విలువ రూ. | అధిక చెల్లింపు రూ. |
|---|---|---|---|---|
| 1 | 317622 | 1,61,046/- | 1,58,219/- | 2,877/- |
| 2 | 317628 | 1,91,729/- | 1,91,724/- | 5/- |
| 3 | 317638 | 1,48,506/- | 1,48,288/- | 218/- |
| 4 | 317665 | 1,35,956/- | 1,31,796/- | 4,160/- |
| 5 | 317651 | 1,33,844/- | 1,33,624/- | 220/- |
| 6 | 317654 | 1,35,642/- | 1,30,620/- | 5,022/- |
| 7 | 317675 | 71,336/- | 69,212/- | 2,124/- |
| 8 | 317673 | 88,197/- | 87,764/- | 433/- |
| 9 | 317672 | 1,08,142/- | 1,05,727/- | 2,415/- |
| 10 | 317678 | 95,379/- | 89,454/- | 5,925/- |
| 11 | 317680 | 3,31,639/- | 3,31,623/- | 16/- |
| 12 | 317683 | 93,540/- | 93,319/- | 221/- |
| 13 | 317682 | 1,20,767/- | 1,20,275/- | 492/- |
| 14 | 317671 | 1,32,195/- | 1,30,433/- | 1,762/- |
| 15 | 364002 | 89,023/- | 88,023/- | 1,000/- |
| 16 | 364030 | 1,14,124/- | 94,298/- | 19,826/- |
|  |  |  | మొత్తము | **46,716/-** |

మునుపటి సంవత్సరములో కూడ నగదు పుస్తకము లో తప్పు కూడికల కారణంగా, అధికంగా చెల్లింప బడినవి. అటువంటి పొరపాట్లు భవిష్యత్తులో జరుగకుండా జాగ్రత్త పడ వలసినది.

అందువలన, డ్రా చేయబడిన అధిక మొత్తము బాధ్యులైన వ్యక్తులనుండి వసూలు చేయుటకై తగు చర్యలు తీసుకొని మండల పరిషత్తు నిధులకు జమ చేయవలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 27)

21.4.6 **అధిక చెల్లింపులు- మండల పరిషత్తులు.**

**అద్దెకు తీసుకొన్న వాహనాలపై పరిమితిని మించి అధికంగా ఖర్చు చేయడం- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.94,790/-లు.**

క్రింది జిల్లాల కెదురుగా చూపబడిన మండల పరిషత్తుల రికార్డులను పరిశీలించగా, అద్దెకు తీసుకొన్న వాహనాలపై పరిమితిని మించి అధికంగా ఖర్చు చేయడాన్ని గమనింప బడినది.ప్ర.ఆ.నెం; 341 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 04-03-1996 లోని ఆదేశాల ప్రకారము, నెలకు 5 రోజుల ప్రొపల్షను ఛార్జీలతో పాటు, వాహనాల అద్దెకొరకు రోజుకు రూ.275/-లు మాత్రమే మండల పరిషత్తులకు అనుమతింప బడినది. ఆ విధంగా, వాహనముల అద్దెకొరకు అయ్యే ఖర్చు, నెలకు రూ.1,375/- (275.5) లను మించదు. పై ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, అర్హత ఉన్న దాని కంటె అధికంగా, వాహనముల అద్దె ఛార్జీల నిమిత్తం సొమ్ము డ్రా చేయడమైనది. కనుక, క్రింద చూపిన మండల పరిషత్తుల మండల పరిషత్తు అభివృద్ధి అధికారులచే గరిష్ఠ పరిమితిని మించి డ్రా చేయబడిన రూ.94,790/-ల పూర్తి మొత్తాన్ని వసూలు చేసి మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

| క్ర. సం | జిల్లా పేరు | ఎగ్జిక్యూటివ్ అధికారి పేరు | వాహనము అద్దెకు తీసుకొన్న కాలము | ఖర్చు చేసిన మొత్తము రూ. | అర్హత గల ఖర్చు రూ. | అధికంగా చేసిన ఖర్చు రూ. | ఆడిటు పేరా నెం. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | పశ్చిమ గోదావరి | ఎం.పి.డి.ఒ, ఎం.పి, కొవ్వూరు | 11/2003 | 26,000/- | 1,375/- | 24,625/- | 17 |
| 2 | పశ్చిమ గోదావరి | ఎం.పి.డి.ఒ, ఎం.పి, కాళ్ళ | 03/2003 to 10/2003 | 44,000/- | 11,000/- | 33,000/- | 21 |
| 3 | పశ్చిమ గోదావరి | ఎం.పి.డి.ఒ, ఎం.పి, వీరవాసరం. | 09/2003 to 10/2003 | 10,800/- | 2,750/- | 8,050/- | 23 |
| 4 | పశ్చిమ గోదావరి | ఎం.పి.డి.ఒ, ఎం.పి, ఆచంట | 09/2003 to 10/2003 | 18,700/- | 2,750/- | 15,950/- | 11 |
| 5 | గుంటూరు | ఎం.పి.డి.ఒ, ఎం.పి, కారంపూడి | 11/2002 to 10/2003 | 29,665/- | 16,500/- | 13,165/- | 8 |
| | | | **మొత్తము** | **1,29,165/-** | 34,375/- | **94,790/-** | |

21.4.7 **<u>ఎస్టాబ్లిష్ మెంటు- జూనియరు అసిస్టెంటు కేడరులో ఎస్.పి.పి-2 తీసుకొన్న తదుపరి సీనియరు అసిస్టెంటు కేడరు లో స్పెషలు గ్రేడు స్కేలు మంజూరు చేయడం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.25,954/-లు.</u>**

(ఎ) **<u>మండల పరిషత్తు- ఆర్.ఆమదాల వలస- శ్రీకాకుళం జిల్లా.</u>**

ఆర్. ఆమదాల వలస మండల పరిషత్తు, ఎం.పి,డి.ఒ. కార్యాలయములో సూపరింటెండెంటుగా రిటైరయిన, శ్రీ ఎ.రామప్పడు, ఎల్.డి.క్లర్కుగా 27-01-1966 న జాయినయినారు. ఎల్.డి.క్లర్కుగా 22 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున, వీరికి, ఎస్.పి.పి-2, 1330-2690, మంజూరు చేసి, రూ.1,510/-+20/- గా వేతనము నిర్ణయించ బడినది.

సదరు వ్యక్తి సీనియరు అసిస్టెంటుగా, 19-02-1994 న పదోన్నతి పొందినందున, వేతనము 1330-2690 స్కేలు నందు రూ.1690/-+20/- గా నిర్ణయింప బడినది. సీనియరు అసిస్టెంటుగా, 8 సంవత్సరములు సర్వీసు పూర్తి చేసిన పిదప సీనియరు అసిస్టెంటు కేడరు లో స్పెషలు గ్రేడు స్కేలు మంజూరు చేసి, 5000-10600 స్కేలు నందు, 19-02-1999 నుండి రూ.8,700/-ల వేతనము నిర్ణయింప బడినది. ఈ విధంగా నిర్ణయించడము క్రమ విరుద్ధము. లోయరు కేడరులో ఎస్.పి.పి-2 తీసుకొన్న తదుపరి ఎస్.పి.పి-1 కేడరు లో స్పెషలు గ్రేడు స్కేలు మంజూరు చేయడం, క్రమ రహితము మరియు ప్రి.మె.నెం: 7275/41/ఎ1/ఎడ్మిన్.2/97 తేది 24-06-98 మరియు ప్రి.మె.నెం: 18310/204/ఎ1/పి.సి.-2/2000 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.వింగ్.పి.సి-2) తేది31-08-2000 లోని ఆదేశాలకు విరుద్ధము.

దాని ఫలితంగా, సీనియరు అసిస్టెంటు కేడరు లో స్పెషలు గ్రేడు స్కేలు మంజూరు చేసిన తేదీ నుండి సదరు వ్యక్తికి పేరా లో చూపినట్లుగా చెల్లించిన అధిక మొత్తాన్ని వసూలు చేసి మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

అంతేగాక, అధిక వేతన నిర్ణయ కారణంగా, పింఛను, కమ్యుటేషను విలువ, ఆర్జిత సెలవు నగదు ల రూపేణా, పేరా లో వివరించినట్లుగా, చెల్లించిన రూ.21,285/-ల మొత్తాన్ని, బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేయవలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 19 మరియు 21)

(బి) **<u>మండల పరిషత్తు- తోట్ల వల్లూరు- కృష్ణా జిల్లా.</u>**

తోట్ల వల్లూరు మండల పరిషత్తులో మాజీ సేనియరు అసిస్టెంటు మరియు ప్రస్తుతపు ఇ.ఒ.ఆర్.డి.అయిన శ్రీ.కె.వి.మల్లిఖార్జున రావు, జూనియరు అసిస్టెంటుగా 22 సంవత్సరముల సర్వీసు పూర్తి అయిన పిదప సీనియరు అసిస్టెంటుగా పదోన్నతి పొందినారు.

సదరు వ్యక్తి సీనియరు అసిస్టెంటుగా15-11-1990 న పదోన్నతి పొందినారు, వీరి వేతనము ప్రమోషను పోస్టులో నిర్ణయింపబడినది మరియు సీనియరు అసిస్టెంటు కేడరులో 8 సంవత్సరములు పూర్తి చేసిన పిదప, స్పెషల్ గ్రేడ్ స్కేలు మంజూరు చేసి క్రింది విధంగా వేతన నిర్ణయము చేయబడినది. ఈ విధంగా వేతన నిర్ణయము ప్రి.మె.నెం: 1483/16/ఎ/పి.సి-2/2000 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.సి.2) శాఖ తేది 01-03-2000 మరియు స్టేటు ఆడిటు సంచాలకుల లేఖ నెం: 48690/పి/99 తేది 21-03-2000 లకు విరుద్ధము.

| | |
|---|---|
| సీనియరు అసిస్టెంటు కేడరులో 8 సంవత్సరములు పూర్తి చేసిన తేదీ | 27-03-1999 |
| 28-03-1999 నాటికి 8 సంవత్సరముల స్కేలు లో వేతన నిర్ణయము | <u>4,400/-</u><br>2600- 5580 |
| 01-07-1998 నుండి 01-03-1999 నుండి 1999 వేతన | <u>8,400/-</u> |

| | |
|---|---|
| సవరణ స్కేళ్ళలో వేతన నిర్ణయము | 5000- 10600 |
| 28-03-1999 నుండి 8 సంవత్సరముల వేతన నిర్ణయము | 8,700/- |
| 01-03-2000 నాటికి వార్షిక వృద్ధి | 9,000/- |

వేతనము తప్పుగా నిర్ణయించినందున చెల్లించిన అధిక మొత్తము రూ.24,372/-లను వసూలు చేసి మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

21.4.8. **మండల పరిషత్తు- గంట్యాడ- విజయ నగరం జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- ట్రైనింగు కాని సర్వీసుకు అడ్వాన్సు ఇంక్రిమెంటు మంజూరు- క్రమ విరుద్ధము- వేతనము క్రమ బద్ధీకరించవలసినది- చెల్లించిన అధిక మొత్తము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.25,525/-లు.**

తే.12-02-1992 ది నుండి, శ్రీ కె. సూరి దేముడు, ఎస్.జి.టి కు అడ్వాన్సు ఇంక్రిమెంటు మంజూరు చేయబడినది. సదరు వ్యక్తి బి.ఎ. విద్యార్హతలతో అన్ ట్రైన్డ్ సెకండరీ గ్రేడ్ టీచరుగా22-10-1990 న నియమించ బడినారు. సదరు వ్యక్తి టి.టి.సి, 28-10-1999 న ఉత్తీర్ణులయినారు.

ప్ర.మె.నెం: 62460/సర్వీసెస్-2-1/86 విద్యా తేది04-12-1987 లోని ఆదేశాల ప్రకారము, అడ్వాన్సు ఇంక్రిమెంట్ల స్కీము సెకెండరీ గ్రేడ్ ట్రైనింగు లేని టీచర్లకు వర్తించదు.

పై ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా, తే.12-02-1992 ది నుండి, శ్రీ కె. సూరి దేముడు, ఎస్.జి.టి కు అడ్వాన్సు ఇంక్రిమెంటు మంజూరు చేయబడినది.

సమయానుకూలముగా, వీరి వేతనాన్ని క్రమ పరచి, పేరా లో లెక్కించినట్లుగా, వీరికి చెల్లించిన రూ.25,225/-ల అధిక మొత్తాన్ని వసూలు చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 25)

21.4.9. **మండల పరిషత్తు- నల్లజెర్ల- పశ్చిమ గోదావరి జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- 1999 వేతన సవరణ లో వేతన స్కేలు మంజూరు చేయబడిన స్టైపెండరి టీచర్లకు 1993 వేతన సవరణ స్కేళ్ళలో అదనపు విద్యార్హత ఇంక్రిమెంటు మంజూరు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.24,800/-లు.**

క్రింద చూపిన టీచర్ల సేవా పుస్తకములను పరిశీలించగా, వారు స్టైపెండరీ ప్రాతిపదికన 1997 నందు నియమింప బడి, 2 సంవత్సరములు ముగిసిన పిదప, రెగ్యులర్ స్కేలు అనుమతింప బడి 1999 వేతన సవరణ లో వేతన స్కేలు రూ.3750-7650 నందు రూ.3750/-గా నిర్ణయింపబడినది.

1999 వేతన సవరణ లో, ఈ టీచర్లకు వేతన స్కేలు అనుమతించినప్పటికిని, 1993 వేతన సవరణ స్కేళ్ళలో, ప్రతి అదనపు విద్యార్హతకు రూ.50/- చొప్పున, అదనపు విద్యార్హత ఇంక్రిమెంటు మంజూరు చేయడం సక్రమము కాదు. అధిక విద్యార్హతలు పొందిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్న వారికి ప్రోత్సాహక ఇంక్రిమెంట్ల మంజూరు 1999 స్కేళ్ళకు వర్తింప జేయక పోవడం వలన, సదరు వ్యక్తులకు, 1993 వేతన స్కేళ్ళలో, ఇంక్రిమెంట్లు మంజూరు చేయబడినవి. కానీ, సదరు వ్యక్తులు, 1993 స్కేళ్ళలో వేతనము డ్రా చేయ లేదు. ఇది ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడం అవుతుంది. అందువలన, అదనపు విద్యార్హత ఇంక్రిమెంటు రూపంలో వీరికి చెల్లించిన మొత్తము మరియు ఆడిటు తదుపరి వీరికి చెల్లించిన మొత్తములను లెక్కించి వసూలు చేసి విద్యా నిధులకు జమ చేయ వలసినది.

| క్ర. సం | వ్యక్తి పేరు | నుండి | వరకు | నెలల సంఖ్య | వార్షిక వృద్ధి రూ. | ఇంక్రి మెంట్ల సంఖ్య | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|---|---|

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | డి వెంకటేశ్వర రావు, సె.గ్రే | 01-04-1999 | 31-05-2004 | 62 | 50/- | 2 | 6,200/- |
| 2 | వై.వి.శారద లక్ష్మి, సె.గ్రే | 01-04-1999 | 31-05-2004 | 62 | 50/- | 2 | 6,200/- |
| 3 | వై.వి.ప్రసాద రావు, సె.గ్రే | 01-04-1999 | 31-05-2004 | 62 | 50/- | 2 | 6,200/- |
| 4 | ఎ.పద్మవాణి, సె.గ్రే | 01-04-1999 | 31-05-2004 | 62 | 50/- | 2 | 6,200/- |

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 25)

21.4.10. **మండల పరిషత్తు- పాచిపెంట- విజయనగరం జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- ఒకే సంవత్సరములో వార్షిక ఇంక్రిమెంట్లు రెండు మార్లు మంజూరు చేయడం మరియు క్రమ విరుద్ధముగా 24 సంవత్సరముల ఇంక్రిమెంటు మంజూరు చేయడం- అధిక చెల్లింపులు- వేతనము క్రమ పరచడం మరియు అధిక మొత్తము వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.24,528/-లు.**

జనవరి 2000 లో, శ్రీ బి.వల్లం నాయుడు, ఎస్.జి.టి కు రెండు మార్లు వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయ బడినది. మరియు 24 సంవత్సరముల ఇంక్రిమెంటు, తే20-06-2003దీ కు బదులుగా, 01/2003 నుండి మంజూరు చేయబడినది. వివరములు క్రింద చూప బడినవి.

సదరు వ్యక్తి రెగ్యులర్ సెకండెరీ గ్రేడ్ టీచరుగా 22-06-1979 న నియమింపబడి, ఇంక్రిమెంటు తేదీ, అతని జూనియరు తో, 01-01-1983 కు ప్రీ పోన్ చేయబడినది. మరియు వార్షిక ఇంక్రిమెంట్లు 1983 నుండి ప్రతి సంవత్సరము జనవరి లో మంజూరు చేయబడినవి. వీరి వేతనము క్రింద చూపిన విధంగా క్రమ పరచ వలసినది.

| నిర్ణయింపవలసిన వేతనము రూ. | నిర్ణయించిన వేతనము రూ. |
|---|---|
| 7,150/- 01-07-1998 (4850-10250) 1999 వేతన సవరణ | 7,150/- 01-07-1998 1999 వేతన సవరణ |
| 7,400/- 01/1999 | 7,400/- 01/1999 |
| 7,650/- 01/2000 | 7,650/- 01/2000 |
| 7,900/- 01/2001 | 7,900/- 01/2000 |
| 8,150/- 01/2002 | 8,150/- 01/2001 |
| 8,400/- 01/2003 | 8,000/- 01/2002 |
| 8,700/- 20-06-2003 24 సంవత్సరముల యింక్రిమెంటు | 8,700/- 01/2003 |

| | |
|---|---|
| 9,000/- 06/2004 తదుపరి యింక్రిమెంటు | 9,000/- 01/2003 |
| 24 సంవత్సరముల యింక్రిమెంటు | 9,300/- 01/2004 |

పై విధంగా, క్రమ విరుద్ధముగా వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరు మరియు 06/2004 బదులుగా 01/2004 న 24 సంవత్సరముల ఇంక్రిమెంటు మంజూరు చేయడంవలన, వీరికి 10/2004 వరకు చెల్లించిన అధిక మొత్తము, రూ.24,528/-లు, సదరు వ్యక్తి నుండి వసూలు చేసి మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 33)

21.4.11. **ఎస్టాబ్లిష్ మెంటు- కావలసిన విద్యార్హతలు పొందకుండానే ఎస్.పి.పి-1 కేడరు లో వేతన నిర్ణయము- అధిక మొత్తము- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

(ఎ). **మండల పరిషత్తు- పెనమలూరు- కృష్ణా జిల్లా- రూ.20,473/-లు.**

ప్ర.ఉ.నెం: 329 విద్యా (హెచ్1) శాఖ తేది10-08-83 క్రింద అవసరమైన బి.ఇ.డి. అర్హత లేదా ప్రొఫెషనల్ అడ్వాన్స్ మెంట్ టెస్ట్ అర్హత లేనప్పటికిని, శ్రీమతి.ముజీబ్ ఫాతిమా, ఎస్.జి.టి (ఉర్దు) యొక్క వేతనము, వేతన సవరణ 1999 స్కేళ్ళలో, ఎస్.పి.పి.-1 స్కేలు, రూ.4850-10250 నందు 08-02-2000 నుండి 16 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున, రూ.6950/-గా నిర్ణయింప బడినది.

తదుపరి, వార్షిక ఇంక్రిమెంట్లు కూడ వరుసగా, మంజూరు చేయబడినవి. అందువలన, వీరి వేతనము పేరా లో వివరించినట్లుగా సమయానుకూలముగా క్రమ పరచి, లెక్కించిన అధిక మొత్తము రూ.20,473/- తో పాటుగా తదుపరి చెల్లించిన అధిక మొత్తాన్ని దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి మండల పరిషత్తు విద్యా నిధులకు జమ చేయ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 22)

(బి). **మండల పరిషత్తు- పెనమలూరు- కృష్ణా జిల్లా- రూ.20,428/-లు.**

ప్ర.ఉ.నెం: 329 విద్యా (హెచ్1) శాఖ తేది10-08-83 క్రింద అవసరమైన బి.ఇ.డి. అర్హత లేదా ప్రొఫెషనల్ అడ్వాన్స్ మెంట్ టెస్ట్ అర్హత లేనప్పటికిని, శ్రీమతి.మహ్మద్ రహీమా బేగం, ఎస్.జి.టి యొక్క వేతనము, వేతన సవరణ 1999 స్కేళ్ళలో, రూ.4850-10250 ఎస్.పి.పి-1 స్కేలు నందు 10-11-1999 నుండి 16 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున, రూ.6950/-గా నిర్ణయింప బడినది. తదుపరి, వార్షిక ఇంక్రిమెంట్లు కూడ వరుసగా, మంజూరు చేయబడినవి. అందువలన, వీరి వేతనము పేరా లో వివరించినట్లుగా సమయానుకూలముగా క్రమ పరచి, లెక్కించిన అధిక మొత్తము రూ.20,428/- తో పాటుగా తదుపరి చెల్లించిన అధిక మొత్తాన్ని దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి మండల పరిషత్తు విద్యా నిధులకు జమ చేయ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 21)

(సి). **మండల పరిషత్తు- మొవ్వ- కృష్ణా జిల్లా- రూ.19,261/-లు.**

ప్ర.ఉ.నెం: 329 విద్యా (హెచ్1) శాఖ తేది10-08-83 క్రింద అవసరమైన బి.ఇ.డి. అర్హత లేదా ప్రొఫెషనల్ అడ్వాన్స్ మెంట్ టెస్ట్ అర్హత లేనప్పటికిని, శ్రీ కె. వెంకటేశ్వర రావు, ఎస్.జి.టి యొక్క వేతనము, వేతన సవరణ 1999 స్కేళ్ళలో, రూ.4850-10250 ఎస్.పి.పి-1 స్కేలు నందు 18-10-1999 నుండి 16 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున, రూ.6950/-గా నిర్ణయింప బడినది. తదుపరి, వార్షిక ఇంక్రిమెంట్లు కూడ వరుసగా, మంజూరు చేయబడినవి. ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం.గా 26-06-2003 న పదోన్నతి పొందిన పిమ్మట, వీరి వేతనము, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. కేడరులో, స్కేలు రూ.4850-10250 నందు ఎఫ్.ఆర్.22(ఎ)(1) ప్రకారము, రూ.7,900/-లుగా నిర్ణయింప బడినది. తదుపరి ఇంక్రిమెంటు, ఎఫ్.ఆర్.31(2) ప్రకారము 01-10-2003 నుండి మంజూరు చేయ బడినది.

కనుక , వీరి వేతనము పేరా లో వివరించినట్లుగా సమయానుకూలముగా క్రమ పరచి, చెల్లించిన అధిక మొత్తము రూ.1,921/- లు, తదుపరి అధిక చెల్లింపులతో బాటు వసూలు చేసి మండల పరిషత్తు విద్యా నిధులకు జమ చేయ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 22)

21.4.13 **ఎస్టాబ్లిష్ మెంటు- క్రెడిట్ లో ఆర్జిత సెలవు లేకుండా, సరెండరు లీవు మంజూరు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

మండల పరిషత్తు స్కూళ్ళలో పని చేయుచున్న క్రింద చూపిన ఉపాధ్యాయ సిబ్బందికి ఆర్జిత సెలవు, క్రెడిట్ లో లేకుండా, సరెండరు లీవు మంజూరు చేయుట క్రమ విరుద్ధము.

| క్ర. సం | మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | ఉద్యోగి పేరు | 01-12-2003 నాటికి ఆర్జిత సెలవు మిగులు(రోజులు) | సరెండరు చేసిన ఆర్జిత సెలవు (రోజులు) | మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|---|
| 1 | వలిగొండ, నల్గొండ | సి.మల్లారెడ్డి, అసిస్టెంటు టీచరు | 6 | 01-11-2003 నుండి 15-11-2003 వరకు (15) | 4,850/- | 14 |
| | | బి.శంకరమ్మ, అసిస్టెంటు టీచరు | 9 | డిటో | 4,472/- | |
| | | పి.ఎన్.నాగేశ్వర రావు | నిల్ | డిటో | 4,752/- | |
| | | డి.ధర్మయ్య, ఎస్.జి.టి | 8 | డిటో | 4,332/- | |
| 2 | ద్వారకా తిరుమల, పశ్చిమ గోదావరి | శ్రీ. డి.నాగేశ్వర రావు, ఎస్.జి.టి, ఎం.పి.యు.పి. ఎస్. డి. తిరుమల | 8 | 15 | 6,110/- | 18 |
| | ద్వారకా తిరుమల, పశ్చిమ గోదావరి | శ్రీ.ఎస్.షార్జి, ఎస్.జి.టి, ఎం.పి.యు.పి. ఎస్., డి. తిరుమల | 11 | 15 | 4,232/- | 18 |
| 3 | నిడదవోలు, పశ్చిమ గోదావరి | సి.హెచ్.వి.ఎస్. రావు, ఎస్.జి.టి, ఎం.పి., ఎలిమెంటరీ స్కూల్, పురుషోత్తం పల్లి | 12 | 15 | 4,550/- | 17 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | జి.వి.వి.ప్రసాదు, ఎం.పి.యు.పి. స్కూల్, సింగవరం | 14 | 15 | 4,265/- | |
| 4 | పరవాడ, విశాఖపట్టణం | శ్రీమతి పాష లత, ఎస్.జి.టి, ఎం.పి.యు.పి. స్కూల్, తాడి | 0 | 30 | 5,811/- | 24 |
| 5 | విడపనకల్, అనంతపురం | శ్రీ.కె.లక్ష్మణ్, ఎస్.జి. అసిస్టెంటు, ఎం.పి.యి.ఎస్, పోలికి | 10 | 15 | 5,411/- | 11 |
| 6 | సంగం, వరంగల్ | శ్రీ వేణు గోపాల్, హెచ్.ఎం.పి.ఎస్, కృష్ణ నగర్ | 6 | 15 | 4,657/- | 11 |

ప్ర.ఉ.నెం: 172 ఆర్థిక శాఖ తేది 01-07-1974 మరియు ప్ర.మె.నెం: 12091-ఎ/296/ఎఫ్.ఆర్.1/2003 తేది 08-06-2003 ప్రకారము, ఆర్జిత సెలవు సరెండరు చేసుకొనుటకై ఆర్జిత సెలవు ఖాతా నందు కనీసము 15 రోజుల క్రెడిటు ఉండ వలెను. కానీ, పై వ్యక్తులకు సరెండరు చేసే నాటికి ఆర్జిత సెలవు ఖాతాలో 15 రోజుల ఆర్జిత సెలవు లేదు.

అందువలన, పై క్లైమ్ములు, లీవు నిబంధనలకు వ్యతిరేకము. కనుక, క్రమ విరుద్ధముగా చెల్లించిన మొత్తాన్ని వసూలు చేసి, సంబంధిత ఖాతా పద్దుకు జమ చేయ వలసినది.

21.4.14.<u>మండల పరిషత్తు- నారాయణఖేడ్- మెదక్ జిల్లా</u>.

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- 24 సంవత్సరముల ఇంక్రిమెంటు డ్రా చేసిన తదుపరి సంవత్సరము సర్వీసు చేయక మునుపే, వార్షిక ఇంక్రిమెంటు మంజూరు- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.14,862/-లు.</u>**

శ్రీమతి.షకీలా బేగం, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం, పి.ఎస్, ఒకే పోస్టు లో 24 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినందున ఎస్.పి.పి-1 స్కేలులో, 29-08-1999 నుండి ఒక ఇంక్రిమెంటు మంజూరు చేయబడినది మరియు 29-09-1999 నుండి 31-01-2004 వరకు అరియర్సు మొత్తము రూ.19,030/-లు, వోచరు నెం: 433 తేది 31-01-2004 ద్వారా చెల్లింప బడినది.

చెల్లించిన వోచరు మరియు మంజూరు ఉత్తర్వులను పరిశీలించగా, ఆమెకు తదుపరి ఇంక్రిమెంటు, 24 సంవత్సరముల ఇంక్రిమెంటు మంజూరు చేసిన తేది నుండి సంవత్సరము పూర్తి కాక మునుపే, నార్మల్ ఇంక్రిమెంటు తేదీ నుండి మంజూరు చేయ బడినది. ఈ విధంగా మంజూరు చేయడం సక్రమము కాదు మరియు ఉద్యోగుల నార్మల్ ఇంక్రిమెంటు తేదీ మరియు 24 సంవత్సరముల ఇంక్రిమెంటు తేదీ, వేరుగా ఉన్నప్పుడు, 24 సంవత్సరముల ఇంక్రిమెంటు తేదీ నుండి సంవత్సరము సర్వీసు పూర్తి చేసిన పిమ్మట వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయ వలెనన్న ప్ర.ఉ.(పి) నెం: 362 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 28-10-94 లోని ఆదేశాలను ఉల్లంఘించడం అవుతుంది.

పై నియమాలను పాటింపక పోవడం వలన, ఈమె వార్షిక ఇంక్రిమెంట్లను ఆగస్టు కు బదులుగా నార్మల్ ఇంక్రిమెంటు తేదీ డిసెంబరు నుండి మంజూరు చేసి నందున సదరు వ్యక్తికి అధిక మొత్తము చెల్లింప బడినది.

వీరి ఇంక్రిమెంటు తేదీ క్రమ పరచి, అర్హత లేకుండా అనుమతింప బడిన రూ.14,862/-ల అధిక మొత్తాన్ని వసూలు చేయుటకై తగు చర్యలు తీసుకొని, మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 20).

21.4.15. <u>మండల పరిషత్తు- నంది కొట్కూరు- కర్నూలు జిల్లా.</u>

**<u>పనులు- కాంట్రాక్టరుకు క్రమ విరుద్ధముగా చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.10,275/-లు..</u>**

ఆడిటు అనుక్రమములో, కాంట్రాక్టరుకు పి.ఎస్.ఛార్జీల నిమిత్తం, వోచరు నెం: 17 తేదీ 04/2003 ద్వారా, రూ.10,275/-లు చెల్లించడం గమనింప బడినది.

2002-03 సంవత్సరమునకు పి.ఎస్.ఛార్జీలు, వర్కు బిల్లుల నుండి మినహాయించి మండల పరిషత్తు సాధారణ నిధులకు జమ చేయ బడినవి. కానీ, 2003-04 సంవత్సరము నందు, అదే మొత్తాన్ని, ఏ విధమైన కారణములు చూపకుండా, కాంట్రాక్టరుకు వాపసు చేయబడినది.

కనుక, రూ10,275/-లు, దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి, సంబంధిత ఖాతా పద్దులకు జమ చేయ వలసినది.

(మండల పరిషత్తు నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 14)

21.4.16.**<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఆర్జిత సెలవు సరెండరు చేసి నగదు గా మార్చుకొను టకు అధికంగా మంజూరు చేయడం- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.24,516/-లు.</u>**

మండల పరిషత్తు స్కూళ్ళలో పని చేస్తున్న క్రింద చూపిన ఉపాధ్యాయ సిబ్బంది, 2003-04 ఆర్థిక సంవత్సరమునకు 30 రోజుల ఆర్జిత సెలవు సరెండరు చేయుటకు అనుమతించడమైనది. రికార్డులను పరిశీలించగా, వారు 2002-03, 2001-02 మరియు 2000-01 ఆర్థిక సంవత్సరములకు కూడ 15 రోజుల చొప్పున సరెండరు లీవు మంజూరు చేయబడినందున, వారికి 2003-04 ఆర్థిక సంవత్సరమునకు 15 రోజుల ఆర్జిత సెలవు మాత్రమే సరెండరు చేయుటకు అర్హత గలదు. ప్ర.మె.నెం: 8595-ఎ/266/ఎ2/ఎఫ్.ఆర్.1/96 తేది 22-06-96, మరియు ప్ర.మె.నెం: 172/ఎఫ్&పి/ఎఫ్.డబ్ల్యు.ఎఫ్.ఆర్.1 శాఖ తేది 01-07-74 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.ఎఫ్.ఆర్.1) శాఖ, లోని ఆదేశాల ప్రకారము, ప్రభుత్వ ఉద్యోగులు ఒక ఆర్థిక సంవత్సరములో 15 రోజుల ఆర్జిత సెలవును లేదా రెండు సంవత్సరములకు 30 రోజుల పాటు, సెలవులో వెళ్ళకుండా, ఆ ఆర్జిత సెలవు కాలాన్ని సరెండరు చేసి, సెలవు కాలానికి సమానమైన నగదు గా మార్చుకొన వచ్చును. ఆ విధంగా, సదరు వ్యక్తులకు 15 రోజులకు మించి చెల్లించిన ఆర్జిత సెలవు సరెండరు మొత్తము క్రమ రహితము మరియు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధము. కనుక, వీరికి అధికంగా చెల్లించిన రూ.24,516/-ల పూర్తి మొత్తాన్ని సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి మండల పరిషత్తు యొక్క ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయవలసినది.

| మండల పరిషత్తు పేరు మరియు జిల్లా | వ్యక్తి పేరు శ్రీ/ శ్రీమతి | సరెండ రు చేసిన రోజులు | సంవత్స రము | చెల్లించిన లీవు శాలరీ రూ. | అర్హత గల మొత్తము రూ. | చెల్లించిన అధిక మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|---|---|
| పమిడిముక్కల, కృష్ణా | వి.చిలకమ్మ | 30 | 2001-02 | 9,602/- | 4,801/- | 4,801/- | 36 |
| | | 30 | 2002-03 | 10,362/- | 5,181/- | 5,181/- | 36 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| పెనమలూరు, కృష్ణా | సి.హెచ్. నరసింహ మూర్తి | 30 | 2001-02 | 7,829/- | 3,915/- | 3,914/- | 20 |
| నల్గొండ, నల్గొండ | ఎం.శోభా రాణి | 30 | 2003-04 | 9,018/- | 4,509- | 4,509/- | 18 |
| రాజుపాలెం, గుంటూరు | జి.విజయ లక్ష్మి | 30 | 2003-04 | 12,222/- | 6,111/- | 6,111/- | 14 |
| | | | **మొత్తము** | **49,033/-** | **24,517/-** | **24,516/-** | |

21.4.17. **<u>మండల పరిషత్తు- నందివోలు- కృష్ణా జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఆర్జిత సెలవు నగదుగా మూడు సార్లు మార్చుకొనుటకు మంజూరు చేయడం- క్రమ విరుద్ధమధ్ధాధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.10,208/-లు.</u>**

నగదు పుస్తకము మరియు వోచరు నెం; 302, తేది 01-07-2003, వోచరు నెం: 519 తేది 01-09-2003 మరియు వోచరు నెం: 855 తేది 01-12-2003 లను పరిశీలించగా, వరుసగా, రూ.6,081/-లు, రూ.6,081/-లు, మరియు రూ.4,127/-లను, శ్రీ.ఎన్. వెంకటేశ్వర రావు, రిటైర్డ్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం కు పదవీ విరమణ తదుపరి 12 రోజుల ఆర్జిత సెలవు నగదుగా మార్చు నిమిత్తము, డ్రా చేసి క్రింద చూపిన విధంగా చెల్లించ బడినవి.

| **1. వోచరు నెం. 302 / తేది: 01-07-2003** | | | |
|---|---|---|---|
| | | **12 రోజులకు** | |
| వేతనము | రూ. 11,300/- నెలకు | వేతనము | రూ. 4,520/- |
| డి.ఎ. (22.54%) | రూ. 2,773/- నెలకు | డి.ఎ. | రూ. 1,109/- |
| హెచ్.ఆర్.ఎ (10%) | రూ. 1,130/- నెలకు | హెచ్.ఆర్.ఎ | రూ. 452/- |
| **మొత్తము** | **Rs. 15,203/- నెలకు** | **మొత్తము** | **రూ. 6,081/-** |

(పై మొత్తము ఎం.పి. ఇ.ఎస్., ఇలపర్రు చెక్కు సెంటర్ కు రూ.60,157/-లకు జారీ చేసిన చెక్కు నెం:7247/సి-724636 నందు కలుప బడినది)

రెండవ సారి రూ.6,081/-లు, సదరు వ్యక్తికి క్రింది విధంగా డ్రా చేసి చెల్లించబడినది.

2. మరల 12 రోజులకు, వోచరు నెం: 519 తేది 01-09-2003, రూ.6,081/-లు

(పై మొత్తము ఎం.పి. ఇ.ఎస్., ఇలపర్రు చెక్కు సెంటర్ కు రూ.60,157/-లకు జారీ చేసిన చెక్కు నెం:7247/సి-724636 నందు కలుప బడినది.)

అంతేగాక, శ్రీ ఎన్, వెంకటేశ్వర రావు కు మూడవ సారి ఆర్జిత సెలవు నగదు నిమిత్తం రూ.4,127/-లు క్రింది విధంగా డ్రా చేసి చెల్లించడం గమనింపబడినది.

3. రూ.4,127/-లు వోచరు నెం: 855 తేది 01-12-2003.
నగదు పుస్తకము నందు వివరములు నమోదు చేయ లేదు.

| | |
|---|---|
| పూర్తి మొత్తము | రూ 16,289/- |
| (-) అర్హత | రూ. 6,081/- |
| **అధిక చెల్లింపు:** | **రూ. 10,280/-** |

సదరు వ్యక్తి 12 రోజులు మాత్రమే ఆర్జిత సెలవు నగదుగా మార్చుకొనుటకు అర్హత గలదు. ఆ విధంగా, పై వోచర్లలో ఆర్జిత సెలవు నగదు నిమిత్తం క్రమ విరుద్ధముగా, అర్హతను మించి రూ.10,208/-ల అధిక మొత్తాన్ని చెల్లించ బడినది.
కనుక, సదరు వ్యక్తికి చెల్లించిన రూ.10,208/-ల అధిక మొత్తాన్ని అతని వద్ద నుండి వసూలు చేసి ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయవలసినది.
(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 33)

21.4.18. **<u>పనులు- మెజరుమెంటు పుస్తకము లో నమోదు చేసుకొన్నపుడు పరిమాణాలను తప్పుగా గణించడం వల్ల కాంట్రాక్టరుకు అధిక చెల్లింపులు- క్రమ విరుద్ధము.</u>**

**<u>(ఎ) మండల పరిషత్తు- హయత్ నగర్- రంగా రెడ్డి జిల్లా- రూ.9,855/-లు.</u>**

| | |
|---|---|
| పని పేరు | తొరూరు వద్ద యింటర్నల్ రోడ్డు వేయుటకు |
| వోచరు నెం. తేది మరియు మొత్తము | 284 / 07-01-2004, రూ. 1,49,927/- |
| మెజరుమెంటు పుస్తకము నెం. | 16937/బి.హెచ్ |
| పని చేసిన అంశము | 66 2/3 తో 40 ఎం.ఎం. స్లూయిస్ Mg మ్మెటల్ in 33 1/3 of 20ఎం.ఎం హెచ్.జి మెటల్ of 150 ఎం.ఎం మందమును వాడుకొని సి.సి (1:2:4) వేయుటకు |

పనులకు సంబంధించిన పై అంశములో, క్రింద వివరించిన విధంగా, కాట్రాక్టరుకు సొమ్ము అధికంగా చెల్లించడము ఆడిటు నందు గమనించ బడినది.
అమ్చనాలు మరియు అగ్రిమెంటు ల ప్రకారము, పై అంశానికి ఆమోదించ బడిన రేటు, క్యూబిక్ మీటరుకు రూ.2052.10లు. కానీ, క్యూబిక్ మీటరుకు రూ.2244/-లు చొప్పున, 51.35 క్యూబిక్ మీటర్ల పరిమాణం గల పనికి చెల్లింపు చేయ బడినది. ఆ విధంగా, (5135.2052.10) రూ.1,05,375/-లకు బదులుగా, (51.35.2244) రూ.1,15,230/-లు చెల్లించి నందున, రూ.9,885/-లు అధికంగా చెల్లించ బడినది.
పై కారణాల వల్ల, చెల్లించిన రూ.9.855/-ల అధిక మొత్తాన్ని, దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి, మండల పరిషత్తు నిధులకు జమ చేయ వలసినది.

**(బి) <u>మండల పరిషత్తు- తుళ్ళూరు- గుంటూరు జిల్లా- రూ8,262/-లు.</u>**

'రాయపూడి వద్ద ఎం.రామకృష్ణ ఇంటి నుండి పి.ఎల్ల మంద ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణము' అనే పనికి సంబంధించిన అంచనాలు మరియు మెజరుమెంటు పుస్తకములను పరిశీలించగా, క్రింద చూపిన

విధంగా, మెజరు మెంటు పుస్తకమునందు నమోదు చేసుకొన్నపుడు పరిమాణాలను తప్పుగా గణించడం వల్ల కాంట్రాక్టరుకు ఎక్కువ పరిమాణానికి సొమ్ము చెల్లించిన కారణంగా, కాంట్రాక్టరుకు అధిక మొత్తము చెల్లింపబడినది.

| పని పేరు | తప్పుగా లెక్కించినందున మెజరుమెంటు పుస్తకము లో నమోదు చెసిన పరిమాణము | | | | నమోదు చేయవలసిన పరిమాణము | | | | తప్పుగా లెక్కించినందున అధికంగా నమోదు చేసిన పరిమాణము క్యూ.మీ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఎల్ | బి | హెచ్ | మొత్తము | ఎల్ | బి | హెచ్ | మొత్తము | |
| వి.సి.సి(1:2:4) మిక్స్ 66 2/3 of 40 ఎం.ఎం. సైజు HBG మెటల్ & 33 1/3 of 20 ఎం.ఎం. సైజు మెటల్ చిప్స్ వాడుకొని | 53.5 | 2.5 | .15 | 24.07 | 33.5 | 2.5 | .15 | 20.06 | 4.01 |

చెల్లించిన అధిక మొత్తము= 4.01 క్యూబిక్ మీటరు.2060.3= రూ.8,262/-లు
కాంట్రాక్టరుకు చెల్లించిన రూ.8,262/-ల అధిక మొత్తాన్ని, దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి, మండల పరిషత్తు సాధారణ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియ చేయ వలసినది.
(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7(ఎ, బి))

(సి) <u>**మండల పరిషత్తు- తాడికొండ- గుంటూరు జిల్లా.**</u>

'దామరపల్లి వద్ద ఆర్ & బి రోడ్డు నుండి జి. విష్ణు మూర్తి ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణము' అనే పనికి సంబంధించిన అంచనాలు మరియు మెజరుమెంటు పుస్తకములను పరిశీలించగా, క్రింద చూపిన విధంగా, చెక్ మెజరు చేసిన విలువల ప్రకారము కాకుండా, నమోదు చేసిన విలువల ప్రకారము కాంట్రాక్టరుకు సొమ్ము చెల్లించినట్లుగా గమనించ బడినది. డెప్యూటీ ఇ.ఇ., చెక్ మెజరు చేసినపుడు, ఈ నమోదు చేయబడిన విలువలు క్రింద వివరించిన విధముగా తగ్గించబడినవి.

| | రోడ్డు కొరకు యిసుక నింపడం | | | | 40 ఎం.ఎం., హెచ్.బి.జి.మెటల్, 2/3 & 20 ం.ఎం., హెచ్.బి.జి.మెటల్ 1/3 రోడ్డు కొరకు వాడుకొని సి.సి. (1:2:4) | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ఎల్ | బి | హెచ్ | మొత్తము క్యూ.మీ | ఎల్ | బి | హెచ్ | మొత్తము క్యూ.మీ |
| ఎ.యి. నమోదు చేసిన ప్రకారము | 55.2 | 3 | .15 | 24.84 | 55.2 | 3 | .15 | 24.84 |
| డి.యి.యి.చే చెక్ మెజరుమెంటు ప్రకారము | 55.2 | 2.54 | .15 | 21.03 | 55.2 | 2.54 | .15 | 21.03 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| అధిక పరిమాణానికి చెల్లించిన మొత్తము | | | | 3.81 | | | | 3.81 |

క్రింద చూపిన విధంగా, లెక్కించిన అధిక మొత్తము రూ.7,986/-లు, దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి, మండల పరిషత్తు సాధారణ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియ చేయ వలసినది.

| క్ర.సం. | అంశము వివరణ | చెల్లించిన అధిక మొత్తము | | |
|---|---|---|---|---|
| | | రేటు రూ. | అధిక పరిమాణము క్యూ.మీ | మొత్తము రూ. |
| 1 | రోడ్డు కొరకు యిసుక నింపడం | 189.34 | 3.81 | 721/- |
| 2 | **40 ఎం.ఎం., హెచ్.బి.జి.మెటల్, 2/3 & 20 ం.ఎం., హెచ్.బి.జి.మెటల్ 1/3 రోడ్డు కొరకు వాడుకొని సి.సి. (1:2:4)** | 1906.77 | 3.81 | 7,265/- |
| | | | **అధికంగా చెల్లించిన మొత్తము** | **7,986/-** |

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(బి))

21.4.19 **<u>ఎస్టాబ్లిష్ మెంటు- టి.టి.సి. పాసవకుండా వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరు- క్రమ విరుద్ధము- క్రమ పరచి వసూలు చేయవలసిన ఆవశ్యకత.</u>**

(ఎ) **మండల పరిషత్తు- పాచిపెంట- విజయ నగరం జిల్లా- రూ.8,239/-లు.**

ట్రైనింగు కాని సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమింప బడిన వ్యక్తులకు, మామూలుగా, టీచరు ట్రైనింగు పాసవక మునుపే, వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయ బడినందున రూ.8,239/-లు అధికంగా చెల్లించ బడినవి. కనుక, ఈ విధంగా మండల విద్యా శాఖాధికారి తీసుకొన్న చర్య, నియమాలకు విరుద్ధము మరియు వారి వేతనము క్రమ పరచి చెల్లించిన అధిక మొత్తము వసూలు చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 37)

(బి) **మండల పరిషత్తు- అమరాపురము- అనంత పురము జిల్లా.**

క్రింద చూపిన టీచర్ల సేవా పుస్తకములను పరిశీలించగా, వీరికి, 2 సంవత్సరముల అప్రెంటిస్ షిప్ కాలము ముగిసిన పిదప, రెగ్యులర్ స్కేలు రూ.3750-7650 లు మంజూరు చేయ బడినది.

| క్ర.సం. | ఉద్యోగి పేరు మరియు హోదా | 2 సంవత్సరములు పూర్తి చేసిన తేది |
|---|---|---|
| 1 | శ్రీ. ఎస్. నాగేంద్ర ప్రసాదు, ఎస్.జి.టి | 02-12-2002 |
| 2 | శ్రీ. బి. వెంకటేశ్వర నాయక్, ఎస్.జి.టి. | 12-12-2002 |

| 3 | శ్రీ. కె, రామకృష్ణ నాయక్ | 02-12-2002 |
|---|---|---|

పై టీచర్లు, 2 సంవత్సరముల అప్రెంటిస్ షిప్ కాలము నందు పొందవలసిన ట్రైనింగు అర్హతను సంపాదించ లేదు. సాధారణ కనీస విద్యార్హతలతో నియమింప బడిన ఎస్.సి మరియు ఎస్.టి. తరగతుల ఉద్యోగులకు 2 సంవత్సరముల అప్రెంటిస్ షిప్ కాలము ముగిసిన పిదప వేతన స్కేలు యొక్క కనిష్ఠ వేతనాన్ని ప్రభుత్వము అనుమతించినది. సదరు ఉద్యోగుల వార్షిక ఇంక్రిమెంట్లను, ప్ర.మె.నెం: 79/సర్వీసెస్-3/1/2001-9 తేదీ 31-07-2003 మరియు స్కూలు ఎడ్యుకేషను కమీషనరు& డైరెక్టరు ప్రొ.నెం; 628/సి.ఇ2/03 తేది 27-06-2003 లోని ఆదేశాల ప్రకారము,

ట్రైనింగు అర్హత పొందిన తదుపరి మాత్రమే మంజూరు చేయవలసి ఉన్నది.

పై ఆదేశాలను పాటించకుండా, మండల విద్యాధికారి, సంవత్సర కాలము సర్వీసు ముగిసిన పిదప, వీరి వేతనము రూ.3,750/-ల నుండి రూ.3,850/-లకు హెచ్చిస్తూ, వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేసినారు.ఈ విషయంగా, ఏవిధమైన ప్రభుత్వ ఉత్తర్వులు పరిశీలనార్థము ఆడిటుకు సమర్పించ లేదు. స్పష్టమైన ఉత్తర్వులు లేని పక్షంలో, క్రమ విరుద్ధముగా మంజూరు చేసిన ఇంక్రిమెంటు కు సంబంధించి 30-11-2004 వరకు చెల్లింపబడిన అరియర్సు రూ.5106/-లు సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి, వారి వేతనము సవరించి, ఆడిటుకు తెలియ పరచ వలసినది.

01-12-2004 తదుపరి ఏదేని మొత్తము చెల్లించినచో, దాని కూడ లెక్కించి, బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తులనుండి వసూలు చేసి ఆడిటుకు తెలియ జేయ వలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 19)

21.4.20 <u>మండల పరిషత్తు- అశ్వా రావు పేట- ఖమ్మం జిల్లా.</u>

<u>ఏజన్సీ కాని ప్రాంతాల్లో డెప్యుటేషను పై పనిచేయు ఉద్యోగులకు అదనపు ఇంటి అద్దె అలవెన్సు మరియు స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు ల చెల్లింపు- క్రమ విరుద్ధము- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.7,800/-లు.</u>

01-04-2003 నుండి 31-03-2004 వరకు డెప్యుటేషన్పై అశ్వారావు మండల కార్యాలయము నందు పనిచేసిన శ్రీ.యు.ఎస్.ప్రకాశ రావు,మండల లిటరసీ ఆర్గనైజరు, నెలకు రూ.250/-లు మరియు రూ.400/-లు, వరుసగా, అదనపు ఇంటి అద్దె అలవెన్సు మరియు స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు ల రూపంలో డ్రా చేయుచున్నారు.

అశ్వారావు పేట, ఏజన్సీ ప్రాంతం క్రిందకు రాదు కనుక, సదరు వ్యక్తికి అదనపు ఇంటి అద్దె అలవెన్సు మరియు స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు లు డ్రా చేయుటకు అర్హత లేదు.

అందువలన, అదనపు ఇంటి అద్దె అలవెన్సు మరియు స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు ల క్రింద చెల్లించిన అధిక మొత్తము రూ. (250+ 400).12 నెలలు= రూ.7,800/-లు వసూలు చేసి మండల పరిషత్తు ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయ వలసినది. తే.01-04-2003 ది కి ముందు మరియు తే.01-04-2004 ది తదుపరి, ఈ అలవెన్సు చెల్లింపు ఆపిన తేదీ వరకు, చెల్లించిన అధిక మొత్తాన్ని లెక్కించి, వసులు చేసి మండల పరిషత్తు ఎలిమెంటరీ విద్యా నిధులకు జమ చేయ వలసినది.

(ఎలిమెంటరీ విద్యా నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7(3))

21.5.1. <u>పనులు- నిర్మాణపు పనులలో చేసిన అధిక చెల్లింపులు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.3,80,880/-లు.</u>

2003-04 సంవత్సరమునకు సంబంధించిన చేపట్టిన నిర్మాణపు పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, క్రింద చూపిన గ్రామ పంచాయితీలలో క్రింది పనులలో క్రమ విరుద్ధముగా చెల్లింప బడిన పూర్తి మొత్తము రూ.3,80,880/-లు. దీనికి బాధ్యులైన వ్యక్తుల నుండి పై మొత్తాన్ని వసూలు చేసి గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయవలసినది.

| క్ర. సం. | గ్రామ పంచాయితీ పేరు మరియు జిల్లా | పని పేరు | చెల్లించవలసిన మొత్తము రూ. | చెల్లించిన మొత్తము రూ. | అధిక చెల్లింపు రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|---|---|
| 1 | చినకొండేపూడి, తూర్పు గోదావరి | సిసి రోడ్డు నిర్మాణానికి | 64,299/- | 70,000/- | 5,701/- | 5 జి.ఎఫ్. |
| 2 | మూలస్థానం, తూర్పు గోదావరి | సిమెంటు రోడ్డుకై కంకర పరచుటకు | 32,724/- | 36,957/- | 4,233/- | 5 జి.ఎఫ్. |
| 3 | అన్నంపల్లి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాలకు | 48,860/- | 76,000/- | 27,140/- | 8 జి.ఎఫ్. |
| 4 | చిటాడ్రు, తూర్పు గోదావరి | డ్రైన్లు నిర్మాణానికి | 21,503/- | 24,503/- | 3,000/- | 3 జి.ఎఫ్. |
| 5 | పెదకోటమగుండ్ల, గుంటూరు | సిసి రోడ్డు నిర్మాణానికి మరియు సైడు డ్రైన్లు | 33,880/- | 54,605/- | 20,725/- | 1 (బి) జి.ఎఫ్. |
| 6 | వెంగళాయపాలెం, గుంటూరు | మెటల్ రోడ్డు వేయుటకు | 23,046/- | 46,597/- | 23,551/- | 3 జి.ఎఫ్. |
| 7 | అనంతవరం, గుంటూరు | పూర్తి కాని పనులు పూర్తి చేయుటకు | 85,643/- | 1,00,716/- | 15,073/- | 1 (బి) జి.ఎఫ్. |
| 8 | పాలపర్రు, గుంటూరు | మెటల్ రోడ్డు వేయుటకు, డ్రైన్లు నిర్మాణానికి | 1,32,177/- | 1,45,000/- | 12,823/- | 2 జి.ఎఫ్. |
| 9 | మాచవరమ్, గుంటూరు | అలుగు నిర్మాణానికి | 45,604/- | 62,400/- | 16,796/- | 16 జి.ఎఫ్. |
| 10 | క్రిష్ణ నగర్, | సిసి రోడ్డు | 1,49,762/- | 1,64,890/- | 15,128/- | 15 జి.ఎఫ్. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | గుంటూరు | నిర్మాణానికి | | | | |
| 11 | జొన్నలగడ్డ, గుంటూరు | సైడు డ్రైన్లు నిర్మాణానికి | 1,60,000/- | 1,69,670/- | 9,670/- | 14 జి.ఎఫ్. |
| 12 | కారంపూడి, గుంటూరు | మెటల్ రోడ్డు వేయుటకు | 61,227/- | 73,000/- | 11,773/- | 6 (ఎ) ఎస్.జి.ఆర్.వై |
| 13 | పెదకాకాని, గుంటూరు | సైడు డ్రైన్లు నిర్మాణానికి | 1,58,796/- | 1,81,500/- | 22,704/- | 10 యి.ఎఫ్.సి |
| 14 | నాచుగుంట, పశ్చిమ గోదావరి | సిసి రోడ్డు నిర్మాణానికి | 55,209/- | 60,121/- | 4,912/- | 11 జి.ఎఫ్. |
| 15 | కాపవరం, పశ్చిమ గోదావరి | సిసి రోడ్డు నిర్మాణానికి | 15,806/- | 21,259/- | 5,453/- | 3 జి.ఎఫ్. |
| 16 | శేషమ్మచెరువు, పశ్చిమ గోదావరి | డ్రైన్లు నిర్మాణానికి | 45,151/- | 55,004/- | 9,853/- | 1 ఎస్.ఎఫ్.సి |
| 17 | కాళీపట్నం, పశ్చిమ గోదావరి | కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి | 1,00,347/- | 1,32,456/- | 32,109/- | 1 యి.ఎఫ్.సి |
| 18 | గుమ్ములూరు, పశ్చిమ గోదావరి | సిసి రోడ్డు నిర్మాణానికి | 55,099/- | 59,060/- | 3,961/- | 13 యి.ఎఫ్.సి |
| 19 | రంగయ్యాప్పారావు పేట, కృష్ణా | రోడ్డుకై కంకర పరచుటకు | 58,801/- | 1,05,920/- | 47,119/- | 8 ఎస్.జి.ఆర్.వై |
| 20 | కాకులపాడు, కృష్ణా | సిసి రోడ్డు నిర్మాణానికి | 28,704/- | 38,216/- | 9,512/- | 14 యి.ఎఫ్.సి |
| 21 | సిరివాడ, కృష్ణా | రోడ్డుకై కంకర పరచుటకు | 5,906/- | 11,094/- | 5,188/- | 8 జి.ఎఫ్. |
| 22 | కోటంబేడు, నెల్లూరు | ఎం.డి.కాందేగ సప్లై ఛానెల్ నిర్మాణానికి | 32,240/- (బియ్యం ధర చెల్లించబడినది) | 12,500/- | 12,465/- | 3 ఎస్.జి.ఆర్.వై |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | 35/- నగదు విలువ చెల్లించ వలెను | | | |
| 23 | కొండవల్లిపాడు, నెల్లూరు | కల్వర్టుల నిర్మాణానికి | 11,780/- | 24,759/- | 12,979/- | 7 ఎస్.జి.ఆర్.వై |
| 24 | గోపరెడ్డిపాలెం, నెల్లూరు | గుంటలు నింపడానికి | 7,778/- | 11,750/- | 3,972/- | 5 ఎస్.జి.ఆర్.వై |
| 25 | పేడూరు, నెల్లూరు | రచ్చబండ నిర్మాణానికి | 16,017/- | 23,554/- | 7,537/- | 6 (ఎ) యి.ఎఫ్.సి |
| 26 | తారిజాత, నెల్లూరు | చలమగుంట ట్యాంకు గోడలు బలోపేతం చేయుటకు | 10,945/- | 19,345/- | 8,400/- | 4 ఎస్.జి.ఆర్.వై |
| 27 | సుగ్గుపల్లి, నెల్లూరు | రోడ్డుకై కంకర పరచుటకు | 1,282/- | 17,000/- | 15,718/- | 2 ఎస్.జి.ఆర్.వై |
| 28 | బోదువలస, విశాఖపట్టణం | ఉంచవలసిన గోడల నిర్మాణానికి మరియు ట్యాంకు లోని వ్యర్థాన్ని తొలగించుటకు | 58,920/- | 69,000/- | 10,080/- | 21 ఎస్.జి.ఆర్.వై |
| 29 | మ్గోడవర్రు, గుంటూరు | సిసి రోడ్డు నిర్మాణానికి | 89,695/- | 96,000/- | 6,305/- | 9 |
| | | | **15,57,493/-** | **19,38,373/-** | **3,80,880/-** | |

21.5.2. <u>పనులు- అంచనాలను మించి నిర్మాణపు పనుల లో చెల్లించిన అధిక మొత్తాలు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత.</u>

**(బి) గ్రామ పంచాయితీ- వెంకటాపురము- పశ్చిమ గోదావరి జిల్లా- రూ.9,270/-లు.**

| | |
|---|---|
| పని పేరు | టిడిపి విగ్రహము నుండి జల్లిపూడి డ్రైనువరకు (కె.పుల్లా రావు) సి.సి.డ్రైను నిర్మాణము |

| | |
|---|---|
| మెజరు మెంటు పుస్తకము నెం. | 831ఎ/జి.పి/02-03 |
| వోచరు నెం. తేది | 4 / 01-06-2003 |
| మొత్తము | 81,000/- |
| నిధి | యి.ఎఫ్.సి. నిధి |

పై మెజరుమెంటు పుస్తకము లోని పేజి నెం: 46 లోని చెల్లింపుల సంగ్రహామును పరిశీలించగా, సి.సి. (1:16:10) మిక్స్ కొర్రకై వాడిన 40 ఎం.ఎం హెచ్.బి.జి మెటలు ధర, కన్వేయన్సు కలిపి, క్యూబిక్ మీటరుకు రూ.1404.60 ల చొప్పున, 19.60 క్యూబిక్ మీటర్లకు, రూ.27530.16లను చెల్లించ బడినది. కానీ, మెజరుమెంటు పుస్తకము లోని పేజి నెం: 42 లో నమోదు చేసిన ప్రకారము, పై అంశమునకు సంబంధించి 13.00 క్యూబిక్ మీటర్ల పని నమోదు చేయబడినది. ఆ విధంగా, (19.60-13.00 క్యూబిక్ మీటర్లు) 6.60 క్యూబిక్ మీటర్లకు, రూ.1404.60 చొప్పున, మొత్తము చెల్లింప బడిన రూ.9270.36లు సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి ఇ.ఎఫ్.సి. నిధులకు జమ చేయ వలసినది.
(ఇ.ఎఫ్.సి. నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7)

(సి) <u>గ్రామ పంచాయితీ- కొటికల పూడి- కృష్ణా జిల్లా- రూ.8,262/-లు.</u>

| | |
|---|---|
| పని పేరు | చెన్నకేశ్వర రావు యింటి నుండి జడ్.పి.రోడ్డులో యేనుగుగడ్డి వాగు వరకు రోడ్డు వేయుటకు |
| అంచనా | రూ. 27,600/- |
| మెజరు మెంటు పుస్తకము నెం. | 360/GP/95-96 పేజి నెం. 27 |
| | 357/GP/95-96 పేజి నెం. 37 నుండి 41 వరకు |

మెజరుమెంటు పుస్తకము నెం: 360/జి.పి/95-96 ను పరిశీలించగా, పునాదుల నిర్మాణపు పనికి క్యూబిక్ మీటరుకు రూ.25.50 చొప్పున, 1,080 క్యూబిక్ మీటర్లకు చెల్లింప బడినది. ఆ విధంగా పై పనికి రూ.27,540/-లు చెల్లింప బడినది. కానీ మెజర్మెంటు పుస్తకము నెం: 357/జి.పి/95-96 లోని 37 నుండి 41 పేజీలలో నమోదు చేసిన ప్రకారము, 756 క్యూబిక్ మీటర్ల పని మాత్రమే జరిగినట్లుగా నమోదు చేసినందున, పునాదుల నిర్మాణార్థము 756 క్యూబిక్ మీటర్లకు మాత్రమే చెల్లింప వలసి ఉంటుంది. ఆ విధంగా, రూ.19,278/-లు మాత్రమే చెల్లించ వలసి ఉన్నది. అధికంగా చెల్లించిన (27,540-19,278) రూ 8,262/-లను సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి గ్రామ పంచాయితీ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియ పరచ వలసినది.
(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5)

21.5.3.<u>గ్రామ పంచాయితీ- ఖాజా- గుంటూరు జిల్లా.</u>

<u>పనులు- కాంట్రాక్టరుకు రెండు మార్లు చెల్లించడం- క్రమ విరుద్ధము- అధిక మొత్తము- వసూలు చేయ వలసిన ఆవశ్యకత- రూ.40,620/-లు.</u>

రికార్డులను పరిశీలించగా, కాంట్రాక్టరుకు, ఒకే పని నిమిత్తం రెండు మార్లు రూ.40,620/-ల మొత్తాన్ని క్రింద చూపిన విధంగా చెల్లింప బడినట్లుగా గమనింప బడినది. ఈ చెల్లిమ్పిన అధిక మొత్తము రూ.40,620/-లు వసూలు చేయ వలసినది.

| క్రమ సంఖ్య | పని వివరములు | ఎం.బుక్ నెం. | వోచరు నెం. తేది | చెల్లించిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | వెంకటరెడ్డి పాలెం లో సాంబశివ రావు యింటి వద్ద బావికి మరమ్మత్తులు మొదటి చెల్లింపు | 547-A / 01-02, P. No. 17 | 4(4)/2003-04/29-4-2003 సి.సి. మొదటి మరియు పార్టు | 11,935/- |
| | వెంకటరెడ్డి పాలెం లో సాంబశివ రావు యింటి వద్ద బావికి మరమ్మత్తులు రెండవ చెల్లింపు | 547-A / 01-02, P. No. 17 | 94(1)/2003-04/30-8-03 సి.సి. మొదటి మరియు పారు | 11,935/- |
| 2 | ఆంధ్రా బ్యాంకు వద్ద బావికి మరమ్మత్తులు మొదటి చెల్లింపు | 547-A / 01-02, P. No. 18 | 4(5)/2003-04/29-4-2003 సి.సి. మొదటి మరియు పారు | 17,739/- |
| | ఆంధ్రా బ్యాంకు వద్ద బావికి మరమ్మత్తులు రెండవ చెల్లింపు | 547-A / 01-02, P. No. 18 | 94(2)/2003-04/30-8-03 సి.సి. మొదటి మరియు పారు | 17,739/- |
| 3 | రామానుజమ్మ బావికి మరమ్మత్తులు మొదటి చెల్లింపు | 547-A / 01-02, P. No. 19 | 4(6)/2003-04/29-4-2003 సి.సి. మొదటి మరియు పారు | 10,946/- |
| 4. | రామానుజమ్మ బావికి మరమ్మత్తులు రెండవ చెల్లింపు | 547-A / 01-02, P. No. 19 | 94(3)/2003-04/30-8-03 సి.సి. మొదటి మరియు పారు | 10,946/- |
| | | | మొత్తము: | **40,620/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 6)

21.5.4. <u>గ్రామ పంచాయితీ- ములుగు- మహబూబ్ నగర్ జిల్లా.</u>

**ఖర్చు చేసిన దానికంటె అధిక మొత్తము డ్రా చేయడం- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.18,164/-లు.**

క్రింద చూపిన చెల్లింప బడిన వోచర్లను పరిశీలించగా, చేయవలసిన దానికంటె అధికంగా ఖర్చు చేయడం గమనింప బడినది. వోచర్లకు జత పరచిన సబ్ వోచర్లను పరిశీలించగా, నిజంగా ఖర్చు చేసిన మొత్తము, నగదు పుస్తకములో నమోదు చేసిన మొత్తము కంటె చాలా తక్కువ. వీని వివరములు అందుబాటులో లేవు.

| క్ర. | వోచరు నెం. | వివరములు | డ్రా చేసిన | వోచర్ల ప్రకారము | అధికంగా |
|---|---|---|---|---|---|

| సం. | తేది | | మొత్తము రూ. | ఖర్చు రూ. | డ్రా చేసినది రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 11 / 04-2003 | పి.డబ్ల్యు.ఎస్. మెటీరియల్ కొనుగోలు | 14,444/- | 11,171/- | 3,273/- |
| 2 | 12 / 04-2003 | సైకిల్ మరమ్మత్తులు మరియు మెటీరియల్ కొనుగోలు | 4,950/- | - | 4,950/- |
| 3 | 28 / 06-2003 | డీసెల్ కొనుగోలు | 2,100/- | 1,906/- | 303/- |
| 4 | 33 / 06-2003 | స్టేషనరీ కొనుగోలు | 236/- | 141/- | 96/- |
| 5 | 39 / 06-2003 | పి.డబ్ల్యు.ఎస్. మెటీరియల్ కొనుగోలు | 21,730/- | 13,735/- | 7,995/- |
| 6 | 63 / 09-2003 | పి.డబ్ల్యు.ఎస్. మెటీరియల్ కొనుగోలు | 5,534/- | 5,274/- | 260/- |
| 7 | 65 / 09-2003 | ఎలక్ట్రికల్ సామాను కొనుగోలు | 5,752/- | 4,463/- | 1,289/- |
| | | **మొత్తము** | **54,746/-** | **36,690/-** | **18,164/-** |

క్రమ రహితంగా ఖర్చు వ్రాయ బడిన అధిక మొత్తాన్ని వసూలు చేయవలసినది.
(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 7(1))

21.5.5 . **గ్రామ పంచాయితీ- కేతన్న కొండ- కృష్ణా జిల్లా.**

**అర్హత ను మించి అధికంగా ఆనరోరియం చెల్లింపు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.10,000/-లు.**

ప్ర.ఉ.నెం: 154 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 31-03-1999 ప్రకారము, గుర్తింప బడని గ్రామ పంచాయితీ సర్పంచులకు నెలకు రూ.600/-ల చొప్పున ఆనరోరియం చెల్లింపుకై అర్హత ఉన్నది. పై ఆదేశాలకు వ్యతిరేకంగా, కేతన్నకొండ గ్రామ పంచాయితీ సర్పంచికి, క్రమ విరుద్ధముగా, నెలకు రూ.1000/-ల చొప్పున ఆనరోరియం చెల్లించినందున, రూ.10,000/- అధికంగా చెల్లింప బడినది.

| వోచరు నెం. తేది | చెల్లించిన ఆనరేరియం. | అర్హత ఉన్న ఆనరేరియం | అధిక చెల్లింపు |
|---|---|---|---|

| | రూ. | రూ. | రూ |
|---|---|---|---|
| 12 / 07-04-2003 | 1,000/- | 600/- | 400/- |
| 121 / 28-07-2003 | 3,000/- | 1,800/- | 1,200/- |
| 159 / 08-09-2003 | 2,000/- | 1,200/- | 800/- |
| 181 / 03-10-2003 | 1,000/- | 600/- | 400/- |
| 215 / 18-12-2003 | 2,000/- | 1,200/- | 800/- |
| 288 / 05-02-2004 | 2,000/- | 1,200/- | 800/- |
| 55 / 28-06-2002<br>01/2002 to 04/2002 | | | 1,600/- |
| 56 / 28-06-2002 | 1,000/- | 600/- | 400/- |
| 94 / 08-08-2002 | 2,002/- | 1,200/- | 800/- |
| 125 / 02-10-2002 | 2,000/- | 1,200/- | 800/- |
| 158 / 04-12-2002 | 2,000/- | 1,200/- | 800/- |
| 185 / 09-01-2003 | 1,000/- | 1,200/- | 400/- |
| 225 / 14-03-2003 | 2,000/- | 1,200/- | 800/- |
| | | **మొత్తము** | **10,000/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13)

21.5.6. **గ్రామ పంచాయితీ- మందగిరి- కర్నూలు జిల్లా.**

**పనులు- పనుల నిర్మాణాలలో రెండుమార్లు చెల్లింపులు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.9,661/-లు.**

| | |
|---|---|
| పని పేరు | శ్రీనివాస నగర్ కాలనీ లో కల్వర్టు నిర్మాణము |
| అంచనా | రూ. 20,000/- |
| మెజరుమెంటు పుస్తకము నెం. | 851ఎ/పేజీలు. 47 నుండి 49 వరకు |
| కాంట్రాక్టరు పేరు | నరసింహ మూర్తి |

| **చెల్లింపు వివరములు** |
|---|

| | |
|---|---|
| టి.వి.డబ్ల్యు.డి | రూ. 9,662/- |
| పి.ఎస్ | (+) రూ.. 531/- |
| | **రూ. 10,193/-** |
| **తగ్గింపులు** | |
| పి.ఎస్ | రూ. 531/- |
| ఐ.టి | రూ.193/- |
| | రూ. 28/- |
| | (-) 752/- |
| | **9,441/-** |

చెక్కు నెం: 627260/31-03-2000 ద్వారా రూ.9,441/-లు చెల్లింప బడినవి.
4 సంవత్సరముల తదుపరి పై పని నిమిత్తము వోచరు నెం: 142/03-12-2003 ద్వారా రూ.9,661/-లు మరల చెల్లించ బడినవి.
(ఎస్.జి.ఆర్.వై. నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(2))

## 14. వృధా ఖర్చులు

22.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్ లోని 3 వ పరిశ్చేదం తో పాటు స్థానిక సంస్థల నిధులకు ఖర్చు చేయడం పై ప్రభుత్వం వివిధ ఆదేశాలను జారీ చేసినప్పటికి ఆడిటులో ఈ క్రింది విధంగా గుర్తించడమయినది. పబ్లికు నిధుల నుండి ఏదైన ఖర్చు చేసేటపుడు లేదా చేయుటానికి అధికారులిచ్చేటపుడు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆర్థిక జీత భత్య సూత్రాలను ఉల్లంఘించ కుండా చూడాలి. స్వంత పైకాన్ని ఖర్చు చేయడంలో పాటించే సాధారణ కుశలతనే తన నియంత్రణలో గల ప్రభుత్వ నిధులను ఖర్చు చేయటంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించాలి. అయితే, స్థానిక సంస్థల నిధులను కొన్ని సమయాలలో సదరు సూత్రాలను పాటించకుండ వినియోగించడం వల్ల, వృధా వ్యయం జరుగుతున్నది. సంబంధిత స్థానిక సంస్థలలో 2003-04 సంవత్సరపు ఆడిటు నివేదికలలో నియంత్రింప తగిన, అసాధారణ, సరయిన పథతి ప్రకారము ఖర్చు చేయనీ, కొన్ని కేసులను ఈ క్రింద వివరించడమయింది.

22.2. వృధా ఖర్చులకు సంబంధించిన క్రోడీకరించిన పట్టిక నెం: 9(14) నివేదిక తో జతపరచబడినది. దీన్నుంచి, రూ.331.26 లక్షల మొత్తానికి, వృధా ఖర్చులకు సంబంధించిన అభ్యంతరములు లేవనెత్తినట్లుగా గమనింపగలము.

22.3 వృధా చేసిన మొత్తాలకు సంబంధించి వర్గీకరించి ఆడిటు నివేదికలలో లేవనెత్తిన కొన్ని అట్టి అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

1. **<u>పలు అంశాలను ప్రకటించు నిమిత్తం చేసిన వ్యయము:</u>**

ప్రజా నిధులను ప్రకటన ఖర్చులకు, ఫేర్ వెల్ మీటింగులకు, స్వాగత సత్కారాలకు, సానుభూతి సందేశాలకు, పడానీ విరమణ శుభా కాంక్షలకు, మొదలైన వాని నిమిత్తం చేసిన అన్ని ఖర్చులను ఆడిటు నందు అభ్యంతరపరచబడినవి. పై అంశాలలో ఒక్కటి కూడ, పరిపాలనకు అవసరమైనది లేదు అందువలన వృధాగా ఖర్చు చేయడం/ ప్రజా నిధులను సక్రమముగా వినియోగించక పోవడం అవుతుంది.ఈ సంస్థల ఖర్చులు చాలా వరకు, వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ దిన పత్రికల లో నియత కాలిక ప్రకటనల ద్వారా ప్రచార నిమిత్తం ఖర్చు చేయబడుచున్నవి. రాష్ట్ర అభివృద్ధిని గురించిన ప్రచారమున్నకై ప్రభుత్వములో దీనికి ప్రత్యేకముగా సమాచారము మరియు ప్రజా సంబంధాల శాఖ ఉండగా, పై అంశాల్లకై ఈ సంస్థలు ఖర్చు చేయుటకు వీలు లేదు.కొన్ని విధి నిర్వహణలకు సంబంధించిన కార్యక్రమాల్లపై చెల్లింపులు ఉండగా, కొన్ని గ్రామ పంచాయితీలు కూడ, వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రచార నిమిత్తం, జిల్లా పరిధిలోని దినపత్రికలలో, దాదాపు వార్షిక ఆదాయం లో 5%, ఖర్చు చెయబడుచున్నవి.పలు సంస్థలు పెద్ద మొత్తాలలో చేసిన వృధా ఖర్చుల నుంచి కొన్నింటిని క్రింద వివరించిన పట్టికలో ఖర్చు చేసిన వివరములు సంస్థ వారీగా తెలుపబడినవి.

| క్ర.సం | సంస్థ పేరు మరియు జిల్లా | ఖర్చు వివరములు | ఖర్చు చేసిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|
| **జిల్లా పరిషత్తులు** | | | | |
| 1 | నల్గొండ | పండుగ అభినందనల ప్రచారపు ఖర్చులు | 5,000/- | 6 (4) ఎస్.జి.ఆర్.వై |
| 2 | నల్గొండ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 79,410/- | 12 (2) జి.ఎఫ్ |
| 3 | విజయ నగరం | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 1,12,700/- | 19 (II) జి.ఎఫ్ |

| | | | | |
|---|---|---|---|---|
| 4 | ఏలూరు, పశ్చిమ గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 71,410/- | 17 జి.ఎఫ్. |
| 5 | ఏలూరు, పశ్చిమ గోదావరి | ఎస్.జి.ఆర్.వై.అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 64,000/- | 7 (c) ఎస్.జి.ఆర్. వై |
| 6 | చిత్తూరు, చిత్తూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 37,000/- | - |
| | | **మొత్తము** | **3,69,520/-** | |
| | | **మండల పరిషత్తులు** | | |
| 7 | పరవాడ, విశాఖపట్టణం | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 17,395/- | 28 |
| 8 | పరవాడ, విశాఖపట్టణం | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 8,000/- | 29 |
| 9 | కడియం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన ఛార్జీలు | 69,450/- | 12 |
| 10 | రాజోలు, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 13,975/- | 12 |
| 11 | అనపర్తి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 56,720/- | 10 |
| 12 | ఐ. పోలవరం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 61,875/- | 11 |
| 13 | ప్రత్తిపాడు, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 33,600/- | 12 |
| 14 | కిర్లంపూడి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 66,775/- | 12 |

| | | | | |
|---|---|---|---|---|
| 15 | అమలాపురం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 47,990/- | 13 |
| 16 | యు. కొత్తపల్లి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 55,100/- | 12 |
| 17 | గొల్లప్రోలు, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 54,650/- | 12 |
| 18 | మండపేట, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 6,000/- | 12 |
| 19 | మామిడికుదురు, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 56,955/- | 12 |
| 20 | యేలేశ్వరం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 20,400/- | 12 |
| 21 | తొండంగి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 43,000/- | 13 |
| 22 | పిఠాపురం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 64,650/- | 11 |
| 23 | సఖినేటిపల్లి, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 42,252/- | 11 |
| 24 | తాళ్ళరేవు, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 31,650/- | 11 |
| 25 | ఆత్రేయపురం, తూర్పు గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 48,825/- | 11 |

| | | | | |
|---|---|---|---|---|
| 26 | పెదవేగి, పశ్చిమ గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 9,900/- | 15 |
| 27 | పెంటపాడు, పశ్చిమ గోదావరి | సంవత్సర శుభాకాంక్షల ప్రకటన ఛార్జీలు | 2,500/- | 17 |
| 28 | భీమవరం, పశ్చిమ గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 14,000/- | 10 |
| 29 | యిరగవరం, పశ్చిమ గోదావరి | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 6,250/- | 13 |
| 30 | మంగలగిరి, గుంటూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 28,000/- | 10 |
| 31 | వెల్దుర్తి, గుంటూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 6,325/- | 9 |
| 32 | చీమకుర్తి, ప్రకాశం | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 38,000/- | 6 |
| 33 | లింగసముద్రము, ప్రకాశం. | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 20,670/- | 8 |
| 34 | వాకాడు, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 9,650/- | 21 |
| 35 | నాయుడుపేట, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 29,000/- | 23 |
| 36 | ఓజ్లీ, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 8,550/- | 19 |
| 37 | సూళ్ళూరుపేట, | అభివృద్ధి కార్యక్రమాల | 19,890/- | 18 |

| | | | | |
|---|---|---|---|---|
| | నెల్లూరు | ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | | |
| 38 | వెంకటగిరి, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 9,500/- | 12 |
| 39 | తాడ, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 9,250/- | 16 |
| 40 | టి.పి.గూడూరు, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 7,000/- | 13 |
| 41 | కోవూరు, నెల్లూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 7,600/- | 14 |
| 42 | సాదం, చిత్తూరు | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 4,300/- | 10 |
| 43 | పాట్లూరు, అనంతపురం. | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 13,300/- | 11 |
| 44 | సోమనాదిపల్లి, అనంతపురము | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 8,200/- | 16 |
| 45 | ఆలూర్, కర్నూల్ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 10,500/- | 12 |
| 46 | పత్తికొండ, కర్నూల్ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 10,340/- | 11 |
| 47 | అనుముల, నల్గొండ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 21,030/- | 17 |
| 48 | దమ్మపేట, ఖమ్మం | అభివృద్ధి కార్యక్రమాల | 8,500/- | 5 |

| | | | | |
|---|---|---|---|---|
| | | ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | | |
| 49 | అశ్వారావు పేట, ఖమ్మం | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 2,475/- | 8 |
| 50 | కోహెద, కరీం నగర్ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 5,000/- | 23 |
| 51 | సిరిసిల్ల, కరీం నగర్ | అభివృద్ధి కార్యక్రమాల ప్రకటన కొరకు ప్రచారపు ఖర్చులు | 3,750/- | 8 |
| 52 | బచ్చన్నపేట, వరంగల్ | గ్రామ స్వరాజ్యం ప్రత్యేక అభినందనల ప్రకటన ఖర్చుల నిమిత్తం - మొత్తము అభ్యంతర పరచడమైనది. | 6,000/- | 8 |
| | | **మొత్తము** | **11,18,742/-** | |
| **గ్రామ పంచాయితీలు** | | | | |
| 53 | టెక్కలి, శ్రీకాకుళం | సాధించిన వాని ప్రచారం. | 22,080/- | 18 జి.ఎఫ్ |
| 54 | అమలాపురం, తూర్పు గోదావరి | సాధించిన వాని ప్రచారం. | 26,479/- | 16 జి.ఎఫ్ |
| 55 | ఆంగల్లు, చిత్తూరు | సాధించిన వాని ప్రచారం. | 36,800/- | 2 జి.ఎఫ్ |
| 56 | వనములదిన్నె, చిత్తూరు | సాధించిన వాని ప్రచారం. | 29,000/- | 2 జి.ఎఫ్ |
| 57 | ఖాజీపేట, కడప | సాధించిన వాని ప్రచారం. | 27,100/- | 21 జి.ఎఫ్ |
| 58 | అమరాపురము, అనంతపురము | సాధించిన వాని ప్రచారం. | 17,600/- | 7 జి.ఎఫ్ |
| 59 | గుడిబండ, అనంతపురము | సాధించిన వాని ప్రచారం. | 12,000/- | 8 జి.ఎఫ్ |

| | | | | |
|---|---|---|---|---|
| 60 | మదకసిర, అనంత పురము | సాధించిన వాని ప్రచారం. | 800/- | 7 జి.ఎఫ్ |
| 61 | నందికొట్కూర్, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 1,07,905/- | 13 జి.ఎఫ్ |
| 62 | గోనెగండ్ల, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 30,450/- | 8 జి.ఎఫ్ |
| 63 | మందగిరి, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 38,800/- | 11 జి.ఎఫ్ |
| 64 | నందవరం, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 3,940/- | 10 జి.ఎఫ్ |
| 65 | గోనవరం, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 13,700/- | 3 జి.ఎఫ్ |
| 66 | ఆళ్ళగడ్డ, కర్నూలు | సాధించిన వాని ప్రచారం. | 6,095/- | 13 జి.ఎఫ్ |
| 67 | కొశిగి, మహబూబ్ అగర్ | సాధించిన వాని ప్రచారం. | 29,250/- | 15 జి.ఎఫ్ |
| 68 | కల్వకుర్తి, మహబూబ్‌నగర్ | సాధించిన వాని ప్రచారం. | 27,425/- | 26 జి.ఎఫ్ |
| 69 | మక్దూమ్పుర్, మెదక్ | సాధించిన వాని ప్రచారం. | 3,000/- | జి.ఎఫ్ |
| 70 | బోగోలు, నెల్లూరు | సాధించిన వాని ప్రచారం. | 2,460/- | 8 జి.ఎఫ్ |
| 71 | రేబాల, నెల్లూరు | సాధించిన వాని ప్రచారం. | 6,000/- | 8 జి.ఎఫ్ |
| 72 | అల్లూర్, నెల్లూరు | సాధించిన వాని ప్రచారం. | 11,400/- | 7 జి.ఎఫ్ |
| | | **మొత్తము** | **4,52,284/-** | |

**15. పలు సందర్భాలలో లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ వివరములు**

23.1. ఆడిటు అనుక్రమంలో, పలు సందర్భాలలో లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ వివరములు గమనింపబడినవి. అట్టి కొన్ని గనించిన విషయములు క్రింద వివరింపబడినవి.

23.2. పలు సందర్భాలలో లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ వివరములకు సంబంధించిన క్రోడీకరించిన పట్టిక నెం:9(15) ను నివేదికతో జతపరచబడినది. దీన్నుంచి, ఈ ఏడాది, రూ.139.12 లక్షలతో ప్రమేయం గల 492 అభ్యంతరములను లేవనెత్తడమైనది.

23.3.1. **<u>జిల్లా పరిషత్తు- అనంత పురము జిల్లా.</u>**

**<u>మునుపటి సంవత్సరపు ముగింపు నిల్వలను ఈ సంవత్సరపు ప్రారంభ నిలవలుగా తీసుకు రాక పోవడం- రూ.1,22,54,570/-లు.</u>**

2002-03 సంవత్సరమునకు రూ.1,22,54,570/-లను ముగింపు నిల్వగా చూపబడినది, కానీ, కానీ, ఆ మొత్తాన్ని, 2003-04 నగదు పుస్తకపు ప్రారంభ నిల్వగా తీసుకు రాలేదు. పై లోపానికి కారణములు ఆడిటుకు తెలియ పరచ లేదు.

(ఇంజినీరింగు, సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 18)

23.4.1. **<u>మండల పరిషత్తు- నందలూరు- కడప జిల్లా.</u>**

**<u>డ్రా చేసిన మొత్తము- నగదు పుస్తకము నందు ఖర్చు వివరములు నమోదు చేయక పోవడం- రూ. 74,640/-లు.</u>**

2003-04 సంవత్సరము నందు రూ.74,640/-లు సాధారణ నిధుల నుండి డ్రా చేయ బడినది. (చెక్కుల నెం: 628950/తేది27-06-2003 (రూ.30,000), 628951/తేది 04-07-2003 (రూ.30,000/-), 428984/ తేది 10-02-2004 (రూ.14,640/-) ద్వారా). కానీ, సాధారణ నిధుల నగదు పుస్తకము నందు ఖర్చు వివరములు నమోదు చేయలేదు.

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 14)

23.4.2. **<u>మండల పరిషత్తు- ఉరవకొండ- అనంతపురము జిల్లా.</u>**

**<u>మెటీరియల్ (కుట్టు మిషన్ల) కొనుగోలు- స్టాకు రిజిష్టరులో సక్రమముగా నమోదు చేయక పోవడం- రూ.8,250/-లు.</u>**

రూ.99,000/-లు డ్రా చేసి, ఒక్కొక్కటి రూ.2,750/-ల చొప్పున, 36 కుట్టు మిషన్లు కొనుగోలు నిమిత్తం చెల్లించబడినది, కానీ, 33 కుట్టు మిషన్లను మాత్రమే స్టాకు రిజిష్టరులో లెక్క లోనికి తీసుకొన బడినది. మిగిలిన 3 కుట్టు మిషన్లు రిజిష్టరులో నమోదు చేయనందున, 3 కుట్టు మిషన్లు లెక్క లోనికి తీసుకొనక పోవడం, ఫలితంగా రూ.8,250/-ల నష్టం వాటిల్లినది.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 21)

## <u>16. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు</u>

24.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం-1 లోని ఆర్టికల్ 211-ఎ లోని ఆదేశాల ప్రకారము నిర్దేశించిన నమూనాలో ఆడిటు ఆధికారిచే ధృవీకరించిన వినియోగ ధృవీకరణ పత్రములను పంపడం గ్రాంటు అందుకొన్న అధికారి బాధ్యత. కానీ, కొన్ని జిల్లాలలో పలు పంచాయితీ రాజ్ సంస్థల నుండి వినియోగ ధృవీకరణ పత్రములు పెండింగు ఉన్నట్లుగా ఆడిటు నందు గమనించబడినది. వినియోగ ధృవీకరణ పత్రములను సమర్పించకపోవడం అనేది, సంబంధిత సంస్థలకు, తదుపరి గ్రాంటు మంజూరు విషయంలో ఆవరోధం అవుతుంది.అట్టి కొన్ని కేసులు క్రింద తెలుపబడినవి. ని

**జిల్లా పరిషత్తులు**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న యు.సి లు | నిమగ్నమైన మొత్తము (రూ.లక్షలలో) |
|---|---|---|---|
| 1 | ఆదిలాబాదు | 2 | 96.21 |
| 2 | చిత్తూరు | 3 | 25.32 |
| 3 | ఖమ్మం | 8 | 132.84 |
| 4 | కృష్ణా | 4 | 50.73 |
| 5 | కర్నూలు | 2 | 14.08 |
| 6 | మహబూబ్ నగర్ | 1 | 0.43 |
| 7 | రంగా రెడ్డి | 4 | 0.92 |
| | **మొత్తము** | **24** | **320.53** |

**మండల పరిషత్తులు**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న యు.సి లు | నిమగ్నమైన మొత్తము (రూ.లక్షలలో) |
|---|---|---|---|
| 1 | అనంతపురము | 239 | 6202.41 |
| 2 | తూర్పు గోదావరి | 30 | 10.91 |
| 3 | కడప | 60 | 0.37 |
| 4 | కరీం నగర్ | 32 | 2.44 |
| 5 | ఖమ్మం | 42 | 2.41 |
| 6 | కృష్ణా | 92 | 6533.70 |
| 7 | కర్నూలు | 63 | 13.01 |

| | | | |
|---|---|---|---|
| 8 | మహబూబ్ నగర్ | 56 | 0.79 |
| 9 | వరంగల్ | 44 | 5.02 |
| 10 | పశ్చిమ గోదవరి | 48 | 0.08 |
| | **మొత్తము** | **706** | **12771.14** |

**గ్రామ పంచాయితీలు**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న యు.సి లు | నిమగ్నమైన మొత్తము (రూ.లక్షలలో) |
|---|---|---|---|
| 1 | చిత్తూరు | 20 | 22.20 |
| 2 | కర్నూలు | 14 | 50.63 |
| 3 | నెల్లూరు | 5 | 2.86 |
| 4 | శ్రీకాకుళం | 2 | 0.06 |
| | **మొత్తము** | **41** | **75.75** |

## 17. పెండింగు లో ఉన్న సర్ఛార్జి చేసిన మొత్తాల వసూలు

25.1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లోని సెక్షను 10 మరియు ప్రభుత్వ ఉత్తర్వు నెం: 130 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 08-09-2000 లో జారీ చేసిన రాష్ట్ర ఆడిటు శాఖ నిబంధనలలోని 9 వ

నిబంధన ప్రకారము, పలు స్థానిక నిధులకు నష్టం కలగడానికి బాధ్యులైన వారిపై సర్ఛార్జ్ చేయగల అధికారం రాష్ట్ర ఆడిటు శాఖ సంచాలకులు కలిగియున్నారు. ఆ విధంగానే రాష్ట్ర ఆడిటు శాఖ సంచాలకులు సర్ఛార్జి సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారు.

25.2. ఒక సారి సర్ఛార్జి సర్టిఫికేటు జారీ చేసిన తరువాత సర్ఛార్జి చేయబడిన వ్యక్తి అది అందుకొన్న 60 రోజులలోగా సదరు మొత్తాన్ని జమ చేయడం లేదా ప్రభుత్వమునకు సంబంధిత విషయమై వివరణ ఇవ్వాలి.

25.3. సర్ఛార్జి చేయబడిన వ్యక్తి సదరు మొత్తాన్ని జమ చేయక లేదా ప్రభుత్వమునకు వివరణ ఇవ్వకుండా ఉన్న పక్షంలో సర్ఛార్జి చేసిన సర్టిఫికేట్లను, సర్ఛార్జి చేసిన అధికారి, సంబంధిత జిల్లా కలెక్టరుకు భూమి శిస్తు బకాయిలు వసూలు చేసే విధంగా వసూలు చేయడానికై తగు చర్య నిమిత్తము పంపవలసి ఉంటుంది.

25.4. 2003-04 సంవత్సరమునకు, ఆడిటు పూర్తి అయ్యేనాటికి క్రింద చూపిన (సంస్థ వారీగా) సర్ ఛార్జి చేయబడిన మొత్తములు పెండింగు లో ఉన్నాయి.

<u>జిల్లా పరిషత్తులు</u>

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న సర్ఛార్జి సర్టిఫికేటు ల వసూలు | నిమగ్నమైన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | అనంతపురము | 25 | 1,16,996/- |
| 2 | తూర్పు గోదావరి | 5 | 37,975/- |
| 3 | గుంటూరు | 3 | 7,452/- |
| 4 | ఖమ్మం | 17 | 1,51,304/- |
| 5 | కృష్ణా | 1 | 22,844/- |
| 6 | కర్నూలు | 3 | 8,080/- |
| 7 | మహబూబ్ నగర్ | 5 | 69,434/- |
| 8 | నల్గొండ | 1 | 3,955/- |
| 9 | నెల్లూరు | 15 | 1,17,498/- |
| 10 | ప్రకాశం | 29 | 2,13,579/- |
| 11 | రంగా రెడ్డి | 1 | 2,663/- |
| 12 | శ్రీకాకుళం | 1 | 10,854/- |
| 13 | విశాఖపట్టణం | 7 | 96,436/- |
| 14 | విజయ నగరం | 12 | 2,03,196/- |

| | | | |
|---|---|---|---|
| 15 | వరంగల్ | 6 | 24,594/- |
| | **మొత్తము** | **131** | **10,86,860/-** |

<u>మండల పరిషత్తులు</u>

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న సర్చార్జి సర్టిఫికేటు ల వసూలు | నిమగ్నమైన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | ఆదిలాబాదు | 10 | 20,959/- |
| 2 | అనంతపురము | 48 | 10,29,457/- |
| 3 | చిత్తూరు | 26 | 2,70,743/- |
| 4 | తూర్పు గోదావరి | 83 | 7,98,533/- |
| 5 | గుంటూరు | 14 | 88,753/- |
| 6 | కడప | 4 | 64,924/- |
| 7 | కరీం నగర్ | 8 | 21,692/- |
| 8 | ఖమ్మం | 7 | 1,44,509/- |
| 9 | కృష్ణా | 33 | 2,30,983/- |
| 10 | కర్నూలు | 36 | 2,09,186/- |
| 11 | మెదక్ | 32 | 1,67,242/- |
| 12 | నల్గొండ | 13 | 90,034/- |
| 13 | నెల్లూరు | 33 | 7,36,703/- |
| 14 | నిజామాబాదు | 17 | 1,28,098/- |
| 15 | ప్రకాశం | 22 | 89,018/- |
| 16 | రంగా రెడ్డి | 27 | 6,80,384/- |
| 17 | శ్రీకాకుళం | 7 | 19,103/- |
| 18 | విశాఖపట్టణం | 47 | 1,35,401/- |

| | | | |
|---|---|---|---|
| 19 | విజయ నగరం | 37 | 1,62,939/- |
| 20 | వరంగల్ | 30 | 1,26,537/- |
| 21 | పశ్చిమ గోదావరి | 36 | 1,13,359/- |
| | **మొత్తము** | **570** | **53,28,557/-** |

<u>గ్రామ పంచాయితీలు</u>

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పెండింగు ఉన్న సర్ఛార్జి సర్టిఫికేటు ల వసూలు | నిమగ్నమైన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | ఆదిలాబాదు | 329 | 51,09,699/- |
| 2 | అనంతపురము | 20320 | 16,99,59,096/- |
| 3 | చిత్తూరు | 11487 | 10,66,76,813/- |
| 4 | తూర్పు గోదావరి | 12386 | 4,67,84,915/- |
| 5 | గుంటూరు | 17073 | 13,52,55,681/- |
| 6 | కడప | 14647 | 10,70,78,524/- |
| 7 | కరీం నగర్ | 282 | 4,14,224/- |
| 8 | ఖమ్మం | 1835 | 93,77,389/- |
| 9 | కృష్ణా | 4746 | 3,51,84,929/- |
| 10 | కర్నూలు | 19246 | 24,10,81,683/- |
| 11 | మహబూబ్ నగర్ | 50 | 4,02,802/- |
| 12 | మెదక్ | 302 | 19,85,378/- |
| 13 | నల్గొండ | 74 | 13,25,732/- |
| 14 | నెల్లూరు | 16787 | 11,69,34,401/- |
| 15 | నిజామాబాదు | 465 | 10,47,546/- |
| 16 | ప్రకాశం | 21949 | 15,47,47,965/- |

| | | | |
|---|---|---|---|
| 17 | రంగా రెడ్డి | 883 | 1,18,55,441/- |
| 18 | శ్రీకాకుళం | 14748 | 2,01,41,277/- |
| 19 | విశాఖపట్టణం | 5681 | 3,22,69,322/- |
| 20 | విజయ నగరం | 1535 | 75,07,104/- |
| 21 | వరంగల్ | 1432 | 17,45,520/- |
| 22 | పశ్చిమ గోదావరి | 3390 | 4,32,39,112/- |
| | **మొత్తము** | **169647** | **1,25,01,24,553/-** |

**18.ఇతరములు.**

26.1.1. **జిల్లా పరిషత్తు- కాకినాడ- తూర్పు గోదావరి జిల్లా.**

**వసూలు చేసిన రుణాలు ఎక్కువ వడ్డీ రాబట్టుకొనుటకై స్వల్ప కాలపు డిపాజిట్టు చేయకుండా, సబ్ ట్రెజరీ లో నిరర్థకముగా ఉంచడం- నష్టాన్ని వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.21,315/-లు.**

వార్షిక లెక్కలు మరియు ట్రెజరీ పాసు పుస్తకము లను పరిశీలించగా, లోను తీసుకొన్న వారి నుండి 2003-04 సంవత్సరము నందు రూ.60, 00,572/-లు వసూలు చేయబడడం గమనింప బడినది.

ప్ర.ఉ.నెం: 685 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తేది 28-12-1989 లోని ఆదేశాల ప్రకారము, తూర్పు గోదావరి జిల్లా, జిల్లా పరిషత్తు, ప్రభుత్వమునకు, రుణము పూర్తిగా జమ చేసే వరకు, ప్రతిసంవత్సరము మార్చి 31న, ఆ సంవత్సరపు వసూలు చేసిన రుణాల వాయిదాలతో పాటుగా, 8% వడ్డీ జమ చేయ వలసి ఉంది. అంతేగాక, ఈ మొత్తాలను జాతీయ బ్యాంకులలో ఎక్కువ వడ్డీ రాబట్టుకొనుటకై స్వల్ప కాలపు డిపాజిట్టు చేయుటకు జిల్లా పరిషత్తులకు ప్రత్యేకముగా అనుమతించినది.

ఈ సంవత్సరములో, వసూలైన రూ.60,00,572/-ల మొత్తము లో, పట్టిక లో వివరించినట్లుగా ఎగ్జిక్యూటివ్ అధికారులు జాతీయ బ్యాంకులలో డిపాజిట్టు చేయుటకై తగు చర్య తీసుకొనకుండా, సబ్ ట్రెజరీ లో నిరర్థకముగా ఉంచడం వలన, రూ.21,315/-లు నష్టం భరించ వలసి వచ్చినది.

పై నష్టము రూ.21,315/-లు దీనికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేయవలసినది.

**2003-04 సంవత్సరములో జిల్లా ట్రెజరీ లో నిరర్థకముగా ఉంచబడిన వసూలు చేసిన రుణాలు**

| నెల | వసూలు రూ. | ప్రభుత్వమునకు చెల్లించిన వడ్డీ | వసూలు చేసిన మొత్తము (ప్రోగ్రెసివ్ టోటల్) రూ. |
|---|---|---|---|
| 04/2003 | 18,419/- | | 18,419/- |
| 05/2003 | 38,456/- | | 56,875/- |
| 06/2003 | 50,237/- | | 1,07,112/- |
| 07/2003 | 39,539/- | | 1,46,651/- |
| 08/2003 | 41,123/- | | 1,87,774/- |
| 09/2003 | 66,197/- | | 2,53,971/- |
| 10/2003 | 19,226/- | | 2,73,197/- |
| 11/2003 | 19,226/- | | 2,92,423/- |
| 12/2003 | 98,035/- | | 3,90,458/- |
| 01/2004 | 20,300/- | | 4,10,758/- |
| 02/2004 | 48,342/- | | 4,59,100/- |
| 03/2004 | 1,41,472/- | | 6,00,572/- |
| | **6,00,572/-** | | **31,97,310/-** |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(1))

26.1.2**. జిల్లా పరిషత్తు- కాకినాడ- తూర్పు గోదావరి జిల్లా.**

**రుణ నిధులు- 2003-04 సంవత్సరమునకు కాకినాడ జిల్లా పరిషత్తు రుణాలు- గృహ నిర్మాణ అడ్వాన్సు- అధికంగా రుణము మంజూరు.**

రుణముల లెడ్జరు పరిశీలించగా, గృహ నిర్మాణ అడ్వాన్సు మంజూరు.చేసిన క్రింది కేసులలో ప్ర.ఉ.నెం: 122 ఆర్థిక మరియు ప్రణాళిక తేది 20-08-1999 ప్రకారము, అడ్వాన్సు హెచ్చింప చేసినారు. కానీ, అప్పటికే మంజూరు చేయబడిన రుణాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు. ముందు సంవత్సరములలో అభ్యంతరములు లేవనెత్తినప్పటికిని, ముఖ్య కార్య నిర్వహణాధికారిచే హెచ్చించిన రుణం ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా, మంజూరు చేయ బడినవి. కనుక, హెచ్.బి.ఎ. రూల్స్ లోని 6(ఎ) మరియు ప్ర.ఉ. నెం: 259 ఆర్థిక మరియు సి.పి.ఎల్.తేది 30-09-81 ప్రకారము, సదరు వ్యక్తులకు చెల్లించిన అధిక రుణాలను, అవి వసూలు చేసే తేదీ వరకు వడ్డీ తో సహావసూలు చేయవలెను.

1. సీ్ర ఎన్. లక్ష్మీ నారాయణ, సీనియరు అసిస్టెంటు- లోను మొత్తము రూ.1,25,000/-లు నుండి రూ.3,00,000లకు హెచ్చింప బడినది.- మిగిలిన లోను మొత్తము రూ.1,55,000/-ల తో పాటు అపరాధ రుసుము రూ.36,972/-లు వసూలు చేయ వలసినది.

| | |
|---|---|
| **రూ. 50,000/- -25-02-2002 నుండి 30-09-2004 వరకు - 50000X12.75X45 నెలలు 4 రోజులు /1200** | **రూ.24,083/-** |
| **రూ.. 25,000/- 10-05-2002 నుండి 30-09-2004 వరకు- 25000X12.75X19 నెలలు 21 రోజులు /1200** | **రూ. 5,320/-** |
| **రూ. 25,000/- 09-10-2003 నుండి 30-09-2004 వరకు- 25000 X12.75X11 నెలలు 22 రోజులు /1200** | **రూ. 3,114/-** |
| **రూ.. 30,000/- 27-01-2004 నుండి 30-09-2004 వరకు- 30000X12.75X8 నెలలు 4 రోజులు /1200** | **రూ. 2,593/-** |
| **రూ. 25,000/- 01-03-2003 నుండి 30-09-2004 వరకు- 25000X12.75X7 నెలలు /1200** | **రూ. 1,862/-** |
| మొత్తము | రూ. 36,972/- |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(3))

2. శ్రీ. ఇబ్రహీం జానిలాల్, జూనియరు అసిస్టెంటు- లోను మొత్తము రూ.1,25,000/-లు నుండి రూ.3,00,000లకు హెచ్చింప బడినది.- మిగిలిన లోను మొత్తము రూ.1,000/-ల తో పాటు అపరాధ రుసుము రూ.351/-లు వసూలు చేయ వలసినది.

| | |
|---|---|
| **25-02-2002 నుండి 31-07-2002 వరకు 1000 X 12.75 X 6 నెలలు 4 రోజులు / 12 అపరాధపు వడ్డీ** | **రూ. 74/-** |
| **8/2002 నుండి 12/2002 వరకు 1000X12.75X17 నెలలు / 12** | **రూ. 181/-** |
| **1000X12.75X6 నెలలు 4 రోజులు / 12** | **రూ. 96/-** |
| మొత్తము | రూ. 351/- |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(4))

3. శ్రీ.బి.విశ్వేశ్వర రావు, జూనియరు అసిస్టెంటు- లోను మొత్తము రూ.1,25,000/-లు నుండి రూ.3,00,000లకు హెచ్చింప బడినది.- మిగిలిన లోను మొత్తము రూ.49,930/-ల తో పాటు అపరాధ రుసుము రూ.16,521/-లు వసూలు చేయ వలసినది.

| | |
|---|---|
| **25-02-2002 నుండి 31-07-2002 వరకు 49930 X 12.75 X 6 నెలలు 4 రోజులు /12 అపరాధపు వడ్డీ** | **రూ. 3,258/-** |
| **8/2002 to 12 / 2003 49930 X 12.75 X 16 నెలలు/ 12** | **రూ. 8,488/-** |
| **49930 X 12.75 X 9s / 12** | **రూ. 4,779/-** |
| మొత్తము | రూ. 16,521/- |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(5))

4.శ్రీ బి. హరి కృష్ణ, సీనియరు అసిస్టెంటు- లోను మొత్తము రూ.1,25,000/-లు నుండి రూ.3,00,000లకు హెచ్చింప బడినది.- మిగిలిన లోను మొత్తము రూ.1,75,000/-ల తో పాటు అపరాధ రుసుము రూ.82,435/-లు వసూలు చేయ వలసినది.

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(6))

| | |
|---|---|
| **03/2000 నుండి 11/2000 వరకు 25000 X 12.75 X 09/1200 అపరాధపు వడ్డీ** | **రూ. 2,391/-** |
| **12/2000 నుండి 03/2001 వరకు 45875 X 12.75 X 4/1200 అపరాధపు వడ్డీ** | **రూ. 1,950/-** |
| **4/2001 నుండి 8/2001 వరకు 175000 X 12.75 X 5/1200 అపరాధపు వడ్డీ** | **రూ. 9,297/-** |
| **9/2001 నుండి 8/2002 వరకు 175000 X 12.75 X1 2/1200 అపరాధపు వడ్డీ** | **రూ. 22,313/-** |
| **175000 X 12.75 X 16/12001 /04to 9/04** | **రూ. 29,750/-** |
| **175000 X 12.75X9/1200** | **రూ 16,734/-** |
| మొత్తము | రూ. 82,435/- |

5.ఎన్.వి.రమణా రావు, సీనియరు అసిస్టెంటు- లోను మొత్తము రూ.1,25,000/-లు నుండి రూ.3,00,000లకు హెచ్చింప బడినది.- మిగిలిన లోను మొత్తము రూ.1,75,000/-ల తో పాటు అపరాధ రుసుము రూ.82,435/-లు వసూలు చేయ వలసినది.

| | |
|---|---|
| **03/2000 నుండి 11/2000 వరకు 25000 X 12.75 X 9/1200 అపరాధపు వడ్డీ** | **రూ. 2,391/-** |
| **12/2000 నుండి 03/2001 వరకు 45875 X 12.75 X 4/1200** | **రూ. 1,950/-** |

అపరాధపు వడ్డీ

| | |
|---|---|
| 04/2001 నుండి 08/2001 వరకు 175000 X 12.75 X 5/1200 అపరాధపు వడ్డీ | రూ. 9,297/- |
| 09/2001 నుండి 08/2002 వరకు 175000 X 12.75 X 12/1200 అపరాధపు వడ్డీ | రూ 22,313/- |
| 175000 X 12.75 X 16/1200 01/2004 నుండి 09/2004 వరకు | రూ 29,750/- |
| 175000 X 12.75 X 9/1200 | రూ. 16,734/- |
| మొత్తము | రూ. 82,435/- |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(7))

26.1.3 . **జిల్లా పరిషత్తు- కాకినాడ- తూర్పు గోదావరి జిల్లా.**

**రుణాలు- క్రమ రహిత మంజూరు ఉత్తర్వులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత.**

లోను లెడ్జరును పరిశీలించగా, క్రింద వివరించిన విధంగా, లోను మొత్తములోని కొంత భాగాన్ని క్రింది వ్యక్తులకు మంజూరు చేయ బడినది. కానీ, రుణ మంజూరీకి అవసరమైన షరతులు పూర్తి చేయ లేదు. రుణ మంజూరీ తదుపరి ఏప్రయోజనార్థము రుణము మంజూరు చేయబడినదో, దాని వినియోగపు ధృవీసరణ పత్రము, విధించిన సమయము లో, సదరు వ్యక్తుల నుండి పొందవలెను. కాని, సదరు వ్యక్తులు ఏ విధమైన పత్రములు సమర్పించనట్లుగా ఆడిటునందు గమనింప బడినది. కనుక సదరు వ్యక్తులు ఆ మొత్తాలను దుర్వినియోగ పరచినట్లుగా భావించవచ్చును.

కనుక, హెచ్.బి.ఎ. రూల్స్ లోని 6(ఎ) మరియు ప్ర.ఉ. నెం: 259 ఆర్థిక మరియు సి.పి.ఎల్.తేది 30-09-81 ప్రకారము, సదరు వ్యక్తులకు మంజూరు చేసిన రుణాలను ఏక మొత్తంగా అపరాధపు వడ్డీ తో సహావసూలు చేయవలెను.

| క్ర. సం. | దరఖాస్తుదారుని పేరు సర్వ శ్రీ/ శ్రీమతి. | మంజూరు చేసిన మొత్తము రూ. | మొదటి వాయిదా రూ. | రెండవ వాయిదా రూ. |
|---|---|---|---|---|
| 1 | కె.రాజా రావు, సీనియరు అసిస్టెంటు | 1,50,000/- | 37,500/- | 2,500/- |
| 2 | మహ్మద్.ఎన్.హెచ్.సాదని, సీనియరు అసిస్టెంటు | 1,25,000/- | 25,000/- | - |
| 3 | డి. సూర్యప్రకాశం, సూపరింటెండెంటు | 1,25,000/- | 20,000/- | - |
| 4 | సి.హెచ్. బాలయోగేశ్వర రావు | 1,25,000/- | 20,000/- | - |
| 5 | వి.రామారావు | 1,25,000/- | 30,000/- | - |
| 6 | కె.అప్పా రావు, జూనియరు అసిస్టెంటు | 1,25,000/- | 30,000/- | - |

| | | | | |
|---|---|---|---|---|
| 7 | సి.వెంకటేశ్వర రావు, సీనియరు అసిస్టెంటు | 1,50,000/- | 30,000/- | - |
| 8 | ఎం.మంగమ్మ, అటెండరు | 1,09,500/- | 25,000/- | - |
| 9 | ఎస్.హేముప్రసాదు, జూనియరు అసిస్టెంటు | 1,50,000/- | 37,500/- | 22,500/- |
| 10 | జి.శివరామకృష్ణయ్య, సీనియరు అసిస్టెంటు | 1,25,000/- | 30,000/- | - |
| 11 | పి.సత్యనారాయణ, డ్రైవరు | 1,00,000/- | 25,000/- | - |
| 12 | వై.అప్పా రావు, అటెండరు | 97,500/- | 24,000/- | - |
| 13 | కె.దేవరాజు, అటెండరు | 1,00,000/- | 25,000/- | - |
| 14 | ఎస్.ఎస్.బభవంద, జూనియరు అసిస్టెంటు | 1,24,500/- | 25,000/- | - |
| 15 | ఎల్.వి.ప్రసాదు, సీనియరు అసిస్టెంటు | 1,50,000/- | 37,500/- | - |
| 16 | షేక్. బాషా, అటెండరు | 1,00,000/- | 25,000/- | - |
| 17 | సి.హెచ్.దేవసహాయం, జూనియరు అసిస్టెంటు | 1,00,000/- | 25,000/- | - |
| 18 | జి.వి.ఎరోవర రావు, సీనియరు అసిస్టెంటు | 3,00,000/- | 75,000/- | - |
| 19 | పి.సోమరాజు, టైపిస్టు | 3,00,000/- | 75,000/- | - |
| 20 | ఐ.రత్న రాజు , సీనియరు అసిస్టెంటు | 2,50,000/- | 50,000/- | - |
| 21 | కె.వెంకటేశ్వర రావు, టైపిస్టు | 3,00,000/- | 75,000/- | 25,000/- |
| 22 | ఎస్.నాగేస్ బాబు, జూనియరు అసిస్టెంటు | 3,00,000/- | 75,000/- | - |
| 23 | వై.వి.సత్యనారాయణ | 1,50,000/- | 37,500/- | - |
| 24 | సి.హెచ్.మణి, సీనియరు అసిస్టెంటు | 3,00,000/- | 75,000/- | - |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10(9))

26.1.4. **జిల్లా పరిషత్తు- గుంటూరు జిల్లా**.

ప్రభుత్వ నిధులకు వాపసు చేసిన గృహ నిర్మాణపు అడ్వాన్సు- తక్కువ జమలు- రూ.5,07,713/- లు.ప్ర.ఉ.నెం:685 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (అకౌంట్స్.51) శాఖ తేది 20-12-1989 ప్రకారము, లోను తీసుకొన్న మొత్తాన్ని 10 సమాన వాయిదాలలో, మిగులు నిల్వలపై వడ్డీతో

సహా ప్రభుత్వమునకు జమ చేయవలెను. కానీ, ప్రతి సంవత్సరము ప్రభుత్వము నుండి అందుకొన్న గ్రాంట్లు వివరములు మరియు వసూలు చేసి ప్రభుత్వమునకు జమ చేసిన క్రింద వివరించిన మొత్తములను పరిశీలించగా, మంజుచేసిన అసలు మొత్తాన్ని మాత్రమే ప్రభుత్వమునకు వాపసు చేసినట్లుగాను, వడ్డీ లెక్కించి ప్రభుత్వ మునకు జమ చేయక పోవడం గమనించ బడినది.

2003-04 సంవత్సరపు వార్షిక లెక్కలను పరిశీలించగా, హెచ్.బి.ఎ. గ్రాంటు నిమిత్తం, ఋణం తీసుకొన్న వారి నుండి వసూలు చేసిన సొమ్ము తో కలిపి, రూ.16,57,713/-ల మొత్తము అందుకొనగా, అందులో తే.30-03-2004 ది న రూ.11,50,000/-లు మాత్రమే రాష్ట్ర నిధులకు జమ చేయగా, మిగిలిన రూ.5,07,713/- లు 006- లోను ఫండు అకౌంటు కు జమ చేయవలసి ఉంది. అంతేకాక, ఈ మిగులు మొత్తం పై వడ్డీ కూడ చెల్లించ లేదు. ఇది క్రమ విరుద్ధము. మిగులు మొత్తం పై వడ్డీ లెక్కించి, ప్రభుత్వ అకౌంటు కు జమ చేయుటకై తగు చర్య తీసుకొన వలసినది.

| అందుకొన్న గ్రాంటు | | ప్రభుత్వమునకు వాపసు చేసిన మొత్తము | | వాపసు చేయవలసిన మొత్తము |
|---|---|---|---|---|
| సంవత్సరము | మొత్తము రూ. | సంవత్సరము | మొత్తము రూ. | రూ. |
| 1989-90 | 7,00,000/- | - | - | - |
| 1990-91 | 7,00,000/- | - | - | - |
| 1991-92 | 11,00,000/- | - | - | - |
| 1992-93 | 12,00,000/- | 1992-93 | 1,50,000/- | |
| 1993-94 | 11,50,000/- | 1993-94 | 2,50,000/- | |
| 1994-95 | 10,00,000/- | 1994-95 | 3,70,000/- | |
| 1995-96 | 10,00,000/- | 1995-96 | 4,85,000/- | |
| 1996-97 | 5,00,000/- | 1996-97 | 5,85,000/- | |
| 1997-98 | 11,00,000/- | 1997-98 | 6,85,000/- | |
| 1998-99 | 11,00,000/- | 1998-99 | 7,35,000/- | |
| 1999-2000 | - | 1999-2000 | 8,45,000/- | |
| 2000-01 | 12,00,000/- | 2000-01 | 9,65,000/- | |

| | | | | |
|---|---|---|---|---|
| 2001-02 | 12,00,000/- | 2001-02 | 9,65,000/- | |
| 2002-03 | 9,00,000/- | 2002-03 | 9,35,000/- | |
| 2003-04 | 4,50,000/- | 2003-04 | 11,50,000/- | |
| | 1,34,00,000/- | | 81,20,000/- | 52,80,000/- |

(రుణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 5(2))

26.1.6. **<u>జిల్లా పరిషత్తు- కడప జిల్లా.</u>**

**<u>జిల్లా పరిషత్తు వాహనాల పై పరిమితిని మించి పెట్రోలు, డీసెలు ల వాడకం- క్రమ విరుద్ధము.</u>**

ప్ర.ఉ.నెం; 529 జి.ఎ.(ఒ.పి.2) శాఖ నందు ప్రభుత్వము సెక్రటరీ కంటె కేడరు అధికారులకు వాహనాల పై 160 లీటర్లను మించి పెట్రోలు, డీసెలు వాడ రాదని, ఇంధన వాడకం పై పరిమితి విధించినది.

కడప జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి, వాహనముల లాగ్ బుక్స్ ను పరిశీలించగా, పై ప్రభుత్వ ఉత్తర్వులలోని పరిమితులను అనుసరించక పోవడం గమనింప బడినది. కనుక, వాహనాల పై పరిమితిని మించి పెట్రోలు, డీసెలు ల వాడకం క్రమ విరుద్ధము మరియు నియమాలకు వ్యతిరేకము.

అధికంగా ఇంధన వాడకం పై, సంబంధిత అధికారుల నుండి ఆమోదము పొందుటకు తగిన చర్య తీసుకొని ఆడిటుకు తెలియ జేయ వలసినది.

| క్ర.సం. | నెల | వాహనము నెం. | వినియోగించిన మొత్తము లీటర్లలో | ప్రభుత్వముచే అనుమతింప బడినది లీటర్లలో | అధికము లీటర్లలో |
|---|---|---|---|---|---|
| 1 | 04 / 2003 | AP04 6300 | 325 | 160 | 165 |
| 2 | 05 / 2003 | AP04 6300 | 375 | 160 | 215 |
| 3 | 06 / 2003 | AP04 6300 | 375 | 160 | 215 |
| 4 | 07 / 2003 | AP04 6300 | 410 | 160 | 250 |
| | | మొత్తము | **1485** | **640** | **845** |
| 1 | 04 / 2003 | AAD 9836 | 265 | 160 | 105 |
| 2 | 05 / 2003 | AAD 9836 | 215 | 160 | 55 |
| 3 | 06 / 2003 | AAD 9836 | 260 | 160 | 100 |
| 4 | 07 / 2003 | AAD 9836 | 325 | 160 | 165 |
| 5 | 08 / 2003 | AAD 9836 | 150 | 160 | (-) 10 |
| 6 | 09 / 2003 | AAD 9836 | 254 | 160 | 94 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | 10 / 2003 | AAD 9836 | 290 | 160 | 130 |
| 8 | 11 / 2003 | AAD 9836 | 235 | 160 | 75 |
| 9 | 12 / 2003 | AAD 9836 | 220 | 160 | 60 |
| 10 | 01 / 2004 | AAD 9836 | 161 | 160 | 1 |
| 11 | 02 / 2004 | AAD 9836 | 185 | 160 | 25 |
| | | **మొత్తము** | **2560** | **1760** | **800** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 11(3))

26.1.8. **<u>జిల్లా పరిషత్తు- పంచాయితీ రాజ్ విభాగము- ఖమ్మం జిల్లా.</u>**

**<u>ఎం.పి.లాడ్ (ఎల్.ఎస్) నిధులు- గ్రాంటు వినియోగించగా మిగులు నిల్వల వివరములు మరియు ఇతర లోపాలు- చర్య నిమిత్తం.</u>**

2003-04 ఆర్థిక సంవత్సరపు ముగింపు నిల్వ రూ.40,74,187/-లు. కానీ, ముగింపు నిల్వల వివరములు, అనగా, వినియోగించని గ్రాంటు, డిపాజిట్లు ఖాతా పద్దులు, వర్కు బిల్లులలోని తగ్గింపులు, మొదలైన వివరములు చూప లేదు. ముగింపు నిల్వల వివరములు తెలియ జేయుటకై తక్షణ చర్య తీసుకొన వలసినది.

గ్రాంటు అప్రాప్రియేషను రిజిష్టరు పరిశీలనర్థము ఆడిటుకు సమర్పించ లేదు. రూ.97.55 లక్షల అంచనా మొత్తము తో (రూ.95.35 లక్షల నగదు, రూ.2.00 లక్షల బియ్యం ధర), 47 పనులు మంజూరు కాగా, అందులో, మంజూరయిన 8 పనులు చేపట్టక పోవడం, 13 పనులు ప్రోగ్రెస్ లోను మరియు 26 పనులు పూర్తి ఐన ట్లుగా ఆడిటు నందు గమనించ బడినది. పై పనులు 2002-03 మరియు 2003-04 సమ్వత్సరములకు మమ్జూరు కాబడినవి. వీనిలో 8 పనులు చే పట్టక పోవడానికి గల కారణములు ఆడిటుకు తెలియ జేయ లేదు.

**<u>చేపట్టని 8 పనులకు సంబంధించిన వివరముల పట్టిక</u>**

| క్ర. సం | పని పేరు | అంచనా విలువ |
|---|---|---|
| **1** | **C/o అశ్వారావు పేట మండల పరిషత్తు లోని బచ్చువారిగూడెం వద్ద కమ్యూనిటీ హాలు** | **2.00** |
| **2** | **C/o కల్లూరు మండల పరిషత్తులోని ముగ్గు వెంకటాపురం వద్ద కమ్యూనిటీ హాలు** | **2.00** |
| **3** | **C/o పెనుబల్లి మండల పరిషత్తు లోని ముత్తగూడెం వద్ద వద్ద కమ్యూనిటీ హాలు** | **2.00** |
| **4** | **C/o పెనుబల్లి మండల పరిషత్తు లోని మండల పాడు వద్ద కమ్యూనిటీ హాలు** | **2.00** |
| **5** | **C/o సత్తుపల్లి మండల పరిషత్తు లోని బెత్తుపల్లి వద్ద కమ్యూనిటీ** | **2.00** |

| | | |
|---|---|---|
| | హాలు | |
| 6 | C/o సత్తుపల్లి మండల పరిషత్తు లోని రామా నగరం వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 |
| 7 | C/o వేంసూర్ మండల పరిషత్తు లోని బీరపల్లి ఎస్.సి.క్షై వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 |
| 8 | C/o వేంసూర్ మండల పరిషత్తు లోని దుద్దేపూడి వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 |
| | | 16.00 |

<u>ప్రోగ్రెస్ లో ఉన్న పనుల కు సంబంధించిన పట్టిక</u>

| క్ర. సం | పని పేరు | అంచనా విలువ | ఖర్చు | మిగులు |
|---|---|---|---|---|
| 1 | అశ్వారావు పేట మండల పరిషత్తు లోని వినాయకపురం వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.69 | 1.31 |
| 2 | అశ్వారావు పేట మండల పరిషత్తు లోని తిరుమల కుంట వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.95 | 1.05 |
| 3 | బోనకల్ మండల పరిషత్తు లోని మోటమర్రి నుండి బయ్యారం వరకు ఎం/ఆర్/ఎఫ్. | 2.00 | 1.00 | 1.00 |
| 4 | బోనకల్ మండల పరిషత్తు లోని రాయన్నపేట నుండి సిరిపురం వరకు ఎఫ్/ఆర్/ఎఫ్. | 1.00 | 0.50 | 0.50 |
| 5 | కల్లూరు మండల పరిషత్తు లోని కప్పలబందం వద్ద కమ్యూనిటీ హాలు | 1.00 | 0.47 | 0.53 |
| 6 | C/o కల్లూరు మండల పరిషత్తు లోని ఎస్.సి.క్షై వద్ద కమ్యూనిటీ హాలు | 1.25 | 0.50 | 0.75 |
| 7 | కల్లూరు మండల పరిషత్తు లోని సత్యనారాయణ పురం వద్ద ఎం/ఆర్/ఎఫ్. | 2.00 | 0.96 | 1.04 |
| 8 | C/o లెనిన్ నగర్ ఖమ్మం (యు) వద్ద టీచర్ల కొరకు కమ్యూనిటీ హాలు | 4.00 | 0.00 | 4.00 |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | బి/డ్బ్యు రేగ్లచిలక ఖమ్మం (యు) వద్ద కమ్యూనిటీ హాలు | 3.00 | 0.00 | 3.00 |
| 10 | C/o కేశవాపురం మండల పరిషత్తు లోని కుసుమంచి వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.00 | 2.00 |
| 11 | C/o వంగవీడు మండల పరిషత్తు లోని మథిర వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.00 | 2.00 |
| 12 | C/o మాతూరిపేట మండల పరిషత్తు లోని మథిర వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.00 | 2.00 |
| 13 | C/o పెద్దగొల్లగూడెం మండల పరిషత్తు లోని దమ్మపేట వద్ద కమ్యూనిటీ హాలు | 2.00 | 0.89 | 1.10 |

ప్రోగ్రెస్ లో ఉన్న పనులను పూర్తి చేయుటకై తక్షణ చర్యలు తీసుకొన వలసినది. పై పనులు పూర్తి చేయుట సాధ్యము కాని పక్షములో, ఖర్చు చేయకుండా మిగిలిన నిల్వలను, గ్రాంటు విడుదల చేసిన అధికారికి వాపసు చేయ వలెను మరియు గ్రాంటు వాపసు చేసిన విషయము ఆడిటు కు తెలియ జేయ వలెను.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 13)

26.1.10. **జిల్లా పరిషత్తు- కొత్త గూడెం- ఖమ్మం జిల్లా.**

**ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్.డబ్ల్యు.ఎస్), కొత్తగూడెం వద్ద అవసరాన్ని మించి మెటీరియల్ లభ్యం కావడం- వాటి వినియోగము కొరకు చర్య తీసుకొనడం- రూ.3,17,662/-లు.**

తే31-03-2004ది, అనగా ఆర్థిక సంవత్సరము ముగిసే నాటికి, క్రింద చూప బడిన స్టాకులో ఉన్న మెటీరియల్ వినియోగింప బడ లేదు.

**31-03-2004 నాటికి స్టాకులో ఉన్న మిగులు నిల్వలు**

**కొత్త గూడెం, ఆర్.డబ్ల్యు.ఎస్, విభాగము.**

| క్ర. సం. | అంశము యొక్క వివరణ | కోడ్ | 2003-04 నందు స్టాకు కొనుగోలు | చేతి పంపుల నిర్వహణ లో 2003-04 సంవత్సరములో వినియోగించిన స్టాకు | 31-03-2004 నాటికి స్టాకులో మిగులు | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | హెడ్ అసెంబ్లీ థర్డ్ ప్లేట్, కవరు మరియు కవర్ బోల్టులతో కలిపి | 1 | 172 నెం | 159 నెం | 13 నెం | 11,414/- |
| 2 | బోల్టులు & నట్లు | 2 | 400 Kgs | 364 | 36 Kgs | 2,124/- |
| 3 | ప్లాంజ్ కవర్ | 3 | 0 | 0 | 48 నెం | 4043-52 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 4 | థర్డ్ ప్లేట్ | 4 | 0 | 0 | 2 నెం | 151-74 |
| 5 | హ్యాండిల్ అసెంబ్లి | 5 | 469 Kgs | 345 నెం | 124 నెం | 1,10,980/- |
| 6 | ఫైర్ పైను కప్లింగు | 6 | 1220 నెం | 1131 నెం | 89 నెం | 9,790/- |
| 7 | స్పేసర్ ఫర్ హ్యాండ్ అసెంబ్లి | 7 | 0 | 0 | 0 | 0/- |
| 8 | వాటర్ ట్యాంకు అసెంబ్లి | 8 | 147 నెం | 138 నెం | 9 | 4,257/- |
| 9 | స్టాండు అసెంబ్లి (నార్మల్) | 9 | 84 నెం | 78 | 6 | 5,760/- |
| 10 | టెలిస్కోపిక్ స్టాండు | 10 | 0 | 0 | 0 | 0/- |
| 11 | సాకెట్ (రైజర్ పైపు హోల్డర్) | 11 | 0 | 0 | 0 | 0/- |
| 12 | 12 ఎం.ఎం వ్యాసము, 3 మీటర్ల పొడవు గల కనెక్టింగు రాడ్ | 12 | 1866 నెం | 1667 నెం | 199 నెం | 21,492/- |
| 13 | సిలిండరు బాడీ విత్ బ్రాస్ లైనరు | 13 | 566 నెం | 532 నెం | 34 వ్ | 12,240/- |
| 14 | రెడ్యూసరు కాప్ | 14 | 600 నెం | 579 నెం | 21 నెం | 1,113/- |
| 15 | హ్యాండిల్ యాక్సిల్, 2 నట్లు మరియు 4 ఎం.ఎం. మందము గల వాషరు తో కలిపి | 15 | 930 నెం | 839 నెం | 91 నెం | 8,463/- |
| 16 | ప్లంగర్ రాడ్ 450 ఎం.ఎం, 2 కపుల్స్ ఆఫ్ ఎం12 X 20 లతో కలిసి | 16 | 250 నెం | 232 నెం | 18 నెం | 1,926/- |
| 17 | ప్లండర్ యోక్ బాడీ | 17 | 390 నెం | 374 నెం | 16 నెం | 944/- |
| 18 | అప్పర్ వాల్యూ | 18 | 700 నెం | 664 నెం | 36 నెం | 972/- |
| 19 | చెక్ వాల్యూ | 19 | 824 నెం | 621 నెం | 203 నెం | 6,699/- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 20 | చెక్ వాల్యూ సీటు | 20 | 540 నెం | 540 నెం | 0 | 0/- |
| 21 | స్పేసరు ఫర్ సిలిండరు అసెంబ్లి | 21 | 460 నెం | 441 నెం | 19 Nos | 1,007/- |
| 22 | పాలోయరు | 22 | 310 నెం | 282 నెం | 28 నెం | 2,072/- |
| 23 | రబ్బరు షీటు రిటైనరు | 23 | 360 నెం | 257 నెం | 103 నెం | 2,060/- |
| 24 | పంపు బకెట్ | 24 | 1690 నెం | 1111 నెం | 579 నెం | 5,129/- |
| 25 | సిలిండర్ అసెంబ్లి | 25 | 197 నెం | 187 నెం | 10 నెం | 9,650/- |
| 26 | హాండిల్ య్యాక్సిల్ వాషరు | 26 | 0 | 0 | 300 నెం | 300/- |
| 27 | సింగిల్ సైడు షెల్ఫ్ బేరింగు కన్ఫర్మింగు టు IS-6455 | 27 | 1100 నెం | 1016 నెం | 84 నెం | 9,744/- |
| 28 | లప్పర్ వాల్యూ అసెంబుల్ | 28 | 496 నెం | 468 నెం | 28 నెం | 6,216/- |
| 29 | లోయరు వాల్యూ అసెంబుల్ | 29 | 520 నెం | 501 నెం | 19 నెం | 2,014/- |
| 30 | రబ్బరు షీటింగు | 30 | 0 | 0 | 0 | 0/- |
| 31 | రబ్బరు షీటింగు లోయరు వాల్యూ | 31 | 30 నెం | 15 నెం | 15 నెం | 45/- |
| 32 | సీయింగు రింగు | 32 | 1600 నెం | 1585 నెం | 15 నెం | 105/- |
| 33 | జి.యిపైపులు | 33 | 5426 నెం | 5156 నెం | 270 నెం | 76,950/- |
| | | | | | మొత్తము | **3,17,662/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 10)

26.1.11.**జిల్లా పరిషత్తు- కృష్ణా జిల్లా.**

**పనులు- బియ్యం తో సంబంధంగల పనుల నిర్మాణము- స్టాకు రిజిష్టర్లు మరియు బియ్యం కూపన్ల అకౌంటు సమర్పించక పోవడం- క్రమ విరుద్ధము- తక్షణ చర్య నిమిత్తం.**

2003-04 సంవత్సరమునకు, క్రింది మండల పరిషత్తుల ఎస్.జి.ఆర్.వై.-1 అకౌంట్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, బియ్యం కాంపొనెంట్ తో టై-అప్ చేసుకొని పనులు మరియు 22.5% కింద రుణాల, కార్యక్రమాలు చేపట్టినట్లుగా గమనింప బడినది. ఎస్.జి.ఆర్.వై-1. పనుల నిమిత్తం, డి.ఎస్.ఒ,

కృష్ణా చే, బియ్యం సరఫరా  చేయ బడినది. కానీ, అందుకొన్న బియ్యము, వినియోగించినది, మిగిలిన మొత్తాలకు సంబంధించిన స్టాకు నమోదులు ఆడిటుకు తెలియ జేయ లేదు.

అంతేగాక, సంబంధిత మెజరుమెంటు పుస్తకములను పరిశీలించగా, పని దినములు, మరియు పని చేస్తున్న వారికి జారీ చేయబడిన కూపన్ల సంఖ్య, మరియు తీసుకొన్న ఎక్నాలెడ్జ్ మెంట్ లను, ఎన్.ఎం.ఆర్.లకు తప్పించి, ఆడిటు కు చూప లేదు.ఎన్.ఎం.ఆర్.లకు కూడ, వేలి ముద్రలను తీసుకోవడం మినహా, సక్రమమైన అకౌంటు లేదా సంగ్రహ పట్టికలను నిర్వహించడం లేదు, ఆ వివరములు సరిపోవు.

పై లోపాల కారణంగా, ఏదైనా నష్టం వాటిల్లిన పక్షంలో, ఆ నష్టాన్ని లెక్కిమ్చి దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుండి వసూలు చేసి, ఆడిటుకు తెలియ జేయ వలసినది.

1. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, కోడూరు.
2. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, ఉంగుటూరు
3. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, నందిగామ
4. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, తోట్లవల్లూరు
5. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, పెనమలూరు
6. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, కంకిపాడు
7. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, విజయవాడ
8. ఎం.పి.డి.ఒ., మండల పరిషత్తు, అవనిగడ్డ

(ఎస్.జి.ఆర్.వై.నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 18(1))

26.1.12. <u>జిల్లా పరిషత్తు- మహబూబ్ నగర్ జిల్లా.</u>

**15% స్త్రీ శిశు సంక్షేమ నిధి- వెచ్చించిన సొమ్ము- ప్ర.ఉ.నెం:38 తేది 29-05-98 లోని స్కీములకు కాకుండా ఇతరములకు- క్రమ విరుద్ధము- రూ.9,65,000/-లు.**

క్రింద చూపిన వోచర్లలో, రూ.9,65,000/-లు డ్రా చేసి ఎన్. ఇ.డి.సి.ఎ.పి. కు అదనపు ఆర్థిక సహాయంగా, జిల్లా మేనేజరు, ఎన్. ఇ.డి.సి.ఎ.పి., మహబూబ్ నగర్ కు చెల్లించ బడినది.

మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి ప్రొ.నెం: డి2/3064/2003 తేది.19-11-2003 ను పరిశీలించగా, క్రింద చూపిన స్కీములు అమలు చేయుటకై ఎన్. ఇ.డి.సి.ఎ.పి.కు రూ.9,65,000/-ల అదనపు ఆర్థిక సహాయము మంజూరు చేయబడినది.

| వోచరు నెం. తేది | మొత్తము రూ. | క్లైము నేచరు | ప్రొసీడింగ్స్ నెం. తేది |
|---|---|---|---|
| 329 / 12-2003 | 5,00,000/- | ఎన్. ఇ.డి.సి.ఎ.పి, కు ఆర్థిక సహాయము | డి2/3064/03, తేది: 19-11-2003 |
| 436 / 13-02-2004 | 4,65,000/- | ఎన్. ఇ.డి.సి.ఎ.పి, కు ఆర్థిక సహాయము | డి2/1337/02, తేది: 07-02-2004 |
| మొత్తము | 9,65,000/- | | |

ప్ర.ఉ.నెం; 38 మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం (ప్రొ) శాఖ తేది.29-05-1978 ప్రకారము, పై స్కీముల నిమిత్తం ఆర్థిక సహాయము చేయడానికి అవకాశము లేదు.

కనుక, పై విధంగా చేయబడిన ఖర్చుఆడిటు నందు అనుమతింప బడదు మరియు ఆ విధంగా ఖర్చు చేసినందుకు ప్రభుత్వ ఆమోదము పొంద వలసి ఉంది.

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 9)

26.1.13. **<u>జిల్లా పరిషత్తు- నల్గొండ జిల్లా.</u>**

**<u>22.5% కేటాయింపు నుండి ఎస్.సి/ఎస్ టి ల గ్రాంటు చెల్లింపు మంజూరు- గమనించిన కొన్ని లోపాలు.</u>**

జిల్లా పరిషత్తు చే మండల పరిషత్తులకు విడుదల చేయబడిన, ఎస్.జి.ఆర్.వై-1 నిధుల 22.5% కేటాయింపు నుండి మరియు 20% జిల్లా పరిషత్తు వాటా మొత్తము నుండి, ఈ ఏడాదిలో, మండల పరిషత్తు అభివృద్ధి అధికారులచే, ఎస్.సి/ఎస్ టి లకు గ్రాంటు మంజూరు చేసి చెల్లించడం, వ్యక్తిగత బెనిఫిట్ స్కీము ల నిమిత్తం, భారీగా ఖర్చు చేయ బడినది.

దీన్నిపై సూచనల ప్రకారము, కింది ప్రయోజనాలకు, అనగా, ఆర్థిక మరియు సామాజిక సంపదలకొరకు, బి.పి.ఎల్ వ్యక్తిగత భూములపై అభివృద్ధి పనులకు, కుటుంబాలకు, మాత్రమే, చెల్లించ వలెను. ఈ ప్రయోజనార్ధము, మండల పరిషత్తు అధికారులు, మండల ప్రాంతంలోని ఎస్.సి/ఎస్.టి లనుండి, కుల ధృవీకరణ పత్రము, బి.పి.ఎల్. సర్టిఫికేట్, సదరు వ్యక్తి అధికారంలో ఉన్న భూములు మరియు ఇతర స్వయం ఉపాధి పనులు, తెలిసిన వ్యక్తుల వివరములతో సహా, అప్లికేషన్లు తీసుకొన వలెను. వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి, లబ్ధిదారులు పనులలో పాలు పంచుకోవడాన్ని ధృవీకరించి, .మండల పరిషత్తు చే మంజూరు చేయబడవలెను.

కానీ, మంజూరు ఉత్తర్వులకు ఆధారంగా, వచ్చిన అప్లికేషన్లు, మందల పరిషత్తు మమ్జూరు పరిశీలనార్ధము ఆడిటుకు చూప లేదు. అంతేగాక, ఎక్కువ మందిని కవర్ చేయడానికి, చాలా కొద్ది మొత్తాలు అనగా, కూరగాయల పెంపకం, బాండు మెన్ కు డ్రెస్సులు, పి.వి.సి పైపుల కొనుగోలు లాంటి ఒక్కొక్క దానికి రూ.1000/-ల చొపున చెల్లించడమైనది. కొంత మంది వ్యక్తులకు, బోరు బావులు, మోటర్లు, డ్వెల్లింగు యూనిట్లు, శానిటరీ లెట్రిన్లు మంజూరు కాబడినవి. పై మంజూరులకు అధారంగా, బోరు బావులను తవ్వడానికి సరిపడినంత భూమి మరియు మోటర్లకు, బోరు తవ్విన ధృవ పత్రము జత పరచ వలసి ఉంది. కానీ, ఇక్కడ, సూచనల మేరకు ఏ విధమైన పరిశీలనలు జరుపకుండా, గ్రాంట్లు మంజూరు చేయడం వలన, నిధులను సక్రమముగా వినియోగించక పోవడానికి దారి తీస్తుంది.

అందువలన, పూర్తి వివరములు, సదరు వ్యక్తుల దరఖాస్తులు, అనుమతించిన స్థలము తఒ పాటు మండల పరిషత్తు మంజూరు ల తో ఫైళ్ళు తయారు చేసి అన్ని ఫార్మాలిటీలు ముగించిన పిదప మాత్రమే, ఎస్.సి/ఎస్.టి. లబ్ధిదారులకు భవిష్యత్తులో, అనుమతి మంజూరు చేయ వలసినది. మరియు ఈ విధమైన ఫార్మాలిటీలు ముగించనందున, ఏదైనా నష్టం వాటిల్లిన పక్షంలో, సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి ఎస్.జి.ఆర్.వై.నిధులకు జమ చేయవలసినది.

(సాధారణ నిధులు, ఎస్.జి.ఆర్.వై. నిధుల లెక్కలపై ఆడిటు నివేదిక లోని పేరా నెం: 8(2))

26.1.14**<u>. జిల్లా పరిషత్తు- విజయ నగరం జిల్లా.</u>**

**<u>విద్యుత్ ఛార్జీలు- కొత్తవలస వద్ద కళ్యాణ మండపం- విద్యుత్ ఛార్జీల నిమిత్తం భారీగా చెల్లింపు- అద్దెల రూపంలో చాలా తక్కువ ఆదాయం- తప్పుగా వినియోగింపుకు అవకాశం- గననించ వలసిన ఆవశ్యకత.</u>**

ఈ ఏడాదిలో కొత్తవలస కళ్యాణ మండపం, ఎస్.సి.నెం:0301771 పై విద్యుత్ ఛార్జిల నిమిత్తం రూ.5,619/-లు చెల్లించ బడినవి.

చెల్లింపు వివరములు కింది విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| 32 / 04-2003 | 2, 3/03 | రూ. 1,050/- |
